సమావేశము - VIII

వాల్యూం - V

నెం. 4

వెల : రూ. 39-00

01 నవంబర్, 2017

బుధవారం,

(శక సం. 1939,

కార్తీకం - 10)


# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

<u>విషయ సూచిక</u>


1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు ... 1

2. సభా కార్యక్రమము:
   వాయిదా తీర్మానం అనుమతి గురించి ... 17

3. లఘు చర్చ:
   హరిత హారం గురించి ... 17

# తెలంగాణ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూదనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ |
| | | శ్రీ పి. బాబు మోహన్ |
| | | శ్రీమతి కొండ సురేఖ |
| | | డా. (శ్రీమతి) జె. గీత |
| కార్యదర్శి | : | డా.వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| | | శ్రీ బి. కమలాకర్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## (ఎనిమిదవ సమావేశము – నాల్గవ రోజు)

## బుధవారం, నవంబర్ 01, 2017

(సభ ఉ. గం. 10.00 లకు సమావేశమైంది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

### నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

MR.SPEAKER:-Now, Question No.2792 Minister for Municipal Administration

### మిషన్ భగీరథ పనులు

ప్రశ్న నెం. 31(2792)

సర్వశ్రీ సోలిపేట రామలింగారెడ్డి (దుబ్బాక), గువ్వల బాలరాజు (అచ్చంపేట), రవీంద్ర కుమార్ రమావత్ (దేవరకద్ర), వి. శ్రీనివాస్ గౌడ్ (మహబూబ్ నగర్), ర్యాగ కృష్ణయ్య (ఎల్.బి.నగర్):- గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) మిషన్ భగీరథ పథకం పనులు ప్రస్తుతం ఏ స్థాయిలో ఉన్నాయి;

ఆ) త్రాగునీటిని మొదటి దశలో ఏ నియోజకవర్గాలకు అందించడమవుతుంది;

ఇ) ఎప్పటిలోగా పనులన్నింటిని పూర్తిచేసి, రాష్ట్రంలోని గ్రామాలన్నింటికి నీటిని అందించడమవుతుంది?

**పురపాలక శాఖ మంత్రి (ముఖ్యమంత్రి గారి తరపున) (శ్రీ కె. తారక రామారావు):-** అ) చాలావరకు కీలక నిర్మాణాలు దాదాపుగా పూర్తవుతున్నాయి. సుమారు 82 శాతం ట్రాన్స్‌మిషన్ పైప్‌లైన్లు వేయడమయింది.

ఆ) ఇప్పటివరకూ స్థూల సరఫరాతో 49 నియోజకవర్గాలలోని 3787 జనావాసాలకు వర్తింపు చేయడమయింది.

ఇ) వాస్తవ కార్యాచరణ ప్రణాళిక ప్రకారం,2018 నాటికి స్థూల సరఫరాతో జనావాసాలన్నింటికి వర్తింపు చేయాలని ప్రతిపాదించడమయింది. ముందస్తు కార్యాచరణ ప్రణాళిక ప్రకారం, 2017 చివరి నాటికి స్థూల సరఫరాతో దాదాపుగా జనావాసాలన్నింటికి వర్తింపు చేయాల్సి ఉంటుందని ప్రతిపాదించడమయింది.

**శ్రీ సోలిపేట రామలింగారెడ్డి:-** అధ్యక్షా, ముఖ్యంగా మన రాష్ట్రంలో అమలు చేస్తున్న మిషన్ భగీరథ కార్యక్రమానికి సంబంధించి మంత్రిగారిచ్చిన సమాధానం సంతృప్తికరంగానే ఉన్నప్పటికీ ఇంకా కొన్ని క్లారిఫికేషన్‌లు అవసరమున్నాయి. గతంలో మన తెలంగాణ ప్రాంతానికి పిల్లను ఇవ్వాలంటే కూడా మంచినీటి సమస్య ఉంటుందని ఆలోచించేవారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇంటింటికి ప్రభుత్వపరంగానే మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా నల్లాలు ఫిక్స్‌చేయిస్తున్నది. ఇది చాలా గొప్ప కార్యక్రమం. గతంలో భగీరథుని గురించి చరిత్రలో విన్నాం కానీ ఇప్పుడు ఈ ప్రభుత్వం దానిని అక్షరసత్యం చేస్తున్నందుకు ముఖ్యమంత్రి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ఇంటింటికి నల్లా ద్వారా నీళ్లు అందిస్తామని చెప్పారు. కానీ ఆ పని కొంత పెండింగులో ఉన్నది. ఇంత పెద్ద కార్యక్రమం అమలు గురించి ఏజెన్సీ ప్రాంతాలలో ఎంతమంది ఉద్యోగులు పనిచేస్తున్నారు? గ్రామీణ ప్రాంతాలలో ఏమైనా సమస్యలొస్తే పోలీసు నంబర్లు 100, 1962 పశు వైద్యానికి సంబంధించి ఏ విధంగా ప్రజలకు తెలియజేశామో అదే మాదిరిగా మిషన్ భగీరథలో ఎక్కడైనా పైపు పగిలిపోయినా, ఎక్కడైనా లీకేజీ జరిగినా............

(మల్లు భట్టి విక్రమార్క నుంచి అంతరాయం)

**మిస్టర్ స్పీకర్:-** భట్టి గారూ కూర్చోండి. please resume your seat.

**శ్రీ సోలిపేట రామలింగారెడ్డి:-** అధ్యక్షా, నేను క్లారిఫికేషన్ అడుగుతున్నాను. వారు ఏం మాట్లాడుతున్నారు. మిషన్ భగీరథ గురించి ప్రజలందరికీ తెలిసే విధంగా, వారి సమస్యలను చెప్పుకునేందుకు వీలుగా ప్రభుత్వపరంగా ప్రజలకు అనువుగా ఉండేట్లు ఉంటే వారు సమాచారమందిస్తారు. మిషన్ భగీరథ కార్యక్రమం మొదలైనప్పుడు కొన్ని కోట్ల రూపాయలు వెచ్చించి

ట్యాంకుల నిర్మాణాన్ని చేపట్టినప్పటికీ ఇంకా కొన్ని వాటర్ ట్యాంకుల అవసరాన్ని ప్రభుత్వం గుర్తిస్తున్నది. వాటి నిర్మాణం ఎంత కాలంలో చేపడతారు? వాటి మెయింటెనెన్స్ ఎన్ని సంవత్సరాలకు ఉంటుంది? ఎంతమంది ఉద్యోగులను నియమించుకున్నారు? ఆ ఉద్యోగులు మండలాలవారీగా ఉంటారా లేదంటే గ్రామాల వారీగా ఉంటారా లేదంటే శాసనసభ నియోజకవర్గాల వారీగా ఉంటారా అనేది తెలియాల్సిన అవసరమున్నది. ఏది ఏమైనా సరే మెయింటెనెన్స్ పది సంవత్సరాల వరకు చేస్తారని వింటున్నాం, ప్రభుత్వపరంగా క్లారిఫికేషన్ ఇవ్వాల్సిన అవసరమున్నది.

**శ్రీ గువ్వల బాలరాజు:-** అధ్యక్షా, ఇంట్రా విలేజెస్‌కు ఎప్పటివరకు కనెక్షన్‌లు ఇవ్వబోతున్నారు? అదే మాదిరిగా చాలా తీవ్రమైన నీటి ఎద్దడి ఉన్నందున, నగర పంచాయతీలకు అనుకున్న టార్గెట్ లోపు మంచినీరు అందించబోతున్నారా? అదే విధంగా, రాష్ట్రవ్యాప్తంగా వంద శాతం పూర్తయి మంచినీరు సరఫరా చేస్తున్న నియోజకవర్గాలు ఏమైనా ఉన్నాయా? మిగతా నియోజకవర్గాలకు ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా నీళ్లు సరఫరా చేయబోతున్నారా లేదంటే ఏమైనా ఆలస్యం ఉన్నదా అనేది తెలియపర్చాలని కోరుతున్నాను. ఓ.హెచ్.ఎస్.ఆర్ నిర్మాణం ఎంతవరకు జరిగింది? ఎంత శాతం పనులు పూర్తయ్యాయి? ఇది కూడా ఎప్పటిలోగా పూర్తవుతాయనేది తెలియపర్చాలని కోరుతున్నాను. పైప్‌లైన్‌లు వేస్తున్న సందర్భంలో ప్రభుత్వపరంగా ఏమైనా ఆదేశాలిచ్చేది ఉంటే ఎన్‌రూట్‌కు సంబంధించి ఏమైనా ఇన్‌స్టిట్యూషన్‌లు గానీ, ఆధారాలిస్తే వారు కనెక్షన్‌లు తీసుకోవాల్సి ఉంటే భవిష్యత్తులో పైప్‌లైన్‌ను డ్యామేజ్ చేయకుండా పదేపదే పనులు రిపీట్ చేయకుండా సైమల్టేనియస్‌గా పర్మిషన్‌లు ఇచ్చే ఆలోచన ప్రభుత్వానికేమైనా ఉన్నదా? 2018 సంవత్సరంలోపైనా పూర్తిగా గ్రామాలలో నల్లాల ద్వారా నీరందించే కార్యక్రమం ఉన్నదా లేదంటే ఆలస్యమవుతుందా అనేది తెలియపర్చాలని కోరుతున్నాను.

**శ్రీ ఆర్. రవీంద్ర కుమార్:-** అధ్యక్షా, మిషన్ భగీరథ ద్వారా మొదటి దశలో అత్యంత వెనుకబాటుకు గురై ఎప్పుడూ త్రాగునీటి గురించి ఇబ్బంది పడే దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు గౌరవ ముఖ్యమంత్రి గారు మొదటి ఫేజ్‌లో నీళ్లు ఇవ్వాలని నిర్ణయించుకొని పనులు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి గారికి నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే మా దేవరకొండ నియోజకవర్గంలో ఇప్పటికి కూడా ఎన్ని వర్షాలు పడినా హైర్డ్ బోర్ల నుంచి వాటర్ ట్యాంకుల ద్వారా త్రాగునీటిని సరఫరా చేస్తున్నాము. ఎందుకంటే జీవనదుల ద్వారా ప్రాజెక్టుల ద్వారా నీళ్లు రావాలి తప్ప గ్రౌండ్ వాటర్ రీచార్జ్ కాకపోవడం వలన బాగా ఇబ్బందులు పడుతున్నాము. నా నియోజకవర్గానికి సంబంధించి 458 హాబిటేషన్‌లకు ప్రతిపాదనలు పంపాము. పనులు కూడా జరుగుతున్నాయి. ఇందులో పాత పెండ్లిపాక ప్రాజెక్టుకు సంబంధించి 82 హాబిటేషన్‌లకు నీళ్లు ఇస్తున్నట్లుగా చెబుతున్నాం కానీ అందులో 59 గ్రామాలకిచ్చి మిగతా 23 గ్రామాలకు సంబంధించి రోడ్ వైడెనింగ్‌లో పైప్‌లైన్‌లు డ్యామేజ్ కావడం వలన కొంత ఇబ్బంది జరుగుతున్నది. అదే విధంగా పెళ్లిపాక రిజర్వాయరు 2.2 టిఎంసికి స్ట్రెంగ్తెన్ చేయడం వల్ల అక్కడ ఉండే ఇన్‌టేక్ వెల్‌లు కూడా మునిగిపోతున్నాయి. కాబట్టి కొత్త ఇన్‌టేక్ వెల్ మంజూరు చేయాల్సి ఉన్నది. ఇంట్రా విలేజెస్‌కు సంబంధించి కొన్ని గ్రామాలలో ఇంకా ట్యాంకులు, పైప్‌లైన్‌ల నిర్మాణం జరుగుతున్నప్పటికీ, ఇంకా పనులు వేగవంతం చేయాల్సిన అవసరమున్నది. పైప్‌లైన్ వేస్తున్న సందర్భంలో చాలామంది కాంట్రాక్టర్లు రోడ్డు చివర్ల నుంచి పైప్‌లైన్లు వేస్తున్నారు. రోడ్లు డ్యామేజ్ అవుతున్నాయి కాబట్టి రోడ్డుకు కొంచెం దూరంగా చట్ట ప్రకారం పైప్‌లైన్‌లు వేస్తే బాగుంటుంది గౌరవ మంత్రిగారికి తెలియచేస్తున్నాను.

మూడవది డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం చేపడుతున్నాము. గ్రామానికి కొంచెం పక్కన ఉండే కాలనీలలో స్కూల్స్‌కి పైప్‌లైన్ కనెక్షన్ ఇవ్వడం మర్చిపోతే ఇబ్బంది పడతారు. కాబట్టి ఈ విషయం గురించి మంత్రిగారు ఆలోచన చేయాలి. మెయింటెనెన్స్‌కు సంబంధించి కూడా ఏ రకంగా మెయింటెనెన్స్ చేస్తారనేది ఆలోచన చేస్తే బాగుంటుందని తమరి ద్వారా కోరుతున్నాను.

**శ్రీ కె. తారక రామారావు:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు రామ లింగారెడ్డిగారు గ్రామాలలోని అంతర్గత పైప్‌లైన్‌ల పనులు ఎప్పటివరకు జరుగుతాయని అడిగారు. అదే రకంగా మొత్తం ఎన్ని ఏజెన్సీలు పనిచేస్తున్నాయని అడిగారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీ ప్రకారం తప్పకుండా ఎన్నికలలోపే ఇంటింటికి నల్లాల ద్వారా నీళ్లు అందించే దిశగా సంపూర్ణంగా సంతృప్తికరంగా సాగుతున్నాయి. ఎవరికీ ఎలాంటి ఆందోళన లేకుండా గౌరవ ముఖ్యమంత్రి గారు శాసనసభకు, ప్రజలకు ఇచ్చిన మాటను కచ్చితంగా నిలబెట్టుకుంటామని ఈ వేదిక ద్వారా ఈ సందర్భంగా మరొకసారి తెలియజేస్తున్నాను. మిషన్ భగీరథ కార్యక్రమం కోసం ఒక డ్రింకింగ్ వాటర్ కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. అందులో పెద్దఎత్తున సిబ్బంది నియామకాలు చేసుకోవడం కూడా జరిగింది. దాంతోబాటుగా 495 మంది ఏఇలను కొత్తగా రిక్రూట్‌మెంట్ చేసుకున్నాము. మరొక 395 మంది ఏఇల రిక్రూట్‌మెంట్ ప్రాసెస్‌లో ఉన్నది. ఇవి కాకుండా అదనంగా సిఈలు, ఎస్ఈలు, ఈఈలు ఎంత మందైతే ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది అవసరమో వారందరినీ డిపార్ట్‌మెంట్ యొక్క విజ్ఞప్తి మేరకు పూర్తి స్థాయిలో రిక్రూట్‌మెంట్ చేయడం జరిగింది.

10.10 ఉ. ఎవరు మెయింటనెన్స్ చేస్తారని సభ్యులు అడిగారు. ఏ ఏజెన్సీలైతే ఈ కార్యక్రమాన్ని నిర్మాణం చేస్తున్నాయో వారే రాబోయే 10 సంవత్సరాల పాటు బాధ్యతలు చేపట్టే విధంగా కార్యాచరణ తీసుకున్నాము. ఫోన్ నెంబరు కూడా ఇస్తే మంచిదని గౌరవ సభ్యులు ప్రస్తావించారు. కార్పొరేషన్ సిబ్బంది, ఇంజనీర్లు ప్రతి మండలాన్ని, గ్రామాన్ని కూడా పర్యవేక్షిస్తారు. కాబట్టి, ఫోన్ నెంబరు ఇచ్చే అంశాన్ని కూడా తప్పకుండా పరిశీలిస్తాము. ఇంట్రావిలేజ్ పనులు చేయాల్సి ఉందని సభ్యులు బాలరాజు గారు చెప్పారు. ఇంట్రా విలేజ్ మరియు మునిసిపాలిటీల్లో పైపు లైన్స్‌ని పూర్తి చేయడానికి రాబోయే జూన్ మాసాన్ని టార్గెట్ పెట్టుకుని అప్పటివరకు పూర్తి చేద్దామనే ఆలోచనతో ముందుకు పోతున్నాము. ఎంత వరకు పూర్తయిందనే విషయంలో, 49 నియోజకవర్గాల్లో 3,787 జనావాసాలకు ఇప్పటి వరకే కనెక్షన్ ఇవ్వడం జరిగింది. మిగతావాటిని కూడా దశల వారిగా కవరేజ్ చేయబోతున్నాము.

35,799 ఒహెచ్ఎస్ఆర్‌ల నిర్మాణానికిగాను 16,993 ఇప్పటికే ఉండాగా 18,806 కొత్త వాటికి గాను, 1,689 పూర్తి చేయడం జరిగింది మిగిలినవి 2018లో పూర్తి చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. స్కూల్స్‌కి, ఎన్‌రూట్ ఇన్‌స్టిట్యూషన్స్‌కి కవరేజి ఇస్తే బాగుంటుందని రవిందర్ గారు కోరిన విధంగా అన్ని స్కూల్స్‌కి, పబ్లిక్ ఇన్‌స్టిట్యూషన్స్‌కి ఎక్కడికక్కడ అనుమతులు ఇవ్వడం జరుగుతుంది. తద్వారా వాటికి నీటిని సరఫరా చేయడం జరుగుతుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ కార్యక్రమానికి సంబంధించి స్పష్టమైన హామి ఇచ్చారు. దశాబ్దాలుగా ఫ్లోరోసిస్ సమస్యతో అతలాకుతలం అవుతున్న నల్లగొండ జిల్లా ప్రజల సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలంటే, సర్ఫేస్ వాటరే దానికి పరిష్కారమని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్– డబ్ల్యూహెచ్ఓ తెలిపింది. దానికి అనుగుణంగానే నల్లగొండలో అత్యధిక ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలైన దేవరకొండ, మునుగోడు మొదలైన ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం కల్పిస్తూ ముఖ్యమంత్రి గారు తీసుకున్న ఈ కార్యక్రమాన్ని సంతృప్తికరంగా చేస్తామని తమరి ద్వారా సభకు తెలియజేస్తున్నాను. కొత్తగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మాణం చేస్తున్న చోట, పైపులైన్స్ డ్యామేజీ అయిన చోట మరియు దేవరకొండకు కొత్త ఇన్‌టేక్‌వెల్ కావాలని సభ్యులు రవిందర్‌గారు అడిగిన విషయమై ఇక్కడ ఉన్న అధికారులకు ఆ సమస్యను వివరించి అవసరమైన చోట కొత్త పైప్‌లైన్స్, ఇన్‌టేక్ వెల్స్‌ల నిర్మాణం చేస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

**మిస్టర్ స్పీకర్:–** ప్రశ్న సంఖ్య.2807. మినిస్టర్ ఫర్ రోడ్స్ అండ్ బిల్డింగ్స్.

**శ్రీ తుమ్మల నాగేశ్వర్ రావు:–** అధ్యక్షా, ఏ ప్రశ్నకు సమాధానం 2527 కి.మి. .....

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

**మిస్టర్ స్పీకర్:–** ప్రశ్నోత్తరాల సమయంలో ఒక్క ప్రశ్నకే 10 నిమిషాలకు పైగా సమయాన్ని కేటాయించాము. ప్లీజ్ సైలెన్స్. మంత్రి గారు ఒక్క నిమిషం.

**శ్రీ కె. తారకరామారావు:–** అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన అంశం. శాసనసభను ఎన్ని రోజులైనా నడపడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు. ఈ విషయమై చాలా మంది సభ్యులు మాట్లాడటానికి ఆసక్తిగా ఉన్నారని అనుకుంటున్నాను. మిషన్ భగీరథ అంశమై మీరు షార్ట్ డిస్కషన్‌కు అనుమతి ఇస్తే ప్రభుత్వం చర్చించడానికి సిద్ధంగా ఉంది. అన్ని ప్రశ్నలకు, అన్ని అనుమానాలకు సంబంధించిన అన్ని వివరాలు చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. క్వశ్చన్‌అవర్‌లో సమయం పరిమితంగా ఉన్నందున, మీరు షార్ట్ డిస్కషన్‌కి అలౌ చేస్తే సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

MR.SPEAKER:- Allowed for Short Discussion.

## రాష్ట్రంలో జాతీయ రహదారులు

ప్రశ్న నెం. 2807

సర్వశ్రీ చల్లా ధర్మారెడ్డి, గాదారి కిషోర్‌కుమార్ మరియు బానోత్ మదన్‌లాల్, ఎం.ఎల్.ఏ.లు:-గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) 2014 సంవత్సరానికి ముందు రాష్ట్రంలో జాతీయ రహదారుల పొడవు ఎంత;

ఆ) రాష్ట్రప్రభుత్వ చొరవతో రాష్ట్రంలో ఇప్పటివరకు మంజూరు అయిన జాతీయ రహదారుల సంఖ్య ఎంత;

ఇ) రాష్ట్రంలో నూతనంగా మంజూరయిన రహదారులతో పాటుగా జాతీయ రహదారుల మొత్తం పొడవు ఎంత;

ఈ) సదరు రహదారుల నిర్మాణం కోసం అవసరమైన నిధుల పరిమాణం ఎంత; ఇందుకు మంజూరయిన నిధుల పరిమాణం ఎంత;

ఉ) ఆ వివరాలేమిటి?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు (శ్రీ తుమ్మల నాగేశ్వర్ రావు):-** అ) 2527 కి.మీ.

ఆ) 3153 కి.మీ.

ఇ) 5627 కి.మీ.

ఈ) i) నూతనంగా మంజూరయిన జాతీయ రహదారుల కోసం సవివరమైన ప్రాజెక్టు నివేదికలను రూపొందించడమవుతున్నది. సవివరమయిన ప్రాజెక్టు నివేదికల ఖరారు తర్వాత, అభివృద్ధి కోసం అవసరమైన నిధుల పరిమాణం మొత్తం తెలుస్తుంది.

ii) ఇప్పటివరకు, 731.58 కి.మీ. అభివృద్ధి కోసం రూ.3796.25 కోట్లను మంజూరు చేయడమయింది.

ఇ) i)

| సంవత్సరం | పొడవు | మొత్తం (కోట్లలో) |
|---|---|---|
| 2014-15 | 157.73 | 737.83 |
| 2015-16 | 118.75 | 196.76 |
| 2016-17 | 442.88 | 2634.36 |
| 2017-18 | 12.24 | 227.30 |
| మొత్తం | 731.60 కి.మీ. | రూ.3796.25 కోట్లు |

ii) రోడ్ల కోసం కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన రోడ్లు, రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ నిధులను భారత జాతీయ రహదారి అథారిటీకి బదిలీ చేయడమయింది.

1. ఎన్‌హెచ్ఎఐ రోడ్లు 496.278 కి.మీ. రూ.8000.00 కోట్లు

**శ్రీ చల్లా ధర్మారెడ్డి (పరకాల):–** అధ్యక్షా, గతంలో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉంది. కనీసం రహదారుల పైనే కాకుండా గ్రామీణ రోడ్లపై కూడా తట్టెడు మట్టి పోసిన దాఖలాలు లేవు. ఈ రోజు తెలంగాణ అభివృద్ధి కాకపోవడం, రహదారులను అభివృద్ధి చేయకపోవడానికి కూడా గత పది సంవత్సరాలు పాలించిన పాలకుల నిర్లక్ష్యమే కారణం అని చెప్పవచ్చు. మనం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు ప్రారంభించి, మొదటి దశలో భాగంగా రాష్ట్రంలోని ప్రతి బిటి రోడ్డుకు రెన్యువల్స్‌ని వేసుకోవాలనీ, బొందలు పడ్డరోడ్లని పూడ్చుకోవాలని ఒక్క మీటరు రోడ్డును కూడా వదలకుండా రాష్ట్రం అంతటా బీటి రెన్యువల్స్ వేసుకోవడం జరిగింది. గ్రామగ్రామానికి లింక్ రోడ్లు, గ్రామాల నుంచి మండలానికి, మండలాల నుంచి జిల్లాలకు రోడ్లను వేసుకోవడం జరిగింది. ముఖ్యమంత్రి గారు, రహదారుల శాఖ మంత్రి గారు కేంద్రంపై ఒత్తిడి తీసుకు రావడం వల్ల కేవలం మూడు సంవత్సరాల్లోనే 3,178 కి.మి. నిడివిగల 25 జాతీయ రహదారులు సాంక్షన్ అయ్యాయని చెప్పారు. ఈ రహదారులకు డిపిఆర్ తయారైందా, లేదా, ఇప్పుడు ఏ స్టేజ్‌లో ఉన్నాయనే వివరాలు తెలియజేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

వరంగల్ నుంచి నర్సంపేట రహదారి ఎన్‌హెచ్ కింద సాంక్షన్ అయిన విషయం వాస్తవమా, కాదా తెలియజేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. తెలంగాణలో రాష్ట్రంలో మొత్తం రహదారులు సంఖ్య 39గా, వాటి నిడివి 5,400 కిలోమీటర్లని వార్తాపత్రికలో చూశాను. వీటికి కావాల్సిన నిధులు మరియు సాంక్షన్ అయిన నిధుల పూర్తి వివరాలను తెలియజేయాలని కోరుతున్నాను. మా నియోజకవర్గంలో ఎన్‌హెచ్163, 150/02-159/02 వరకు 7 మీటర్లు మాత్రమే ఉంది. ఎన్‌హెచ్ 159-180వరకు 10 మీటర్లే ఉంది. ప్రస్తుతం అక్కడ ట్రాఫిక్ హెవీగా పెరగడం వల్ల రోజు ప్రమాదాలు జరుగుతున్నాయి. దానిని 10 మీటర్లకు మార్చారని తెలుస్తోంది. దానిని ఇంకా అప్‌గ్రేడ్ చేసి పెంచాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. దీనికి ఎలాంటి ల్యాండ్ అక్విజిషన్ అవసరం లేదు. 4 నుంచి 6 లైన్ల రహదారిగా చేసుకోవడానికి ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బంది లేదు.

ఎన్‌హెచ్ 353– సి మూడు రహదారులు ఉన్నాయి. గూడపాటి నుంచి మీ నియోజకవర్గం భూపాలపల్లి నుంచి కాళేశ్వరం వరకు అక్కడ ఉన్న ఛత్తీస్‌ఘడ్ బ్రిడ్జి ప్రారంభమైంది. కాళేశ్వరంలో ఏర్పాటు చేసిన సాండ్ రీచ్‌కు లారీలు హెవీగా పెరగడం వల్ల బంపర్ టు బంపర్ వెహికిల్స్ వెళ్తున్నాయి. రహదారుల శాఖ మంత్రి గారుకూడా మొన్న అక్కడ నుంచి వెళ్లడం జరిగింది. ఆ 4లైన్ల రహదారిని 6 లైన్ల రహదారిగా అప్‌గ్రేడ్ చేసే ఆలోచన ఏమైనా ఉన్నదా తెలియపర్చాలని కోరుతున్నాను. ఎన్‌హెచ్ రోడ్‌కు హైవే పాలసీ అనే కొత్త పాలసీ వచ్చిందని మంత్రి గారు చెప్పారు. చెట్లు పోతున్నందున రోడ్డుకు ఒకవైపే ల్యాండ్ అక్విజిషన్ చేసుకోవాలని చెప్పారు. ఒకవైపు మాత్రమే అక్విజిషన్ చేయడం వల్ల చాలా మంది నిరుపేదలు లాస్ అవుతున్నారు. కావున, ఆ విషయమై కేంద్ర ప్రభుత్వం నుంచి పర్మిషన్ తీసుకుంటామని చెప్పిన విషయంలో పర్మిషన్ తీసుకున్నారా లేదా అనే విషయాన్ని తెలియజేయాలని కోరుతున్నాను.

10.20 ఉ. **శ్రీ గాదరి కిషోర్ కుమార్ (తుంగతుర్తి):–** అధ్యక్షా, ఏ ప్రాంతమైన రవాణా వ్యవస్థ మెరుగ్గా ఉన్నప్పుడు అభివృద్ధికి నోచుకునే పరిస్థితి ఏర్పడుతుంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కూడా రవాణా వ్యవస్థ మెరుగు పడే పరిస్థితి కనిపిస్తే మన రాష్ట్రపరిధిలో ఉండే పి.ఆర్., ఆర్ అండ్ బి నుండి చేసే ప్రయత్నం చేస్తూనే, నేషనల్ హైవేకి సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకువచ్చినందుకు, అందులోనూ మా నియోజక వర్గంలో మూడు నేషనల్ హైవేలు ఉన్నందుకు ముందుగా ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేషనల్ హైవేల క్రిందకు వెళ్లిన ప్రాంతానికి సంబంధించి, బైపాస్ చేస్తున్నప్పుడు మిగిలిపోయిన బిట్స్‌ను నేషనల్ హైవే వాళ్లు పనులు చేయకుండా వదిలిపెట్టినప్పుడు మళ్లీ ఆర్ అండ్ బి క్రింద తీసుకుని, వాటిని మెరుగుపరిస్తే బాగుంటుందనే విషయాన్ని మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఇప్పటి వరకు వేసిన రోడ్లలో చాలా వరకు బైపాస్‌కి పోకుండా 10మీటర్ల హైవే రోడ్డు అన్నప్పుడు స్పీడ్ పెరిగే అవకాశం ఉంటుంది. ఊర్లలోకి వెళ్లేటప్పుడు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. కాబట్టి, అవకాశం ఉన్న చోట బైపాస్ రోడ్డు వేస్తే బాగుంటుందనే విషయాన్ని వారి దృష్టికి తీసుకువస్తున్నాను. గతంలో హైదరాబాదు నుండి భద్రాచలం తీసుకున్న 240 కిలో మీటర్ల హైవే వలిగొండ,

తిరుమల గిరి, తొర్రూరు, కొత్తగూడెం మీదుగా భద్రాచలం చేరుతున్నదో దాని స్టార్టింగ్ పాయింట్ ఔటర్ రింగ్ రోడ్డు వద్ద ఘటకేసర్ దగ్గర దిగి అటు నుండి ఏదులాబాదు మీదుగా పోతే బాగుంటుందని ఒక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు 25వ తేదీన డి.పి.ఆర్ అని తెలిసింది. దాన్ని తారామత్‌పేట్, గౌరెల్లి అనే ఔటర్ రింగ్ రోడ్డు వద్ద ఉన్న ఎగ్జిట్ నుండి తీసుకుంటే నేరుగా, పోచంపల్లి మండలం మీదుగా వలిగొండకు స్టేట్ రోడ్డు వచ్చే అవకాశం ఉంది. అక్కడ ఇప్పటికే పంచాయతి రోడ్డు ఉంది. కాబట్టి, దానిని పరిష్కరించాలని కోరుతున్నాను.

**శ్రీ బానోత్ మదన్‌లాల్ (వైరా):–** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం రాక ముందు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రానికి కేవలం 2527 కిలో మీటర్లు మాత్రమే జాతీయ రహదారులు ఉండేవి. కానీ, రాష్ట్ర ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వంతో నిత్యం సంప్రదింపులు జరుపుతూ, సుమారు 3153కిలో మీటర్లు తీసుకున్నాము. జాతీయ రహదార్లు ఏ స్టేజ్‌లో ఉన్నాయి, డి.పి.ఆర్.లు తయారైనాయా, అయితే అవి ఏ స్టేజ్‌లో ఉన్నాయి, కేంద్ర ప్రభుత్వ నిధులు ఎన్ని వచ్చాయి, ఇంకా రావాల్సిన నిధులెన్ని? సూర్యాపేట ఖమ్మం, అశ్వరావు పేట జాతీయ రహదారి విషయంలో ఇప్పటి వరకు పనులు ఏ ఏ స్టేజ్‌లలో ఉన్నాయో తెలియజే యాల్సిందిగా కోరుతూ, అశ్వరావు పేట ఖమ్మం జాతీయ రహదారిలో నా నియోజక వర్గానికి సంబంధించిన రెండు మండల హెడ్‌క్వార్టర్లకు సంబంధించి బైపాస్ రోడ్లు ఇస్తే బాగుంటుంది. ఇప్పటికే అక్కడి ప్రజలు చాలా నష్టపోయిన సందర్భాలు ఉన్నాయి. కాబట్టి, రెండు హెడ్ క్వార్టర్లకు బైపాస్ రోడ్డును మంజూరు చేయమని కోరుతూ, తల్లాడ నుండి కొత్తగూడెం వరకు 50 కిలో మీటర్ల జాతీయ రహదారి నిర్మాణం చేస్తే బాగుంటుందని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట):–** అధ్యక్షా, ఈ విషయాన్ని గతంలో కూడా మనం శాసన సభలో చర్చించాము. కేంద్ర ప్రభుత్వం ఇంతకు ముందు గౌరవ సభ్యులు చెప్పినట్లు మన తెలంగాణ వచ్చిన తరువాత గత 70 సంవత్సరాల్లో ఎన్ని రోడ్లు వేశారో, అంత కంటే ఎక్కు వగా ఈ మూడున్నర సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన జాతీయ రహదారుల కోసం నిధులు కేటాయించింది. ఒక నేషనల్ హైవేకి సంబంధించి 13 రోడ్లకు సంబంధించిన ల్యాండ్ అక్విజిషన్ చాలా పెండింగ్ ఉంది. సుమారు 5900 ఎకరాలు ల్యాండ్ అక్వైర్ చేయాల్సి ఉంది. ఆ ల్యాండ్ అక్విజిషన్ కారణంగా ప్రాజెక్టులు డిలే అవుతున్నాయి. కాబట్టి, ప్రభుత్వాన్ని కోరేది ఏమంటే వెంటనే సంబంధిత రెవెన్యూ అధికారులతో మాట్లాడి ల్యాండ్ అక్విజిషన్ చేయించాల్సిందిగా, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గారితో మాట్లాడుమని కేంద్ర మంత్రి స్వయంగా నాకు చెప్పారు. ల్యాండ్ అక్విజిషన్ కాకపోవడం వలన కేవలం ఎన్.హెచ్.ఏ.కి సంబంధించి 13 మేజర్ ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయి. కాబట్టి, ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా ల్యాండ్ అక్విజిషన్ చేసే విధంగా ముఖ్యమంత్రి గారి సమక్షంలో సమీక్షా సమావేశం ఏర్పాటు చేయాల్సిందిగా కోరుతున్నాను.

**శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు ధర్మారెడ్డి గారు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పడం జరిగింది. గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారు చెప్పినట్లుగా ముఖ్యమంత్రి గారి చొరవతో కేంద్ర మంత్రి అనేక విజ్ఞప్తి మేరకు అన్ని జాతీయ రహదారుల విష యంలో 3153 కిలో మీటర్లు కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతి తీసుకున్నాము. డి.పి.ఆర్.లు తయారు అవుతున్నాయి. నేషనల్ హైవే అథారిటి ఆఫ్ ఇండియా అటవీ శాఖలో ఫోర్ లేన్ రోడ్డు కావాలని అడిగారు. ముఖ్యమంత్రి గారు రహదారి గుండా భద్రాద్రి పవర్ ప్లాంట్‌కి వచ్చినప్పుడు అక్కడ సమ్మక్క, సారక్క పండుగ యొక్క ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని సింగిల్ రోడ్డుగా ఉన్న రహదారిని కేంద్ర ప్రభుత్వ అనుమతితో చాలా కష్టం మీద సంవత్సర కాలం ప్రయత్నం చేసి ఆ రోడ్డును 10మీటర్లుగా ఏర్పాటు చేసుకున్నాము. ఎట్టి పరిస్థితుల్లోనూ అక్కడ ఫోర్ లేన్ వేయడానికి సుప్రీం కోర్టు నార్మ్స్ ప్రకారంగా అవకాశం లేదని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. ఎన్. హెచ్.కి ప్రధానమైన నగరాలు గాని, పట్టణాలు గాని, మండల హెడ్ క్వార్టర్స్‌కి కూడా బైపాస్‌లు తీసుకుంటున్నాము. బైపాస్‌లు తీసుకున్న తరువాత గ్రామంలో ఉన్న రహదారులను తీసుకోమని చెప్పారు. తప్పకుండా ఆ ప్రయత్నం జరుగుతుందని గౌరవ సభ్యులు గాదరి కిషోర్ గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. వరంగల్, సూర్యా పేట మీదుగా భద్రాద్రికి పోకుండా నేరుగా హైదరాబాదు నుండి భద్రాచలం వెళ్లడానికి ముఖ్యమంత్రి గారి కోరిక మేరకు వెలిగొండ, తొర్రూరు రోడ్డుకు శాంక్షన్ తీసుకున్నాము. ఆ డి.పి.ఆర్. తయారు అవుతోంది. ఆ మార్గంలో కూడా అవసరమైన చోట బైపాస్ రోడ్డు వేపడతామని గాదరి కిషోర్ గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. సూర్యాపేట, అశ్వరావు పేట, కోదాడ, ఖమ్మం రోడ్డుకు సంబంధించి అడిగారు. రెండు రోడ్ల డి.పి.ఆర్.లు తయారౌతున్నాయి. కిషన్‌రెడ్డిగారు అడిగిన సమస్య ఉంది. గతంలో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా నార్మ్స్ ప్రకారం ల్యాండ్ అక్విజిషన్ చేయమని అడిగారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మా ము ఖ్యమంత్రిగారు చట్టం తయారైంది కాబట్టి, పర్మిషన్ ఇవ్వమని అడిగారు. గతంలో జీ.ఓ. నెం.120 ప్రకారం ల్యాండ్ అక్విజిషన్ చేసుకునే వెసులుబాటు ఇచ్చారు. కానీ, ఆ జీ.ఓ. రద్దు కావడం వలన కొత్త 2017 భూ చట్టాన్ని మరల మనం తయారు చేసుకున్నాము. ఆ చట్టం ప్రకారం క్లియరెన్స్ చేసుకోమని కేంద్ర

ప్రభుత్వం మూడు రోజుల క్రితం చెప్పింది. దానికి కొన్ని క్లాజ్‌లు ఏర్పాటు చేశారు. ఒకవేళ ఎక్కువ అయితే మీరే భరించుకోవాలని చెప్పడం జరిగింది. దానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించి మా చట్టం ప్రకారమే ల్యాండ్ అక్విజిషన్ చేస్తామని చెప్పాము. అవసరమైతే జిల్లా కలెక్టర్ల సమావేశంలో ప్రస్తావిస్తున్నాము. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ల్యాండ్ అక్విజిషన్ పనులు స్పీడప్ చేయడం కోసం ప్రయత్నం చేస్తామన్నారు 6 రహదారులకు రూ.8కోట్లు కేంద్ర మంత్రి గడ్కరీ గారు అనౌన్స్ చేశారు. ల్యాండ్ అక్విజిషన్ చట్టాన్ని నిన్ననే ఒప్పుకున్నారు. కాబట్టి, దానిని కూడా పూర్తి చేసి వెంటనే భూసేకరణ చేస్తామని గౌరవ సభ్యులకు మనవి చేస్తూ, గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా కేంద్ర మంత్రికి అభినందనలు తెలియజేశారు. నేషనల్ హైవేలకు అనౌన్స్ చేశారే. కానీ, డి.పి.ఆర్., ఎస్టిమేటు, కన్సల్టెన్సీలు అన్నీ వారి చేతుల్లోనే పెట్టుకున్నారు. ప్రతి రహదారి శాంక్షన్ నిమిత్తం ఢిల్లీ వెళితే గాని పర్మిషన్లు రావడం లేదు. సి.ఇ. కార్యాలయాన్ని హైదరాబాదుకు ఏర్పాటు చేయమని అడిగాము. ఆ విషయం పరిశీలనలో ఉంది. అది వస్తే ఇంకా వేగవంతం అవడానికి అవకాశం ఉంటుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

MR. SPEAKER:- Question Number 33(2972) is postponed at the request of the Member.

## బాహ్యవలయ రహదారికి సమీపంలో లాజిస్టిక్ పార్కులు

ప్రశ్న నెం.34(2954)

సర్వశ్రీ మంచిరెడ్డి కిషన్‌రెడ్డి (ఇబ్రహీంపట్నం), కె.పి.వివేకానంద్ (కుత్బుల్లాపూర్), తీగల కృష్ణారెడ్డి (మహేశ్వరం):– గౌరవనీయులైన సమాచార, సాంకేతిక మరియు మునిసిపల్ పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో సరుకుల రవాణా రంగాన్ని అభివృద్ధి చేయడానికి హైదరాబాదు ఔటర్‌రింగ్ రోడ్డు సమీపంలో లాజిస్టిక్ పార్కులను ఏర్పాటు చేస్తున్నారన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

ఇ) వీటిలో ఏర్పాటు చేస్తున్న సౌకర్యాలేమిటి ; వాటి ఏర్పాటు కోసం ఖర్చు చేస్తున్న నిధుల పరిమాణం ఎంత;

ఈ) ఈ పార్కుల ద్వారా ఉపాధి అవకాశాలను పొందే వ్యక్తుల సంఖ్య ఎంత ;

ఉ) రాష్ట్రంలోని ఇతర ప్రదేశాలలో అట్టి లాజిస్టిక్ పార్కులను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా ; అయితే, ఆ వివరాలేమిటి?

**మునిసిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కె.తారక రామారావు):–** అ) అవునండీ.

ఆ) హెచ్.ఎం.డి.ఎ బృహత్తర ప్రణాళికలో, 12 స్థలాల్లో లాజిస్టిక్ హబ్‌లను ప్రతిపాదించడమయింది . ఈ 12 హబ్‌లలో, మంగళపల్లి, బాటసింగారంలోని 2 హబ్‌లను “ప్రభుత్వ ప్రయివేటు భాగస్వామ్యం” విధానంపై చేపట్టడమవుతున్నది .

ఇ) ట్రక్ పార్కింగ్, వేర్ హౌసింగ్, కోల్డ్ స్టోరేజీలు, కార్యాలయ స్థలాలు, ఆటోమొబైల్ సర్వీస్ సెంటర్లు / సంబంధితాలు, వాహన టెస్టింగ్ కేంద్రం, డార్మిటరీస్, రెస్టారెంట్లు / దాబాలు, ఇంధన స్టేషన్ మున్నగువాటిని ఏర్పాటు చేయడమవుతున్నది .

రూ. 20 కోట్ల అంచనా వ్యయంతో 22 ఎకరాల విస్తీర్ణంలో మంగళపల్లి వద్ద లాజిస్టిక్ పార్క్‌ను చేపట్టడమవుతున్నది . రూ.35 కోట్ల అంచనా వ్యయంతో 40 ఎకరాల విస్తీర్ణంలో బాటసింగారం వద్ద లాజిస్టిక్ పార్క్‌ను చేపట్టడమవుతున్నది . హెచ్.ఎం.డి.ఎ లేదా ప్రభుత్వం ద్వారా ఏదేని మూలధన పెట్టుబడి లేకుండా నిర్వహణలపై హెచ్.ఎం.డి.ఎ.కు రెవిన్యూ వాటాతో, 33 సంవత్సరాల భూమి లీజు కాలపరిమితితో డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, నిర్వహణ, బదిలీ ప్రాతిపదికన ఈ రెండు ప్రాజెక్టులను చేపట్టడమవుతున్నది .

ఈ) పైన పేర్కొన్న రెండు లాజిస్టిక్ పార్కుల ద్వారా దాదాపు 900 మందికి ఉపాధి అవకాశాలను సమకూర్చడమవుతుంది.

ఉ) అవునండీ. డిమాండ్ , ఆవశ్యకతల ఆధారంగా ఇతర స్థలాలలో ఇదే రకపు లాజిస్టిక్ పార్కుల ఏర్పాటు గురించి యోచించడమవుతున్నది.

10.30 ఉ.

**శ్రీ మంచిరెడ్డి కిషన్ రెడ్డి:–** అధ్యక్షా, దేశంలోనే అతి పెద్ద నగరంగా హైదరాబాద్ నగరం కాబోతున్నది. ట్రాఫిక్ సమస్య చాలా ఎక్కువగా వున్నందున, ఈ లాజిస్టిక్ పార్క్‌లను ఏర్పాటు చేయడం జరుగుతోందని ప్రభుత్వం చెబుతున్నది. 12 లాజిస్టిక్ పార్క్‌లు రావడంతో ట్రాఫిక్ సమస్యలు పరిష్కార మవుతాయని మంత్రి గారు చెబుతున్నారు. ఈ పార్క్‌లను ఏర్పాటు చేసుకుంటే, ఉపాధి ఎంత వరకు వస్తుంది. పార్క్‌లకు పి.పి.పి.కె చేస్తున్న దానిని ఎప్పటిలోపు పూర్తి చేస్తారు. ఒకొక్క దగ్గర ఎస్.ఎఫ్.టిలను రూ.3లక్షలతో కన్‌స్ట్రక్షన్ జరుగుతున్నాయని మంత్రి గారు తెలియజేశారు. మంగళపల్లిలో ఉన్న 40 ఎకరాలు, రూ.35వేల కోట్లతో, బాట సింగారంలో వున్న 22ఎకరాలు రూ.20కోట్లతో పనుల్ని చేపడుతున్నట్లు మంత్రి గారు తెలియజేశారు. స్థానికులకు న్యాయం చేసి, వారికి ఉపాధి కల్పించే విధంగా చూడాలని మంత్రి గారిని కోరుతున్నాను. గత ప్రభుత్వాలు చేసిన తప్పులు, మన ప్రభుత్వం

చేయకుండా ముందుకు వెళ్లాల్సిన బాధ్యత మనపై ఉంది. గత ప్రభుత్వం ట్రక్ పార్కింగ్ కోసం అంబర్‌పేటలో సర్వే నెం.446లో 10ఎకరాలను, రూ.25 నుంచి 30కోట్ల ఆస్థిని ధారాదత్తం చేసిన భూమిని వెలికితీయాలని కోరుతున్నాను. ఆ భూమిని ట్రక్ పార్కింగ్ కోసం లేదా పబ్లిక్ పర్పస్ కోసం వాడుకోవాలని కోరుతున్నాను.

**శ్రీ తీగల కృష్ణారెడ్డి:–** అధ్యక్షా, గతంలో హైదరాబాద్ నగరం ఐదు లక్షల జనాభా కలిగిన నగరం. ఇప్పుడు లక్ష జనాభా పెరగడం వల్ల రహదారులు ఇరుకుగా ఉండడంవల్ల హైదరాబాద్ బాహ్య వలయ రహదారి సమీపంలో లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు చేస్తున్న మాట వాస్తవమేనా? అయినచో ఆ వివరాలు తెలియజేయాలని కోరుతున్నాను. అదేవిధంగా కల్పిస్తున్న సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారా? ఔటర్ రింగ్ రోడ్డుకు అనుసంధానంగా గతంలో రేడియల్ రోడ్డును మిథాని డిపో నుండి వయా బాలాపూర్, బడంపేట్, నాదర్‌గూల్, మీదుగా ఆదిభట్లకు కలుపుతూ రేడియల్ రోడ్డును ప్రతిపాదించడం జరిగింది. కాని ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదు. ఎప్పటిలోపు పనుల్ని మొదలుపెడతారని మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ వి.శ్రీనివాస గౌడ్:–** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో దాదాపు లక్ష, 44 లారీలు ఉన్నాయి. గతంలో పార్కుల్ని ఏర్పాటు చేస్తామని చాలా మంది చెప్పారు. కానీ ఎవరూ ఏర్పాటు చేయలేదు. ఈ విషయాలను మూడు నెలల క్రితం మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చాను. వెంటనే చొరవచూపి ఒకటి ప్రారంభించారు. మిగిలిన 12 ప్రారంభించడానికి హెచ్.ఎమ్.డి.ఏ అధికారులు ప్రయత్నిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కిషన్‌రెడ్డి గారు చెప్పిన భూమి కబ్జాకు గురైన అంశాన్ని కూడా మంత్రి గారి దృష్టికి తీసుకువెళితే, అవన్నీ మా ప్రభుత్వం ఆధీనంలోకి రావడం జరిగిందని చెప్పారు. లారీలు సిమెంట్, ఇతర వస్తువులు హైదరాబాద్‌కి తీసుకురావాలంటే, సిటీలోకి రావాల్సిన పరిస్థితి వుంది. ఎస్.సి గోడౌన్స్, రైల్వే గోడౌన్స్ వున్నప్పటికీ, లారీలను ఎక్కడ ఆపితే అక్కడ ట్రాఫిక్ పోలీసులు ఫైన్ వేస్తారు. ప్రజావసరాల గురించి పని చేస్తున్న లారీలకు అక్కడక్కడ పార్కింగ్‌లను ఏర్పాటు చేస్తే బాగుంటుంది. సిటీలో లారీ ట్రక్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని, హెవీ మోటార్ డ్రైవింగ్ స్కూళ్లను సిరిసిల్లలో ఏర్పాటు చేశారు. హైదరాబాదులో కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఇంకా కొన్ని హెవీ మోటార్ డ్రైవింగ్ స్కూళ్లను ఏర్పాటు చేసినట్లైతే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

**శ్రీ కె.తారకరామారావు:–** అధ్యక్షా, గౌరవ పెద్దలు కిషన్ రెడ్డి గారు, క్రిష్ణారెడ్డి గారు, శ్రీనివాస్ గౌడ్ గారు పేర్కొన్న విధంగా హైదరాబాద్ నగరానికి వున్న భౌగోళిక అనుకూలతల దృష్ట్యా, భారతదేశంలో హైదరాబాద్ లాజిస్టిక్ పార్క్‌గా ఏర్పాటు చేసే అవకాశం వుంటుందని, కేంద్ర ప్రభుత్వ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కూడా నివేదికను ఇచ్చింది. సాధ్యాసాధ్యాలను పరిశీలించిన తరువాత, ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు హైదరాబాద్ నగరానికి వున్న ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ, అదేవిధంగా హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడం కోసం, లాజిస్టిక్ హబ్స్‌ను ఏర్పాటు చేయడం ద్వారా మనకున్న అనుకూలతల్ని వినియోగించుకోవాలనే ఉద్దేశంతో 12 ప్రాంతాల్లో లాజిస్టిక్ పార్క్‌లను ప్రతిపాదించడం జరిగింది. వీటిలో రెండు ప్రారంభమయ్యాయి. స్థానికులకు ఉద్యోగాల అంశం, దానితోపాటు రేడియల్ రోడ్ల విషయం గురించి, గౌరవ సభ్యులు లేవనెత్తిన ప్రతి అంశాన్ని కూడా ప్రభుత్వ పక్షాన అధికారులు అందరితో కలసి వాటిని పరిష్కరించి, సంతృప్తికరంగా సమాధానం ఇస్తామని తెలియజేస్తున్నాను.

## తెలంగాణ రాష్ట్రానికి నూతన సచివాలయ భవనం

ప్రశ్న నెం.35( 2785)

సర్వశ్రీ జి. కిషన్‌రెడ్డి (అంబర్‌పేట), డా. కె.లక్ష్మణ్ (ముషీరాబాద్), చింతల రామచంద్రారెడ్డి (ఖైరతాబాద్), ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ (ఉప్పల్)– గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ప్రభుత్వం హైదరాబాదులో కొత్త సచివాలయ భవనాలను నిర్మించాలని నిర్ణయించిందా; అయితే, ఆ వివరాలేమిటి ; అందుకు గల కారణాలేమిటి;

ఆ) కొత్త సచివాలయ నిర్మాణాన్ని ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది; దీని నిర్మాణం నిమిత్తం మొత్తం ఖర్చు ఎంత?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):–** అ) i) అవునండీ .

ii) కొత్త సచివాలయ ప్రతిపాదనలను పరిశీలించడమవుతున్నది .

iii) ప్రస్తుత సచివాలయ భవనాలు చాలా పాతవి. హరిత భవనాల ప్రమాణాలు, అగ్నిమాపక భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా లేవు, పార్కింగు సరిపడినంత లేదు, అత్యాధునిక భద్రతా అంశాలు లేవు. అంతేకాక, శాఖలు వివిధ బ్లాకులలో ఉన్నాయి . అందువల్ల శాఖల మధ్య సమన్వయానికి తీవ్ర ఆటంకం కలుగుతున్నది.

ఆ) కొత్త సచివాలయ భవనాన్ని చేపట్టిన తరువాత ప్రస్తుత సచివాలయ భవన వినియోగ విధానాన్ని నిర్ణయించడమవుతుంది.

ఇ) ప్రణాళికలు ఖరారు చేసిన తరువాత, భూకేటాయింపు చేసిన తరువాత కొత్త సచివాలయ భవనం అంచనా సమయాన్ని, వ్యయాన్ని నిర్ణయించడమవుతుంది.

**డా.కె.లక్ష్మణ్:–** అధ్యక్షా, మంత్రి గారు కొత్త సచివాలయ ప్రతిపాదన పరిశీలించడం జరుగుతుందని తెలియజేశారు. వాస్తవంగా ప్రస్తుతం వున్న సచివాలయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వారు ఖాళీ చేసిన తరువాత భవనాలు, సదుపాయాలు, ఉన్న విషయం మనకు తెలిసినదే. మంత్రి గారు చెప్పినట్లు అగ్నిమాపక ప్రమాదాలు ఇతరత్రా పార్కింగ్‌కు సరిపడినంత స్థలం లేదనే మాట వాస్తవమైతే, ఆ వున్న సచివాలయంలో అనేక మార్పులు చేర్పులు చేసుకోవచ్చు. దానిని ఆధునీకరించుకుని కొనసాగించుకునే ఆస్కారం వున్నప్పటికీ, ప్రజలకు కాలసిన ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని వాటిపై దృష్టి సారించాలి. హైదరాబాద్ ఒకవైపు కాంక్రీట్ జంగిల్‌గా మారిపోతున్నదనే ఆవేదన పర్యావరణ శాస్త్రవేత్తల్లో కనిపిస్తున్నది. ఈ విషయం హరితహారం సందర్భంలో చర్చకు వచ్చినప్పుడు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని చెప్పారు. అనేక దశాబ్దాలుగా బైసన్‌పోల్ క్రీడా మైదానం కొనసాగుతున్నది. జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను ఉత్పత్తి చేసిన మైదానం అది. కొత్త సచివాలయం కోసం బైసన్‌పోల్ డిఫెన్స్ ల్యాండ్ కావాలని, ముఖ్యమంత్రి గారు విజ్ఞప్తి చేసిన తరువాత ఇక్కడ వున్న అనేక మంది క్రీడాకారులు, పర్యావరణ వేత్తలు, అక్కడ నివసిస్తున్న ప్రజలు అందరూ కూడా మైదానాన్ని కాపాడుకోవాల్సిన అవసరం వుంది. లేనట్లైతే హైదరాబాద్‌లో వున్న ఖాళీ మైదానాలు ఈ విధంగా కాంక్రీట్ మల్టీ స్టోరీడ్ భవనాలతో నిర్మించుకుంటే ఇబ్బందులు వస్తాయన్న విషయాలను మనం చర్చించుకున్నాము.

**10.40 ఉ.** ఈ రోజు వర్షం పడితే నీళ్లు ఇంకే పరిస్థితి లేదు. ఒకవైపు రెయిన్ వాటర్‌ను హార్వెస్టింగ్ పిట్స్ కోసం మోటివేట్ చేస్తున్నాము. మరో వైపు పచ్చదనాన్ని పెంచాలని కోరుతున్నాము. ఇప్పుడున్నటువంటి మైదానాన్ని సచివాలయం కోసం కేటాయిస్తామంటున్నారు. సచివాలయం అనేది – it is not a priority issue. కొత్త సచివాలయం కావాలనీ ముఖ్యమంత్రిగారు డిఫెన్స్ మినిస్టర్‌కు లేఖ రాసిన మాట వాస్తవమే. ముఖ్యమంత్రిగారు మే, 2వ తారీఖు నాడు చాలా స్పష్టంగా ఉత్తరం రాశారు. ఆగస్టు, 31వ తేదీన, డిఫెన్స్ మినిస్ట్రీ వారు జవాబు ఇచ్చారు. అందులో ఈ యొక్క రాష్ట్ర విజ్ఞప్తిని ఒప్పుకుంటున్నామని ఉన్నది. సచివాలయ నిర్మాణ అంశంతోపాటు, ఎస్.ఆర్.డి.పి. ప్రాజెక్టుల గురించి, నేషనల్ హైవే 44, ఎన్‌హెచ్.1 కొరకు దాదాపు ఏడున్నర ఎకరాల ల్యాండ్ కావాలనీ ముఖ్యమంత్రిగారు కోరినట్టుగా సమాచారం ఉన్నది. 6లైన్ ఆల్టర్నేట్ రోడ్ inlien of graft రోడ్డు కావాలనీ ముఖ్యమంత్రిగారు లేఖలో పేర్కొన్నారు. డిఫెన్స్‌వారి సమాధానంలో, ఇన్ ప్రిన్సిపల్‌గా 151 ఎకరాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని వారు చెబుతూనే, ఉత్తరంలో చాలా కండీషన్లు నమోదు చేశారు. కండీషన్లకు సంబంధించిన ఉత్తరం ప్రభుత్వం వద్ద ఉన్నది. 61ఎకరాల సి క్లాస్ బైసన్‌పోల్ ల్యాండ్‌ని రాష్ట్రప్రభుత్వానికి డిఫెన్స్ వారు ఇవ్వడానికిసిద్ధంగా ఉన్నప్పటికీ, బైసన్‌పోల్ జింఖాన గ్రౌండ్‌లో ఉన్న స్పోర్ట్స్, అండ్ ఔట్‌డోర్ యాక్టివిటీస్ కన్‌స్ట్రక్షన్స్‌ను రాష్ట్రప్రభుత్వం ఆ యొక్క పరిధి నుంచి మార్చాల్సిన అవసరం ఉన్నది. క్రీడా మైదానంలో బిల్డింగ్‌లు కట్టడానికి ఆస్కారం లేదని సుప్రీమ్ కోర్టు నిబంధనలు ఉన్నాయి. ఈ రోజు అటువంటి ప్రతిపాదన నుంచి రాష్ట్రప్రభుత్వం తప్పుకోవాలి.

జవహర్‌నగర్ ఫైరింగ్ రేంజ్ కోసం రాష్ట్రప్రభుత్వం 596 ఎకరాల ల్యాండ్‌ను ఇవ్వాల్సిన అవసరం ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వం కంటోన్మెంట్‌కు 95కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉన్నది. అది కూడా చెల్లించాలి. 15ఎకరాల భూమికి సంబంధించి హైదరాబాద్ క్రికెట్ అసోసియోషన్‌కు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు కోర్టు వివాదం ఈ రోజు వరకు కొనసాగుతున్నది. ఇది కూడా పరిష్కారం కావల్సిన అవసరం ఉన్నది. జవహర్‌నగర్ ఫైరింగ్ రేంజ్‌ను రీనోటిఫై చేసి అక్కడున్న ఫైరింగ్ అండ్ ఆర్టిలరీ ప్రాక్టీస్ కోసం రాష్ట్రప్రభుత్వం చర్య తీసుకోవాలి. ఎస్.ఆర్.డి.పి. ప్రాజెక్టు కోసం అక్విజిషన్ ఆఫ్ ల్యాండ్, ప్రైవేట్ ప్రాఫిట్స్, కాంపెన్‌సేషన్ వంటి వాటిపై రాష్ట్రప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకోవాలి. వీటన్నింటికి సంబంధించి కండీషన్లు ఫుల్‌ఫిల్ చేసిన తర్వాత ఫైనల్‌గా క్యాబినేట్‌లో అప్రూవల్ కావాలి. దానికిపి.ఎం.ఓ ఆఫీసు నుంచి గ్రీన్ సిగ్నల్ రావాలి. మేము కోరేదేమంటే, ఇప్పుడున్న సచివాలయంలో ఈ రోజు వాస్తు దోషం అనీ, పార్కింగ్ లాట్ పేరు మీద, ఫైరింగ్‌కు కావల్సిన ఎక్విప్‌మెంట్ లేదనే కారణాలు చెబుతున్నారు. అవసరమైన మార్పులు చేర్పులు చేసుకొని ఆ సచివాలయాన్ని కొనసాగిస్తే బాగుంటుంది. హైదరాబాద్‌లో ఉన్న ప్లే గ్రౌండ్‌లను, పార్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. కేంద్రప్రభుత్వం పెట్టిన కండీషన్లకు మీరు ఏ రకంగా సమ్మతిస్తున్నారు. ప్రభుత్వం వైపు నుంచి కండీషన్లు ఫుల్‌ఫిల్ చేస్తామని కేంద్రానికి మీరు ఏమైనా సమాధానం ఇచ్చారా లేదా తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

**శ్రీ జి.కిషన్ రెడ్డి:–** అధ్యక్షా, వాస్తు ప్రకారం చూస్తే ఆ సచివాలయం అక్కడ ఉన్నప్పుడే మనకు తెలంగాణ వచ్చింది. కేసీఆర్ గారు ముఖ్యమంత్రి అయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. అద్భుతమైనటువంటి లొకేషన్‌లో సెక్రటేరియట్ ఉన్నది. సచివాలయం ముందు ట్యాంక్‌బండ్ ఉన్నది. పక్కనే నెక్లెస్ రోడ్డు, ట్యాంక్‌బండ్ నుంచి బయటకు వెళ్లగానే బుద్ధుని విగ్రహము, దాని ప్రక్కనే మళ్లీ పెద్ద అంబేద్కర్ విగ్రహం కూడా రాబోతుంది. సంజీవయ్యపార్కులో అద్భుతమైన జాతీయపతాకం మనకు కన్పిస్తుంది. అక్కడ అంబేద్కర్ చౌక్ కూడా ఉన్నది. సచివాలయం రాజ్‌భవన్‌కు, అసెంబ్లీకి దగ్గరగా ఉన్నది. సిటీలో ఉన్న అన్ని కార్పొరేషన్

ఆఫీసులకు, డైరెక్టరేట్లకు దగ్గరగా ఉన్నది. ఇప్పుడున్న సెక్రటేరియట్‌ను షిఫ్ట్ చేద్దామనే ప్రభుత్వ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలి. అక్కడ ఆంధ్రప్రదేశ్‌వాళ్లు ఇప్పటికే 90శాతం వరకు వెళ్లిపోయారు. ఆ భవనాలన్నీ మనకే వస్తాయి. హైదరాబాద్‌లో ఉన్న డైరెక్టరేట్లు, కార్పోరేషన్లను అక్కడికే తెచ్చుకోవచ్చు. ఏమైనా మార్పులు చేర్పులు చేసుకొని అక్కడనే సచివాలయాన్ని కొనసాగించాల్సిందిగా కోరుతున్నాను.

ఈ రోజు సుమారు 500పైచిలుకు ఎస్.సి వెల్ఫేర్ హాస్టళ్లు, గురుకులాలు అద్దె భవనాల్లో ఉన్నాయి. మనం మొదటి ప్రయారిటీ ఎస్.సి.హాస్టల్ భవనాలకు ఇద్దాము. భవనాలను పూర్తి చేసుకున్న తర్వాతనే, ఉన్నటువంటి సెక్రటేరియట్‌ను బాగు చేసుకుందాము. చరిత్రలో సెక్రటేరియట్ అనేది ఒక భాగం. కాబట్టి దానికి ప్రాధాన్యత ఇవ్వాలి. కొత్త సెక్రటేరియట్ కోసం ఇచ్చిన ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ.కె.చంద్రశేఖర్ రావు (ముఖ్యమంత్రి):–** అధ్యక్షా, గౌరవ సభ్యులు డా.కె.లక్ష్మణ్‌గారు, మిత్రులు కిషన్‌రెడ్డిగారు నూతన సచివాలయం గురించి మాట్లాడారు. ఇది చెప్పడానికి కొంత బాధగానే ఉంటుంది. దీనికి సంబంధించిన మ్యాప్ కూడా తమరి అనుమతితో గౌరవ సభ్యుల యొక్క పరిశీలన కోసం సర్క్యులేట్ చేయడం జరిగింది. కొంత మందికి కొన్ని అభిప్రాయాలు ఉంటాయి. వారి పరిధి అంతే. మా కర్మ ఇంతే అనుకొని Fait accompli అయిపోయి కొనసాగుతున్నారు. కొంత మంది ఇంకా ఉధృతంగా ముందుకు పోదామని ప్రయత్నం చేస్తుంటారు. ఈ మాట చెప్పడానికి కొంత ఇబ్బందే, బాధనే కానీ చెప్పక తప్పదు. ఎందుకంటే ఇది కఠోరమైన సత్యం. సభ్యులకు మ్యాప్ కూడా ఇచ్చాము. భారత దేశంలో ఈ రోజు 29 రాష్ట్రాలకు సచివాలయాలు ఉంటే, ఇంత చెత్త పనికి మాలిన సచివాలయం ఏ రాష్ట్రానికి లేదు. It's a fact. మీ ముందు మ్యాప్ ఉంది చూడండి. ఏ బిల్డింగ్ కూడా నిబంధనలకు అనుకూలంగా లేదు. ఏ బిల్డింగ్‌కి పర్మిషన్లు తీసుకోలేదు. హ్యాంకర్, బ్యాంకర్‌గా ఇష్టం వచ్చినట్లు కట్టారు. మ్యాప్ చూస్తే మనకు కనపడుతుంది. ఇష్టం వచ్చిన రీతిలో ఉన్న ఖాళీ జాగలో కట్టుకుంటుపోయారు. ఫైర్ యాక్సిడెంట్ జరిగినట్లయితే ఏమి జరుగుతుందో కూడా తెలియదు.

ఈ రోజు ముఖ్యమంత్రి ఉండే కార్యాలయం అయిన సి బ్లాక్ భవనంలో ముఖ్యమంత్రి, చీఫ్ సెక్రటరీ, క్యాబినెట్ రూమ్, మొత్తం సెక్రటేరియట్ అంతా నిర్వహించేటువంటి వీడియో కాన్ఫరెన్స్ రూమ్ అన్నీ కలిపి ఆ బిల్డింగ్‌లోనే ఉన్నాయి. ఎక్కడ కూడా ఫైర్ ఇంజన్ పోయి ఆపరేట్ చేసే పరిస్థితి లేదు. వాస్తవంగా బిల్డింగ్ ఫైర్ సేఫ్టీ ప్రకారంగా నాలుగు వైపులా ఫైర్ ఇంజన్ తిరగాలి. తమరు అనుమతి ఇస్తే ఇప్పుడు మనమందరం కలసి అక్కడకు పోయి చూడవచ్చు. టేపులు పట్టి కొలవచ్చు. ఇప్పుడున్న సచివాలయంలో ఏ ఒక్క బిల్డింగ్ చుట్టూ ఫైర్ ఇంజన్ తిరిగే పరిస్థితి లేదు. ముఖ్యమంత్రి కూర్చునే సి బ్లాక్ అయితే మరీ దారుణం. ఒక ప్రక్క మాస్క్ ఉంటుంది. ఒక ప్రక్క బి బ్లాక్ ఉంటుంది. వెనకాల రెండు ఫీట్ల ఎయిర్ పూలింగ్ టవర్స్ పెట్టారు. బ్యాక్ సైడ్ మనిషి నడవడమే కష్టం. వెనుకాల మన నిజాం ఖజాన అయిన నోట్లు ముద్రించే బిల్డింగ్ ఉన్నది. రోడ్ దాటితే రెండు, రెండున్నర ఫీట్లు కూడా ఉండదు. అద్భుతమైనటువంటి ప్రభుత్వ స్థలాలు ఉన్నటువంటి హైదరాబాద్‌లో, కారణాలు ఏమిటో తెలియదు కానీ, గతంలో పని చేసినటువంటి ప్రభుత్వాలు ఎందుకో మైండో ఓపెన్ చేసి పని చేయలేదు. నేను ముఖ్యమంత్రి అయిన తర్వాత అనేక మంది విదేశీ ప్రతినిధులు ఇక్కడకు వచ్చారు, 2,3 దేశాల వారు అయితే నా మొహం మీదనే చెప్పారు. ముఖ్యమంత్రి కార్యాలయానికి పోవాలంటే చుట్టూ తిరగాలి. సెక్రటేరియట్‌కు పోతున్నామో ఎక్కడికి పోతున్నామో అర్థమే కాదు. మొత్తం నాలుగు చక్కర్లు కొట్టి ముఖ్యమంత్రికారు పోర్టికోలోకి పోతుంది.

**10.50 ఉ.** మనం వెళ్లినా అదే పరిస్థితి ఉంటుంది అధ్యక్షా. ఇదేంటండి, మీ సచివాలయం ఈ విధంగా ఉంది, బ్రహ్మాండమైన సచివాలయం కట్టొచ్చు కదా అని కొందరంటే, మాది గొప్ప దేశం, అట్లా చేస్తే మా వాళ్లు గందరగోళంగా మాట్లాడతారు అని చెప్పా. తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల సచివాలయాలు, రాష్ట్రప్రభుత్వాల గౌరవాన్ని పెంపొందించే విధంగా అద్భుతంగా ఉన్నాయి. కిషన్ రెడ్డి గారు ఎస్సీ హాస్టల్స్‌కి మేము ప్రాధాన్యత ఇవ్వడం లేదనట్లుగా చెబుతున్నారు. చరిత్రలో ఎవ్వరూ ఇవ్వనటువంటి ప్రాధాన్యతనిచ్చి, రాష్ట్రంలో 504 రెసిడెన్షియల్‌స్కూల్స్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. ఏ గవర్నమెంట్ కూడా ఇవ్వనటువంటి టాప్ ప్రయారిటీ ఎస్సీ హాస్టల్స్‌కి ఇచ్చాము. చట్టం తెచ్చాము. చట్టం ప్రకారం అమలు చేస్తున్నాము. చాలా చిత్రవిచిత్రమైన మాటలు చెబుతున్నారు. లక్ష్మణ్ గారు, హైదరాబాద్ మొత్తం ఖరాబ్ అయిపోతుంది అన్నారు. సెక్రటేరియేట్ కట్టగానే హైదరాబాద్ ఖరాబ్ అయిపోతుందా? హైదరాబాద్‌లో బంగళాలు కట్టలేనట్లు చెబుతున్నారు. చాలా విచిత్రమైన వితండవాదన చేస్తున్నారు. వాస్తవాలు అందరికీ తెలియాలి. అందరికీ తెలియాలనే నేను ఈ క్వశ్చన్‌కి సంబంధించి ఇంటర్వీన్ అయి చెబుతున్నాను. ఇందులో ఇమిడి ఉన్నటువంటి అంశాలేమిటి అధ్యక్షా? సచివాలయం, శాసనసభ మరియు హెచ్ఓడి కార్యాలయాలు నిర్మించాలనే ప్రతిపాదన విషయం ఒకటి. ఉత్తర తెలంగాణకు జీవనాడిగా ఉన్న రాజీవ్ రహదారి వెంబడి కరీంనగర్, మంచిర్యాల నుండి అల్వాల్ దాకా గంటన్నర లోపు ప్రయాణీకులు

చేరుకుంటున్నారు. అక్కడ నుండి సిటీకి రావడానికి రెండు గంటలు పడుతుంది. హకీంపేట ఎయిర్‌పోర్ట్ దగ్గర స్ట్రక్ అయితే, సిటీలోకి రావడానికి గంటన్నర, రెండు గంటల సేపు అవుతుంది. అదీ దేవుడు మన్నిస్తేనే అవుతుంది. అదే పెళ్లిళ్ల సీజన్ అయితే, ఇంపీరియల్ గార్డెన్స్, ఇంపీరియల్‌గార్డెన్ దగ్గర ట్రాఫిక్ జామ్ అయి ఇంకా ఎక్కువ టైం కన్జ్యూమ్ అవుతుంది. దానిని విస్తరించాలి. అది డిఫెన్స్ ల్యాండ్‌గా ఉంది కాబట్టి నేను వాళ్లను అడిగాము, మీకు ప్రత్యామ్నాయ భూమి ఇస్తామని చెప్పాము. మంచో, చెడో చెప్పాము. అది కూడా వద్దా? అది కూడా తప్పా? హైదరాబాద్‌లో క్రీడా స్థలాలు లేనట్లు, ఉన్న స్థలాలను ప్రభుత్వం చేజారుస్తున్నట్లు ఒక చిత్రీకరణ చేస్తున్నారు, వితండవాదం చేస్తున్నారు. బాలయోగి స్టేడియం, గచ్చిబౌలి స్టేడియం, కోట్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి స్టేడియం, ఉప్పల్ స్టేడియం, మాసబ్‌ట్యాంక్ స్టేడియం కాకుండా 19 ఇతర పెద్ద మైదానాలు ఉన్నాయి. ఇవన్నీ ఉన్నాయి. వాటిని దేనికి వాడుతున్నాము? గచ్చిబౌలి స్టేడియం దగ్గర పద్నాలుగు అంతస్తుల భవనం వృధాగా పడి ఉంది. ఏషియన్ క్రీడలు అని నిర్మిస్తే, ఒక్క మనిషికూడా అక్కడికి వెళ్లిన సందర్భం లేదు. దానిని ఎందుకు వాడుతున్నాము. స్వయంగా వారి పార్టీకి చెందిన దత్తాత్రేయ గారు, కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు, అక్కడ తమ బిడ్డ పెళ్లి చేశారు. ఆ వివాహానికి నేను స్వయంగా హాజరయ్యాను. లక్ష్మణ్ గారు కూడా హాజరయ్యారు. విజయభాస్కర్ రెడ్డి గారి స్టేడియం, ఉప్పల్ స్టేడియంలను వాడుతున్నామా? ఏ బైసన్ పోలో గ్రౌండ్‌ను అయితే మేము ప్రతిపాదించామో, అది క్రీడా మైదానమా? ఎందుకండీ తప్పుదోవ పట్టిస్తున్నారు, ఎప్పుడైనా క్రీడలు ఆడారా, మనం జీవితంలో చూశామా? Bison Polo Ground is not a Sports Ground. It is an Army Ground. అధ్యక్షా, వాస్తవం ఏమిటంటే, అక్కడ నుండి కొద్ది దూరంలోనే హకీంపేట్ ఎయిర్‌పోర్ట్ పక్కన రెండు వందల ఎకరాల భూమిని స్పోర్ట్స్ స్కూల్ ఆఫ్ తెలంగాణ కోసం ఇచ్చాము. తెలంగాణ రాష్ట్రప్రభుత్వ క్రీడా విభాగం ఆధ్వర్యంలో ఆ భూమి ఉంది. ఇప్పుడు లైవ్‌లో ఉంది. మేము వచ్చిన తరువాత కాంపౌండ్ వాల్ మంజూరు చేశాము, ఫేజ్డ్ మ్యానర్‌లో కాంపౌండ్ వాల్ కడుతున్నారు. రెండు వందల ఎకరాల భూమి ఉంది. ఎక్కడా కూడా, క్రీడా మైదానాలను క్రీడల కోసం ఉపయోగించిన పరిస్థితి లేదు. వేరే పద్ధతులలో ఉపయోగించుకుంటున్నారు. మనది కొత్త రాష్ట్రం. మనకి ఒక స్వప్నం ఉండాలి. డ్రీమ్ ఉండాలి. ఇంకొకటి అధ్యక్షా, ఏదో అనవసరమైన ఖర్చు పెడుతున్నట్లు మాట్లాడుతున్నారు. మనం పెట్టే ఖర్చు ఎంత? అవగాహనతోనే మాట్లాడుతున్నారా? ఈరోజు ఉన్న సెక్రటేరియేట్ మొత్తం అంటే ఎంటైయిర్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన బిల్డింగ్స్ మొత్తం 9 లక్షల 16 వేల ఎస్ఎఫ్‌టిలో ఉంది. మన సెక్రటేరియేట్ సిబ్బంది సంఖ్య 1720 మంది ఇంకా పెంచుకుంటే 2000 మంది ఉంటారేమో! తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి హెచ్ఓడీలలో పనిచేస్తున్న ఉద్యోగులు మొత్తం ఆరు వేల మంది హైదరాబాదులో పనిచేస్తున్నారు. ఒక ఆఫీసు మాసబ్ ట్యాంక్‌లో, ఒక ఆఫీసు తార్నాకలో ఉంటుంది, హెచ్ఎండీఏ ఆఫీసు ఇంకెక్కడో ఉంటుంది. కొన్ని ఆఫీసులు నాంపల్లిలో ఉంటాయి. ముఖ్యమంత్రిగా నేను రెవ్యూ మీటింగ్‌లకి అధికారులను పిలిచినప్పుడు, ఏమండీ ఏమిటి విషయం అంటే, మా ఫైల్ తేలేదు అని చెబుతాడు. మళ్లీ ఆయన ఆ ఫైల్ తేవడానికి నాంపల్లో లేక సికింద్రాబాదో, హరిహర కళాభవనో లేక ఇంకొక చోటికో వెళ్లాలి. ప్రభుత్వంలో అద్భుతమైన ప్రొడక్టివ్ వర్క్ జరగాలంటే, మొత్తం సెక్రటేరియేట్, మంత్రుల ఛాంబర్లు, శాసన సభ అదే విధంగా మన హెచ్ఓడీ కార్యాలయాల భవన సముదాయాలు ఒక వరుసలో ఉంటే అద్భుతంగా ఉంటుందని చెప్పి స్థలాల కోసం సర్చ్ చేశాము. ఆ సర్చ్‌లో భాగంగా అనేక స్థలాలు పరిశీలించాము. ఇప్పుడున్న సెక్రటేరియేట్ వాస్తు గురించి మాట్లాడారు. వాస్తు గురించి కాదండీ బాబు. వాస్తు ఒక కారణం తప్ప, మొత్తం వాస్తు గురించే కాదు. ఇంకొక విషయం కూడా సభ్యులకు తెలియాలి. ఇండియాలో 54 కంటోన్మెంట్స్ ఉన్నాయి. ఈ 54 కంటోన్మెంట్లలో మన తెలంగాణ కంటోన్మెంట్‌కు ఉన్న చరిత్ర దేనికీ లేదు. కంటోన్మెంట్ అంటే మిలటరీ ఏరియా. దానికి హద్దులుంటాయి. నిర్దిష్టమైన హద్దులుంటాయి. దాంట్లోకి సివిలియన్స్‌ని అలవ్ చెయ్యరు. ఎందుకంటే అది రక్షణ శాఖ పరిధిలోకి వస్తుంది. But, here in Hyderabad we have a very typical and classical Cantonment. చాలా విచిత్రమైన కంటోన్మెంట్ మనది. అబ్జర్వ్ చేస్తే మనకి అర్థం అవుతుంది. ఒరిజినల్‌గా నిజాం రాజుల కాలంలో ఆర్మీ ప్రాంతం లంగర్ హౌజ్ అధ్యక్షా. కార్వాన్ ఏరియాలో ఉన్నటువంటి గోల్కొండ ఫోర్ట్‌ను అనుసరించుకున్నటువంటి ఇప్పుడున్నటువంటి మిలటరీ ఏరియా ఉంది. కులీకుతుబ్‌షా, గోల్కొండ, కాకతీయ రాజుల కాలంలోని మిలటరీ ఏరియా అది. ఆ తరువాత బ్రిటీష్ వాళ్లు ఈ దేశాన్ని ఆక్రమించి, మద్రాస్ రెసిడెన్సీని ఖరారు చేసిన తరువాత హైదరాబాద్‌ను నెక్స్ట్ టార్గెట్‌గా పెట్టుకున్నారు. అప్పుడు నిజాం వెళ్లి సరండర్ అయ్యాడు. అంటే ఈ నిజాం కాదు, వాళ్లతాతో ముత్తాతో అధ్యక్షా. I think $4^{th}$ or $5^{th}$ Nizam. ఆయన బ్రిటీషర్‌కి సరండర్ అయితే, మా రాజ్యం తీసుకోకండి, మీకు సబార్డినేట్‌గా ఉంటామని చెబితే, మీరు తిరుగుబాటు చెయ్యరని నమ్మకం ఏమిటి, మిమ్మల్ని ఎట్లా నమ్మాలి అంటే, మీ ఇష్టం, ఏదైనా కండీషన్ పెట్టండి అని అన్నారు. ఆ కండీషన్ ప్రకారం వాళ్లు కోరింది ఏమిటంటే, మా రెసిడెంట్ కమీషనర్ హైదరాబాద్‌లో మీ దగ్గర ఉంటారు, డే టు డే మిమ్మల్ని ఎగ్జామిన్ చేస్తారు అదే విధంగా మా బ్రిటీష్ మిలటరీ ప్రెసిడెంట్స్ హైదరాబద్‌లో ఉండాలి అని చెప్పారు. ఆ నిబంధనకు

నిజాం సరండర్ అయితే వచ్చినటువంటి కంటోన్మెంట్, బొల్లారం కంటోన్మెంట్ అధ్యక్షా. నేను ప్రధాన మంత్రి గారికి చెప్పాను. మనోహర్ పారికర్ గారికి, అరుణ్ జైట్లీ గారికి, ఇప్పుడు డిఫెన్స్ మినిస్టర్‌గా ఉన్న నిర్మలా సీతారామన్ గారికి నేను చెప్పాను. దేశానికి సంబంధించిన రక్షణ వ్యవస్థ కాబట్టి గౌరవ ప్రదంగా ఊరుకుంటున్నాము మీరు ఎక్కువ తమాషా చేస్తే మేమే కోర్టుకు వెళ్తాము అసలు ఆ భూమి అంతా మాదే, మా పేరు మీదే ఉంది, బొల్లారం కంటోన్మెంట్‌పై మీ పెత్తనం ఏమీ లేదు, మీరు ఒక అగ్రిమెంట్ కూడా ఇచ్చారు మాకు అని నిజాం చెప్పడం జరిగింది. Actually Nizam facilitated to stay the British Army. అంతే తప్ప నిజాం భూములు బదలాయించలేదు. వారికి దారాదత్తం చెయ్యలేదు. స్వతంత్ర్యం వచ్చిన తరువాత, పోలీస్ యాక్షన్ తరువాత దానిని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా టేకోవర్ చేసుకుంది తప్ప, భూహక్కుల బదలాయింపు జరగలేదు. ఇది చరిత్ర, ఇది వాస్తవం. ఇది రక్షణ డిపార్ట్‌మెంట్ కిందకి వస్తుంది. మొత్తం దేశాన్ని రక్షించేది కాబట్టి దానికి మనం జాగా ఇవ్వాలి. ఎందుకంటే మనకు చరిత్ర ఉంది. We are the Second largest Host to the Defence Institutions. దేశంలో కర్నాటక తరువాత డిఫెన్స్‌కి సంబంధించిన రెండవ పెద్ద హోస్ట్ మన రాష్ట్రమే. డీఆర్‌డీఓల్, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ వంటివి మన దగ్గర చాలా ఉన్నాయి. అందరికీ తెలుసు. మనం ఇచ్చాము. రక్షణ వ్యవస్థ మీద ఉండే గౌరవం కొద్దీ మనం ఉన్నాము. మీరు చెప్పిన క్రీడా మైదానం మనది కాదు. దాని పేరు జింకానా గ్రౌండ్స్. ఈ జింకానా గ్రౌండ్, బైసన్ పోలో గ్రౌండ్ రెండూ కలిసి ఉంటాయి. ఆ రెండూ 71-72 ఎకరాల స్థలం ఉన్నాయి. మధ్యలో ఒక నాలా ఉంది. అది హుస్సేన్‌సాగర్‌లో కలుస్తుంది. ఇది దాని కంపోజిషన్. మొత్తం జాగాను పరిశీలించిన తరువాత సిటీ ట్రాఫిక్ కంజెషన్, మెట్రో రైల్ లైన్స్, ఓఆర్ఆర్ అందుబాటుని దృష్టిలో పెట్టుకొని, తెలంగాణ జిల్లాల నుండి చేరుకోడానికి ఉన్న సౌలభ్యం కోసం చేస్తున్నాము. అసెంబ్లీ భవనం అధ్యక్షా. మనం ఇక్కడున్నాము. మన అసెంబ్లీ భవనం ఎట్లా ఉంది అధ్యక్షా. ఏ పద్ధతిలో ఉందండీ?

(ఈ సందర్భంగా బీజేపీకి చెందిన శ్రీ చింతల రాంచంద్రారెడ్డి నుండి అంతరాయం)

నేను చెబుతున్నాను కదా, మీరు వినాలి కదా. అంత తొందర ఎందుకు? నేను అసెంబ్లీలోనే మాట్లాడుతున్నా కదా, వేరే ఎక్కడా మాట్లాడడం లేదు కదా. మీకు కూడా అవకాశం ఇస్తారు. మీరు అరవడం ఎందుకు, మీరు మైక్ తీసుకొని పావుగంట సేపు మాట్లాడవచ్చు. ఎవరు వద్దన్నారు? దానికి అరవడం ఎందుకండీ? ఎందుకు అరుస్తున్నారు?

అధ్యక్షా, మనతో విడిపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం యొక్క మ్యాప్స్ మనం చూస్తున్నాము. బెంగళూరు విధాన సభ అనేది ఒక ల్యాండ్ మార్క్ అధ్యక్షా. మనం ఎవరం వెళ్లినా, వాళ్లు చాలా గర్వంగా బెంగళూరు విధానసభకు తీసుకెళ్తారు. నేను వెళ్లినప్పుడు కూడా ఫోటో దిగాను. అందరూ దిగుతారు. అప్పుడున్న పరిస్థితులలో మన అసెంబ్లీ భవనాన్ని నిజాం నిర్మించారు. ఆ తరువాత చెన్నారెడ్డి గారు 1978 లో ఫౌండేషన్ వేసి, ఇప్పుడున్న ఈ భవంతిని నిర్మించారు. అధ్యక్షా, ఇక్కడే ఉంది. మనం బయటకి వెళ్లి చూడొచ్చు. తమరు దిగే పోర్టికో, నేను దిగే పోర్టికో ఏ విధంగా ఉందో చూడండి. అక్కడ నుండి కౌన్సిల్‌కి వెళ్లాలి. దారి ఎట్లా ఉంది అధ్యక్షా? నేను వచ్చే సరికి తమరి కారును ఎండలో పెడతారు. తమరి కారు, డెప్యూటీ స్పీకర్ గారి కారు, లెజిస్లేటివ్ మినిస్టర్ గారి కారు ఎక్కడ ఉంటాయి? ఇక్కడే కదా మనకు ముందు కనబడతాయి. గొప్పగా ఉందా మీకిది?

**11.00 ఉ.**

(బిజెపి సభ్యులు శ్రీ చింతల రాంచంద్రారెడ్డి గారి నుంచి అంతరాయం)

**శ్రీ కె. చంద్రశేఖర్ రావు:-** ఆలోచనా స్థాయి అని చెప్పాను. It is nothing un-parliamentary. This is your thinking level అని చెప్పాను. It is nothing wrong.

(బిజెపి సభ్యులు శ్రీ చింతల రాంచంద్రారెడ్డి గారి నుంచి అంతరాయం)

**మిస్టర్ స్పీకర్:-** రాంచంద్రారెడ్డి గారూ మీరు కూర్చోండి. Please resume your seat.

**శ్రీ కె. చంద్రశేఖర్ రావు:-** అధ్యక్షా, హైదరాబాదు వంటి నగరాలు కలిగి ఉండే రాష్ట్రాలు నేషనల్ క్యాపిటల్ పక్కన పెడితే మన దేశంలో కేవలం అయిదు రాష్ట్రాలు మాత్రమే ఉన్నాయి. మన దేశంలో పేరుకు 29 రాష్ట్రాలు, అయిదారు కేంద్రపాలిత ప్రాంతాలున్నప్పటికీ గొప్ప చారిత్రక నగరాలను కలిగి ఉండే భాగ్యం ఇండియాలో కలిగి ఉండే అయిదు రాష్ట్రాలైన చెన్నై, బెంగళూరు, తెలంగాణ, కోల్‌కత్తా, ముంబాయి కావచ్చు. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న ఢిల్లీని పక్కన పెడితే out of six Metro Citiesలలో ఢిల్లీ ఒకటి కాగా మిగిలిన అయిదింటిలో హైదరాబాదు నగరం ఒకటి. This is an International City. హైదరాబాదు లాంటి నగరాన్ని కలిగి ఉండటం మన అదృష్టం, మన సౌభాగ్యం. ఈ హైదరాబాదు నగరంలో ఒక మంచి కల్చరల్ సెంటర్ ఉన్నదా? ఎప్పుడో స్వాతంత్ర్యం వచ్చినప్పుడు రవీంద్రనాథ్ ఠాగూర్ గారు కట్టించిన రవీంద్రభారతి తప్ప మన స్థాయికి తగినట్లుగా ఒక మంచి ఆడిటోరియం ఉన్నదా? హైదరాబాదు నగరం దక్షిణ భారతదేశానికి ముఖద్వారంగా ఉంటుంది. ఆ గౌరవం, ఇమేజ్ మనకు ఉండొద్దా? ప్రతి సంవత్సరం జరిపే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌ను ఎక్కడ జరుపుకుంటున్నాము? అక్కడొకటి, అక్కడొకటి విసిరేసినట్లుగా ఉంటాయి. ఒక పెద్ద మ్యూజిక్

concert ఏర్పాటు చేసుకోవాలంటే ఎక్కడ చేసుకోవాలి? అద్భుతమైన సన్నివేశాలను జరుపుకోవాలంటే ఎక్కడ జరుపుకోవాలి? మనం కొత్త రాష్ట్రాన్ని సాధించుకున్నాం కాబట్టి ఒక ఇంటిగ్రేటెడ్ మోడల్‌గా నిర్మాణాలు చేసుకోవాలి. మొత్తం 23 జిల్లాల ఆంధ్రప్రదేశ్ పరిపాలన చేసిన సెక్రటేరియట్ స్థలమే 9 లక్షలా 16వేల ఎస్.ఎఫ్.టి. ఇప్పుడు మనం కొత్తగా సెక్రటేరియట్ భవనాన్ని 6 లక్షల ఎస్.ఎఫ్.టిలో కనీసం 3వేల ఎస్.ఎఫ్.టిలో నిర్మాణం చేపట్టినా రూ.180 కోట్లు ఖర్చు అవుతుంది. తెలంగాణ రాష్ట్రం రూ.180 కోట్లు భరించలేని స్థితిలో ఉన్నదా? 4వేల ఎస్.ఎఫ్.టి నిర్మాణం చేపట్టినా రూ.240 కోట్లు అవుతుంది.

కౌన్సిల్ భవనానికి సంబంధించి చూస్తే ఢిల్లీలో ఉన్న పార్లమెంటరీ కాన్సెప్ట్‌లో ఇంకా కొంచెం మోడ్రన్‌గా ఇటు అసెంబ్లీ భవనం మధ్యన ఒక సెంట్రల్ హాలు, ఆ పక్కన కౌన్సిల్ హాలు, దాని పక్కన లైబ్రరీ, మంచి పార్కింగు ఉండే విధంగా నిర్మించుకుందామని మాకు ఆలోచన ఉన్నది. ఇది తప్పా అని అడుగుతున్నాను. 70 ఎకరాల స్థలం చుట్టూ నాలుగు రోడ్లు ఉన్నాయి. ఎక్కడినుంచైనా అప్రోచ్ ఉన్నది. ఓఆర్ఆర్ నుంచి కూడా చాలా సులువైన అప్రోచ్ ఉన్నది. మొత్తం దానిని నాలుగు భాగాలుగా అంటే ఒకటి సచివాలయం, రెండవది హెచ్ఓడీల కాంప్లెక్స్, చాలా దగ్గరగా అందుబాటులో ఉండే విధంగా, ప్రభుత్వ పనితీరు మెరుగుపడే విధంగా మంత్రిగారు, వారి సెక్రటరీ మొత్తం డిపార్ట్‌మెంట్ అంతా ఒక ఫ్లోర్ వచ్చే విధంగా చాలా మోడ్రన్‌గా చాలా చక్కగా ఈజీగా టర్నవుట్ కావడానికి ఎవరి టైం వృథా కాకుండా చేద్దామనే ఆలోచనలో ఉన్నాము. దాని పక్కనే అసెంబ్లీ భవనం నిర్మించాలి. దాని పక్కనే పది, పదిహేను ఎకరాల స్థలం పార్కింగుకు కేటాయించాలి. ఇవన్నీ చాలా ఆలోచించి నిర్ణయించుకున్నవి. న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో హెచ్ఓడి కాంప్లెక్స్ కడదామని ఆలోచన చేశాం. ఇప్పటికే అక్కడ జరిగే పనులను కూడా ఆపామనే విషయం గౌరవ సభాపతి గారికి కూడా తెలుసు. హెచ్ఓడి భవనాలను ఒక్క దగ్గరకి తేగలిగితే మంత్రులకు, ప్రభుత్వానికి, హెచ్ఓడిలకు చాలా సమన్వయం ఏర్పడుతుంది. హెచ్ఓడిల వద్దకు వందలు, వేల సంఖ్యలో డిగ్నిటరీలు వస్తారు కాబట్టి సెక్రటేరియట్ డిగ్నిటీ పోతుందని కాబట్టి కొద్ది దూరంలో హెచ్ఓడి భవనాలను నిర్మించమనే చర్చ గతంలో జరిగింది. మొట్ట మొదట మేం ఆలోచించిన ప్రకారం మంత్రుల భవనాలు, సెక్రటేరియట్ దానిని అనుసరించుకొని అదే ఫ్లోర్‌లో సెక్రటేరియట్ అంటే పెద్ద రష్ ఉంటుంది, గందరగోళం ఏర్పడుతుంది, దాని గౌరవం కాపాడాలని చెబితే సెక్రటేరియట్ కాంప్లెక్స్ పక్కన కడదామని అనుకున్నాము. తెలంగాణ కళాభారతి, సెక్రటేరియట్, శాసనసభ సముదాయము ప్లస్ హెచ్ఓడి కాంప్లెక్స్ కలిపి కట్టుకుంటే అద్భుతమైన పని జరగడంతోబాటు విజిటర్స్‌కు కూడా వెసులుబాటు ఉంటుంది. మంత్రులందరూ ఒక్కచోట దొరుకుతారు, డిపార్ట్‌మెంట్ మొత్తం ఒక్కచోట దొరుకుతుంది, కార్యాలయాలన్నీ ఒక్కచోట ఉంటాయి, ఇప్పుడు ఆ సదుపాయం లేదని అనుకున్నాము. మొత్తం అసెంబ్లీ స్థలం 7 ఎకరాలు. మ్యాపులో మాత్రం మొత్తం 17, 18 ఎకరాలుగా చూపిస్తారు. హార్టీకల్చర్ డిపార్ట్‌మెంటుకి కేటాయించిన ఆరేడు ఎకరాలు కూడా కలిపి అసెంబ్లీ కింద చూపెడతారు. వాస్తవానికి శాసనసభ భవనాలు సెట్ యుటిలైజేషన్‌లో ఉన్నది 7 ఎకరాలు. ఇందులో కూడా కరెక్ట్ ఎఫెక్టివ్ యూజ్‌లో వంకర, టింకర లేకుండా ఉన్నది అయిదుంబావు ఎకరాలు. నగరం మధ్యలో మంచి హెరిటేజ్ భవనం కాబట్టి దీనిని కూడా ఒక సెంటర్‌గా వాడుకునేందుకు వీలుగా ఉంటుందని భావించి జింఖానా మైదానంలో ఒక పెద్ద కాంప్లెక్స్ నిర్మిద్దామని ఆలోచన చేశాం. దీని గురించి ప్రతిపక్షసభ్యులు మాకు క్రీడల పట్ల ఆసక్తి లేనట్లు రకరకాలుగా ప్రచారం చేశారు. ఆ జింఖానా మైదానం కూడా కంటోన్మెంట్ అంటే కేంద్ర ప్రభుత్వ లీజు మీద మన రాష్ట్ర క్రీడా సంస్థకు లీజుమీద ఉన్నది తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఓనర్ కాదు.

కాబట్టి ఇవన్నీ పరిశీలన చేసి ప్రభుత్వం సెక్రటేరియట్ కడతామంటే తిమ్మిని బమ్మిచేసి, గందరగోళం చేసి పద్ధతిగా లేదనడమే కాకుండా అదొక వృథా ఖర్చు అన్నట్లుగా మాట్లాడుతున్నారు. ఇప్పుడున్న సెక్రటేరియట్‌లో ఒకటే వీడియో కాన్ఫరెన్స్ హాలు ఉన్నది. ఒకరోజు కేబినెట్ సమావేశం ఏర్పాటు చేసుకున్నప్పుడు ఎక్కువ సమయం పడుతుందనే ఉద్దేశంతో మంత్రులకు, సెక్రటరీలకు, హెచ్ఓడీలకు భోజనం ఏర్పాటు చేయమని చెబితే ఆ భవనంలో వాళ్లకు భోజనం ఏర్పాటు చేయడానికి కూడా స్థలం లేక మ్యారియట్ హోటల్‌కి వెళ్లి భోజనం చేశాము. ఇటువంటి సమస్యలన్నీ గమనించిన తరువాతనే కొత్త సెక్రటేరియట్ కట్టాలని ఆలోచన చేయడం జరిగింది. కిషన్ రెడ్డిగారు చెప్పినట్లుగా ఇప్పుడున్న సెక్రటేరియట్ నగరం మధ్యలో బ్రహ్మాండమైన స్థలంలో ఉన్నది. దానిని కూడా ఇతర రకాలుగా ఉపయోగించుకుంటాము. ఇప్పుడున్న భవనాలను ప్రజా సంక్షేమం కోసం, ప్రజా కార్యక్రమం కోసం అద్భుతంగా వాడుకుంటాము.

మన డిజిపి కార్యాలయం ఎలా ఉందంటే మనం వస్తుంటే మన మీద పడుతుందేమో అన్నట్లుగానే ఉన్నది. దాని గేటు, దాని వ్యవస్థ ఎలా ఉందండీ? ముంబయి నగరం మూడు వైపులా సముద్రం ఉండి అంత టైట్ ప్లేస్ అయినా వాళ్ల పోలీస్ హెడ్‌క్వార్టర్స్ నారిమన్ పాయింట్‌లో చాలా అద్భుతంగా ఉన్నాయి. అటువంటి మంచి కార్యాలయాలు మన రాష్ట్రంలో ఉండొద్దా? వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని మంచి భవనాలను నిర్మిద్దామని అనుకున్నాము. ఇది వాదోపవాదాలకు సంబంధించిన అంశం కాదు. మేం డిఫెన్స్ నుంచి

అడిగిన 151 ఎకరాలలో రాజీవ్ రహదారి విస్తరణ కూడా ఉన్నది. ఖచ్చితంగా పి.వి. నరసింహారావు హైవే ఒకటి ఆ రోడ్డు విస్తరణకు వస్తే మొత్తం ఉత్తర తెలంగాణ జిల్లాల ప్రజలు చాలా తొందరగా నగరానికి చేరుకునే అవకాశముండటంతోబాటు వారి టైం సేవ్ అవుతుంది మరియు ఫ్యూయల్ కూడా సేవ్ అవుతుంది. అదే విధంగా మేడ్చల్ హైవేను కూడా విస్తరించాల్సిన అవసరమున్నది. కొంతమేరకు స్కైవే రావాల్సిన అవసరమున్నది. దాంట్లో కూడా కొంత డిఫెన్స్ ల్యాండ్ ఇన్వాల్వ్ అయి ఉన్నది. దానిని కూడా రాష్ట్ర ప్రభుత్వానికేటాయించమని మేం అడిగాము. ఏ ఒక్క విషయాన్నో దృష్టిలో పెట్టుకొని కానీ ఏ ఒక్క విషయం కోసమో అడిగింది కాదు. ఈ 151 ఎకరాలలో ఈ కార్యక్రమాలన్నీ ఇమిడి ఉన్నాయి. సెక్రటేరియట్, శాసనసభ, హెచ్ఓడి వంటివన్నీ కలిపి ఉన్నాయి. అదే విధంగా రోడ్ల విస్తరణ కూడా ఉన్నది. వారు అడిగిన దానికి మేం ఇప్పటికే సమాధానం ఇచ్చాము. వారు కొంత వితండ వాదం చేస్తే మేం లేఖ ద్వారా మరియు ప్రత్యక్షంగా కూడా చెప్పిందేమిటంటే సంవత్సరానికి రూ.30 కోట్లు lease చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి చెప్పింది. దానికి రాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోలేదు. వారి సమాధానం కోసం మేం వెయిట్ చేస్తున్నాము. వారి సమాధానం వస్తే దానిని బట్టి భవిష్యత్ చర్యలు తీసుకుంటాము.

**11.10 ఉ.** ఎవరైనా సరే ఏదైనా వాదించవచ్చు, వాదోపవాదాలు ఉంటాయి. కొందరికి కొన్ని అభిప్రాయాలు ఉంటాయి. కొందరు కొంతకి సెటిల్ అయి ఉంటారు. కొంత మంది ఇంకా అద్భుతంగా ముందుకు పోతారు. ఒకనాడు తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన ప్రయత్నంలో చాలా మంది తెలంగాణ రాదని ఊరుకున్నారు. కానీ, మేము ప్రయత్నం చేసి చూద్దామని బయలు దేరాము దేవుడి దయ వల్ల తెలంగాణ వచ్చింది.

(కొంత మంది ట్రెజరీ బెంచీ సభ్యులు బల్లలు చరిచారు)

అదే విధంగా ఈ రోజు వచ్చిన తెలంగాణ కూడా అద్భుతమైన రాష్ట్రంగా భారతదేశంలో గొప్పగా ఉండాలి. I am very happy. యంగెస్ట్ స్టేట్ అయినప్పటికీ, వరుసగా ఈవోడీబిల్లో మళ్లీ మనకే అవకాశం వచ్చింది. మనమే ఇండియాలో నెం.1గా ఉన్నాము.

(కొంత మంది ట్రెజరీ బెంచీ సభ్యులు బల్లలు చరిచారు)

సెల్ఫ్ ఎకనామిక్ గ్రోత్‌లో ఎస్ఓఆర్‌లో నెం.1గా ఉన్నాము. గొప్ప చారిత్రక నగరంగా ఉండి, ఇంత గొప్ప స్థలం ఉండి, ఇంత అద్భుతంగా ఉండి గొప్ప సచివాలయం కలిగి ఉండాలని, గొప్ప హెచ్ఓడీ కాంప్లెక్స్ కలిగి ఉండాలని, గొప్ప శాసనసభ కాంప్లెక్స్ ఉండాలి, మంచి వెసులుబాటుతో ఉండాలని చేస్తున్నామే తప్పా ఏదో చేయాలని చేయడం లేదు. శాసనసభ, సెక్రటేరియట్, హెచ్ఓడీ, కళాభారతి కాంప్లెక్స్‌ల నిర్మాణాలన్నింటికి కూడా రూ.500 కోట్ల రూపాయల లోపే ఖర్చౌతుంది. They will not exceed Rs. 500 crores. మొదటి దశలో శాసనసభ, సచివాలయాన్ని నిర్మించుకుంటాము. రెండవ దశలో హెచ్ఓడీ కాంప్లెక్స్‌లను కట్టుకుంటాము. దాని తరువాత For the information of the Members I am telling. సభ్యుల ఫెసిలిటి కోసం చెబుతున్నాను. ఇప్పుడు హైదరాబాదులో ఉన్న మొత్తం ప్రభుత్వ కార్యలయాలు అన్ని కలిపి వివిధ ప్రాంతాల్లో 270 ఎకరాల విస్తీర్ణంలో ఉన్నాయి. వాటిలో కొన్ని చాలా వాల్యుబుల్ ప్లేసెస్‌లో ఉన్నాయి. వాటన్నింటిని కూడా మీరు చెప్పిన ఎస్‌సి, బిసి, హాస్టల్స్ కోసం మరియు కమ్యూనిటీ హాల్స్‌కోసం ఉపయోగిస్తాము. హైదరాబాద్‌లో ఉండాల్సినంత గొప్పగా కమ్యూనిటీ హాల్స్ లేవనే విషయం హైదరాబాదుకి చెందిన గౌరవసభ్యులకు తెలుసు. ఆ భవనాలన్నింటి అమ్మేసి డబ్బులు చేసుకునే విధంగా కాకుండా ఆయా బస్తీల, కాలనీల ప్రజలకు అద్భుతంగా ఉపయోగపడే విధంగా ఆ 270 ఎకరాల స్థలాలను వినియోగించాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నది. వీటిని తీసుకొని పోయి బైసన్‌పోలో గ్రౌండ్‌లో పెట్టి గందరగోళం చేసే పరిస్థితి లేదు. ఇంటిగ్రేటెడ్ అప్రోచ్‌తో తీసుకున్న మంచి నిర్ణయం ఇది. మరో 60-70 సంవత్సరాల వరకు ఉపయోగపడే రీతిలో అద్భుతంగా చేయాలని అనుకున్నాము. ఈ ఆలోచన కూడా కొత్తది కాదు. There is record. ప్రస్తుత సెక్రటేరియట్‌ని ఉన్న ప్రాంతం నుంచి మార్చాలనేది నా ఒక్కడి ఆలోచన కాదు. నీలం సంజీవ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఈ సెక్రటేరియట్ వద్దని, ఇక్కడి నుంచి తీసేయాలని పాటిగడ్డ కాలనీ ప్రాంతాన్ని, ప్రస్తుతం ఎర్రమంజిల్ ఉన్న ప్రాంతాన్ని ముఖ్యమంత్రిగా వారు స్థల పరిశీలన చేసినప్పటికీ, ఎందుకో విరమించుకున్నారు, కట్టలేదు. బ్రహ్మానంద రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా సెక్రటేరియట్ కన్వీనియంట్‌గా లేదని, బిల్డింగ్ హాఫ హజార్డ్‌గా కట్టారని, దీనిని మార్చాలని వారు కూడా ప్రయత్నం చేశారు. కానీ, తెలంగాణ ఉద్యమం విజృంభించడం వల్ల దానిని కట్టలేకపోయారు. అది అంతే పెండింగ్‌లో ఉంది. అది అలా కొనసాగింది. సెక్రటేరియట్‌లోని ఒక్క భవనం కూడా జిహెచ్ఎంసి అనుమతి తీసుకోలేదు, ఒక్క బిల్డింగ్ కూడా నియమనిబంధనలకు సరిపడా లేదు. నేను ఆ మ్యాప్‌ని ఇచ్చాను. అది సభ్యుల ముందు ఉన్నది. ఫైర్ యాక్సిడెంట్ జరిగితే ఫైర్ ఇంజన్ తిరిగే పరిస్థితి సెక్రటేరియట్‌లో లేదు. ఫైర్ యాక్సిడెంట్ జరిగితే ఫైర్ ఇంజన్‌ని ఎఫెక్టీవ్‌గా వాడుకునే పరిస్థితి లేదు. ఉండాల్సిన వసతులు, ఉండాల్సిన పార్కింగ్ స్థలాలు లేవు. కావున, వాటిని అలాగే ఉంచి, మంచి సెక్రటేరియట్‌ని నిర్మించి దీనిని ఏవిధంగా వాడుకోవాలనేది తరువాత నిదానంగా ఆలోచించుకొందామని ప్రభుత్వం ఈ సంకల్పం చేసింది. కేంద్రాన్ని అడిగాము. వాదోపవాదాలు, అభిప్రాయాలు ఉంటాయి, ఒకరికి

ఒక అభిప్రాయం, మరొకరికి మరొక అభిప్రాయం ఉంటుంది. ప్రభుత్వంగా మేము చేయాలనుకున్నది ఖచ్చితంగా చేస్తాము. ప్రజలకు చెబుతాము. మేము చేసింది మంచిదా, చెడ్డదా అనేది ప్రజా కోర్టులో ప్రజలు నిర్ణయిస్తారు. అంతమాత్రానికి వెయిట్ చేయాలి కానీ, చేయనే వద్దు, మేము చేయనే చేయనీయం, అంటే అది కుదిరే పని కాదు. అది ప్రజాస్వామ్యం కాదు. We are a voted Government. We are representing the State. తప్పకుండా కేంద్రం అనుమతి ఇవ్వగానే వెనువెంటనే ప్రధానమంత్రిగారితో సెక్రటేరియట్‌కు పునాది రాయి వేయించి ఖచ్చితంగా సెక్రటేరియట్ నిర్మాణం చేస్తాము. ఒక అద్భుతమైన చారిత్రక కట్టడాన్ని తెలంగాణ ప్రజలకు అందిస్తాము, మరో 100 సంవత్సరాల దాక ఈ రాష్ట్రానికి టింకర, టంకర లేకుండా అద్భుతంగా ఉండేలా నిర్మిస్తాము. మేము చేసేది మంచా, చెడ్డా అనేది ప్రజలు నిర్ణయిస్తారు, ప్రజా కోర్టులోకి పోదాము. ప్రజలే నిర్ణయిస్తారని మనవి చేస్తున్నాను.

(సభ్యులు శ్రీ లక్ష్మణ్ గారు మైక్ ఇవ్వాలని కోరడం జరిగింది)

**మిస్టర్ స్పీకర్:-** లక్ష్మణ్ గారూ, సభ్యులు రామచంద్రారెడ్డి గారు మాట్లాడిన తరువాత మీకు అవకాశం ఇస్తాను.

**శ్రీ చింతల రామ చంద్రా రెడ్డి ః–** అధ్యక్షా, ముఖ్యంగా గౌరవ ముఖ్యమంత్రి గారు మాటల ద్వారా ఈ రకంగా పబ్లిక్‌ని ఆకట్టుకోవాలి అనే ఉద్దేశంతో వారికి ఉన్న చాతుర్యం మరెవరికి లేదనే విషయం యావత్ తెలంగాణ ప్రజానీకం గమనిస్తున్నారు. ఇప్పుడు ఉన్న సెక్రటేరియట్‌లో ఫైర్ ఇంజన్ ఏవిధంగా తిరగ గలదని ముఖ్యమంత్రి గారు ప్రశ్నించారు. 1948 సంవత్సరంలో జరిగిన రాష్ట్ర ఆవిర్భావం నుండి నేటి వరకు ఎప్పుడైనా ఈ సెక్రటేరియట్‌లో ఫైర్ ఇన్సిడెంట్ జరిగిందా?

(ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం)

**శ్రీ చింతల రామ చంద్రా రెడ్డిః–** అధ్యక్షా, ఈనాడు ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ,

**మిస్టర్ స్పీకర్ః–** ప్లీజ్ సైలెన్స్.

(ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం)

**శ్రీ చింతల రామ చంద్రా రెడ్డిః–** అధ్యక్షా, హైదరాబాదు చరిత్ర మీకు తెలియదు, నేను హైదరాబాదులో పుట్టిన వాడిని. దయ చేసి సభ్యులు నేను చెప్పేది వినండి.

(మైక్ కట్ చేయబడింది)

**శ్రీ కె. చంద్రశేఖర్ రావుః–** అధ్యక్షా, వితండ వాదం వద్దని చెప్పాను.

(చింతల రామచంద్రా రెడ్డిగారు మైక్ ఇవ్వాలని కోరడం జరిగింది)

**మిస్టర్ స్పీకర్ః–** రామచంద్రా రెడ్డి గారు మీకు అవకాశం ఇస్తాము.

(అంతరాయం)

**శ్రీ కె. చంద్రశేఖర్ రావుః–** అది వారి ఛాయిస్. సెక్రటేరియట్‌లో ఒక్కసారి కాదు అనేకసార్లు ఫైర్ యాక్సిడెంట్‌లు జరిగాయి, ఫైల్స్ కాలిపోయాయి, ఆ మాటా చెప్పాలని అనుకున్నాను కానీ పొడుగు అవుతుందని చెప్పలేదు. సెక్రటేరియట్‌లో ఉండే కాగితాలు, దస్త్రాలు, ఫైల్స్ చాలా అమూల్యమైనవి ఉంటాయి. బి బ్లాకే కాలిపోయింది, ఎల్ బ్లాక్‌లో ఫైల్స్ కాలిపోయాయి, రికార్డులు మాయమయ్యాయి, తాటికాయంతా అక్షరాలతో పెద్ద పెద్ద హెడింగ్స్ వార్తా పత్రికల్లో వచ్చాయి. సెక్రటేరియట్‌కి సంబంధించిన విషయాలను ఎలా పడితే అలా మాట్లాడటానికి ఉండదు. There is history. There is a track record. ప్రస్తుతం ఉన్న సెక్రటేరియట్‌లో ఫైల్స్ భద్రపరిచే వ్యవస్థ కూడా లేదు, దానికి ఉండాల్సిన సేఫ్టీ కూడా లేదు, ఐటి అయ్యింది, అంతా బ్రహ్మాండం అయిందని చెప్పారు. బ్యాకప్ మెకానిజమ్ ఉన్నదా, డిజాస్టర్ మెకానిజమ్ ఉన్నదా, సెక్రటేరియట్ రికార్డులు డిజిటలైజ్ అయ్యాయా, సర్వర్‌లను మరో ఆల్టర్నేట్ ప్లేస్‌లో పెట్టారా, ఉండాల్సిన పద్ధతిలో లేదు కాబట్టి అత్యంత ఆధునిక యుగంలో ఉండాల్సిన పద్ధతిలో సెక్రటేరియట్ కడదామనేది మా ఆలోచన. ఫైర్ ఇన్సిడెంట్స్ జరిగాయి, ఫైల్స్ కాలిపోయిన చాలా సందర్భాలు ఉన్నాయి. వాటిని దృష్టిలో పెట్టుకొని సభ్యులు మాట్లాడితే మంచిది.

(సభ్యులు శ్రీ లక్ష్మణ్ గారు మైక్ ఇవ్వాలని కోరడం జరిగింది)

**మిస్టర్ స్పీకర్ః–** లక్ష్మణ్ గారూ, రామచంద్రారెడ్డి గారు పూర్తి చేసిన తరువాత మీకు సమయం ఇస్తాను.

**డా కె. లక్ష్మణ్ః–** అధ్యక్షా, ముఖ్యమంత్రి గారూ, మా ఆలోచన స్థాయి తక్కువగా ఉండవచ్చు. ఇది మా ఆలోచన మాత్రమే కాదు. హైదరాబాదు ప్రజల ఆలోచన. ప్రజాస్వామ్యంలో ప్రజల ఆలోచనను కూడా పరిగణనలోకి తీసుకున్నప్పుడే మన హుందాతనం, మన గొప్పతనాన్ని అది చాటి చెబుతుంది. ఎవరో చెబితే మేము వినాల్సిన అవసరం లేదని, మేము చేసే విధంగా చేస్తామని అంటే మాకేమీ అభ్యంతరం లేదు. ప్రజలే నిర్ణయిస్తారు. ప్రజలే నిర్ణేతలు. వివేక్ జైసింహ హైదరాబాదు గొప్ప క్రికెటర్. ఎమ్.ఎల్. జైసింహ ఇండియా క్రికెట్ టీముకు క్యాప్టెన్‌గా పని చేశారు. అతని కుమారుడు హైకోర్టులో వ్యాజ్యం వేశారు. నేనో క్రికెటర్‌గా, గ్రౌండ్‌లో ఆడిన వ్యక్తిగా చెబుతున్నాను. ముఖ్యమంత్రి గారు అది గ్రౌండా?

( సభ్యులు శ్రీ ఏనుగు రవీందర్ గారి నుంచి అంతరాయం)

డిఫెన్స్ మినిస్టర్ రాసిన ఉత్తరంలో How the Chief Minister misleads the Houses. అనే దానిని చెబుతాను. మీకు ఇచ్చిన లెటర్‌లోనే , For changing the view of the Polo Ground and Gymkhana Ground from sports and out-door activities for construction of the State Government's Secretariat the PMO's approval is necessary. ఇది అవునా, కాదా. బాధ్యత కల్గిన వ్యక్తి అయిన ముఖ్యమంత్రి గారు సభను ఈ విధంగా మిస్‌లీడ్ చేయడం, అది క్రీడా మైదానమే కాదు, అక్కడ క్రీడలే ఆడలేదు, ఈ విధంగా మాట్లాడటం అంటే ..

(ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం)

**మిస్టర్ స్పీకర్ :-** సైలెన్స్ ప్లీజ్.

**డా॥ కె. లక్ష్మణ్:–** అధ్యక్షా, హైదరాబాదులో ఇన్ని స్టేడియంలు ఉన్నాయి. అవి ఉపయోగకరంగా లేవంటే లేదంటే Who is responsible for it? గత మూడున్నర సంవత్సరాలుగా, క్రీడాకారులకు మీరు ఇచ్చిన ప్రోత్సాహం ఏమిటి, క్రీడా రంగానికి మీరు కేటాయించిన బడ్జెట్ ఎంత?

**11.20 ఉ.** అంతర్జాతీయ క్రీడలు జరిగిన హైదరాబాదు ఇది. మీరు వచ్చిన తరువాత జరగలేదంటే అది మీ నిర్వాకం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఈ స్టేడియంలోనే ఏషియన్‌గేమ్స్ గొప్పగా జరిగాయి. హైదరాబాద్ ఎంతో మంది స్పోర్ట్స్ స్టార్స్‌ని ప్రొడ్యూస్ చేస్తోంది. ఈరోజు స్టేడియంలు పని చేయడం లేదు, స్టేడియంలో పెళ్లిళ్లు జరుగుతున్నాయని మీరంటే దానికి ఎవరు బాధ్యులు? మీరు కాదా, ముఖ్యమంత్రి గారు ఆ విషయం మాట్లాడకుండా బుల్డోజ్ చేసే విధానం మంచిది కాదు. ఇదేం పద్ధతండి? హైదరాబాదు కాంక్రీట్ జంగల్‌గా మారుతోందని మేమంటే, హైదరాబాదులో మైదానాలే లేవు, చెట్లు పెట్టే స్థలాలే లేవంటున్నాం. ఆ పరిసర ప్రాంతాల్లో ఉన్న వారందరూ ఎక్స్ సర్వీస్ మెన్ వారందరూ ఈ విషయాన్ని కోర్టులో వ్యాజ్యంవేసి అపోజ్ చేస్తున్నారు. మేము మా సొంతం కోసం మాట్లాడడం లేదు. ప్రజల కోసం మాట్లాడుతున్నాము. ప్రజల ఆలోచనా స్థాయికి తగ్గట్టుగా మేము మాట్లాడుతున్నాము. మీరు మేధావులు, గొప్పవాళ్లు కావచ్చు. మీకు విశాలమైన హృదయం ఉండవచ్చు, విశాలమైన భవనాలు మీరు కోరుకోవచ్చు. మేము కాదనడం లేదు. కానీ, సాధించుకున్న తెలంగాణలో పేద వాళ్ల సంక్షేమం గురించి మేము మాట్లాడుతున్నప్పుడు దాన్ని ఎగతాళి చేయడం, వ్యంగ్యంగా మాట్లాడడం, ఎస్సీ, బీసీ హాస్టళ్లు లేవా అని వారు చెప్పడం కరెక్ట్ కాదు. రండి ఎస్సీ, బీసీ హాస్టళ్ల పరిస్థితి ఏ విధంగా ఎంత దయనీయంగా ఉందో, అక్కడ ఉన్నవారు ఎలా బ్రతుకుతున్నారో చూద్దాము. ఉన్న అసెంబ్లీ భవనాలు చాలు. ఈరోజు అసెంబ్లీ, సెక్రటేరియట్ కట్టుకుందామనడం ఎంత వరకు సబబు? డిఫెన్స్ మంత్రి గారు ముఖ్యమంత్రిగారికి వ్రాసిన లేఖ నేను తమరికి పంపిస్తున్నాను. ఆ లేఖలో వారు ఏమి రాసారో ఉంది. రవీంద్ర భారతిని ముత్యం చిప్ప చేస్తామన్నారు. దానికి ఎవరు అభ్యంతరం పెట్టారండీ, మూడున్నర సంవత్సరాల కాలంలో ముత్యం చిప్ప ఎందుకు కాలేదు, మేము వద్దన్నామా, రవీంద్ర భారతి కట్టుకోండి ఉన్న వాటికి మరమ్మత్తులు చేయండి, గొప్పగా చేయండి మేము కాదనడం లేదు.

రాజీవ్ రహదారి విస్తరణ కోసం మేమేమీ అభ్యంతరం తెలపడం లేదు. ఉన్న సెక్రటేరియట్‌ను వాడుకోకుండా, కొత్త సెక్రటేరియట్ వచ్చే వరకు ముఖ్యమంత్రి సెక్రటేరియట్‌కు రానంటే అదేం పద్ధతి? తెలంగాణ ప్రజలు ఇదా కోరుకుంటున్నది? మేము ప్రజల కోసమే మాట్లాడుతున్నాము. హైదరాబాదు క్రీడామైదానాలు, ఖాళీ స్థలాలను కాపాడమని సుప్రీం కోర్టు ఆర్డర్స్ ఉన్నాయి. హరితహారం గురించి మాట్లాడిన వాళ్లు 150 ఎకరాల్లో దాదాపు 90 ఎకరాలు సెక్రటేరియట్, అసెంబ్లీ కడతామంటే this is not the first priority of the people of Hyderabad and the Telangana State. తెలంగాణ ప్రజలు ఆశించింది మీ అజెండాలో లేదు. ఇప్పటికైనా ప్రజల యొక్క మనోభావాలను గుర్తించి గౌరవించండి. మేము అనుకున్నదే చేస్తామని అనుకుంటే we are helpless. మేమేమీ చేయలేము. మా వాదన మేము చెప్తాము. ఇప్పటికైనా బేషజాలకు, వాదోపవాదాలకు పోకుండా ప్రస్తుతం ఉన్న సచివాలయానికి మరమ్మత్తులు చేయండి, ఫైర్ యాక్సిడెంట్ కాకుండా జాగ్రత్తలు తీసుకోండి, పార్కింగ్ ప్లేస్ పెద్దగా కట్టండి, అవసరమైతే అనేక విధాలుగా చేసి విశాలమైన పెద్ద పెద్ద హాళ్లు, వీడియో కాన్ఫరెన్స్ హాళ్లు, టెలికాన్ఫరెన్స్ హాళ్లు కట్టండి. ఆ విధంగా ఉన్న దానిని ఉపయోగించుకోండి తప్ప ముఖ్యమంత్రి గారు బేషజాలకు, పట్టింపులకు పోకుండా దానిని ఉపసంహరించుకుని వెంటనే ఉన్న సచివాలయాన్ని ఉపయోగించుకోవాలని కోరుతున్నాను.

**శ్రీ కె. చంద్ర శేఖర్ రావు :** అధ్యక్షా, లక్ష్మణ్ గారు ఒక విషయాన్ని గమనిస్తే మంచిది. మీరు చెప్పిన జయసింహానో, వారి కొడుకో, ఇంకొకరో ఆటలు ఆడిన గ్రౌండ్ బైసన్‌పోలో గ్రౌండ్ కాదు. ప్రక్కనే ఉన్న జింకానా గ్రౌండ్‌లో ఆటలు ఆడారు. Bysan Polo Ground is not a private playing ground. దాని పేరులోనే ఉంది. మీరు అర్థం చేసుకోవాలి. Polo is also a game. ఆ ఆట మిలిటరీ వాళ్లకు సంబంధించిన ఆట. మిలిటరీ వాళ్లు ఆడతారు.

సెక్రటేరియట్‌కి సంబంధించిన విషయం వచ్చినప్పుడు, డిఫెన్స్ వాళ్లు అభ్యంతరం తెలిపినప్పుడు ఒక సందర్భంలో నేను ప్రధాన

మంత్రి గారిని కలిసాను. మా ఇద్దరి మధ్య చర్చ జరిగింది. మీ అహ్మదాబాదులో సెక్రటేరియట్ ఉంది కదా, మరి గాంధీ నగర్‌లో ఎందుకు కట్టారని నేను వారినే అడిగాను. ఇప్పటి ప్రధాన మంత్రి గారు అహ్మదాబాదులో ఉన్న సెక్రటేరియట్‌ను వదిలేసి గాంధీ నగర్‌లో చాలా అద్భుతమైన సెక్రటేరియట్ కట్టారు. ఎందుకు కట్టారు. బిజినెస్ గురించి, పెట్టుబడుల గురించి గుజరాత్ స్టేట్ అంతర్జాతీయంగా ప్రచారం కూడా చేస్తోంది. టీవీల్లో యాడ్స్ కూడా వస్తాయి. అవన్నీ మోదీ గారు కట్టిన బిల్డింగ్స్, అల్ట్రా మోడల్ సెక్రటేరియట్.

میں آپ کو مبارکباد دیتا ہوں۔ حیدرآباد جیسے خوبصورت شہر کے لئے آپ ایک بہت زبردست Secretariat بنا رہے ہیں۔

అని చెప్పి ప్రధాన మంత్రి గారు ప్రశంసించారు. నేను ఈ స్థలం విషయం మాట్లాడినప్పుడు the purpose is this అని వారితో చెప్పాను. 100 సంవత్సరాలు తెలంగాణ భవిష్యత్ తరాలకు అద్భుతమైన శాసన సభా సముదాయము, సచివాలయ సముదాయము, హెచ్.ఓ.డి.ల సముదాయం, అద్భుతమైన కళాభారతి ఉండాల్సిన అక్కర ఉన్నది. కాబట్టి, అడుగుతున్నామని చెప్పాము. This is our vision of Hyderabad. నేను మరల ఒకసారి రిపీట్ చేస్తున్నాను. ప్రతి పక్షాలు, అధికార పక్షాలు అన్న తరువాత వాదోపవాదాలు ఉంటాయి. రాజకీయ పార్టీలన్న తరువాత different schools of thought ఉంటుంది. I am not disagreeing with that. కాంగ్రెస్ పార్టీకి ఒక ఫిలాసఫీ ఉండొచ్చు, బి.జె.పి. పార్టీకి ఒక ఫిలాసఫీ ఉండొచ్చు. అదే విధంగా టి.ఆర్.ఎస్. పార్టీకి కూడా ఒక ఫిలాసఫీ ఉంది. We look at Hyderabad with our own vision. మీరు చెప్పింది చేయడానికి మేమెందుకుండీ ఇక్కడ, నాకు అర్థం కాదు. మేము ఇక్కడ ఎందుకు ఉన్నట్టు. మీరు ఉన్నప్పుడు మేము చెప్పింది చేశారా, చేస్తారా? We are a voted Government and an elected Government. తప్పకుండా ప్రజలకు చెప్పి, ప్రజలకు జవాబుదారీతనంగా, ప్రజలకు ఉపయోగపడే విధంగా మేము చేస్తాము. మా ప్రతిపాదన విరమించుకునే ప్రసక్తే లేదు. ప్రజల కోర్టులో మీరు వెళ్లి చెప్పండి, మేము కూడా వెళ్లి చెప్తాము. ప్రజలే న్యాయ నిర్ణేతలుగా ఈ వివాదాన్ని ఇంతటితో ముగిద్దాము. ఇంత స్పష్టంగా చెప్పిన తరువాత There is no proposal to withdraw. I am making it very clear. We will go ahead. The Government will go ahead satisfying all the conditions of the High Court and also the Defence and also the playing grounds. అద్భుతంగా భవనాలు నిర్మిస్తాము. తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి రేపు కోర్టులో ఎలక్షన్లు వస్తాయి అందులో ఏ తీర్పు ఇచ్చినా మేము దానికి కట్టుబడి ఉంటాము.

**SRI K. JANA REDDY:-** Mr. Speaker, Sir,

**MR. SPEAKER:-** The question Hour is over. మనం గం.11.30ని.మి.లకు ముగిద్దామని అనుకున్నాము. The remaining questions are postponed. ముఖ్యమంత్రి గారు చాలా క్లియర్‌గా క్లారిఫై చేశారు.

(బి.జె.పి. పార్టీ సభ్యులు మాట్లాడేందుకు అవకాశం కోరారు.)

(అంతరాయం)

**శ్రీ జి. కిషన్ రెడ్డి:–** అధ్యక్షా, సికింద్రాబాదు నుండి సెక్రటేరియట్‌రావడానికి పది నిమిషాల సమయం పడుతుంది. కావాలంటే ఫ్లైఓవర్ కూడా వేసుకోవచ్చు. సెక్రటేరియట్‌ను అక్కడి నుండి మారిస్తే హైదరాబాదు సెంటిమెంట్, హైదరాబాదు ప్రజల సెంటిమెంటు దెబ్బ తింటుంది. కాబట్టి, ప్రభుత్వం మొండి వైఖరితో ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా సెక్రటేరియట్ కట్టాలని నిర్ణయం తీసుకుని, ప్రజా ధనం దుర్వినియోగం చేస్తూ మొండితనానికి పోతోందో .. ...

మిస్టర్ స్పీకర్ : కిషన్ రెడ్డి గారూ మీరు పాయింట్ మాట్లాడండి.

(అంతరాయం)

**శ్రీ జి. కిషన్ రెడ్డి:–** హరీష్ రావు గారిని రాసి ఇవ్వమనండి అధ్యక్షా, అదే మాట్లాడతాను. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ప్రస్తుతం ఉన్న సెక్రటేరియట్‌ను కూల్చేస్తాము, కొత్త సెక్రటేరియట్ కడతాము అని ప్రభుత్వం ఏదైతే ఆలోచన చేస్తోందో, ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆ ప్రజల పక్షాన భారతీయ జనతా పార్టీ వాకౌట్ చేస్తోంది.

(బి.జె.పి. పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు.)

11.30 ఉ.

**శ్రీ కె.చంద్రశేఖర్ రావు:–** అధ్యక్షా, హైదరాబాద్ ప్రజలకు వ్యతిరేకంగా సచివాలయాన్ని కడుతున్నామని కిషన్ రెడ్డి గారు అన్న మాట తప్పు. ఎందుకంటే, ఈ మాటను స్పష్టంగా జి.హెచ్.ఎమ్.సి ఎన్నికల్లో కుండబద్దలు కొట్టినట్టుగా, హైదరాబాద్ ప్రాంత ప్రజానీకానికి వందల సభలలో, వందల ఉపన్యాసాలలో వివరించాము. జి.హెచ్.ఎమ్.సి ఎన్నికల్లో మీరు, మేము పోటీ చేశాము, ప్రజల ఆమోదం ఎవరికి లభించి, మీకు ఎన్ని సీట్లు, మాకు ఎన్ని సీట్లు వచ్చాయో దేశమంతా తెలుసు. హైదరాబాద్ ప్రాంత ప్రజల ఆమోదంతో, వారు ఇచ్చిన ఎండార్స్‌మెంట్‌తో, ఎన్నికల తీర్పుతో ఆ స్ఫూర్తితో సచివాలయాన్ని కడుతున్నాము.

**MR.SPEAKER:-** Remaining questions are postponed to a future date.

# సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

శ్రీ జి.కిషన్‌రెడ్డిగారు "ఎస్.సి సబ్‌ప్లాన్ నిధులను మళ్లించడం", "గిరిజనులు మరియు దళితులకు మూడు ఎకరాల సాగు భూమి అమలు చేయకపోవడం", "విద్యార్థుల ఫీజులు చెల్లించకపోవడం మరియు ఇతర సమస్యలు చర్చించాలని కోరుతూ" ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

శ్రీ సండ్ర వెంకట వీరయ్య మరియు ఇతర సభ్యులు "రేషన్ దుకాణాలు మూసివేయమని" ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

శ్రీ సున్నం రాజయ్య గారు "1978 క్వాలిఫైడ్ అభ్యర్థులకు ఉపాధ్యాయ ఉద్యోగాలు తక్షణం ఇవ్వాలని కోరుతూ" ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

**MR.SPEAKER:-** Now, Tea Break. The House is adjourned for 15 minutes.

(The House then adjourned at 11.35 AM)

12.00 మ. (The House re-assembled at 12.00 noon with the Hon'ble Speaker in the Chair)

**MR.SPEAKER:-** Now Short Discussion on crop loan waiver, providing Minimum Support Price on Agriculture and allied matters. Sri Jeevan Reddy garu…..

# లఘు చర్చ

## రుణ మాఫీ, వ్యవసాయోత్పత్తులకు కనీస మద్ధతు ధర (ఎం.ఎస్.పి.) రైతుల ఇతర సమస్యలు మరియు వారి సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి

**శ్రీ టి.జీవన్‌రెడ్డి (జగిత్యాల):–** అధ్యక్షా, రైతాంగం గురించి చర్చించడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. శాసనసభ సమావేశాలు ప్రారంభమై ఈ రోజుకు నాలుగు రోజులు అవుతున్నాయి. రాష్ట్రంలో అకాల వర్షాల వల్ల రైతాంగం సంక్షోభంలో ఉన్నది. యావత్ తెలంగాణ రైతాంగం అంతా సభ సమావేశాలు ప్రారంభంలోనే వారి సమస్య గురించి చర్చిస్తారని భావించారు. సమస్య ఎక్కడి నుంచి ఎక్కడికి పోతున్నదో దయచేసి మీరు గమనించాలి. ఈ రోజు ఇంత ప్రధానమైన సమస్య సభలో చర్చకు రాబోతున్నదని తెలిసినప్పటికీ, ప్రభుత్వం సంబంధిత బుక్‌లెట్‌ను మాకు ఒక్క నిముషం ముందు ఇవ్వడం జరిగింది. సభా, సాంప్రదాయలు, పద్ధతులు ఏ విధంగా నడుస్తున్నాయో దయచేసి గమనించండి. ప్రభుత్వం చేస్తున్న చర్యలేమిటో మాకు ముందే తెలియాలి కదా. ఒక్క రోజు ముందు కాకపోయినా కనీసం సభ ఆరంభం ముందు ఈ బుక్‌లెట్‌ను ఇచ్చి ఉంటే బాగుండేది. ప్రధానమైన రైతాంగం సమస్యల పట్ల ప్రభుత్వం యొక్క ఆలోచన విధానం, ఏ విధంగా కొనసాగుతుందనేది యావత్ తెలంగాణ రాష్ట్ర రైతాంగం గమనిస్తోందని తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రఏర్పాటు ఉద్యమంలో భాగంగా సకల జనుల సమ్మెలో తెలంగాణ రాష్ట్రరైతాంగం పాల్గొందని చెబుతున్నాను. అటువంటి తెలంగాణ రాష్ట్రరైతాంగానికి సంబంధించి ప్రభుత్వ ఆలోచనా విధానాన్ని గమనించండి.

గత సంవత్సరం వర్షాలు కొస్త మెరుగ్గా ఉన్నాయి. ఈ సంవత్సర ఆరంభంలోనే అనావృష్టి నెలకొనడంతో, ప్రాజెక్టులకు నీరు చేరుకోలేక, వర్షాధార పంటలపై దాని ప్రభావం పడడంతో సాగు విస్తీర్ణం పూర్తిగా తగ్గిపోయింది. కనీసం, తగ్గినటువంటి సాగు విస్తీర్ణం చేతికి వచ్చే సమయంలో అకాల వర్షాలు వచ్చాయి. అకాల వర్షాల వలన చేతికి వచ్చిన వరి నేలకు ఒరిగిపోవడం జరిగింది. గత సంవత్సరం పత్తికి మెరుగైన ధర రావడం వల్ల, ఈ సంవత్సరం రైతాంగమంతా దాదాపు 40 నుంచి 50 ఎకరాలు విస్తీర్ణంలో పత్తి పంటను వేయడం జరిగింది. మీ ప్రాంతంలో కూడా పత్తి అధికంగా పండిస్తారు. ఒకవైపు చేతికి వచ్చిన పంట నేలకు ఒరిగిపోవడం మరోవైపు ఉన్న పంటకు గులాబి రంగు చీడ పురుగు వచ్చి పంట పూర్తిగా నష్టపోవడం జరిగిందని చెబుతున్నాను. దానికి తోడు వరి ధాన్యం దోమపోటుకు గురౌతున్నది. సాధారణంగా సన్నరకం వరి ధాన్యానికి దోమపోటు వచ్చే అవకాశం ఉండేది. ఈ సారి దురదృష్టం సన్నరకంతోపాటుగా దొడ్డు రకాన్ని కూడా దోమ పోటు ఆశించి పూర్తిగా చేతికి వచ్చే పంటను కోల్పోవడం జరిగింది.

అకాల వర్షాల వలన దోమ పోటు అధికంగా విస్తరించిందని, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, పార్థసారథిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను పత్రికల్లో చూశాను. ఆ విషయం మీక్కూడా తెలుసు. ఇటువంటి పరిస్థితుల్లో రైతాంగాన్ని ఆదుకోవడానికి, ప్రభుత్వం చేపడుతున్న చర్యలేమిటని అడుగుతున్నాను. రైతాంగానికి ఆత్మవిశ్వాసాన్ని నింపాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందా లేదా అని అడుగుతున్నాను. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రైతాంగానికి గిట్టుబాటు అవుతుందా, లేదా గమనించాలి. భూమిలో తేమ 8శాతం ఉంటే పత్తికి రూ.4320లు మద్దతు ధరను ఇస్తామన్నారు, అంత కంటే, ఒక్కొక్క గ్రేడు పెరుగుతూ పోతే దానికి అనుగుణంగా మేము కోత పెట్టడం జరుగుతుందని చెప్పారు. రూ.4320లు మద్దతు ధర ఉంటే ఈ రోజు రైతుకు కనీసం రెండు నుంచి మూడు వేల రూపాయలు చేతికి రాని పరిస్థితి ఉన్నది. దానికి కారణం నాణ్యత లోపించడం. నాణ్యత దెబ్బతిన్న పత్తిని కూడా కొనాల్సిన బాధ్యత

సి.సి.ఐ.కి ఉన్నది. ప్రభుత్వం తోడుగా నిలిచి రైతులను ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలి.

గౌరవ మంత్రిగారు మొత్తం 200 కొనుగోలు సెంటర్లను ప్రారంభిస్తున్నామని చెప్పారు. చాలా సంతోషం. ఎన్ని సెంటర్లను ప్రారంభిస్తున్నారని కాదు, ఏ మేరకు కొనుగోలు చేస్తున్నారనేది ప్రధానమని చెబుతున్నాను. సెంటర్లను ప్రారంభిస్తున్నారు కానీ, కొనుగోలు చేసే కొనుగోలు కేంద్రాల నిర్వహణ లేదు. నిన్న మీరు జిన్నింగ్ మిల్ యజమానులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారని పత్రికల్లో చూడడం జరిగింది. వాళ్లు ఏమంటున్నారు, మాకు రూ.350కోట్లు బకాయిలు రావాల్సి ఉన్నాయి అవి వస్తే మేము కొనడానికి ముందుకు రాగల్గుతామని అంటున్నారు. ప్రభుత్వం వంద కోట్లు ఇస్తామని చెప్పినట్లు పత్రికల్లో వచ్చిన సమాచారాన్ని బట్టి నేను చెబుతున్నాను. పల్స్అంతా నల్లబడిపోయింది. మీరు మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలను ఆరంభింపజేశారు. మీరు ఆరంభించిన కొనుగోలు కేంద్రాలు ఏ మేరకు కొనుగోలు చేస్తున్నారనేది దయచేసి గమనించండి. పడిపోయిన పంట దిగుబడి, పంట నాణ్యత పెట్టుబడిని కోల్పోతున్న పరిస్థితుల్లో రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి. ఎమ్.ఎస్.పి.కి అనుగుణంగా పూర్తి స్థాయిలో పత్తిని కొనుగోలు చేయించాలి.

**12.10 మ.** దానితోబాటు, గిట్టుబాటుధర రాలేకపోతున్నటువంటి పరిస్థితులలో ప్రభుత్వం రైతులకు బోనస్ ప్రకటించాలి. బోనస్ కల్పించడం అనేది కొత్త కాదు. రాష్ట్రప్రభుత్వ నివేదికలకు అనుగుణంగా కేంద్రప్రభుత్వం ఎంఎస్‌పిని నిర్ణయిస్తుంది. ఆ ఎంఎస్‌పి గిట్టుబాటు కాని పరిస్థితులలో రాష్ట్రప్రభుత్వం అదనంగా బోనస్ కల్పించాలి. వరిధాన్యం, మొక్కజొన్న పంటలకు సంబంధించి, గౌరవ మంత్రి గారు, కనీసం మూడు వేల రూపాయల ఎంఎస్‌పీ ఉంటే కాని గిట్టుబాటు కాదని కేంద్రప్రభుత్వానికి నివేదించారు. మీరు మూడు వేల రూపాయలు నిర్ణయిస్తే, కేంద్రప్రభుత్వం వరికి రూ. 1590/- నిర్ణయించింది, మొక్కజొన్నకి రూ. 1425/- నిర్ణయించింది. ఈ విధంగా కేంద్రప్రభుత్వం ఇస్తే, రైతాంగాన్ని మనం ఏ విధంగా ఆదుకోగలము? మొక్కజొన్నకు రూ. 1425/- బోనస్ ఇవ్వాలి. గత సంవత్సరం కందుల గురించి ఇదే సభలో మేము మీ దృష్టికి తీసుకొచ్చినప్పుడు, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయిస్తామని మంత్రి గారు చెప్పారు. కందులకు సంబంధించి కేంద్రప్రభుత్వం ఎంఎస్‌పీని నిర్ణయించిన తరువాత రూ. 1550/- కి కొనుగోలు చేయించారు. ఆ ధర గిట్టుబాటు కావడం లేదని చెప్పాము. కర్నాటక రాష్ట్రం ఆ ధరకు అదనంగా రూ. 450 బోనస్‌ను కల్పించి కందులకు రూ. 5500 గిట్టుబాటు ధరను కల్పించింది. మన రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఒక్క రూపాయి కూడా అదనంగా కల్పించలేకపోయింది. పప్పుదినుసులే కాదు, వరిధాన్యానికి సంబంధించి ఛత్తీస్‌ఘడ్ రూ. 1590/- మద్దతుధర కల్పించింది. మనకంటే చిన్న రాష్ట్రమైన ఛత్తీస్‌ఘడ్ రూ. 300 బోనస్ అందించే విధంగా అక్కడి ప్రభుత్వం నిర్ణయం తీసుకొని అమలుచేస్తోంది. జార్ఖండ్ రాష్ట్రం కూడా గత సంవత్సరం రూ. 1030 బోనస్‌ను అందించింది. కాటన్‌కి సంబంధించి గుజరాత్‌లో క్వింటాలుకి రూ. 500 బోనస్‌ను కల్పిస్తోంది. కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలో ఉండి కూడా మద్దతుధరకి సంబంధించి న్యాయం చేయలేకపోయినప్పటికీ బీజేపీ పార్టీ పరిపాలిస్తున్న రాష్ట్రం కూడా బోనస్‌ను అందిస్తోంది. గుజరాత్‌లో, పత్తి మీద క్వింటాలుకి రూ500 అదనంగా బోనస్‌ను కల్పిస్తున్నారు. మిర్చికి సంబంధించి ఖమ్మం జిల్లా రైతాంగం ఆందోళన చేస్తే మన ప్రభుత్వం రైతులకు బేడీలు వేసింది. రైతులపట్ల ఈ విధంగా మన ప్రభుత్వం వ్యవహరించింది. ఆంధ్రప్రదేశ్‌లో మిర్చికి సంబంధించి క్వింటాల్‌కి రూ. 1500 బోనస్ ఇచ్చారు. మన పొరుగు రాష్ట్రం ఈ విధంగా ఇచ్చింది. మనం రైతాంగానికి బేడీలు వేయించి జైలుకు పంపించాము. ఆంధ్రప్రదేశ్‌లో క్వింటాల్ పసుపును రూ. 6000/-కు మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయించింది. గౌరవ మంత్రివర్యులు నిజామబాద్ జిల్లాకు చెందినవారు. జగిత్యాలకు సంబంధించిన రైతు పసుపుకి గిట్టుబాటు ధర లభించడంలేదని గుండెపగిలి చనిపోవడం జరిగింది. ఇంతకంటే ఘోరమైన పరిస్థితి లేదు. కొత్తగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. అదనపు సౌకర్యాలు కల్పించవలసిందిపోయి ఉన్న సదుపాయాలను కూడా తీసివేయడాన్ని ఎవరూ ఊహించలేకపోయారు. విత్తన రాయితీకి సంబంధించి, ఏ పంట మీద ఎంతవరకూ విత్తన రాయితీ ఇస్తున్నారు? వరి బీపీటి 5204 రకానికి సంబంధించి ప్రభుత్వ రాయితీ అయిదు రూపాయలు మాత్రమే అధ్యక్షా. రైతులకు చెల్లించవలసిన ధర రూ. 27 ఉంటే, ప్రభుత్వం ఇచ్చే రాయితీ రూ. 5/- మాత్రమే. What percentage is it? కేవలం ఇరవై పైసలు మాత్రమే అధ్యక్షా. సిగ్గుగా ఉంది అధ్యక్షా. NTU 1010 కి సంబంధించి, రైతుకు చెల్లించే రాయితి అయిదు రూపాయలు మాత్రమే. సోయా చిక్కుడు, మినుము, పెసర, కందికి సంబంధించి విత్తన రాయితీ అనేది ప్రభుత్వం ఇస్తుందా? మొక్కజొన్నకు అయిదు రూపాయలిస్తున్నారు. విత్తన రాయితీపై ప్రభుత్వం వెచ్చించిన మొత్తం ఎంత? ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకునే ఆలోచన చెయ్యిపోతే కష్టం. ఉమ్మడి రాష్ట్రంలో, 2005-06లో కాటన్ పత్తి విత్తనాల ధర రూ. 1800 ఉన్నప్పుడు, మాన్సెంటో కంపెనీ ద్వారా వెయ్యి రూపాయలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. పత్తి విత్తనాలపై ఈ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా రాయితీ ఇవ్వలేదు. బజారులలో ధరలు నియంత్రిస్తున్నామని చెబుతున్నారు. కల్తీ విత్తనాలను

నియంత్రిస్తున్నామని చెబుతున్నారు. ప్రభుత్వ రాయితీలు పూర్తిగా కనుమరుగయ్యాయి. తెలంగాణ రాష్ట్రాన్ని సీడ్ బౌల్ ఆఫ్ ఇండియాగా తయారుచేస్తామన్నారు. ఆ విత్తన భాండాగారం ఏమయ్యింది? మూడు సంవత్సరాలు అయిపోయింది. ఈనాటికి మన రాష్ట్ర రైతాంగానికి కావలసిన విత్తనాలు ఏవైతే ఉన్నాయో, వాటిని, పొరుగు రాష్ట్రాల నుండి కొనుగోలు చేస్తున్నాము. నాణ్యమైన విత్తనాలను అందుబాటులోకి తెచ్చినప్పుడు మాత్రమే మనం ఆశించిన మేరకు పంటను పొందే అవకాశం ఉంటుంది. విత్తనాలకు సంబంధించి కేంద్రప్రభుత్వం రాయితీ ఇస్తోంది. ఆహారభద్రత మిషన్ పథకం కింద కేంద్రం, వరి, పప్పుధాన్యాల పంటల విత్తనాలపై రాయితీ ఇస్తోంది. జాతీయ నూనెగింజల అభివృద్ధి పంటల అభివృద్ధి పథకం కింద వేరుశెనగ, సోయ, పొద్దుతిరుగుడు రాష్ట్రాలకు నిధులు ఇస్తోంది.

**12.20 ని.** మేలైన విత్తనాలను రైతులకు అందించి ఆహార భద్రత దిగుమతి పెంచి దేశ ఆహార భద్రతకు తోడ్పడాలనేది ఈ పథకాల ప్రధాన లక్ష్యం. చివరికి కేంద్రం నుంచి వస్తే తప్ప రాష్ట్రం నుంచి అయితే రావడం లేదనే విషయం గురించి మంత్రిగారిని ఒక శ్వేత పత్రం విడుదల చేయమని అడుగుతున్నాను. వ్యవసాయ రంగం గానీ హార్టీకల్చర్ గాని మామిడి తోటలకు, పురుగుల మందులకు హెక్టారుకు రూ.6వేలు ఇచ్చారు. కూరగాయల విత్తనాలకు 50 శాతం రాయితీ ఇచ్చేవాళ్లం. అసలు పండ్ల తోటల ప్రోత్సాహకానికి సంబంధించి చర్యలు పూర్తిగా కనుమరుగయ్యాయి. వ్యవసాయ రంగం అనేది ఈ రాష్ట్ర పరిధిలోని అంశంగా చూడటం లేదు. విత్తనాలు గానీ దిగుబడికి సంబంధించిన అంశాలే గానీ దుర్భరంగా ఉన్నాయి. ఈ ప్రభుత్వం మార్కెట్ గోడౌన్‌ల నిర్మాణం చేపట్టిందని చెబుతున్నది, చాలా సంతోషం. నాబార్డ్ అప్పులు ఇస్తున్నది, గోదాములు కడుతున్నారు. ఏదో ఒక రకంగా భవిష్యత్తులో రైతులకు ఉపయోగపడే విధంగా గోదాముల నిర్మాణం చేపడుతున్నారు.

రైతు బంధు పథకం కింద గోడౌన్‌లో వ్యవసాయ ఉత్పత్తులు పెట్టుకుంటే 75 శాతం ఉత్పత్తి ఎమ్మెస్పీ ఇస్తామని అన్నారు. అసలు ఎంత వినియోగమయింది? ఎంత ఇచ్చారనేది చెప్పాలి. 2014-15లో రూ.400 కోట్లు మార్కెట్ ఇంటర్‌వెన్షన్ కొరకు కేటాయిస్తే అందులో ఒక్క రూపాయి అయినా ఖర్చు పెట్టారా? చివరకు ఆ అంశమే కనుమరుగైంది. ఈ విధంగా ఉంటే ఏ విధంగా రైతాంగాన్ని ఆదుకుంటారని అడుగుతున్నాను.

రైతుల వ్యవసాయ రుణాలు, రుణమాఫీకి సంబంధించి ఎవరైనా రుణమాఫీ ప్రకటిస్తే ఏక మొత్తంలో రుణమాఫీ చేస్తే రైతు రుణ విముక్తుడవుతాడని భావిస్తారు. ఈ ప్రభుత్వం రైతులకు నాలుగు విడతలుగా రుణమాఫీ చేస్తామని చెప్పింది. మొదటి విడత 25 శాతం కాగా మిగిలిన 75 శాతం భారం రైతుమీదనే ఉండిపోయింది. బ్యాంకర్ ఆ 25 శాతానికే పరిమితమయ్యాడు తప్ప ఈ 75 శాతం రుణసౌకర్యం కల్పించడానికి సహకరించలేదు. రెండవ సంవత్సరం 25 ప్లస్ 25 శాతం రుణమాఫీ కాగా మిగిలిన 50 శాతం అలాగే బకాయి పడిపోయింది. మూడవ సంత్సరానికి వచ్చేసరికి 75 శాతం మాఫీ కాగా మిగిలిన 25 శాతం బకాయి కింద ఉండిపోయింది. ఈ వడ్డీ భారం గురించి గౌరవ ముఖ్యమంత్రి గారు గత సమావేశాలలో సభా వేదికగా రైతాంగానికి చెందిన రుణమాఫీ ప్రక్రియలో పడే వడ్డీ భారాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని సభలో మార్చి, 26న ప్రకటించారు. దాదాపుగా మూడు, నాలుగు వేల కోట్ల రూపాయల భారాన్ని రైతాంగం భరిస్తున్నది. గౌరవ ముఖ్యమంత్రిగారు శాసనసభ వేదికగా చేసిన ప్రకటనకే ప్రాధాన్యత లేకపోతే ఇక దేనికుంటుంది?

(బెల్)

అధ్యక్షా, I am not deviating. ఇంత మంచి చర్చ జరుగుతున్నది. గౌరవ ముఖ్యమంత్రిగారు శాసనసభ వేదికగా చేసిన ప్రకటనకే ప్రాముఖ్యత లేకుంటే ఇక దేనికి ప్రాముఖ్యత ఉంటుంది. సుమారు రూ.3వేలు లేదంటే రూ.4వేల కోట్లు వెచ్చించి రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోమని కోరుతున్నాను. ఈ రుణమాఫీ గురించి పిఏసి కమిటీ గౌరవ గీతారెడ్డి గారి ఆధ్వర్యంలో కూడా చర్చించాం. ఇంకా రూ.250 కోట్ల రుణమాఫీకి సంబంధించిన అంశం చెల్లింపులు కాక మిగిలిపోయి ఉన్నాయని ప్రభుత్వమే ఒప్పుకున్నది. కరీంనగర్‌కు సంబంధించి రూ.2 కోట్ల 66 లక్షల 51 వెయ్యి రుణమాఫీ చెల్లింపులు రైతులకు చెల్లించాల్సి ఉన్నది. ప్రతి శాసనసభ సమావేశాలలో ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాము. కరీంనగర్ జిల్లాలో 448 మంది రైతాంగానికి చెల్లించాల్సిన రుణమాఫీ రూ.2 కోట్ల 66 లక్షల 21 వెయ్యి బకాయిలున్నాయి. మిగిలిపోయిన నిధులను అడ్జస్ట్ చేసుకొని మాకు అనుమతివ్వమని రెండు సంవత్సరాల నుంచి అడుగుతున్నాము. ఈ ప్రభుత్వం రూ.17వేల కోట్లు రుణమాఫీ చేశామని చెబుతున్నది. కాబట్టి ప్రభుత్వానికి నేను అడిగేది పెద్ద భారం కాదు. రూ.17వేల కోట్లు రుణమాఫీ చేసినప్పుడు వడ్డీ సుమారు రూ.3వేల కోట్లు ఉంటుంది. రైతాంగాన్ని ఆదుకోవడం మన బాధ్యత అని అంటున్నాను. కాబట్టి రూ.3వేల కోట్లు విడుదల చేసే బాధ్యత మన మీద లేదా? సభాపతి గారి ద్వారా పేపర్‌ను గౌరవ మంత్రిగారికి పంపిస్తాను.

కో ఆపరేటివ్ సెక్టార్‌లో లాంగ్‌టర్మ్ లోన్స్‌పై రిబేట్‌కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జి.ఓ.నెం.23 తేది.31.3.2016 రూ.243 కోట్లు 2014–15, 2015–16కు సంబంధించి లాంగ్‌టర్మ్ లోన్స్‌పై చెల్లించాల్సిన రిబేట్ చెల్లించలేదు. ఎందుకు ఈ ప్రభుత్వం రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్నది? రైతుల ఆత్మహత్యలకు మనం బాధ్యులం కాదా అని అడుగుతున్నాను.

ప్రభుత్వానికి బాధ్యత లేదా? మొత్తం రాష్ట్రంలో 3వేల మంది రైతాంగం ఆత్మహత్యలు చేసుకొని దేశంలో రెండవ స్థానంలో మనం నిలిచాం. ఈ ప్రభుత్వం కేవలం 457 మంది రైతాంగాన్ని మాత్రమే ఆదుకున్నది. మిగిలిన 3200 మంది పరిస్థితి ఏమిటి? ఎవరు కూడా రైతులు ఆత్మహత్యలు చేసుకోవాలని కోరుకోము. ఇవ్వాళ కూడా ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారని పత్రికలలో వచ్చింది. అవి సంగారెడ్డిలో ఒకటి, నల్గొండలో ఒకటి, రంగారెడ్డిలో ఒకటి. వివరాలు కావాలంటే కూడా నా దగ్గర ఉన్నాయి. రైతుకు ఆత్మస్థైర్యం నింపాలి. రైతుకు ఉత్పత్తి వ్యయం లోపల రాయితీ కల్పించాలి. గౌరవ ముఖ్యమంత్రి గారు రైతులు వ్యవసాయం చేసుకోవడానికి ఎకరానికి రూ..4వేలు ఇస్తామని ప్రకటించారు, చాలా సంతోషం. Definitely, we will welcome it. కానీ ఇవ్వాళ రైతు దిగాలుపడి ఆత్మహత్యలకు పాల్పడుతుంటే, అప్పుల బారిన పడుతుంటే మేం వచ్చే సంవత్సరం నుంచి ఆదుకుంటామని చెబితే ఎలా? ఈ ప్రభుత్వమిస్తామన్న రూ.4వేలు రైతుల కన్నీళ్లు తుడవలేవు. రైతాంగానికి కావలసింది పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి. మొక్కజొన్న గానీ వరి ధాన్యం గానీ రూ.3వేలు క్వింటాలు అని చెప్పారు. కనీసం రూ.2వేలు క్వింటాలుకు ఇప్పించండి. వరి ధాన్యం మీద రూ.1500 బోనస్ ఇవ్వండి. ఇది కొత్తది కాదు. మన పొరుగు రాష్ట్రాలు ఇస్తున్నాయి. మా కాంగ్రెస్ ప్రభుత్వం వరికి బోనస్ కింద రూ.50 ఇచ్చింది. 2004-05, 2005-06లో ఆనాడు ఉన్నటువంటి మార్కెట్ ధరలకు అనుగుణంగా ఆనాడు ఉన్నటువంటి MSPకి అనుగుణంగా రూ.50 బోనస్‌ను అమలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే.

ఈ ప్రభుత్వం 24 గంటలు కరెంట్ సరఫరా చేస్తున్నదని చెబుతున్నారు. వ్యవసాయ బావులలో నీళ్లు ఉంటే కదా 24 గంటలు రైతులు కరెంట్ వాడుకునేది. బావులపై ఆధారపడి వ్యవసాయం చేసుకుంటున్న రైతాంగానికి ఉచిత విద్యుత్‌ను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది. ఒక్క మోటర్ కాదు నాలుగు మోటర్లు పెట్టుకోండి, ఉచితంగా ఇచ్చామని చెబుతున్నాను. ఐకెపి కొనుగోలు కేంద్రాలు ఆనాడు కేవలం రైస్ మిల్లర్స్‌పై ఆధారపడే పరిస్థితి ఉంటే ఇవ్వాళ కాంగ్రెస్ పార్టీ గ్రామ గ్రామాన ఐకెపి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి రైతుకు రవాణా భారం లేకుండా, హమాలీ లేకుండా కల్లంలో ధాన్యం జోక్కునే విధంగా కార్యక్రమాన్ని అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని తెలియజేస్తున్నాను.

**12.30 మ.** ఐకెపీ కొనుగోలు కేంద్రాల్లో హమాలీలకు మేము రూ.10.70 లు ఇవ్వగా ఈరోజు మీరు రూ. 4.70 లు చెల్లిస్తున్నారు. ఈ వ్యత్యాసం ఎందుకు చూపెడుతున్నారని అడుగుతున్నాను. నేలకొరిగిన పంట చేతికి వస్తున్న సమయంలో కూడా ఇప్పటివరకు మీరు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు.

సెర్ప్ ఉద్యోగులు సమ్మెలో ఉన్నారు. కొనుగోలు కేంద్రాలు ఆరంభించలేదు. సమ్మెను విరమింప జేస్తారా, ప్రత్యామ్నాయ ఏర్పాటు చేస్తారా, ధాన్యం కొనుగోలుకై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. 90 శాతం రుణాలు పంపిణీ చేశామని మీరు చెబుతున్నారు. కరీంనగర్ వివరాలు మీకు పంపిస్తాను. కరీంనగర్ జిల్లాలో రుణ పంపిణీ 60 శాతమే జరిగింది. గణంకాలతో కూడిన వివరాలు పంపిస్తున్నాను. మీకు లెక్కలు ఎక్కడ నుండి వస్తున్నాయో మాకు తెలియదు. ఆ లీడ్ బ్యాంకు అధికారే మాకు కూడా వివరాలు ఇచ్చారు. కరీంనగర్ జిల్లాకి సంబంధించి 2017వ సంవత్సరంలో ఖరీఫ్ రుణాలు కేవలం 60 శాతం మాత్రమే అందించారు. దయచేసి వెరిఫై చేయించండి. నిజంగానే 90 శాతం రుణాలు అందించినట్లైతే కరీంనగర్ జిల్లాపై ఈ వివక్ష ఎందుకు, మీరు రైతు ఋణమాఫీకి సంబంధించి ఇవ్వాల్సిన వడ్డీ ఇవ్వరు. రుణ ప్రణాళిక అమలు చేయరు, పెట్టుబడి కల్పించరు, గిట్టుబాటు ధర అందించరు, కొనుగోలు కేంద్రాలు ఆరంభించరు. మీరు విత్తన రాయితీ ఇవ్వరు. చివరికి 2015-16 సంవత్సరానికి గాను రైతులకు చెల్లించడం కోసం కేంద్రం నుంచి వచ్చిన ఇన్‌పుట్ సబ్సిడీ 600 కోట్ల రూపాయలను మళ్లించి, రైతులను సంవత్సరం పాటు తిప్పించుకోవడం జరిగింది. పంట నష్టాన్ని అధ్యయనం చేయించండి. పంట నష్టం గురించి ఇంతవరకు నివేదిక ఇవ్వలేదు.

అకాల వర్షాలతో పంట నష్టపోయిన సమయంలో ప్రకృతి వైపరీత్యంగా దానిని పరిగణించి కేంద్ర ప్రభుత్వం నుంచి ఇన్‌పుట్ సబ్సిడీ పొందుతారా, లేక రాష్ట్ర ప్రభుత్వం సహకారం ఏమైనా అందిస్తుందా చూసుకోండి. వరి, మొక్క జొన్న, పత్తి మొదలైన వాటికి ఎకరాకు రూ.15 రూపాయల నష్టపరిహారం ఇప్పించండి. ఫసల్ బీమా యోజన, పంటల బీమా పథకం ఇప్పటివరకు ఏమైందో తెలియదు. పంటల బీమ పథకం నుంచైనా సహాయం చేయించండి. వరి, మొక్క జొన్న పంటలకు క్వింటాళ్‌కు రూ.500లు పత్తికి వెయ్యి రూపాయల బోనస్ ఇవ్వండి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతోనే మిగులు రాష్ట్రమైనందున రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం రాయితీలు కల్పించకుంటే దేనికి కల్పిస్తాము అధ్యక్షా. ఇతర రాష్ట్రాలు వరి, మొక్కజొన్నలకు క్వింటాళ్‌కి రూ.500, కంది, పప్పుదినుసులు, పత్తిపై వెయ్యి రూపాయల చొప్పున బోనస్ కల్పించండి, పంట నష్ట పరిహారం నిమిత్తం వెయ్యి రూపాయలు ఇప్పించండి. 17,000 కోట్ల రూపాయిలమొత్తం రుణ మాఫి చేశామని పేర్కొన్నారు.

(మైక్ కట్ చేయబడింది)

**మిస్టర్ స్పీకర్:-** జీవన్ రెడ్డి గారు, ఒక్కనిమిషంలో పూర్తి చేయండి.

**శ్రీ టి. జీవన్ రెడ్డిః–** డిమాండ్స్ చెబుతాను. ఈ 17 వేల కోట్ల రూపాయల రుణ మాఫీ ప్రక్రియలో భాగంగా, రాష్ట్రప్రభుత్వం చేసిన వాగ్దానానికి అనుగుణంగా, వడ్డీ మూడు వేల కోట్లు అయినా నాలుగు వేల కోట్లు అయినా కూడా రైతాంగానికి చెల్లించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉంది. రైతాంగాన్ని బలోపేతం చేసినప్పుడు మాత్రమే రాష్ట్రం బలోపేతం అవుతుంది. గతంలో మనం ఎన్ఆర్ఈజీఎస్ గురించి కూడా చర్చించడం జరిగింది. రైతాంగానికి వ్యవసాయ కూలీలు ఇబ్బందికరంగా మారారు. ఎన్ఆర్ఈజీఎస్‌ని వ్యవసాయానికి టైఅప్ చేసే విధంగా చూడాలని కోరుతున్నాను. మేమే ఎన్ఆర్ఈజీఎస్‌ని తీసుకువచ్చాము. దీనిని వ్యవసాయానికి అనుసంధానం చేసినట్లైతే రైతుపై భారం తగ్గి కొంత మేరకు వెసులుబాటు దొరుకుతుంది. దయచేసి ఈ మంచి సూచనను పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాను.

(మైక్ కట్ చేయబడింది )

**మిస్టర్ స్పీకర్ః–** మీరడగినందుకు మీకు రెండు,మూడు సార్లు మైక్ ఇవ్వడం జరిగింది. అర నిమిషంలో ముగించండి.

**శ్రీ టి. జీవన్ రెడ్డిః–** ఐకేపీ కొనుగోలు కేంద్రాలు ఇంకా ఆరంభించబడలేదు. సెర్ప్ ఉద్యోగస్తులు సమ్మెలో ఉన్నారు. దయచేసి మీరు జిల్లా కలెక్టర్లను సంప్రదించి వెనువెంటనే కొనుగోలు కేంద్రాలను ఆరంభించండి. లేకపోతే రైతు ఇంకా ఇబ్బందికి గురౌతాడు. హమాలీలకు మేము ఇచ్చిన రూ.10.70లు పునరుద్ధరించండి. ఇవన్నీ చేసి రైతుకు తోడుగా నిలిచి ఆత్మవిశ్వాసాన్ని నింపాలని కోరుతున్నాను. అలాంటి ప్రభుత్వాలు మాత్రమే కొనసాగుతాయి. రైతు వ్యతిరేక ప్రభుత్వమనే భావనను తొలిగించుకోండి. అప్పుడు మాత్రమే ప్రజలు హర్షిస్తారు. చివరకు సభలో చర్చ కాంగ్రెస్ పార్టీ అంశంగానే రావడం ద్వారా ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి ఏవిధంగా ఉందని కనబడుతోంది. దయచేసి ఆ భావం తొలిగించుకోండి..

(మైక్ కట్ చేయబడింది)

**శ్రీ గాదరి కిషోర్ కుమార్ః–** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి అందిస్తున్న రుణమాఫీ, సబ్సిడీ మొదలైన అన్ని అంశాల గురించి మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదములు. వ్యవసాయంలోనే సాయం కనబడుతోంది. రైతే దేశం మొత్తానికి అన్నం పెడుతున్న పరిస్థితి కనబడుతోంది. రైతే రాజు, రైతే దేశానికి వెన్నుముక అని ఎప్పటి నుంచో చెబుతున్నప్పటికీ, రైతు రాజైంది లేదు. రైతు వెన్నుముక విరిగే విధంగా ఇన్ని సంవత్సరాలుగా రైతు బాధపడినటువంటి దయనీయమైన పరిస్థితిని గమనిస్తున్నాము. దీనిని అర్థం చేసుకున్న గౌరవ ముఖ్యమంత్రి గారు, స్వయానా రైతు బిడ్డగా ఇలాంటి కార్యక్రమాలు చేపడుతూ, రైతులను ఆదుకోవచ్చు, రైతులను పటిష్టం చేయాలని, రైతు యొక్క ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడం ద్వారా, తెలంగాణ పల్లెల్లోని జీవన పరిస్థితులు, ధ్వంసం అయిన ఆర్థిక పరిస్థితిని మెరుగు చేయవచ్చనే నిర్ణయంతో ముందుకు సాగుతున్నారని స్పష్టంగా తెలియజేస్తున్నాను. ఒక లక్ష రూపాయల వరకు ఉన్న రైతు రుణాలను మాఫీ చేస్తామని మేము ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పడం జరిగింది. హడావిడిగా లక్ష రూపాయలు ఇస్తామన్నారు గదా అని చెప్పి, వెంటవెంటనే వారు ఆర్భాటంగా హైదరాబాదులో మీటింగ్స్ పెట్టి ఢిల్లీ నుంచి పెద్ద నాయకులను పిలిపించి మేము ఏదో రెండు లక్షల రూపాయలు మాఫీ చేస్తామని చెప్పారు.

**12.40 మ.** సన్నకారు, చిన్నకారు రైతులు ఎంతమంది ఉంటారు, ఎవరికి నిజంగా న్యాయం జరుగుతుంది అనే అవగాహనతో మనం ఋణ మాఫీ చేస్తామని చెప్పాము. కాబట్టే, ఆనాటి నాయకులు రూ.2లక్షలు ఋణ మాఫీ చేస్తామని చెప్పినా ప్రజలు నమ్మకుండా, రూ.లక్ష ఋణ మాఫీ చేస్తామని ప్రకటించిన మనల్ని నమ్మి, విశ్వసించి ఓట్లు వేశారు. దానికి కట్టుబడి, ఆనాటి సమాచారం మేరకు కేవలం రూ.12వేల కోట్ల రూపాయలతో ఋణ మాఫీ చేయొచ్చని అనుకుంటే, తరువాత ఇదే అసెంబ్లీ వేదికగా ఎవరు వ్యవసాయం కోసం ఋణం తీసుకున్నా అది ఋణమే కదా, బంగారం మీద ఋణం తీసుకున్నా, ఇంకోదాని మీద ఋణం తీసుకున్నా దానిని కూడా కన్సిడర్ చేయమని చెప్పి అన్ని పక్షాల వారు విజ్ఞప్తి చేస్తే ఒక్క మాట కూడా మాట్లాడకుండా కె.సి.ఆర్. గారు దానిని వెంటనే అంగీకరించి అన్ని రకాల వ్యవసాయ ఋణాలనూ మాఫీ చేస్తామని ప్రకటించి రూ.17వేల కోట్ల ఋణాన్ని మూడు సార్లు 25 శాతం చొప్పున, నాలుగవ సారి, ఐదవ సారి 2½శాతం చొప్పున మొత్తం 5 దఫాలుగా ఋణ మాఫీ చేసిన విషయం మనందరి కళ్ల ముందు సాక్షాత్కారమవుతుంది. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే విధంగా తెలంగాణ రాష్ట్రం రైతులకు ఒకమాటి ఇచ్చింది. కానీ, ఎన్నికలు ఆర్భాటం కోసం, ఎన్నికల కోసం అని మీరు ఈరోజు అంటున్నారు. మీరు 2లక్షల రూపాయలు ఋణ మాఫీ చేస్తామని చెప్పినా ప్రజలు మీ పక్షాన రాని విషయాన్ని మీరు అర్థ చేసుకోవాలని తెలియజేస్తున్నాను. వారు చెప్పున్నట్లుగా ఎక్కడా కూడా వడ్డీ రాలేదని, మాకు ఇక్కడ అన్యాయం జరిగింది, లోన్ విడుదల కాలేదని ఇక్కడ ఉన్న ప్రజా ప్రజాప్రతినిధులకు ఎవ్వరికీ ఫిర్యాదులు రాలేదు. ఎక్కడైనా ఇటువంటి సమస్యలు మీ దృష్టికి వస్తే ఇదే శాసన సభవేదికగా నా వద్దకు తీసుకు రండి నేను పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి గారు చెబితే ఈరోజు వరకూ ఏ ఒక్క ప్రతిపక్షానికి సంబంధించిన సభ్యుడు కూడా, ఏ ఒక్క అంశాన్ని కూడా ప్రభుత్వం దృష్టికి గాని, మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి గారి దృష్టికి గానీ తీసుకువచ్చే ప్రయత్నం

చేయలేదనే విషయాన్ని సభ ద్వారా గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాను. రాజకీయంగా మాట్లాడాలనే ఉద్దేశంతో వడ్డీ రాలేదనీ మభ్య పెట్టి మీరు గందరగోళంలో ఉండి ప్రజలను కూడా గందరగోళ పరుస్తున్నారు తప్పితే, నిజానికి ఋుణ మాఫీకి సంబంధించిన అంశం పట్ల ఎక్కడా, ఏ రైతూ మాకు ఋుణ మాఫీ జరగలేదు అనే ఫిర్యాదులు చేయలేదనే విషయాన్ని అర్థం చేసుకోవాలని తెలియజేస్తున్నాను. సహకార సంఘాల రైతులకు ఇచ్చిన ఋుణాలను మాత్రమే గత ప్రభుత్వాలు మాఫీ చేశాయి తప్ప కమర్షియల్ బ్యాంకుల నుండి వచ్చిన ఋుణాలు ఎక్కడా మాఫీ చేయలేదు. భారత దేశంలో మొట్టమొదటి సారిగా, అన్ని రకాల బ్యాంకుల నుండి వచ్చిన ఋుణాలను మాఫీ చేస్తామనే ఒక నిర్ణయం తీసుకుని, ప్రకటించి చాలా ఘనంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతులందరి ఋుణాలను మాఫీ చేసి, ఒక బాసట, భరోసా ఇచ్చే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిలబడిందనే విషయాన్ని మరొకసారి తమరి ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఏ సందర్భంలో ఏ చిన్న ఇబ్బంది కలిగినా దానిని గమనంలోకి తీసుకుంటున్న ముఖ్యమంత్రి గారు ప్రతి సారి ప్రతి కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోయే ప్రయత్నం చేస్తున్నారు. గతంలో నిర్మించిన గోదాముల కంటే ప్రస్తుతం నిర్మించిన గోదాములు ఎక్కువ అని వారే చెప్పారు. వాస్తవమే. 2014 సంవత్సరం లో కేవలం 176 గోదాములు కట్టి, కేవలం 4,14,000 మెట్రిక్ టన్నుల సరకును నిలుపుదల చేసుకునే అవకాశం కలిగిన గోదాములను వారు నిర్మించుకుంటే, మనం వచ్చిన తరువాత 1,024కోట్ల రూపాయల ఖర్చుతో 364 కొత్త గోదాముల నిర్మాణానికి శ్రీకారం చుట్టి, దాదాపు 300 గోదాములను నిర్మించి వాడుకలోకి కూడా వచ్చిన పరిస్థితి ఉంది. ఎందుకు గోదాములు నిర్మించలేదంటే, అసలు రైతుల మీద చిత్త శుద్ధి లేనిది మనకు కాదు, వాళ్లకు లేదు. రైతుల మీద చిత్తశుద్ధి లేదు. కాబట్టి, నీళ్లు, విద్యుత్తు, వచ్చిన పంటకు గిట్టుబాటు ధర ఇచ్చే అవసరం లేదు. కాబట్టి, ఒకవేళ వచ్చిన పంటను దాచుకోవాల్సిన అవసరం లేదు కాబట్టి మేము గోదాములు కట్టలేదు. రేపు ఎప్పుడైనా రైతులు పంట పండించుకుని తీసుకువస్తే ఏమి చేయాలనే స్పష్టత మీకు లేదు కాబట్టి, మీరు గోదాములు నిర్మించలేదు. కాని, మేము వంద శాతం రైతులు పంట పండిస్తారు. ఆ పంటను తీసుకొచ్చి గోదాముల్లో నిల్వ చేసుకోవచ్చు. అవసరమైతే రైతు బంధు పథకం ద్వారా 75 శాతం, లేకపోతే లక్ష రూపాయల వరకే ఇస్తామనే మాట ఉండేది. అది కూడా వడ్డీ లేని ఋుణం మూడు నెలలకు ఇస్తామని అన్నారు. అదే రైతు బంధు పథకం క్రింద, ఈ రోజు మన రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తరువాత, రూ.2లక్షల వరకు పెంచుకుంటూ, ఆరు నెలల వరకు వడ్డీ లేని ఋుణంగా రైతుకు ఇచ్చే అవకాశం కల్పించారంటే రైతుల గురించి ముఖ్యమంత్రి గారు ఆలోచిస్తున్నారా లేదా అనే విషయాన్ని వారు గమనించుకోవాలని ఒకసారి గుర్తు చేస్తున్నాను. రైతులకు సంబంధించిన ప్రొక్యూర్‌మెంట్ జరగలేనందున రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని గౌరవ సభ్యులు జీవన్ రెడ్డి గారు చెప్పే ప్రయత్నం చేశారు. 2016-17 సంవత్సరానికి సంబంధించిన రెడ్ గ్రామ్‌ను నాఫెడ్, మార్క్‌ఫెడ్, హాకా ద్వారా రికార్డు స్థాయిలో 25.80 లక్షల క్వింటాళ్ల ఉత్పత్తిలో దాదాపు 20.43 లక్షల కొనుగోళ్లు అంటే 80శాతం 5,050 రూపాయల ఎమ్.ఎస్.పి ధరకు కొనుగోలు చేసే ప్రయత్నం భారత దేశంలోనే రెండవ రికార్డుగా నిలబడింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని తెలియజేస్తున్నాను. ఈ విషయమై మహారాష్ట్ర ప్రభుత్వం మొదటి స్థానంలో ఉంది. 2,03,030 మంది రైతులకు రూ.1,031కోట్లు చెల్లించిన పరిస్థితి మన కళ్ల ముందు సాక్షాత్కారమవుతుంటే వీరు మాత్రం మీరేమీ కొనుగోలు చేయలేదు, మీరు దీని గురించి పట్టించుకోలేదు, కనీస మద్ధతు ధరకు ఇంకా బోనస్ ఇవ్వలేదు, రైతులను పట్టించుకోలేదు అని ఒక అభాసుపాలు చేసే ప్రయత్నం చేశారనే విషయాన్ని అందరూ గమనిస్తున్నారని తెలియజేస్తున్నాను. ఉమ్మడి రాష్ట్రంలో అత్యధికంగా 2012-13 సంవత్సరంలో కేవలం 12 కేంద్రాల్లో 6,95,000 క్వింటాళ్ల కొనుగోలు చేశారు, రూ.267కోట్లు ఖర్చు పెట్టారు. మనం చేసిన ప్రయత్నాన్ని హర్షిస్తూ, ఇంకేమైనా విమర్శనాత్మకమైన సూచన చేస్తే, దానిని గమనంలోకి తీసుకునే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తోంది. కానీ, అబాసుపాలు చేయడం కోసమే మేము మాట్లాడతామంటే, ఈ విషయాన్ని ప్రజలు కూడా గమనిస్తున్నారనే విషయాన్ని తెలియజేస్తున్నాను. ప్యాడి రెండవ గ్రేడ్‌కి సంబంధించిన కనీస మద్ధతు ధర 2016-17 సంవత్సరానికి రూ.1470గా ఉండేది. ఇప్పుడు మొదటి గ్రేడ్‌కి రూ.1590లు రెండవ గ్రేడ్‌కి రూ.1550లు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాము. పోయిన సంవత్సరం 5,231 కేంద్రాల ద్వారా దాదాపు 53.65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రూ.8,083 కోట్ల రూపాయలను చెల్లించి తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా ఒక్క గింజ కూడా మిగలకుండా చివరి గింజ వరకూ కొనుగోలు చేసిన విషయాన్ని దయచేసి గమనించాలి. దాదాపు 2,898 సేకరణ కేంద్రాలను లక్ష్యంగా పెట్టుకుని, ఇప్పటికే 620 కేంద్రాలను ప్రారంభించుకుని 61,663 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటికే సేకరించిన పరిస్థితిని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇంత గొప్పగా ప్రభుత్వం ముందుకు పోతూ ఉంటే, సేకరణకు సంబంధించి కూడా గతంలో కేవలం ఐ.కే.పి.లకే పరిమితమై ఉన్న దానిని "ప్యాక్స్", సహకార సంఘాల ద్వారా పెద్ద ఎత్తున సేకరణ నడిపిస్తూ ఉంటే, ఎక్కడా రాలేదని మాట్లాడడం సరైనది కాదని ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. మొక్కజొన్నకు సంబంధించి రూ.1425 కనీస మద్ధతు ధర ప్రకటించాము. ఇప్పటికే 155 సేకరణ కేంద్రాల ద్వారా 2,51,063

క్వింటాళ్లమొక్కజొన్నను కొన్నామని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఆ లెక్కలు కూడా మన వద్ద ఉన్నాయి. 12 కేంద్రాల ద్వారా పెసర్లు 19,045 క్వింటాళ్లు కొనుగోలు చేశాము. ఎక్కడ ఏ చిన్న అవకాశం దొరికినా ముందుకు తీసుకుపోయే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తోంది. పత్తికిసంబంధించి 4,320 రూపాయల ఎమ్.ఎస్.పి. ఉంటే అంతకు మించి మార్కెట్‌లో కొనుగోలు చేసే పరిస్థితి కనిపిస్తుంది. పోయిన సారి రేటు ఎక్కువ వచ్చింది. ఎందుకంటే అనుకోకుండా నార్త్ ఇండియాలో ఉన్న రాష్ట్రాల్లో వరదలు రావడం వలన మొత్తం మునిగిపోవడం వలన ఎవరూ ఊహించని విధంగా మన వద్ద ఉన్న పత్తికి రేటు కలిసి వచ్చింది. కాబట్టి, అదే ధర వస్తుందని మరల రైతులు పత్తి పంటను వేసుకునే పరిస్థితి కనిపిస్తోంది. పోయినసారి బర్మా వంటి దేశం నుండి కందులు తక్కువ ధరకు వస్తున్నాయని చెప్పి కేంద్ర ప్రభుత్వం ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకునే పరిస్థితి కనపడింది. కాబట్టి, పోయినసారి కందులకు సంబంధించిన ధర తక్కువగా అనిపించింది. ఈ విషయాలను గమనంలోకి తీసుకుని అర్థం చేసుకున్న ప్రభుత్వం ప్రతి సందర్భంలో ఏ విధంగా ముందుకు తీసుకుపోవాలనే నిర్ణయంలో భాగంగానే 18 శాతం తేమ ఉన్న పత్తికి రూ.4,320లు ఇస్తామని ప్రభుత్వం చెప్పింది. 12 శాతం వరకు తీసుకొంటామన్నారు. ఒక శాతం అంటే రూ.4.320లో నుంచి ఒక శాతం కట్‌చేసి మిగతా సొమ్ము ఇస్తాం అన్నారు. అయినప్పటికీ జిన్నింగ్ మిల్లులతో మీటింగ్ ఏర్పాటు చేసి, మీరు కొనాలని సానుకూల ధృక్పథంతో ప్రయత్నం చేసి, వారి కున్న బకాయిలను చెల్లించే ప్రయత్నం చేస్తున్నామని చెప్పి మంత్రులు మాట్లాడి, ఉన్న అవకాశాన్ని వినియోగించుకుని మొత్తానికి మొత్తం పత్తిని కొనే ప్రయత్నం చేస్తున్నాము. ఇప్పటి వరకు వారు మాట్లాడిన ప్రకారం రెండు నుండి మూడు శాతం పత్తి కూడా ఇంకా మార్కెట్‌కు రాలేదు. కానీ, పత్తి మొత్తం వచ్చి చేరింది. మీరు కొనడం లేదు అని మాట్లాడే ప్రయత్నం చేస్తున్నారు.

**12.50  మ.** మహబూబ్ నగర్ జిల్లాలో ఉల్లి ధరలు తగ్గిపోయి రైతులు అందరూ ఇబ్బందులు పడుతున్నారనే విషయం ప్రస్తావనకు వచ్చినప్పుడు వెంటనే దాదాపు రూ.1,918కోట్లు ఖర్చు పెట్టి, 2,11,447 క్వింటాళ్ల ఉల్లిపాయలను కొని రైతులందరికీ లబ్ధి చేకూర్చే ప్రయత్నం చేసినప్పుడు, అక్కడ నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ సభ్యుడు సంపత్ కుమార్ గారు, రైతుల్ని ఆదుకుని గొప్ప పని చేసినందుకు, ఆనందంగా ఉందని, ఉల్లిపాయల బస్తాను మంత్రిగారికి బహూకరించారు. ఈ విషయం మీకు ఎందుకు కళ్లకు కనిపించడం లేదనే విషయాన్ని మీ ద్వారా అడుగుతున్నాను. ఉల్లిపాయ ధరలు పెరిగినప్పుడు, ప్రజలకు అందుబాటులోకి తేవాలని ప్రయత్నం చేస్తూ, రైతులు ఎక్కడ ఇబ్బందులు పడుతున్నారో, అక్కడ ఉల్లిపాయల్ని రూ.60 నుంచి 80 ఉన్న వాటిని కొనుగోలు చేసి ఒక్కొక్క కుటుంబానికిరెండు కిలోల ఉల్లిపాయల్ని పంచారన్న విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాను. ఎక్కడ చిన్న అవకాశం ఉన్నా రైతులను ఏ విధంగా ఆదుకోవాలనే ఆలోచనా దృక్పథంతో ఈ రోజు తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ముందుకు పోతున్న విషయాన్ని మీ దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాను.

అస్యూర్డ్ ఇరిగేషన్ గురించి, రైతులకి అవసరమైన సాగునీటిని ఇవ్వగలుగుతున్నామన్న నమ్మకాన్ని కలిగించడం ద్వారా రైతలకు కావలసిన వాటిని అందచేస్తూ, మిగిలిన కార్యక్రమాల్లో వెసులుబాటు కల్పించడం ద్వారా పంటలకు సంబంధించిన దిగుబడిని పెంచిన విషయం కళ్ల ముందు కనిపిస్తుంది, గత మూడు సంవత్సరాలుగా పంట దిగుబడి పెరిగిందని తెలియజేస్తున్నాను. ఇన్ని సంవత్సరాల్లో రాష్ట్రంలో ఎక్కడా కూడా బత్తాయి మార్కెట్ లేదు నల్గొండ జిల్లాలో బత్తాయి పంట ఎక్కువ వచ్చే అవకాశం ఉందంటే, అక్కడ కోటిన్నర రూపాయలు ఖర్చు పెట్టి బత్తాయి మార్కెట్, నకిరేకల్‌లో రూ.3కోట్ల, 70లక్షలు ఖర్చు పెట్టి నిమ్మకాయల మార్కెట్, దేవరకొండలో దాదాపు రూ.70 కోట్లు ఖర్చు పెట్టి కూరగాయల మార్కెట్ పెట్టాలని, నిజామాబాద్‌లో పసుపు మార్కెట్ ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వానికి నివేదించిన పరిస్థితులు వున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ విషయాలను సభ్యులు గమనంలోకి తీసుకోవాలని కోరుతున్నాను.

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదనే నిందని వేసే ప్రయత్నం చేస్తున్నారు. గతంలో మీరు బకాయిలు పెట్టి వెళ్లిన ఇన్‌పుట్ సబ్సిడీని పసుపు రైతులకు ఇచ్చి ఆదుకున్నది మా ప్రభుత్వమని మరొకసారి మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

(ట్రెజరీ బెంచిల నుంచి హర్షధ్వానాలు)

ఇప్పటికి రూ.3,800కోట్లకు సంబంధించిన ఇన్‌పుట్ సబ్సిడీ రావాలని కేంద్ర ప్రభుత్వానికి పలుమార్లు నివేదిస్తే, వారు కేవలం రూ.300కోట్లు ఇస్తామని ఒక ఉత్తరాన్ని పంపారు, డబ్బులు మాత్రం ఇంకా రాలేదు. ఉత్తరమే వచ్చింది. ఆ ఉత్తరాన్ని చూసి డబ్బులు వచ్చాయని, రాష్ట్రప్రభుత్వం డబ్బుల్ని మళ్లించుకున్నదని, రైతులకి ఇవ్వకుండా ఏమి చేస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. కానీ, ఆ డబ్బులు ఇంకా రాలేదనే విషయాన్ని గమనంలోకి తీసుకోవాలని కోరుతున్నాను. ఆ డబ్బులు వస్తే వందశాతం వాటిని రైతులకే చెల్లిస్తారు. గత మాసంలో ఉత్తరం వచ్చిన మాట వాస్తవమే. డబ్బులు వస్తూనే ఇన్‌పుట్ సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని, రైతు పక్షాన ఆలోచించి ఆ దిశలో అడుగులు వేస్తుందని మేము ఆశిస్తున్నాము.

గతంలో ఉమ్మడి జిల్లాలకు సంబంధించిన భూసార పరీక్ష కేంద్రాలు ఒకటి, రెండు మాత్రమే ఉండేవి.

(కొంతమంది బి.జె.పి పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

**శ్రీ గాదరి కిషోర్ కుమార్:–** అధ్యక్షా, నాకు ఎవరూ ఏమి వ్రాసివ్వలేదు. నేను వ్రాసుకున్నదే చదువుతున్నాను. నాకు చదువు వస్తుంది, పి.హెచ్.డి చేశాను. ఆలోచనా స్థాయి మీకంటే కొంచెం పెద్దగానే ఉంది.

**మిస్టర్ స్పీకర్:–** ప్లీజ్ సైలెన్స్.

**శ్రీ గాదరి కిషోర్ కుమార్:–** అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం చేసిన పనుల గురించి చెప్పగానే గౌరవ సభ్యులు కిషన్‌రెడ్డి గారికి కోపం వచ్చినట్లుంది. వాస్తవాలు చెబితే ఎవరికైనా కోపం వస్తుంది. వారి టర్న్ వచ్చినప్పుడు వారు మాట్లాడవచ్చు. రైతుల గురించి ఆలోచించి, కార్యక్రమాలు చేసే ప్రభుత్వం మా ప్రభుత్వం. కనుకనే రైతులకు సంబంధించిన కార్యక్రమాలు పూర్తి స్థాయిలో రైతులకు చేరాలనే సదుద్దేశంతో భూసార పరీక్షలకు సంబంధించిన విషయం కానివ్వండి, వారి డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన స్ట్రక్చర్‌ను ఇంత పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నాము. భూసార పరీక్షా కేంద్రాలు ఉమ్మడి జిల్లాలకు పరిమితమై ఒకటి, రెండు మాత్రమే పెద్ద ల్యాబ్‌లకే ఉండేవి. కానీ, వీటిని ప్రజలలోకి పూర్తి స్థాయిలో తీసుకువెళ్లాలంటే, వున్న వాటిని పెంచుకునే అవసరం వుంటుందని ఆలోచించి, తెలంగాణ వ్యాప్తంగా 5వేల ఎకరాలకు ఒక క్లస్టర్‌ను ఏర్పాటు చేసుకుని, ఆ క్లస్టర్‌కు ఒక వ్యవసాయ విస్తరణ అధికారిని ఏర్పాటు చేసి, కొత్తగా ఏర్పడ్డ 31 జిల్లాలకు డి.ఏ.ఓలను ఏర్పాటు చేసుకుని, ఆ క్లస్టర్ పరిధిలో రైతు వేదికలు ఏర్పాటు చేసుకుని, అదే రైతు వేదికలకు సంబంధించి భవన నిర్మాణాన్ని ఏర్పాటు చేసుకుని, దానిలో ఏ.ఇ.ఓ ఆఫీసర్‌ని పెట్టుకుని, కింది స్థాయి వరకు చేస్తున్న కార్యక్రమాలను ముందుకు తీసుకుపోయే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రయత్నం చేస్తున్న విషయాన్ని మీ ద్వారా సభ దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాను. గతంలో అసెంబ్లీ సాక్షిగా వెయ్యి మంది విస్తరణ అధికారుల్ని నియమించుకోవడానికి ప్రాతిపదిక రూపొందించామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. అదేవిధంగా వెయ్యి మందిని నియమించుకున్నాము. నాకు తెలిసి అందరి నియోజక వర్గాల్లో ఏ.ఇ.ఓలు వచ్చి పనులను చేస్తున్నారు. వెయ్యి మందే కాకుండా అదనంగా మరో 800 ఏ.ఇ.ఓ పోస్టుల కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వడం కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకున్నదనే విషయాన్ని మీ ద్వారా సభ దృష్టికి తెలియజేసే ప్రయత్నం చేస్తున్నాను. రైతులకు అందుబాటులో ఉండే విధంగా ఏ.ఇ.ఓ పరిధిలో మినీ భూసార పరీక్ష కేంద్రాల్ని ఏర్పాటు చేయడం కోసం ఇప్పటికే నిర్ణయం తీసుకుని, ఏ భూమికి ఎలాంటి పంటలు వేయాలనే స్పష్టత రైతులకు తెలియజేస్తే, రైతులు ఎఫెక్టివ్‌గా పనులను చేసుకుని పంట దిగుబడిని పెంచుకునే అవకాశం ఉంటుందన్న దృక్పథంతో రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనా విధానం ఏ విధంగా వున్నదంటే, ఒక వ్యక్తిని రైతు అనుకోవాలంటే, భూమి తనదై, భూమి యజమానై ఉండాలి. భూ రికార్డులకు సంబంధించి, నిజాం కాలంలో 1936వ సంవత్సరంలో చేసిన సర్వే తప్ప మరల 81 సంవత్సరాల వరకు సర్వే గురించి పట్టించుకుని, భూముల్లో వున్న తగదాలను పరిష్కరించే ప్రయత్నం, ఆ సాహసం ఎవరూ చేయలేదు. కనుక రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణ, నవీకరణ పేరుతో సెప్టెంబర్ 15 నుంచి డిసెంబర్ 15 వరకు, మూడు నెలల కాలంపాటు పూర్తి స్థాయిలో ఒక గ్రామానికి పది రోజులు ఎం.ఆర్.ఓలు మరియు ఇతర అధికారులు సందర్శించి భూ రికార్డులు అన్నిటిని ప్రక్షాళన చేయాలనే మంచి నిర్ణయానికి నాంది పలికారు. పట్టాదారు పాస్‌బుక్‌లో ఐదు ఎకరాల భూమి ఉంటుంది, మధ్యలో కాలువ తీస్తే, ఎకరం జాగా పోతుంది, వాస్తవానికి ఎకరం తీసివేసి నాలుగు ఎకరాలని పొందుపరచాలి, కానీ దానిని పొందుపరచరు. అటువంటప్పుడు ఆ రైతుకి భూ రికార్డుల్లో భూమి ఐదు ఎకరాలు అని ఉంటుంది. తను సాగు చేసుకునేది నాలుగు ఎకరాలు మాత్రమే అని తెలియజేస్తున్నాను. అదేవిధంగా తండ్రిపేరు కానీ, ఇంటిపేరు కానీ తప్పు పడ్డప్పుడు, రెవెన్యూ ఆఫీసుల చుట్టూ తిరిగి వారి కాళ్లకి చెప్పులు అరిగిపోతాయి. గతంలో వున్న ప్రాక్టీస్ అటువంటిదని తెలియజేస్తున్నాను. పాస్‌బుక్‌లో ఒక చిన్న తప్పు మార్చడానికి పైరవి చేయాలి. ఆ పరిస్థితుల్ని గమనించిన కె.సి.ఆర్ గారు ఇటువంటి వాటి నుంచి రైతుల్ని బయట పడేయడం కోసం దీనిని మొదలుపెట్టారు. గతంలో గ్రామ రెవెన్యూ సదస్సు చేపట్టేటప్పుడు, అధికారులు ఒక రోజు మాత్రమే గ్రామాలకు వచ్చి పిటీషన్స్ తీసుకుని మరల ఏడాది వరకు పత్తా లేకుండా పోయేవారు. ఆ పరిస్థితి నుంచి బయట పడేయడం కోసం ఈ రోజు రెవెన్యూ రికార్డులను అన్నిటినీ ప్రక్షాళన చేసి, వున్న భూమి నికర విలువ తెలియాలని, అదేవిధంగా ఏ భూమి ఏదని తెలిసే విధంగా అంటే, గ్రామ కంఠం, చెరువు శిఖము, ఇనామ్ భూమి, సాగు యోగ్యమైన భూమి, సాగుకు యోగ్యం కాని భూములు ఏవో తెలియడానికి, అదేవిధంగా వీటన్నిటినీ మొత్తం లెక్క చేస్తే నాకున్న అవగాహన మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కోటి ఆరు లక్షల ఎకరాలకు సంబంధించి సాగు యోగ్యమైన భూమి ఉందని అనుకుంటున్నాము. కనుకనే ప్రతి సందర్భంలో మాట మాట్లాడితే కె.సి.ఆర్ గారు నా తెలంగాణ కోటి ఎకరాల మాగాణి కావాలని, కోటి ఎకరాలకు నీరు అందించి తీరుతామని, ఆ లక్ష్యసాధన దిశగా ఈ రోజు ఇరిగేషన్ ప్రాజెక్టులు రీడిజైన్ చేసుకుని ముందుకు పోతున్నారనే విషయాన్ని మీ ద్వారా సభ దృష్టికి తెచ్చే ప్రయత్నం చేస్తున్నాను.

నా నియోజక వర్గంలోని కుంచెమడిది, జాజెడి మండలాల్లో పూర్తి స్థాయిలో ఇష్యూస్ పరిష్కారమైన పరిస్థితుల్ని మీనా గారు,

స్పెషల్ ఆఫీసర్ కరుణ గారు సందర్శించి చూశారు. భూమి రైతుదని తేలిన తరువాత కావాల్సిన వసతి నీళ్లు. గౌరవ సభ్యులు బోర్లు ఎండిపోయాయని చెప్పారు. ఆ మాట వాస్తవమే. కనుక గ్రౌండ్ వాటర్‌ను పెంచాలనే లక్ష్య సాధన దిశగా దాదాపు 40వేల చెరువుల పూడికతీసి, ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఒక పునరుద్ధరణ జరిగి నీటిని నింపుకోవాలని, చెరువులు కళకళలాడితే ఊరిలో జనం కళకళలాడుతారనే విశ్వాసంతో మిషన్ కాకతీయ పేరుతో వున్న చెరువులన్నిటిలో పూడికతీసే ప్రయత్నం చేస్తున్నాము. మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునరుద్ధరణ, అదేవిధంగా ఏ విధంగా మేజర్ ప్రాజెక్టుల ద్వారా సాగునీటి కాలువలను తీయ్యవచ్చనే విషయాలను తెలుసుకుంటున్నారు. ఉదాహరణకి తుంగతుర్తి నియోజకవర్గానికి ఎస్.ఆర్.ఎస్.పి ఫేజ్–2 కాలువ వస్తున్నది. జగదీష్ రెడ్డి మంత్రి గారు, చిన్న వయసులో వున్నప్పుడు 1980లో భూ సర్వే జరిగేటప్పుడు, హెలీకాప్టర్ ఆ ప్రాంతంలో తిరుగుతున్నప్పుడు, ఇంటిలో నుంచి బయటకు వెళితే వాళ్లు పట్టుకుని పోతారని వారి అమ్మ, నాన్న చెప్పేవారని చెప్పారు. 2005లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ప్రచారం కోసం, ఒకే కాలువకు రెండువైపులా శంకుస్థాపన చేశారు. కానీ ఏనాడు నీళ్లు వచ్చిన పరిస్థితి లేదు. పది సంవత్సరాల కాలంలో ఐదు రోజులు మాత్రమే నీళ్లు వచ్చాయి. మొదటిసారి మేము ఎన్నికైన తరువాత ముఖ్యమంత్రి గారిని, మంత్రి హరీష్‌రావు గారిని అడిగితే 42 రోజులు నీటిని తెస్తే, దాదాపు 150 చెరువులు నింపుకునే ప్రయత్నం చేస్తే, ఈ రోజు రెండు సంవత్సరాలు రైతులు సస్యశ్యామలంగా, ఆనందంగా వున్న పరిస్థితి కనబడుతున్నది.

1.00 మ. ఎస్.ఆర్.ఎస్.పి. కాలువ వద్ద కాంట్రాక్టర్లు మొత్తటి మన్ను ఉన్న చోట మంచిగా మన్నును త్రవ్వుకొని, గట్టిగా రాళ్లు ఉన్న చోట అలాగే వదిలిపెట్టిపోయారు. ఆ రోజు డబ్బుకు ప్రాధాన్యం ఇచ్చారు తప్ప కాలువలకు ప్రాధాన్యం ఇవ్వలేదు. దాన్ని గమనించిన ముఖ్యమంత్రిగారు మమ్మల్ని పిలిచి రెవ్యూ చేయించి ఏ విధంగా చేస్తే బాగుంటుందని ఆలోచన చేశారు. నా నియోజకవర్గంలో మరమత్తుల కోసం రూ.202కోట్లు అవసరమని ప్రతిపాదన పంపితే వెంటనే శాంక్షన్ చేశారు, కాలువలను మరమత్తు చేయించుకున్నాము. సాగునీటికి సంబంధించిన ప్రాజెక్టులు పూర్తి చేసుకొని నీళ్లు ఇవ్వాలనీ, చెరువులను నింపుకొని నీళ్లు ఇవ్వాలనీ, ఒకవేళ నీటి ద్వారా కాకుండా బోర్ల మీద ఆధారపడి బ్రతుకున్నటువంటి వారికి కరెంటు కూడా ఇవ్వాల్సిన బాధ్యత మనదని ముఖ్యమంత్రిగారు భావించారు. ఇది కేవలం భారతదేశంలో తెలంగాణ రాష్ట్రప్రభుత్వానికి కేసీఆర్‌గారికి, మంత్రి వర్యులు జగదీష్‌రెడ్డిగారికి మాత్రమే సాధ్యమయిందని చెబుతున్నాను. మేము గ్రామాలకు పర్యటనకు వెళ్లిన సందర్భంగా అక్కడి ప్రజలు మాతో ఏమన్నారంటే, గత ప్రభుత్వాలను మేము కరెంట్ ఇవ్వమని అడిగితే గుర్రాలతో తొక్కించి ఇనుప కంచెల్లో వడేసి కాల్చి చంపారు. కార్పొరేట్ వ్యవస్థ వస్తుంటే ఐ.టి.ని అభివృద్ధి చేసుకోవాలి, కరెంట్ తీగల మీద బట్టలు ఆరేసుకోపో అని మాట్లాడారు. కానీ, ఈ ప్రభుత్వం మా గురించి ఆలోచించి, మా భూములను మాకు ఇస్తున్నది. మాకు రావాల్సిన సాగు నీటిని అందిస్తున్నది. కరెంట్ గురించి ఆలోచించి అవసరమైతే బోర్ల ద్వారా వ్యవసాయం చేసుకోవడం కోసం 24గంటలు కరెంట్‌ను ఇస్తామన్నది. ఉమ్మడి నల్గొండ జిల్లా, ఉమ్మడి మెదక్ జిల్లా, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో, మనం ఈ రోజు నడుస్తుంటే ఏ ఊరికి వెళ్లినా అక్కడున్నటువంటి గ్రామ పంచాయితి సర్పంచ్ కానీ, మిగతా ప్రజలు వచ్చి తీర్మానం చేసి, మీకు దండం పెడతాం సార్, మాకు పది గంటల కరెంట్ చాలు, పొద్దున 6గంటలు, రాత్రి పూట 4గంటలు ఇవ్వండి. ఇంతకంటే మాకు కరెంట్ వద్దు అంటున్నటువంటి పరిస్థితి ఉన్నది. మీరు కరెంట్ కావాలని అడిగితే కాల్చి చంపారు. ఈరోజు మేము ఇస్తామంటే, కరెంట్ వద్దని చెబుతున్నారు. అది మీకు మాకు ఉన్న తేడా. అది మాకు రైతుల మీద ఉన్న ఆలోచన, విశ్వాసం. కేంద్రప్రభుత్వం పథకమైన దీనదయాళ్ స్కీమ్ గురించి మాట్లాడామంటే మీరు సమయం తక్కువగా ఇచ్చారు కాబట్టి వాటన్నింటిని ప్రక్కకు పెట్టాను.

భూమి, నీరు, కరెంట్ తర్వాత, రైతు ఆత్మహత్య గురించి ప్రస్తావిస్తున్నాను. ఈ రోజు కూడా కొద్ది మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారనే ప్రస్తావన సభ్యులు తీసుకొచ్చారు. వాస్తవమే. ఆత్మహత్య చేసుకున్న రైతుకు గతంలో రూ.1.50వేలు ఇచ్చేవారు. ప్రస్తుతం రూ.6లక్షల ఇచ్చే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తున్నది. అందులో రూ.5లక్షలు వారికి, లక్ష రూపాయలు ఒకేసారి అప్పు కట్టడానికి ఇవ్వడం జరిగింది. అవసరమైతే వాళ్ల ఇంట్లో ఉండే పిల్లలకు పెళ్లి చేయాలంటే కళ్యాణ లక్ష్మీ పథకాన్ని వర్తింపచేసే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తున్నది. ఇవి జరగాలని ప్రభుత్వం కోరుకోవడం లేదు. ఒక వేళ జరిగినప్పుడు తీసుకోవాల్సిన బాధ్యత మన ప్రభుత్వంపై ఉన్నది. దీన్ని ఆలోచించిన ముఖ్యమంత్రిగారు వీటి మూలాలను అన్వేషించి అసలు ఆత్మహత్యలు జరగకుండా మనం పని చేయాలి కానీ, ఆత్మహత్యలు జరిగిన తర్వాత డబ్బులు ఇస్తాము అనడం కరెక్ట్ కాదన్నారు. ఎందుకు ఆత్మహత్యలు జరుగుతున్నాయని ముఖ్యమంత్రిగారు ఆలోచించారు. తెలంగాణ ప్రాంతంలో నీటి కొరత ఉంది కాబట్టి రైతు వర్షం ఎప్పుడొస్తుందో అని మొగులు వైపు ఎదురుచూడాలి. ఒకవేళ వర్షం వచ్చిందంటే అప్పు ఇచ్చే వాడి కోసం ఎదురు చూడాలి. ఆ పరిస్థితి నుంచి రైతును బయటపడేయాలి. అవకాశం ఉంటే భార్య మెడలో బంగారు పుస్తెలతాడు తాకట్టు పెట్టి వ్యవసాయం చేస్తాడు. లేకపోతే పటేల్ దగ్గరో, పట్వారీల దగ్గర, సేటు దగ్గర అప్పుతీసుకొని వచ్చి వ్యవసాయం చేయాలి. మళ్లీ మొగులు

దిక్కు చూడాలి, వర్షం రాదు, పంట చేతికి రాదు, మళ్లీ అప్పుల పాలౌవుతాడు. ఇంత దయనీయమైన పరిస్థితి ఉన్నది. ఏమి చేయాలనే అగమ్యగోచర స్థితిలో అప్పులపాలైనటువంటి భార్యభర్తలు ఒక్కదగ్గరే కూర్చోని మాట్లాడుకొని చేనుకు చల్లాల్సిన పత్తి మందును తీసుకొని వాళ్లు త్రాగి చనిపోయిన దౌర్భాగ్యస్థితి కనిపిస్తున్నది. దాన్ని గమనించి ప్రపంచం ఇప్పటివరకు ఏ నాయకుడు కానీ, శాస్త్రవేత్తగానీ 30,40 సంవత్సరాలు రైతుల కోసం పనిచేసినటువంటి ఎవరూ కూడా చేయనటువంటి ఒక ఆలోచనను ఈ రోజు తెర మీదకు తీసుకొని వచ్చి, అవసరానికి సంబంధించినటువంటి అంశాన్ని గుర్తించి ఆ పెట్టుబడిని ప్రభుత్వంగా మనం ఎందుకు ఇవ్వకూడదు. ఎకరానికి ఒక పంటకు నాలుగు వేల రూపాయలు, మరొక పంటకు నాలుగు వేలు సంవత్సరానికి రూ.8వేలు పెట్టుబడిగా మనమే ఇస్తే వాళ్ల మీద భారం తగ్గించిన వాళ్లమౌతాము. వాళ్లకు ఆత్మస్థైర్యాన్ని ఇచ్చిన వాళ్లమౌతాము. దీన్ని రేపట్నుంచి అమలు చేద్దాము. 2018మే నెల నుంచి దీన్ని తీసుకొని రండని, దాని కోసం ఊరూరా ప్రక్షాళన చేయండని చెప్పారు. ఇంత గొప్ప నిర్ణయం తీసుకోవాలనే ఆలోచన ప్రపంచంలో ఎవరికి రాలేదు. ఇది మనం చెబుతున్న మాట కాదు. వ్యవసాయం కోసం పని చేసిన వాళ్లు చెబుతున్న మాట. కొన్ని సంవత్సరాలు మేము రైతుల కోసం పని చేశాము. ఇంత గొప్ప ఆలోచన మీకు ఎలా వచ్చిందని వాళ్లు హర్షించారు. కావల్సిన భూమి, నీరు, కరెంటు, పెట్టుబడి, పెట్టుబడి పెట్టిన తర్వాత సకాలంలో పంట చేతికి వస్తే వచ్చినటువంటి పంటను అన్ని ఊళ్ల వాళ్లు ఒకే చోట మార్కెట్‌లోకి తెచ్చి ఇబ్బందిపడే పరిస్థితి కలుగకుండా రైతు సమన్వయ సమితిలను ఏర్పాటు చేసుకొని, అసంఘటితంగా ఉన్నటువంటి రైతులందరిని కూడా సంఘటిత పరుస్తూ రైతు సమన్వయ సమితిలో అందులో కూడా 33శాతం మహిళలకు అవకాశం కల్పిస్తూ, ఒకేసారి అందరూ వచ్చి మార్కెట్‌ల్లో ఇబ్బంది పడకుండా దశలవారీగా ఒక రోజు ఒక ఊరి వారు, మరొక రోజు మరో ఊరి వారు రండి అని సమన్వయ పరచుకుంటూ, రైతు పండించే పంటకు అవకాశం ఉంటే రైతే ధర నిర్ణయించుకునే విధంగా తోడ్పాటును అందించే విధంగా ప్రభుత్వం రైతుల గురించి ఆలోచన చేస్తోంది. కాబట్టి ఈ దిశగా అడుగులు వేస్తూ, చివరికి రావాల్సిన గిట్టుబాటు ధర కూడా మనమే ఇప్పించాలనే ఒక మంచి ఆలోచనకు ముఖ్యమంత్రిగారు నాంది పలికారు.

గౌరవ ముఖ్యమంత్రిగారు ఒకదాని తర్వాత ఒకటి దశలవారీగా చేయాలనే ఆలోచన ఉన్నది కాబట్టే, ఈ కార్యక్రమాలన్నింటిని కూడా చేస్తున్నారన్న విషయాన్ని మరొకసారి మీ ద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. రైతులకు మార్కెట్లలోని పాలకమండలిలో రిజర్వేషన్లను వర్తింప చేయాలనే గొప్ప ఆలోచన చేసిన ముఖ్యమంత్రిగారు, మార్కెట్ కమిటీల్లో రిజర్వేషన్ ప్రకటిద్దామంటే ప్రతిపక్షం వైపు నుంచి మహిళలకు కూడా కల్పించమని కోరగా ముఖ్యమంత్రిగారు, ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా రాష్ట్రంలోని మహిళలకు ఇందులో రిజర్వేషన్ కల్పిద్దామని చెప్పి వెంటనే 33శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పారు. రైతుల గురించి ఉన్న ఆలోచన, వారిపై ఉన్నటువంటి కమిట్‌మెంట్, కన్విక్షన్ ప్రభుత్వానికి మా ముఖ్యమంత్రిగారికి ఏ విధంగా ఉందని తెలియజేయడం అవసరం కాబట్టే ఈ రోజు ఇవన్నీ చెప్పే ప్రయత్నం చేస్తున్నాము. గతంలో విత్తనాల సబ్సిడి గురించి చెప్పారు. ఎరువుల గురించి చెప్పారు. ఈ రోజు ఎరువుల గురించి మూడున్నర సంవత్సరాల కాలంలో ఏ రైతు ఎక్కడైనా పోలీసు స్టేషన్ ముందు నిలబడ్డాడా, దుకాణాల దగ్గర లైను కట్టాడా, దెబ్బలు తినే పరిస్థితి ఉందా, వాళ్ల ప్రభుత్వ హయాంలో ఎరువుల లారీ వస్తే దాని వెనుకాలే పడి పరిగెత్తేవాళ్లు. అది కంట్రోల్ చేయలేక ఆ ఎరువులను తీసుకొని పోయి పోలీస్ స్టేషన్‌లో పెట్టి అమ్మారు. కానీ ఈ రోజు బఫర్ స్టాక్ క్రింద మూడు నాలుగు నెలలు ముందే ఎక్కడైతే అవసరం ఉందో గమనించి, ఎక్కడ కూడా చిన్న ఇబ్బంది కలుగకుండా ఈ మూడు సంవత్సరాల కాలంలో రైతులకు ఎరువులను సకాలంలో అందిస్తున్న విషయం వాస్తవం. వ్యవసాయంతోపాటుగా దాని అనుబంధంగా ఉన్న సంచార పశువైద్య విషయంలో కానివ్వండి, డైరీకి సంబంధించిన రూ.4ల సబ్సిడి విషయంలో, వారికి బర్రెలను కొనిచ్చే విషయంలో, చేపలు పెంచే విషయంలో, కేజ్ కల్చర్‌ను అభివృద్ధి చేసే విషయంలో, మిగతా కమ్యూనిటీస్‌కు కూడా అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో గొర్రెల పంపిణీ విషయంలో కానివ్వండి, ఇవన్నీ రైతుతో సంబంధమై ఉండే అంశాలు. గతంలో వ్యవసాయం చేయకపోయినా కూడా బర్రెలను, గొర్రెలను పెంచుకొని బ్రతికే వారు. రేపు ఒక వేళ పంట సరిగా పండకపోతే ప్రభుత్వం ఇచ్చే రూ.8వేలతో బ్రతికే ఆవశ్యకత తెలియజేసే విధంగా, పంట వేసినా వేయకున్నా వీటిని పంపించాలనే ఆలోచనను గౌరవ ముఖ్యమంత్రిగారు చేస్తున్నారు. శ్రీనిధి కింద రూ.50వేలు బర్రెలను ఇస్తున్నారు దానికి కూడా సబ్సిడి ఇచ్చే అవకాశం ఉంటే పరిశీలించాలనీ గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. సాదాబైనామాల ద్వారా ఒక్క జిల్లాలల్లోనే కాకుండా మొత్తం హెచ్.ఎమ్.డి.ఎ. హైదరాబాద్‌లో సాదాబైనామాల ద్వారా దాదాపు ఇప్పటికి 12లక్షల అప్లికేషన్లు వస్తే, 6.18లక్షల అప్లికేషన్లు క్లియర్ చేసి, దాదాపు రూ.10వేల కోట్లు రైతులకు లబ్ధిచేకూరే విధంగా ఒక మంచి నిర్ణయానికి నాంది పలికారనే విషయాన్ని కూడా సభ దృష్టికి తీసుకొస్తున్నాము. చివరగా ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ICFA వారు 2016-2017వ సంవత్సరానికి గాను గౌరవ ముఖ్యమంత్రి వర్యులకి రైతుల మీద ఉన్నటువంటి ఆలోచన విధానం, రైతుల గురించి కమిట్‌మెంట్‌ను అర్థం చేసుకున్నారు. కాబట్టే, గ్లోబల్ లీడర్ షిప్ అవార్డును ప్రకటించారనే విషయాన్ని నేను సంతోషాన్ని

ప్రకటిస్తున్నాను. ముఖ్యమంత్రిగారి తరపున గౌరవ మంత్రివర్యులు ఆ అవార్డును అందుకోవడం జరిగింది. గతంలో వీళ్ల ప్రభుత్వాలు కేంద్రంలో ఉన్నప్పుడు ఎమ్.ఎస్. స్వామినాథన్ కమిటీ వేశారు. స్వామినాథన్‌గారు సిఫారసు చేసినటువంటి ఏ ఒక్క అంశాన్ని కూడా ఇప్పటివరకు యుపిఏ ప్రభుత్వం అమలు చేసినట్లు కనపడలేదు.

1.10 మ. స్వామినాథన్ గారు ఆ జూరీ కమిటీకి అధ్యక్షుడిగా ఉండి కేసీఆర్ గారు చేసిన అన్ని విషయాలను ప్రస్తావిస్తూ ఇంత గొప్పగా రైతుల గురించి ఆలోచించిన నాయకుడు ప్రపంచంలో ఎవరూ లేరని గుర్తుచేయడం సంతోషకరం అధ్యక్షా. లీడర్ యొక్క కన్విక్షన్ గురించి మాజీ రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ గారు మాట్లాడుతూ తన జీవిత కాలంలో మొదలు పెట్టిన అంశాన్ని, గమ్యం చేరే వరకూ సాధించిన నాయకుడే కేసీఆర్ గారని చెప్పారు. ఇది మా ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యమని, మా ప్రభుత్వం యొక్క ఆలోచన విధానమని తెలియజేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

**శ్రీ జి. కిషన్ రెడ్డి:-** అధ్యక్షా, తెలంగాణ రైతులు, క్లిష్టపరిస్థితులలో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ఈరోజు మన శాసనసభలో చర్చ సమగ్రంగా నిర్వహించి, రైతులకు ఒక భరోసా కల్పించే ప్రయత్నం చేస్తుందనే ఆలోచనతో నేను చర్చను ప్రారంభిస్తున్నాను. మనది వ్యవసాయాధారిత దేశం. ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలో, కేంద్రం, 2022 సంవత్సరం లోపు, రైతులకు ఆదాయాన్ని రెట్టింపు చేసే దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తోంది. కేంద్రం మూడు ప్రధానమైన అంశాలను తీసుకొని, వాటి ద్వారా వ్యవసాయ రంగాన్ని కచ్చితంగా ప్రోత్సహించే విధంగా ఆలోచిస్తోంది. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే ఆలోచనతో మూడు ప్రధానమైన లక్ష్యాలను తీసుకునే ప్రయత్నం చేస్తుంది. రైతులు వ్యవసాయం మీద పెట్టుబడి పెడుతున్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం వచ్చే విధంగా కేంద్రప్రభుత్వం, రైతుల ఖర్చు తగ్గించే ప్రయత్నం కేంద్రప్రభుత్వం చేస్తోంది. రెండవది, ప్రతి ఎకరానికి పంట ఉత్పత్తిని పెంచే ప్రయత్నం కూడా చేస్తోంది. ఒకటి, ఖర్చును తగ్గించడం, రెండవది ఉత్పత్తి పెంచే ప్రయత్నం నరేంద్రమోడీ ప్రభుత్వం చేస్తుంది. దానికోసం అనేక రకాల పరిశోధనలు నిర్వహిస్తోంది. గత నలభై సంవత్సరాలుగా ఎన్నడూ ఖర్చు పెట్టని విధంగా ఇప్పుడు ఖర్చు చేస్తోంది. పరిశోధనలకు సంబంధించి 47 శాతం ఖర్చు చేయాలని ఈ సంవత్సరం కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నలభైఏడు శాతం అగ్రికల్చరల్ రీసర్చ్ మీద కేంద్రప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించి రైతులకు మేలు చేయాలనే ప్రతిపాదన కేంద్రప్రభుత్వం తెచ్చింది. మూడవ ఇనీషియేషన్ అధ్యక్షా. ఎగుమతులు కూడా సాధ్యం అయినంత మేరకు పెంచే విధంగా రైతులకు అదనంగా పంట దిగుబడి వచ్చే విధంగా ఆలోచిస్తోంది. ఈ-మార్కెట్‌లు పెట్టి, దేశంలో ఎక్కడైనా రైతులు అమ్ముకునే సౌకర్యం కల్పించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. ఈ మూడు ప్రధానమైన అంశాల ద్వారా రైతులను ఆదుకోవాలని కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మరొక ప్రత్యేకమైన పథకం ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన. ఇది బ్రహ్మాండమైన కార్యక్రమం. తక్కువ ప్రీమియంతో రైతులు తమ పంటకు బీమా చేసుకోవచ్చు. ఏ రకమైన ప్రకృతి వైపరీత్యాలు, వర్షాలు, వరదలు వచ్చి పంట నష్టం జరిగినప్పుడు రైతులకు ఈ పథకం ఉపయోగపడుతుంది. ఇది ప్రత్యేకమైన పథకం. రాష్ట్రానికి వరుసగా కరువు వస్తోంది. ఈసారి వర్షాలు ఎక్కువగా వచ్చాయి. ఇటువంటి రాష్ట్రాలలో పసల్‌బీమా యోజన కార్యక్రమం ఉపయోగపడుతుంది. ఇందులో ఎకరానికి ఇరవై ఎనిమిది వేల రూపాయలతో ఇన్సూరెన్స్ చేసుకోవాలి. రెండు శాతం మాత్రం కేంద్రప్రభుత్వం ప్రీమియం పెట్టింది. అనేక పంటలకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కార్యక్రమానికి సంబంధించి ప్రీమియంని కేంద్రప్రభుత్వం నామమాత్రంగా నిర్ణయించింది. రైతులను ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. అన్నం పెట్టే రైతును ఆదుకునేందుకు దేశంలో ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. వ్యవసాయధారిత దేశంలో రైతుల ఆత్మహత్యలు అరికట్టాలనే దృక్పథంతో కేంద్రప్రభుత్వం ప్రధానమంత్రి పసల్ బీమా యోజన కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. దానిని సమర్థవంతంగా అమలుచేసుకోవాలి. రాష్ట్రప్రభుత్వం కూడా కరపత్రంలో సీయం గారి ఫోటో, వ్యవసాయ శాఖా మంత్రి గారి ఫోటో వేయించుకున్నారు కాని పీయం గారి ఫోటో వెయ్యలేదు. ఇటువంటి పరిస్థితులలో కేంద్రప్రభుత్వాన్ని భాగస్వామ్యం చెయ్యాలి. తక్కువ ప్రీమియంతో రైతుల పంటకు బీమా వర్తించడం అదృష్టం. ఈ పథకం మనం రాష్ట్రంలో పూర్తి స్థాయిలో అమలుజరగడం లేదు. దానికి అనేక కారణాలున్నాయి. ప్రభుత్వ లెక్కల ప్రకారం యాభై అయిదు లక్షల మంది రైతులు తెలంగాణలో ఉంటే, ఆరు లక్షల మంది మాత్రమే ఈ ప్రధాన మంత్రి పసల్ బీమా యోజన కార్యక్రమంలో ఇన్సూరెన్స్ చేయించుకున్నారు. ఆ సంఖ్యను ఇంకా పెంచుకోవాలి. వర్షాలు వచ్చాయి. మేము ఇటీవల చాలా గ్రామాలు తిరిగివచ్చాము. లక్ష్మణ్ గారు, రాంచంద్రారెడ్డి గారు, ప్రభాకర్ గారు మేము అన్ని జిల్లాలలో పర్యటించి వచ్చాము. చాలా పెద్దఎత్తున వర్షాల కారణంగా వరి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. వారు ఇన్సూరెన్స్ చేయించుకోలేదన్నారు. అందుకని, ఈ పథకం సక్రమంగా అమలుజరిపే విధంగా చర్యలు తీసుకోవాలి. ఈ పథకాన్ని కచ్చితంగా అమలుచేయవలసిన బాధ్యత మన పైన ఉంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మన రాష్ట్రంలో ఎరువుల కోసం రైతులు చెప్పులు పెట్టి క్యూలలో నించున్నారు. వారి పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. కొంతమంది రైతులు గుండెజబ్బుతో చనిపోయిన

సంఘటనలు చూసాము. కేంద్రప్రభుత్వ చర్యల కారణంగా, నరేంద్రమోడీ గారు తీసుకున్న చర్యలు కారణంగా రాష్ట్రంలో యూరియా కొరత లేదు.

1.20 మ. దానికి కారణం కేంద్ర ప్రభుత్వం. గతంలో యూరియా పక్కదారి పట్టేది. బ్లాక్ మార్కెట్‌కు, కెమికల్ ఇండస్ట్రీలకు వెళ్లేది. వ్యవసాయానికి ఉపయోగించాల్సిన యూరియా ఇతర కార్యక్రమాలకు దారి మళ్లిస్తున్న నేపథ్యంలో నరేంద్రమోడీ గారు వేపపూత పూసినటువంటి యూరియాను ఇప్పుడు రైతులకు సరఫరా చేస్తున్నారు. ఒక్క బస్తా కూడా ఇప్పుడు పక్కదారి పట్టడం లేదు. కాంగ్రెస్ పుణ్యమా అని ఆరోజు బ్లాక్‌మార్కెట్‌కు వెళ్లినటువంటి ప్రక్రియను అరికట్టి ఏ గ్రామంలో ఏ దుకాణంలో ఏ జిల్లాలో ఎప్పుడు కావాలన్నా, ఎక్కడ కావాలన్నా ఎంత కావాలన్నా ఇప్పుడు యూరియా దేశవ్యాప్తంగా అందుబాటులోకి తెచ్చిన ఘనత నరేంద్రమోడీ గారి ప్రభుత్వానిది.

మా ప్రభుత్వం ఎరువుల ధరలను తగ్గించింది. ఇటీవల జిఎస్‌టి ద్వారా కూడా ఎరువుల ధరలు తగ్గాయని తెలంగాణ రైతాంగానికి తెలియజేస్తున్నాను. అదే విధంగా భూసార పరీక్షలు నిర్వహించాలి, ఎక్కడ ఎంత ఎరువు వేయాలి, ఏ పంటలు వేసుకోవాలి, ఎక్కువ వర్షం వస్తే ఏ రకమైన పంటలు వేసుకోవాలి, వర్షాభావ పరిస్థితులలో ఏ పంటలు వేసుకోవాలి అనే విషయాన్ని నరేంద్రమోడీ గారి ప్రభుత్వం అమలు చేస్తున్నది. కేంద్రం సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నది. రైతులకు ఖర్చు తగ్గించే ప్రయత్నం చేస్తున్నది. మన రాష్ట్రంలో రైతులు విద్యుత్ కోసం ఏ రకంగా ఇబ్బంది పడ్డారో తెలుసు. కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 16 పైసలు యూనిట్‌కు వెచ్చించి ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేసిన చరిత్ర ఈ రాష్ట్రంలో విద్యుత్ కోతలు ఉన్నప్పుడు ఉండింది. ఇప్పుడు ఇ – టెండర్ ద్వారా రెండు రూపాయల ఇరవై పైసలు, రెండు రూపాయల ముప్పై పైసలు, రెండు రూపాయల నలభై పైసలకు యూనిట్ అందుబాటులో ఉన్నప్పటికీ కొనే నాథుడు లేడు. నరేంద్రమోడీ గారి ప్రభుత్వం వచ్చిన తరువాత విద్యుత్ ఉత్పత్తిని పెంచి బంగ్లాదేశ్‌కు ఎగుమతి చేస్తున్నాము. గతంలో నార్త్ ఇండియా నుంచి సౌత్ ఇండియాకు కరెంట్ లైన్ తెచ్చుకోవాలంటే కూడా లైన్స్ లేని పరిస్థితి ఉండేది. కేంద్ర ప్రభుత్వం వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి నార్త్ నుంచి సౌత్ గ్రిడ్‌కు కనెక్టివిటీ ఏర్పాటు చేసిన ఘనత నరేంద్రమోడీ గారి ప్రభుత్వానికి దక్కింది. దీని ద్వారా దేశంలోని రైతులందరికీ ఎంతో లాభం జరిగింది.

అదే విధంగా ప్రధానమంత్రి శిక్షణా యోజన కింద రాష్ట్ర ప్రభుత్వంలో నిధుల కొరత కారణంగా పెండింగులో ఉన్న ప్రాజెక్టులకు సుమారు రూ.90వేల కోట్లతో వాటిని పూర్తి చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తున్నది. మన రాష్ట్రంలోని పదకొండు ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం నిధులిచ్చి తెలంగాణ రాష్ట్ర రైతులను నరేంద్రమోడీ గారి ప్రభుత్వం ఆదుకునే ప్రయత్నం చేస్తున్నది. పెర్ డ్రాప్ మోర్ క్రాప్ పేరుతో ప్రధాన మంత్రి శిక్షణా యోజన కింద మన తెలంగాణ రాష్ట్రాన్ని కూడా ఆదుకునే ప్రయత్నం చేస్తున్నది. ఇక రాష్ట్రంలోని గిడ్డంగులకు సంబంధించి రాష్ట్ర గిడ్డంగులకు కూడా మొదటిసారిగా కేంద్ర ప్రభుత్వం నేరుగా నిధులిచ్చిన చరిత్ర గతంలో ఎప్పుడూ లేదు. హరీష్‌రావు గారు అడిగిన వెంటనే కేంద్ర ప్రభుత్వం ఈ రాష్ట్రానికి గిడ్డంగుల నిర్మాణం కోసం ఇతోధికంగా నిధులిచ్చిన చరిత్ర నరేంద్రమోడీ గారి ప్రభుత్వానిది. 2017-18లో 150 మండలాలలో కరువు ఉన్నప్పటికీ మనం కరువు ప్రకటించలేకపోయాము. ఫలితంగా రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ రాలేదు. 2017-18లో కూడా వంద మండలాలలో 20 శాతం కంటే తక్కువ వర్షపాతం ఉంటే కూడా కరువు మండలాలను ప్రకటించలేదు. ఈ సంవత్సరమేమో అధిక వర్షాలతో నష్టాలు నష్టపోయారు.

తడిసిన పత్తికి సంబంధించి పక్క రాష్ట్రాలైన గుజరాత్, మహారాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్ధతు ధరకు అనుగుణంగా ఆయా రాష్ట్రాల పరిస్థితులకు అనుకూలంగా తమ రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవడం కోసం బోనస్ ప్రకటిస్తున్నది. మరి ఎందుకు మన రాష్ట్ర ప్రభుత్వం రైతుల పంటలకు బోనస్ ప్రకటించడం లేదు. మన రాష్ట్రానికి సంబంధించిన ఏజెన్సీలను పూర్తి స్థాయిలో సకాలంలో సరైన సమయంలో మార్కెట్ ఇంటర్‌వెన్షన్ స్కీం కింద రైతుల ఉత్పత్తులను కొనుగోలు చేయడం లేదనే విషయంలో కూడా నేను మీద్వారా ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. మార్క్‌ఫెడ్ ద్వారా రైతుల ఉత్పత్తులను కొనుగోలు చేయాల్సి ఉన్నది. కానీ మన ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా కేంద్రం ఇస్తున్న మద్ధతు ధరకు అదనంగా బోనస్ చెల్లించడానికి ఈ ప్రభుత్వానికి మనసు రావడం లేదు. మన రాష్ట్రంలో రైతులు చాలా క్లిష్ట పరిస్థితులలో ఉన్నారు. రైతులు ఇబ్బందుల్లో ఉన్నారు. రైతులకు రుణమాఫీ సరిగా అమలు కాలేదు. బ్యాంకుల నుంచి సకాలంలో రుణాలు అందలేదు. వీటితోబాటు అకాల వర్షాలు, కరువు నేపథ్యంలో రైతులు అప్పులపాలయ్యారు. ఈ రైతులను ఆదుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం కచ్చితంగా బోనస్ ఇవ్వడంతోబాటు పంటలకు గిట్టుబాటు ధర కల్పించి వారిని ఆదుకోవాల్సిన బాధ్యత మన ప్రభుత్వం మీద ఉన్నది.

వ్యవసాయానికి సంబంధించి ఉమ్మడిగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల భాగస్వామ్యంతో పనిచేస్తున్నాయి. కాబట్టి కేంద్రం ప్రకటించింది మాత్రమే కొనుగోలు చేస్తామని కేంద్రం మీద భారం మోపి ఊరుకుంటే సరిపోదు. మొదటిసారిగా కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా ఆయా విత్తన కంపెనీలకు ఆదేశాలిచ్చి ధరలు తగ్గించింది. మన రాష్ట్రంలో లభించే

గులాబీ విత్తనాలు నకిలీ విత్తనాలు. పత్తికి సంబంధించి రాష్ట్రంలో చాలా పెద్దఎత్తున నకిలీ విత్తనాలు వచ్చాయి. కేవలం వర్షం కారణంగానే పత్తి పంట నష్టపోలేదు. నకిలీ విత్తనాల కారణంగా వరంగల్, భూపాలపల్లి జిల్లాలోని పత్తి రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికొస్తే ఆ విత్తన కంపెనీల మీద ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకున్నదో చెప్పాలని కోరుతున్నాను.

గతంలో ఇచ్చిన రూ.790 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ ఇప్పటివరకు ఇచ్చారా లేదా అనేది ప్రభుత్వం చెప్పాల్సిన అవసరమున్నది. అదే విధంగా రైతుల రుణమాఫీకి సంబధించి వడ్డీలు పూర్తిస్థాయిలో రైతుల అకౌంట్లలో చేరిపోయాయా? రైతులకు సంబంధించిన పాస్‌పుస్తకాలు బ్యాంకులలో ఇచ్చారా? ఏ రైతుకైనా ఈరోజు కొత్తగా రుణాలు ఇవ్వడానికి ఎందుకు నిరాకరిస్తున్నారో ఈ ప్రభుత్వం గుర్తించి సమస్య పరిష్కారం చేసిందా? బ్యాంకులు రైతులకు రుణాలు ఇవ్వకపోవడానికి కారణమేమిటి? రుణాలు ఇవ్వని బ్యాంకుల మీద ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

రైతులకు నాలుగు విడతలుగా రుణమాఫీ చేసినందువల్ల వడ్డీ ఎంత అయింది? ఆ వడ్డీని ప్రభుత్వం చెల్లించిందా? ఒకవేళ ప్రభుత్వం వడ్డీ చెల్లిస్తే రైతులకు బ్యాంకులు పాస్‌పుస్తకాలు ఎందుకు ఇవ్వడం లేదు?

1.30 ము. ఈ రోజు ప్రభుత్వం క్లారిఫై చేయాలి. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఇన్‌పుట్ సబ్సిడి రైతులకు అందిందా లేదా? అందకపోతే ఎందుకివ్వలేదు, ఎప్పటిలోపు ఇస్తారు. వరి, పత్తి మరియు ఇతర రైతులకు సంబంధించిన ఉత్పత్తులకు బోనస్ ఏమైనా ఇస్తారా, లేదా, రైతులు కష్టకాలంలో ఉన్నారా లేదా అనే విషయాన్ని ఆలోచించాలని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు కాకుండా మార్కెట్ ఇంటర్‌వెన్షన్ క్రింద రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని వేల కోట్ల రూపాయలు కేటాయించి రైతు ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్నారనే విషయాన్ని తెలియజేయాలి. తడిసిన పత్తిని ప్రభుత్వం ఏమి చేస్తోంది. రైతు చైతన్యం కోసం ఏమైనా కార్యక్రమాలు తీసుకున్నారా. ఆ తడిసిన పత్తిని ఆరబెట్టుకొని మార్కెట్ తేవాలని చెప్పేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి. ఇటీవల కాలంలో కురిసిన వర్షాల కారణంగా తడిసి నష్టపోయిన పంటలకు సంబంధించి ఏ వ్యవసాయాధికారీ క్షేత్రస్థాయిలో పర్యటన చేయలేదు. క్షేత్ర స్థాయిలోపంటలు తడిచి మొలకలు వచ్చాయి...

రెవెన్యూ ఆఫీసర్‌లు గానీ, వ్యవసాయాధికారులు కానీ ఎవరూ కూడా క్షేత్ర స్థాయికి వెళ్లి పంట నష్టం వివరాలు సేకరించలేదు. నష్టపోయిన పంటలకు సంబంధించి రైతులకు ప్రభుత్వం భరోసా ఎందుకు ఇవ్వలేకపోతోందని మనవి చేస్తున్నాను. ఒకవేళ ఆ పంటలు నష్టపోయిన రైతులు పంటల బీమా పరిధిలోకి రాకపోతే, వర్షాల వల్ల పంట తడిచి మొలకలు వచ్చినప్పు ప్రభుత్వం ఏవిధంగా రైతులకు సహాయం చేయబోతుందో తెలియజేయాలని కోరుకుంటున్నాను. మనది వ్యవసాయాధారిత రాష్ట్రం. మేము రైతులకు ఎకరానికి నాలుగు వేల రూపాయలు ఇస్తున్నామనడం వల్ల సమస్య తీరదు. రైతులు ఎప్పుడూ బిచ్చం అడగరు. రైతులు మద్ధతు ధర అడిగారు. రైతులు అడుగుతున్న ఫసల్ బీమా యోజన, రైతులు అడుగుతున్నది.

(మైక్ కట్ చేయబడింది)

**శ్రీ సండ్ర వెంకట వీరయ్య (సత్తుపల్లి):–** అధ్యక్షా, రాష్ట్రంలో అతివృష్టి, అనావృష్టి వల్ల సకాలంలో వర్షాలు కురియక పోవడం మరియు అకాల వర్షాలతో రైతాంగం తీవ్రంగా పంట నష్టపోయినప్పటికీ, ఈరోజు వరకు కూడా ఆ పంట నష్టం కోసం గ్రామాల్లో సర్వేకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వకపోవడం వల్ల రైతాంగం ఇబ్బంది పడుతున్నారు. రైతాంగంపై ప్రభుత్వానికి ముందు చూపు, సరైన అవగాహన, స్పష్టమైన ప్రణాళిక లేకపోవడం వల్ల ఈ రోజు రాష్ట్ర రైతాంగం తీవ్రమైన ఇబ్బందులు పడుతోంది. మనది వ్యవసాయక రాష్ట్రం. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో మాటలు చెప్పడం జరిగింది.

తెలంగాణను విత్తన భాండాగారంగా చేస్తామని ముఖ్యమంత్రి గారు స్వయంగా ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా మీ ద్వారా వ్యవసాయ శాఖ మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. గతంలో ఖమ్మం జిల్లా సత్తుపల్లి పాలేరు నియోజకవర్గంలో బిపిటి5204 కల్తీ వరి విత్తనాల వల్ల పంట నష్టపోతే, వ్యవసాయ శాఖ సైంటిస్ట్‌లను పంపింది. మీరు వినియోగదారుల ఫోరానికి వెళ్లండి మీకు నష్టపరిహారం వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు చెప్పడం జరిగింది. వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ శాఖ సైంటిస్టులు గత మూడున్నర సంవత్సరాలుగా కల్తీ విత్తనాల కంపెనీకి వత్తాసు పలకడం వల్ల, నష్ట శాతాన్ని నివేదిక ఇవ్వకపోవడం వల్ల, సరైన చర్య తీసుకోకపోవడం వల్ల వినియోగదారుల ఫోరానికివెళ్లినా, నేటికీరైతులకు పరిహారం అందించే పరిస్థితి లేదు. వ్యవసాయ శాఖ మంత్రి గారికి ఈ విషయం గురించి గతంలో స్వయంగా చెప్పాము. వ్యవసాయ శాఖ కమిషనర్ గారిని కూడా చాలా సార్లు కలిశాము. కల్తీ విత్తనాల డీలర్లపైనే చర్యలు తీసుకోకుండా, కల్తీ విత్తనాల తయారీదారులపై కూడా పిడి యాక్ట్ పెట్టండి.

సీడ్‌ని సర్టిఫై చేసే అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతాంగం డిమాండ్ చేస్తుంటే, మన సైంటిస్టులు సకాలంలో నివేదిక ఇవ్వకపోవడం వల్ల వినియోగదారుల ఫోరానికి వెళ్లినప్పటికీ రైతులకు పరిహారం అందలేని పరిస్థితి ఉంది. పరిహారాన్ని స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది. ఈ సంవత్సరం హుజూరాబాద్‌కి సంబంధించిన ఒక కంపెనీ కల్తీ విత్తనాలను ఇవ్వడం వల్ల పంటల్లో బెరుకులు

వచ్చాయి. ఈ విషయమై మొన్ననే మేము వ్యవసాయ శాఖ కమిషనర్ గారిని కలిశాము. నిత్యం మనిషికి ప్రాణ వాయువు ఎంత అవసరమో, రైతులకు విత్తనాలు అంతే అవసరం. తెలంగాణను విత్తన భాండాగారంగా మారుస్తామని ఒకవైపు ప్రకటనలు ఇచ్చి, కల్తీ విత్తనాలు సరఫరా చేసే కంపెనీలపై చర్యలు తీసుకోకుండా, ఖమ్మం జిల్లాలో కొంత మంది డీలర్లను అరెస్ట్ చేయడం జరిగింది. కల్తీ మిర్చి విత్తనాలను అడ్డుకోవాలని రైతులు పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తంచేస్తూ రోడ్డు మీదకు రావడం జరిగింది. వరంగల్ జిల్లాలోనూ, మహబూబాబాద్‌లోనూ, అదే విధమైన పరిస్థితి ఉంది. భూపాల పల్లి, మహబూబ్‌నగర్ జిల్లాల్లోనూ కల్తీ విత్తనాల వల్ల రైతులు పెద్ద ఎత్తున ఇబ్బంది పడితే మీరు కేవలం డీలర్లనే అరెస్ట్ చేశారు. కానీ కంపెనీల వారిని అరెస్ట్ చేయలేదు.

డీలర్ల అరెస్టుతో సమస్య పరిష్కారం కాదు. విత్తనాలను తయారు చేస్తున్న కంపెనీల యజమానులపై చర్యలు తీసుకోకపోవడం వల్ల ఈరకమైన పరిస్థితి వస్తోంది. పంట నష్టం అంచనాను నిర్ధారణ చేసే సైంటిస్టులు నివేదిక ఎందుకు ఇవ్వలేదు. వారిపై ప్రభుత్వం ఏ రకమైన చర్యలు తీసుకుందో స్పష్టం చేయాలని కోరుతున్నాను. పంటల బీమా పథకం కూడా సకాలంలో రైతులకు అందడం లేదు. వ్యవసాయ రుణాలకి సంబంధించి ఇచ్చిన టార్గెట్‌లో సకాలంలో రుణ మాఫీ చేయకపోవడం వల్ల సకాలంలో బ్యాంకులకు అందకపోవడం వల్ల మనం ఆశించిన టార్గెట్ 2200 కోట్ల రూపాయలు ఇంకా ..

(బెల్)

**శ్రీ సండ్ర వెంకట వీరయ్య:–** అధ్యక్షా, రెండు నిమిషాలు సమయం ఇవ్వండి, మరీ ఇంత అన్యాయమా, సబ్జెక్టు గురించే మాట్లాడుతున్నాను.

**మిస్టర్ స్పీకర్:–** ఐదు నిమిషాలు అయింది. టైమ్ రికార్డుచేస్తున్నాము.

**శ్రీ సండ్ర వెంకట వీరయ్య:–** అధ్యక్షా, వేరే విషయాల గురించి మట్లాడటం లేదు. ఈ రోజు రుణ మాఫీలో తలెత్తిన ఇబ్బందుల వల్ల సకాలంలో రైతలకు పంట రుణాలు ఇవ్వకపోవడం వల్ల పంటల బీమా పథకం కూడా వర్తించే పరిస్థితి లేదు. 7 శాతం రైతులకు ఇస్తామని చెప్పిన విషయంలో కేంద్ర ప్రభుత్వం వాటాగా 3 శాతం బ్యాంకులకు ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం 4 శాతం వాటా బ్యాంకులకు ఇంకా జమ కాలేదు. దీని గురించి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

ఆర్థిక శాఖ మంత్రి గారు, వ్యవసాయ శాఖ మంత్రి గారు టార్గెట్‌ని చేరుకోవాలని బ్యాంకర్లకు ఎన్ని సార్లు చెప్పినప్పటికీ బ్యాంకర్లు సకాలంలో లోన్లు ఇవ్వకపోవడం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు. మీరు ఇప్పటికే జూన్ నెలలో కొన్ని పంటలకు, ఆగష్టు నెలలో కొన్ని పంటలకు, సెప్టెంబర్ నెలలో కొన్ని పంటలకు టార్గెట్ ఇచ్చారు. మీ టార్గెట్ ప్రకారమే బ్యాంకులు రుణాలు ఇస్తేనే రైతులకు పంటల బీమా వర్తించే అవకాశం ఉంటుంది. టార్గెట్ లోపల రుణాలు ఇవ్వకపోవడం వల్ల, అకాల పరిస్థితులవల్ల దెబ్బతిన్న రైతులు పంటల బీమా వర్తించే అవకాశం లేదు. కల్లూరు మండలంలో మిరప పంట దెబ్బతింటే ఎకరానికి 30 రూపాయలు పంటల బీమా వచ్చింది. లోన్ తీసుకునే సమయంలోనే బలవంతంగా ఇన్సురెన్స్ ప్రీమియం వసూలు చేస్తున్న బ్యాంకర్స్ పంట నష్టపోయిన రైతులకు చెల్లించకపోతే బీమా కంపెనీలపై మన వ్యవసాయ శాఖ ప్రాతినిధ్యం ఏమిటి అని తెలియజేయాలి. లోన్ ఇచ్చే సమయంలో జబర్దస్త్ గా బీమా కోసం అందులోనుంచి సొమ్ము వసూలు చేస్తున్నారు. కానీ పంట నష్టపోతే ఆ బీమా కంపెనీలు చెల్లించడానికి ముందుకు రానప్పుడు వ్యవసాయశాఖ పాత్ర ఈ ప్రీమియంపై ఏముందో తెలియజేయాలని కోరుతున్నాను. రుణ మాఫీ వల్ల కో ఆపరేటివ్ బ్యాంకు బుక్ అడ్జస్ట్‌మెంట్ చేయడం వల్ల వాటిల్లో వడ్డీలేదు. ప్రైవేట్ కమర్షియల్ బ్యాంకులు

1.40 మ. ఆంధ్ర బ్యాంకులో గాని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదులో గాని రైతు తీసుకున్న లక్ష రూపాయలకు గాను మీరు విడతల వారీగా రూ.25వేలు చొప్పున చెల్లించారు. కానీ, ఆ లక్ష రూపాయలు వడ్డీతో కలిసి ఒక లక్షా అరవై వేల రూపాయలు అయ్యింది. దానికి సంబంధించిన స్టేట్‌మెంట్స్ కూడా నేను తీసుకువచ్చాను. మంత్రి గారికి పంపిస్తాను. రైతులకు భారం కాకుండా మీరు చేపట్టిన ఋణ మాఫీ విషయంలో రైతులకు అవగాహన లేక, సకాలంలో ఆ వడ్డీ చెల్లించక, రెట్టింపు వడ్డీ అయిపోయి ఋణ విముక్తి కాస్తా ఒక్కొక్క రైతు నెత్తిన ఋణ భారంగా మారింది. పెరుగుతున్న వడ్డీ వలన రైతులు ఇబ్బంది పడుతున్నారు. కో–ఆపరేటివ్ బ్యాంకులు బుక్ అడ్జెస్ట్‌మెంట్ చేయడం వలన వడ్డీ భారం పడలేదు. కమర్షియల్ బ్యాంకులకు, ప్రైవేటు బ్యాంకులకు రైతులు వడ్డీ చెల్లించకపోవడం వలన, ప్రభుత్వమే డబ్బులు చెల్లిస్తుందన్న నమ్మకంతో రైతులు కట్టకపోవడం వలన రైతులకు ఋణ మాఫీ అనేది భారంగా మారిపోయింది. ఈ సబ్జెక్ట్ మీద అవగాహన కోసం మేము అన్ని బ్యాంకులకు వెళ్లడం జరిగింది. అన్ని బ్యాంకులు ఒక్కొక్క రైతు తాలూక స్టేట్‌మెంట్లు ఇచ్చారు. ఋణ మాఫీతోపాటు వడ్డీని కూడా చెల్లించే బాధ్యత మాదని సాక్షాత్తూ ముఖ్యమంత్రి గారే స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈ విషయమై గౌరవ మంత్రి గారు రాష్ట్రంలో ఉన్న రైతాంగానికి భరోసా కల్పించాలని కోరుతున్నాను. 1/70 యాక్ట్‌కి సంబంధించిన ఏరియాల్లో ఋణ మాఫీకి సంబంధించి కొన్ని ఇబ్బందులు వచ్చాయని ఇదే సభలో నేను మాట్లాడితే, ముఖ్యమంత్రి గారు ఎమ్.ఎల్.ఏ.లతో మీటింగ్ ఏర్పాటు చేసి ఋణ మాఫీ లిస్ట్‌లో మిస్ అయిన రైతులకు కూడా డబ్బులు

చెల్లిస్తామని చెప్పారు. కొన్ని బ్రాంచ్‌ల్లో కొన్ని ఇబ్బందులు జరిగాయి. ఋణ మాఫీకి అర్హులైన రైతుల పేర్లు జాబితాలో వచ్చినా కూడా ఋణ మాఫీ జరగలేదు. అటువంటి రైతుల విషయంలో మంత్రి గారు ఒక స్పష్టమైన ప్రకటన ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా, కల్తీ పురుగు మందుల కంపెనీలకు సంబంధించి రాష్ట్ర హైకోర్టు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చిన తరువాత కొంత మంది కల్తీ పురుగు మందుల వ్యాపారులు హైకోర్టుకు వెళ్లి స్టే తీసుకురావడం జరిగింది. కల్తీ పురుగు మందు కంపెనీల యెడల కఠినంగా ఉండాల్సిన వ్యవసాయ శాఖ ఇప్పటి వరకు రైతుల తరఫున కౌంటర్ దాఖలు చేయలేదు. వ్యవసాయ శాఖ రైతుల పట్ల ఎందుకు నిర్లక్ష్యం వహించింది? కల్తీ పురుగు మందులు సరఫరా చేస్తున్న వారిపై వ్యవసాయ శాఖ ఇప్పటి వరకూ రాష్ట్ర హైకోర్టులో అఫిడవిట్ వేయలేదంటే ఈ కల్తీ పురుగు మందుల కంపెనీల యెడల ప్రభుత్వ వైఖరి ఏమిటో తేటతెల్లం చేయాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా 2016–17 సంవత్సరానికి సంబంధించి బీమా కంపెనీలకు మన వ్యవసాయ శాఖ రూ.154కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది. వడ్డీకి కక్కుర్తి పడిన ఆ బీమా కంపెనీలు ఈరోజు వరకూ రైతుల ఖాతాల్లో జమ చేయలేదు. ఆయా భీమా కంపెనీల మీద ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంది, ఈ విషయం వాస్తవమా కాదా అనే విషయమై మంత్రి గారు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఋణ మాఫీకి సంబంధించిన వడ్డీ కట్టని రైతులకు పుస్తకాలు ఇవ్వని ప్రైవేటు బ్యాంకర్ల గురించి స్పష్టత ఇవ్వండి. కల్తీ విత్తనాల పరిశీలన విషయమై మీరు పంపించిన సైంటిస్ట్‌లు ఫోరానికి ఇవ్వని విషయంలో మీరు ఏమి చేయదలచుకున్నారో చెప్పండి. ఋణ మాఫీకి సంబంధించిన వడ్డీని ఎప్పటిలోపు బ్యాంకులకు చెల్లించి రైతులకు పాస్ పుస్తకాలు ఇప్పిస్తారు, కల్తీ పురుగు మందు కంపెనీల మీద ఎందుకు కౌంటర్ అఫిడవిట్ వేయలేదు, అందుకు గల కారణాలేమిటి, ఋణ మాఫీ విషయంలో మిగిలిపోయిన రైతాంగాన్ని ఆదుకోడానికి ప్రభుత్వం ఏ రకమైన చర్యలు తీసుకుంటోంది వీంటి విషయాలను స్పష్టం చేయమని కోరుతున్నాను.

పత్తికి సంబంధించి ఇచ్చిన ధర గిట్టుబాటు కావడం లేదు. ఖమ్మం, వరంగల్ వంటి పెద్ద మార్కెట్లలో రైతులు ఇబ్బంది పడుతున్నారు. మొన్న వచ్చిన అకాల వర్షానికి అనుకున్న టార్గెట్ కంటే సగానికి సగం దిగుబడి తగ్గిపోయింది. మీరు సి.సి.ఐ. కేంద్రాలు కొనుగోలు చేస్తామన్నారు. జిన్నింగ్ మిల్లుల వద్ద కొనుగోలు చేస్తున్నామని అంటున్నారు. మీరు చెప్పిన మాటలు అమలు కాలేదు కాబట్టి ఈ విషయమై ఏ రకమైన చర్యలు తీసుకుంటున్నారో స్పష్టం చేయాలని కోరుతున్నాను. నాగార్జున సాగర్‌లో నీరు పుష్కలంగా వచ్చింది. మూడు సంవత్సరాల నుండి ఖమ్మం ఎడమ కాలువ వద్ద ఉన్న రైతాంగం ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి, ఆ నీటి విడుదలకు ఒక షెడ్యూల్ ప్రకటించి రైతాంగాన్ని ఆదుకునే విషయమై చర్యలు తీసుకోవాలి. ఆత్మ హత్యలు చేసుకున్న రైతు కుటుంబాల విషయంలో ఇప్పటికీ కేవలం రూ.47కోట్లు మాత్రమే ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ లెక్కల ప్రకారం 3వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని చెప్పిన తరువాత, ప్రభుత్వం అధికారికంగా ఎంతమంది రైతు కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకున్నారని లెక్కలు తేల్చింది, ఎంత మంది రైతులకు నష్ట పరిహారం అందించారు, మిగిలిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తారనే విషయాలపై సభ ద్వారా యావత్ రైతాంగానికి భరోసా కల్పించాలని, మేము చెప్పిన డిమాండ్స్‌పై ఒక స్పష్టమైన విధానం ప్రకటించాలని మంత్రి గారిని కోరుతున్నాను.

SRI MOHD. MOAZAM KHAN (Bahadurpura):- Mr. Speaker Sir, I take this opportunity to participate in the Discussion on Crop Loan Waiver, Minimum Support Price and other problems of the Farmers in our State. As pointed out by the Government in the Note for Short Discussion, Telangana is predominantly an Agricultural State. However, in the erstwhile United Andhra Pradesh, this crucial Sector in Telangana was severely neglected by successive Governments. The farmers in this Region suffered a lot due to non-construction of Irrigation Projects. After the formation of Telangana State, the Government has taken up several initiatives to rejuvenate the Agricultural Sector by tackling the basic problems faced by the Farmers.

Five inputs are crucial for ensuring that Farming is remunerative. These have been listed by the Government as (1) Irrigation Water for two crops (2) Supply of quality Power without any shortage (3) Supply of High Yielding Variety of Seeds (4) Reduction of cost of Farming and (5) Ensuring Minimum Support Price for the produce of the Farmers.

We compliment the Telangana Government for taking up crucial measures for the development of the Farming Sector and Welfare of the Farming Community. The TRS Government has fulfilled its Poll Promise by announcing Loan Waiver of old and new loans upto Rs.1.00 lakh. The Government has waived loans and interest amounting to Rs.16,124 crores

and deposited the amount in the Farmers' Accounts in four instalments during the last 4 years. The Government was able to overcome the Power Shortage within six months and make assured supply of Power to the Farm Sector in the State in the successive Farming Seasons in the last three years.

The Government has also accorded top priority to the Irrigation Sector and remodeled the Major Ongoing Irrigation Projects to provide water to an estimated area of one crore acres across the State. Mission Kakatiya has also been taken up to restore and rejuvenate 46,000 Minor Irrigation Tanks in a big way. Moreover, the Hon'ble Chief Minister has decided to provide Rs.8,000/- in two phases for two crops at the rate of Rs.4,000/- per acre from the 2018 Monsoon Season.

In the first two years since the formation of Telangana, the Farmers in the State had faced problems due to various factors, including the deficit rainfall in 2014-15 and 2015-16. The situation has improved during 2016-17 and in the Current Year 2017-18. The Daily Report on Rainfall and Area Sown particulars for Kharif and Rabi 2017-18 on the Agriculture Department Website shows that the State has received normal Rainfall during the South-West Monsoon. During Kharif crops were sown over an area of 39.10 lakh hectares which works out to 90 per cent of the normal. Now, the Sowing Operations under Rabi are going on.

Mr Speaker Sir, on MSP I would like to say that the Cotton Farmers, though Telangana is one of the Major Growers of the Fiber crop in the Country, are a worried lot as the procurement season begins. The Farmers who sowed a record acreage of 46 lakh acres for the fiber crop this year, are demanding a price of Rs.7,000/- a quintal as they feel the MSP of Rs.4,320/- for the year is not remunerative. They also want the Cotton Corporation of India (CCI) to open more Procurement Centers.

Crop-switching Pattern – After witnessing dismal returns in crops such as mirchi, turmeric and red gram, the Farmers have returned to cotton in a big way. As against the suggested price of Rs.4,000/-, a significant number of Farmers got Rs.5,000/- resulting in the additional acreage over 10 lakh acres this time. While the price of turmeric fell to Rs.5,000/- from Rs.14,000/- a quintal, prices of mirchi fell to Rs.2,500/- from RS.12,000/-, red gram to Rs.4,500/- from Rs.12,000/- and paddy from Rs.1,510/- to Rs.1,300/-.

Though the Procurement generally takes off after Diwali, some Markets have already recorded arrivals of the commodity. Initial Reports suggest that the prices being offered are not quite encouraging.

Speaker Sir, most importantly, after introduction of GST, Farmers are facing a lot of problems. The imposition of 18% GST on fertilizers, pesticides and micro-nutrients has come as a rude shock to the Farming Community. All the prices of fertilizers, pesticides and micro-nutrients would be increased burdening the farmers. Earlier, the fertilizers were sold at 5% VAT, but it would now be sold with 12% GST. Similarly, pesticides which were having 5% VAT have been increased to 18% GST. With the GST coming into effect, Farmers have to shell out additional amount of Rs.40 crore to Rs.50 crore for the purchase of fertilizers and pesticides for taking up cultivation during every crop season.

اسپیکر صاحب! میں خاص طور پر آخر میں کسانوں کے تعلق سے آپ کے ذریعہ حکومت سے کہنا چاہ رہا ہوں کہ ہندوستان میں GST ایک ایسا ٹیکس آیا ہے کہ جہاں پر پہلے پانچ فیصد VAT لگتا تھا، اس کے بجائے آج بارہ فیصد GST کسانوں پر لگایا جا رہا ہے۔ آج پانی کی قلت کی وجہ سے ہمارے کسانوں کو بہت مشکل ہو رہی ہے۔ بیج خریدنے کے لئے مشکل ہو رہی ہے۔ ہمارے کسان کئی پریشانیوں سے گزر رہے ہیں۔ ان سب کے بعد GST لانے کی وجہ سے ان کو بہت پریشانیاں ہو رہی ہیں۔ میں نے آج اس Short Discussion میں جو بھی demands رکھے ہیں، میں چاہتا ہوں کہ آپ ان پر عمل کریں۔ شکریہ۔ خدا حافظ۔

1.50 మ. **శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం):–** అధ్యక్షా, వ్యవసాయం చాలా ప్రధానమైనది. 70శాతం వ్యవసాయంపై ఆధారపడిన రైతాంగాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ, ప్రభుత్వం చెబుతోంది ఒకటి, అమలు జరుపుతోంది ఇంకోటి. ఇప్పటికే రాష్ట్రంలో అధిక వర్షాభావ పరిస్థితులు ఒకవైపు ఉన్నాయి. ఐదు వేల ఎకరాలకు ఒక ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ఉన్నారని ప్రభుత్వం చెబుతున్నది. కానీ, ఉన్న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్‌లు డిప్యుటేషన్‌పై, ఇన్‌ఛార్జ్‌లుగా పనులను చేస్తున్నారు. జిల్లాలు, మండలాల్లో, గ్రామాల్లో ఆఫీసర్లు అందుబాటులో లేని పరిస్థితులు ఉన్నాయి. నా నియోజక వర్గంలోని చెర్ల, దుమ్ముగూడెం, వాజేడు, భూపాలపల్లి, వెంకటాపురం, గ్రామాల్లో అధికారులు అందరూ ఇన్‌ఛార్జ్‌పై పనులను చేపడుతున్నారు. చెర్ల, దుమ్ముగూడెం గ్రామాల్లో 24వేల ఎకరాల పంటకు దోమపోటు వల్ల తెగులు వచ్చింది. దానిని పట్టించుకునే నాథుడే లేడు. రైతులు 20 నుంచి 30వేల రూపాయల పెట్టుబడి పెట్టి, పంట పండుతుందనే, ఆశతో వ్యవసాయం చేసే రైతుకి ఇబ్బందులు వచ్చే పరిస్థితులు ఉన్నాయి. వాటిని పరిశీలించే యంత్రాగం లేదు. కనుక ఈ విషయాలను పరిశీలించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై, పరిష్కార మార్గం కోసం స్పష్టతను మంత్రి గారు, ప్రభుత్వం ఇవ్వాలి. రాష్ట్రంలో అధిక వర్షాల వల్ల 30లక్షల ఎకరాల పత్తి పంట దెబ్బతిన్నది. 10 లక్షల ఎకరాల్లో పంటకు ఎర్ర తెగులు వచ్చింది. కాని ప్రభుత్వ లెక్కల ప్రకారం 27వేల ఎకరాలకు మాత్రమే చిన్న, చిన్న సమస్యలు వచ్చాయని చెబుతున్నారు. పండించిన పంటను "అమ్మబోతే అడవి కొనబోతే కొరివి" అన్నట్టుగా పరిస్థితులు ఉన్నాయని తెలియజేస్తున్నాను.

కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పప్పు, దాన్యాలు, పత్తి ధరల్లో చాలా దయనీయ పరిస్థితులు ఉన్నాయి. గ్రామాల్లో పత్తి కొనుగోలు కేంద్రాలు లేక 1500 నుంచి 2000 రూపాయల వరకు పత్తి అమ్ముకోవాల్సిన పరిస్థితి వుంది. పండించిన పంటకు గిట్టుబాటు ధర కావాలి. కొనుగోలు కేంద్రాలు కావాలి. రాష్ట్రంలో 200 సి.సి.ఐ కొనుగోలు కేంద్రాలు ఉంటే కాని కొనే పరిస్థితులు లేవు. భద్రాచలంలో వున్న సి.సి.ఐ కొనుగోలు కేంద్రాన్ని తీసివేసి బోర్లాపడుకోబెట్టారు. సాధారణ రైతు, గిరిజన రైతు వంద కిలోమీటర్లు ప్రయాణించి పంట అమ్మకం చేసేందుకు కష్టమవుతోంది. దుమ్ముగూడెం, వెంకటాపురం, వాజేడు ప్రాంతాల నుంచి 120 నుంచి 130 కిలోమీటర్లు ప్రయాణం చేసి పంటను అమ్ముతున్నాడు. కనుక సి.సి.ఐ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, మార్కెటింగ్ శాఖ మంత్రి గారికి, అధికారులకు చెప్పినా కూడా కనికరం లేనందునే రైతుల్ని దళారులు దోచుకుంటున్న పరిస్థితులు ఉన్నాయి. నకిలీ విత్తనాలను అమ్మి రైతుల్ని మోసం చేసినందున గద్వాలలో 20వేల ఎకరాల్లో పంట నష్టపోయారు. నకిలీ కంపెనీలపై ఎటువంటి చర్యలు తీసుకున్నారు. కంపెనీలపై ఉన్న ప్రేమ రైతుల కష్టనష్టాలపై లేదా అని అడుగుతున్నాను. నకిలీ విత్తన కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలి, వారి ద్వారా రైతులకు పరిహారం ఇప్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో రైతులు మిర్చి విత్తనాలు వేస్తే, మొక్కలకి మొలకలు లేవు. విత్తన కంపెనీలు మాయ కంపెనీల్లా ఉన్నాయి. వీటిపై చర్య తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమవుతున్నది. కనుక నకిలీ విత్తన కంపెనీలపై చర్యలు తీసుకొని రైతాంగాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఉంది.

రుణ మాఫీ మొత్తం చెల్లించామని ప్రభుత్వం అంటున్నది. కానీ ఇంకా 7వేలకోట్ల రూపాయలు రైతాంగానికి చెల్లించవలసిన అవసరం ఉంది. రైతులు నిరాశ, నిస్పృహలతో ఉన్నారు. కనుక రుణ మాఫీని తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. భద్రాచలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలో 200 సి.సి.ఐ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. పత్తి ధర క్వింటాలకు 8వేల రూపాయలు, వరి, మొక్కజొన్నలకు క్వింటాలకు 4వేల రూపాయలుగా ఉండాలి. ప్రభుత్వం ఒకసారే రైతు రుణాలను మాఫీ చేయాలి. రబీ రుణాలు ఇవ్వాలి. ఆత్మహత్యలు చేసుకున్న రైతులు తక్షణమే 6 లక్షల రూపాయల ఇవ్వాలని మీ ద్వారా డిమాండ్ చేస్తున్నాను. 60 సంవత్సరాల వయసు దాటిన చిన్న, సన్న కారు రైతులకు పెన్షన్ ఇవ్వాలి. పంజాబ్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో ఎం.ఎస్.పిని క్వింటాల్‌కు 500 రూపాయలు బోనస్ ఇచ్చారు. ఆ విధంగా మన రాష్ట్రంలో కూడా రైతుల భరోసా కోసం బోనస్ ఇవ్వాలి. రైతు పండించిన పంటకు పెట్టుబడి, గిట్టుబాటు ధరకి 50% అదనంగా కలిపి ఇవ్వాలని, రైతులు ఆందోళన చేస్తున్నారు. కనుక ఆవిషయాలను కూడా ప్రభుత్వం చూడాల్సిన అవసరం ఉంది. స్వామినాథన్, జయతీఘోష్ సిఫార్సులు అమలు జరపాలి.

2.00 మ. స్వామినాథన్ సిఫారస్సులను అమలుచేయాలి. ఇవి అమలు జరిపితే రైతులందరికి భరోస ఇచ్చిన వాళ్లవుతారు. రైతు రుణ మాఫీ గురించి, ఆత్మ హత్యల గురించి స్పష్టత రావాలి. మూడు వేల మంది రైతుల ఆత్మహత్యలు చేసుకున్నారు. ఆ కుటుంబాలను ఆదుకోవాల్సిన అవసరం ఉన్నది. ఖమ్మం, నల్గొండ జిల్లాలోని రైతులకు నీటి ఎద్దడి ఉన్నది. ఖమ్మం, నల్గొండ జిల్లాలోని రైతాంగానికి సాగు నీరు ఇచ్చి పంటలను కాపాడాలనీ మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే రుణమాఫీకి సంబంధించి స్పష్టమైన హామీ ఇవ్వాలి, సిసిఐ కొనుగోలు కేంద్రాలు నా నియోకవర్గంలో తక్షణం కావాలనీ మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ టి.హరీష్ రావు:–** అధ్యక్షా, వ్యవసాయంపైన కాంగ్రెస్ పార్టీకి ఎంత శ్రద్ధ ఉన్నదో ప్రతిపక్షాల బెంచీల వైపు చూస్తే

కనపడుతోంది. ఈ చర్చపై మాట్లాడిన జీవన్‌రెడ్డిగారు అక్కడ లేరు. ప్రతిపక్షనాయకులు ఎవరూ కూడా అక్కడ లేరు. కనీసం కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఒక్కరు కూడా ఈ సభలో లేరంటే వ్యవసాయం మీద వారి శ్రద్ధ ఏపాటిదో అర్థమవుతున్నది.

**శ్రీ పోచారం శ్రీనివాస్‌రెడ్డి:–** అధ్యక్షా, ఈ రోజు రుణమాఫీ పంటలకు మద్ధతు ధర మరియు అనుబంధ ...........

**శ్రీ కె.జానారెడ్డి:–** అధ్యక్షా, ఇప్పుడే మంత్రి గారు ఏదో అన్నారు. ప్రతి సభ్యుడు చెప్పిన విషయాలను నేను చాలా సావధానంగా వింటున్నాను. ఇంత ముఖ్యమైన అంశం చర్చిస్తున్నప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారే సభలో లేరు, అలాంటి పరిస్థితిని వారు కూడా గమనించాలి. వారికి రైతుల మీద ఎంత ప్రేమ ఉందో తెలుస్తున్నది.

**శ్రీ పోచారం శ్రీనివాస్‌రెడ్డి:–** అధ్యక్షా, వ్యవసాయం పంట రుణాలపై, రైతులకు మద్ధతు ధరను ప్రకటించడం వంటి అంశాలపైన లఘు చర్చలో పాల్గొన్న గౌరవనీయులు జీవన్‌రెడ్డిగారు, గాదరి కిషోర్ కుమార్‌గారు, కిషన్‌రెడ్డిగారు, సండ్ర వెంకటవీరయ్యగారు, మహమ్మద్ మొహజామ్ ఖాన్‌గారు, సున్నం రాజయ్యగారు వీరందరూ చర్చలో పాల్గొని వారి వారి అభిప్రాయాలను తెలియజేశారు. మంత్రిగారు అన్నట్లుగా ఈ అంశంపై చర్చించిన జీవన్‌రెడ్డిగారు సభలో లేరు, కాంగ్రెస్ సభ్యులు ఒక్కరు కూడా లేరు. సీట్లు ఖాళీగా ఉన్నాయన్న మాట వాస్తవం. గౌరవ ముఖ్యమంత్రిగారి తరుపున క్యాబినెట్‌లోని ఏ మంత్రి అయినా సమాధానం చెప్పవచ్చును. నేను వ్యవసాయ మంత్రిని సభలోనే ఉన్నాను. వారు చెప్పినటువంటి ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నాను.

మన తెలంగాణ రాష్ట్రం పూర్తి వ్యవసాయక రాష్ట్రం. దాదాపు 55లక్షల మంది రైతులు వ్యవసాయంపైన ఆధారపడి బ్రతుకుతున్నారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు, రైతులను సంక్షోభంలో పడేసినటువంటి వారు ఎవరు? రైతులు అప్పుల పాలు కావడానికి కారణం ఎవరు, తెలంగాణ రాష్ట్రం రాకముందు 60సంవత్సరాలుగా కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించాయి. ఈ మూడు సంవత్సరాల కాలంలో గతంలో జరిగిన పొరపాట్లను అన్యాయాలను అరికట్టాము. అప్పుల పాలైన రైతాంగాన్ని కాపాడటానికి, కరెంట్ కోతలతో పంటలు ఎండిపోయిన రైతులను కాపాడటానికి, గత పాలకులు 60సంవత్సరాల్లో తీసుకోని నిర్ణయాలను ఈ ప్రభుత్వం వచ్చిన మూడు సంవత్సరాల కాలంలోనే, రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని రైతును సంక్షోభం నుంచి సంక్షేమం వరకు తీసుకెళుతున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని తెలియజేస్తున్నాను.

మీరందరూ రాజకీయంగా విమర్శిస్తే అది వేరు కానీ, మనం పొలం వద్దకు వెళ్లి దున్నాల్సిన అవసరం లేదు. రైతుకు కావల్సింది ఏమంటే, రెండు పంటలకు సరిపడా సాగునీరు కావాలి, తెలంగాణ రాష్ట్రం 24లక్షల బోర్లతో పంటలు పండించే రాష్ట్రం కాబట్టి, రైతులకు సరిపడా కరెంటు కావాలి, దిగుబడి పెంచడానికి గౌరవ సభ్యులు కూడా సలహాలు ఇచ్చారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు కావాలి, మరొక ముఖ్యమైన విషయం కాస్ట్ ఆఫ్ కల్టివేషన్‌ను తగ్గించడం, పండించిన పంటకు కనీస మద్ధతు ధరను ఇప్పించి రైతుని సంఘటిత పరచడం, వ్యవసాయం చేయడానికి రైతుకు ఖర్చు తగ్గించడానికి కొంత పెట్టుబడిని ఇవ్వడం, ఇవన్నీ మనం సమకూరిస్తే, మనం వెళ్లి పొలం తడపాల్సిన అవసరం లేదు, పొలం దున్నాల్సిన అవసరం లేదు. విత్తనం వేయాల్సిన అవసరం లేదు. ఇవన్నీ సమకూర్చండి స్వయంగా రైతే పొలంలో మంచి పంటలను పండించి అప్పుల బారి నుంచి బయటకు వస్తాడు.

ఎల్‌టి లోన్స్ గురించి పెద్దలు జీవన్‌రెడ్డిగారు ఒకమాట అన్నారు 6శాతం రిబేట్‌ను పెంచాలనీ కోరారు. రూ.263వేల కోట్ల బకాయిలు ఉంటే అందులో రూ.153కోట్ల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంకి సంబంధించినవి. There is a record. 110కోట్ల రూపాయలు ఈ ప్రభుత్వానికి సంబంధించినవి. రూ. 263కోట్లు రైతుకు ఎల్‌టిలోన్స్ క్రింద 6శాతం రిబేట్ రాష్ట్రప్రభుత్వం ఖచ్చితంగా చెల్లిస్తుంది. అందులో ఎటువంటి అనుమానం లేదు. అది ఎవరి బకాయిలు అయినా ఏది ఏమైనా రైతుకు వెళ్లాలి కాబట్టి, ఇది రైతు పక్షపాత ప్రభుత్వం కాబట్టి గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు తప్పనిసరిగా 6శాతం రిబేట్ రైతుల ఖాతాల్లోకి వెళుతుంది. నేను కూడా ఒక రైతునే, టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు మాసాల్లోనే రైతులకు కరెంటు కొరత లేకుండా చేశాము. ఈ ఘనత మన గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్‌గారిదని తెలియజేస్తున్నాను. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు హరీష్‌రావు గారు నేను, ఈటల రాజేందర్ గారు అప్పటి ముఖ్యమంత్రిగారి దగ్గరికి కరెంటు గురించి అడగడానికి వెళితే వారు మాతో వ్యంగంగా మాట్లాడారు. ఇప్పుడు రెండు మూడు గంటలు కరెంటు వస్తున్నది, మీరు తెలంగాణ తెచ్చుకుంటారు కదా తెలంగాణ వచ్చిన తర్వాత మీ రాష్ట్రం అంధకారమైపోతుందని ఆయన శాపం పెట్టారు. కానీ, ఈ రోజు అంధకారం కాలేదు. 24లక్షల బోర్లతో పంటలు పండించుకుంటున్నారు. వారికి ఈ రోజు కరెంటు కొరత లేకుండా చేసినటువంటి ఘనత ఈ ప్రభుత్వానిది, గౌరవ ముఖ్యమంత్రిగారిదని తెలియజేస్తున్నాను. ఆనాడు మీరు చేయలేనటువంటి పనిని ఈ రోజు మేము చేశాము. ఇంతకు ముందే గౌరవ ఉపసభాపతి గారు ఒకమాట అన్నారు. నా నియోజకవర్గంలోని ఘన్‌పూర్ ఆండిగట్టు క్రింద ఎప్పటినుంచో కాలువ రిపేర్‌కు ఉన్నది, నిధులు ఇవ్వక చివరి ఆయకట్టుకు నీరు అందలేకపోయింది. గౌరవ ముఖ్యమంత్రిగారు, హరీష్‌రావుగారి చొరవ వల్ల వంద కోట్ల

రూపాయలు కెనాల్ లైనింగ్ కోసం ఇచ్చారు. ఈ రోజు ముప్పై వేల ఎకరాలకు నీళ్లు అందించడం వల్ల బ్రహ్మాండంగా చివరి ఆయకట్టు వరకు నీళ్లు పారించుకుంటున్నామని చెప్పారు.

2.10 మ. మెదక్ జిల్లా ఒక్కటే కాదు. నేను నిజామాబాద్ జిల్లాకు చెందిన రైతును. టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినతరువాత మా దగ్గర కెనాల్ మోడ్రనైజేషన్ క్రింద రూ. 500-550 కోట్లు ఖర్చుపెట్టాము. తమరికి తెలుసు. గతంలో, రబీలో, మా జిల్లాకు చెందిన వ్యక్తి ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు చివరి గ్రామాలకు నీళ్లు ఇవ్వలేదు. గత సంవత్సరం కెనాల్ మోడ్రనైజేషన్ చేయడం వల్ల, నీటి నిర్వహణ చక్కగా చేయడం వల్ల, 40-50 గ్రామాలకు నీళ్లను తీసుకెళ్లి పంటలు పండించాము. ఈరోజు రెండు పంటలకు నీళ్లు కావాలి. కృష్ణా, గోదావరి నదులు మనకు ఆధారం. కాళేశ్వరం, పాలమూరు, సీతారాం ప్రాజెక్టులున్నాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా గోదావరి, కృష్ణా నీటిని తెలంగాణ గడ్డలోకి తీసుకెళ్లి కోటి ఎకరాలకు నీళ్లిచ్చి తెలంగాణ రైతుల పాదాలు కడగాలని సంకల్పించాము. ఆ కార్యక్రమం కొనసాగుతోంది. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా, కోర్టులకు వెళ్లినా, తప్పనిసరిగా తెలంగాణ రైతాంగానికి కడుపు నిండా నీళ్లు ఇస్తాము. రెండు పంటలకు నీళ్లు ఇస్తున్నాము. రాష్ట్రప్రభుత్వం, రైతాంగాన్ని, సంక్షోభం నుండి సంక్షేమం దిశగా తీసుకెళ్తోంది. రెండవది, రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన అధ్యక్షా. ఇది హిస్టారికల్ ఇష్యూ అధ్యక్షా. నేను చాలా గ్రామాలు తిరిగాను. ఎవరి భూమి ఏదో, ఎవరికి ఎంత భూమి ఉందో ఎవరికి తెలియదు. రెవెన్యూ టీమ్స్‌ని 10, 900 గ్రామాలకు పంపించాము. తహశీల్దారు గారి నాయకత్వంలో డెప్యూటి తహశీల్దారులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్స్, వీఆర్ఓలు, వీఆర్ఏలు, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించిన సిబ్బంది ఒక్కొక్క గ్రామంలో పది రోజులు ఉండి వివాదరహితమైన భూములు ఏ కేటగిరీ కింద వస్తాయో తేల్చారు. ఆ విధంగా 95-96 శాతం భూప్రక్షాళన చేశారు. ఇప్పటికీ 10,900 గ్రామాలలో చేశారు. రైతులు చాలా సంతోషంగా ఉన్నారు. మేము ఇప్పటివరకూ తహశీల్దారు ఆఫీసులు చుట్టూ తిరిగేవాళ్లం, ఇవ్వాళ మా ఇంటికి వచ్చి మా భూముల అ వివరాలను తెలిపారని చెప్పారు. ఎంత భూమి ఉంది, మేము ఎంత కొన్నాము, ఎవరి దగ్గర నుండి కొన్నాము, వంటి వివరాలు, మా ఊరికి వచ్చి రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌వాళ్లు ఇస్తున్నారని సంతోషపడుతున్నారు.

(ఈ సందర్భంగా బీజేపీకి చెందిన
శ్రీ చింతల రాంచంద్రారెడ్డిచేఅంతరాయం)

రాంచంద్రారెడ్డి గారు నేను మీరు మాట్లాడినప్పుడు విన్నాను. ఏమైనా ఉంటే, మీరు తరువాత చెప్పండి. భూప్రక్షాళన 1931లో నిజాంప్రభుత్వ హయాంలో జరిగింది. తిరిగి ఇప్పుడు కేసీఆర్ గారి నాయకత్వంలో జరుగుతోంది. ఈ ప్రక్షాళన ద్వారా చక్కటి రికార్డును తయారుచేసుకొని, ఆయా గ్రామాలలో, అందరి సమక్షంలో వివరాలు ప్రకటించడం జరుగుతోంది. 2018 బడ్జెట్‌లో ప్రత్యేక బడ్జెట్ పెట్టుకొని, పంటలు బాగా పండే విధంగా చేస్తాము. అధ్యక్షా, మేము లెక్కా, పత్రాలు లేకుండా చెప్పడం లేదు. శ్రీనివాస్ రెడ్డి గారికి, హరీష్‌రావు గారికి, చిన్నారెడ్డి గారికి ఎన్ని ఎకరాల భూమి ఉందో తెలియాలి. ఈ విధంగా ఆ కార్యక్రమాలు జరుగుతున్నాయి. దానితోపాటు సున్నం రాజయ్య గారు చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు తక్కువగా ఉన్నారు. మాకున్నటువంటి లెక్క ప్రకారం అయిదు వేల ఎకరాలకు ఒక్క అధికారి కావాలనుకున్నాము. కమీషనర్, సెక్రటరీ గారికి పిలిచి ఎంత మంది సిబ్బంది కావాలంటే, 1526 మంది కావాలన్నారు. కొత్త ఏఓ పోస్టులు శాంక్షన్ అయ్యాయి. 1526 ఏఓ పోస్టులు శాంక్షన్ అయ్యాయి. అయిదు వేల మంది ఏఈఓ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చాము. వ్యవసాయ శాఖ పుట్టినప్పటి నుండి భారీ ఎత్తున ఉద్యోగాలను భర్తీ చేసిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానిదే అధ్యక్షా. ప్రతి అయిదు వేల ఎకరాలకు ఒక ఏఈఓను నియమించాము. రైతు వేదిక భవనాలను ఏర్పాటు చేశాము. రైతు సమావేశాలు అక్కడే పెట్టుకునే విధంగా ఈ రైతు వేదికలు ఉపయోగపడతాయి. 2638 వేదికలు కడుతున్నాము. గౌరవ సభ్యుల సహకారంతో చేస్తున్నాము. రైతులకు మెరుగైన సేవలు అందిస్తాము. మొన్న 120 ఏఈఓ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చాము, 114 మందిని భర్తీ చేశాము. వారు కూడా జాయిన్ అయ్యారు. వారందరినీ ఒక్కొక్క మండలానికి ఇచ్చాము. జిల్లాకు డీఈఓను, నియోజకవర్గానికి ఏడీఏని, అయిదు వేల ఎకరాలకు ఒక ఏఈఓను నియమించడం జరుగుతోంది. ఇది ఆఫీసర్స్ ప్యాటర్న్ అధ్యక్షా. మనం వారి సేవలను ఉపయోగించుకోవాలి. కొత్తగా ఏఈఓలు వచ్చారు. వారి సేవలను తీసుకుందాము. వారిని గౌరవించుకుందాము.

మిషన్ కాకతీయ పథకానికి సంబంధించి కామెంట్ చేశారు. నేను అనేక సంవత్సరాల నుండి రాజకీయాలలో ఉన్నాను. 2009-2014 వరకూ నా కాళ్ల నొప్పులైనా సీఈఓ ఆఫీసు చుట్టూ తూము రిపేర్ల కోసం కట్టల రిపేర్ల కోసం తిరిగాను. మిషన్ కాకతీయం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి గారు తీసుకొచ్చారు. గొలుసు చెరువులని అంటున్నాము. అధ్యక్షా, మా దగ్గర గంగాళం, తాంబలం అంటారు.

2.20 మ. గంగాళం లోతుగా ఉంటుంది. గంగాళం మాదిరిగా ఉన్న చెరువులు తాంబాళం మాదిరిగా తయారయ్యాయి. ఈ చెరువుల పూడికతీత గురించి గౌరవ సహచర మంత్రివర్యులు హరీష్ రావు గారు ముఖ్యమంత్రి గారి ఆదేశాల ప్రకారంగా 46వేల చెరువులలో 20వేల చెరువులకు మిషన్ కాకతీయ ప్రోగ్రాం కింద

మరమ్మత్తులు చేపట్టిన రాష్ట్రం దేశంలోనే తెలంగాణ రాష్ట్రం. వర్షాలను కురిపించడం మన చేతుల్లో లేకపోవచ్చు. వడగండ్ల వానను ఆపడం మన చేతుల్లో లేకపోవచ్చు. ప్రకృతి మన చేతుల్లో లేకపోవచ్చు. కానీ ఇవన్నీ మనిషిచేయాల్సిన పనులు. దాని మూలంగా వర్షం ఎక్కడైతే బాగా పడిందో ఆ ప్రాంతాలలో చెరువులు నిండాయి. గౌరవ సభ్యులు జీవన్ రెడ్డి గారు ఇందాక ఒక మంచి మాట అన్నారు. కరెంట్ సరఫరా చేస్తున్నారు, భూగర్భ జలాలు తగ్గాయని అన్నారు. గతంలో తగ్గిన మాట వాస్తవమే. కానీ ఇప్పుడు ఎక్కడైతే మిషన్ కాకతీయ పనులు చేపట్టబడి అక్కడ వర్షాలు కూడా బాగా పడినచోట భూగర్భ జలాలు పెరిగాయి. నిన్ననే నాస్కాం సంస్థ సర్వేచేసి వారి రిపోర్టును కూడా ఇచ్చింది.

గౌరవ సభ్యులు జీవన్ రెడ్డి గారు సీడ్ విషయంలో ఒక మాట చెప్పారు. సీడ్ వారున్నప్పుడు ఇచ్చారు, మేం ఉన్నప్పుడు కూడా ఇస్తున్నాము. గ్రౌండ్‌నట్‌సీడ్‌కి 2017-18కి 34.85 శాతం సబ్సిడీ. బెంగాల్ గ్రాంకు 44.70, రెడ్ గ్రాంకు 33.01, గ్రీన్ గ్రాంకు 33.33, బ్లాక్ గ్రాంకు 33.33, బెంజా అనేది సేంద్రీయ విత్తనం 50 శాతం, సన్‌హెంప్ 55 శాతం, పిల్లి పెసర 50 శాతం. గౌరవ సభ్యులు జీవన్ రెడ్డి గారు మాట్లాడుతూ పది సంవత్సరాల కంటే ముందు నుంచి ప్రొడ్యూస్ చేసే విత్తానానికి క్వింటాల్‌వరికి రూ.500, పది సంవత్సరాల కంటే తక్కువ దానికి రూ.1000 సబ్సిడీ ఇస్తున్నాము. మిగతా పంటలకు ఫ్లాట్‌రేటు రూ.2,500 పర్ క్వింటాలు. గతంలో టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాకముందు అంటే 2003-04 నుంచి 2013-14 వరకు అప్పటి ప్రభుత్వం కూడా సబ్సిడీ ఇచ్చింది, ఇవ్వలేదని మేం అనడం లేదు. కానీ అప్పటి ప్రభుత్వమిచ్చిన సబ్సిడీ 2003-04 నుంచి 2013-14 వరకు రూ.695 కోట్లు మాత్రమే. సీడ్ సబ్సిడీకి సంబంధించి ఈ మూడు సంవత్సరాలలో..........

(సభ్యులు మల్లు భట్టి విక్రమార్క నుంచి అంతరాయం)

వారు మాట్లాడుతున్నప్పుడు మేం డిస్టర్బ్ చేయలేదు. అది హుందాతనం. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సీడ్ సబ్సిడీ ఈ మాడు సంవత్సరాలలో రూ.358 కోట్లు సబ్సిడీ ఇచ్చాం. ఈ సంవత్సరం మరొక రూ.150 కోట్లు ఇవ్వబోతున్నాము. అంటే రెండూ కలుపుకొని మొత్తం రూ.508 కోట్లు. గత ప్రభుత్వం పది సంవత్సరాలలో కేవలం రూ.690 కోట్లు సబ్సిడీ ఇచ్చింది. క్వాంటిటీకి సంబంధించి 2017 ఖరీఫ్‌లో రూ.3,40,650 క్వింటాళ్లు ఇచ్చాము. ఇప్పుడు రబీలో we want to give subsidy 5,18,000 క్వింటాళ్లు ఇస్తాము. ఇది ప్రతి సంవత్సరం సాగుతున్న ప్రక్రియ.

వడ్డీ లేని రుణాలు, పావలా వడ్డీ రుణాలు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉండింది. ఇది కొత్త స్కీం కాదు. బ్యాంకులు ఈ సంవత్సరం కట్టిన బాకీకి ఈ సంవత్సరం అడగరు. ఒకటి, రెండు సంవత్సరాలు వాళ్లు కౌంట్ చేసుకొని బ్యాంకుల నుంచి సమాచారం తెప్పించుకొని ఆర్థిక శాఖకు పంపిస్తారు. ఈ క్రమంలోనే వడ్డీ లేని రుణం పావలా వడ్డీ కింద ఇదివరకు రూ.121 కోట్లు కట్టాం. ఇంకా వాళ్లు క్లెయిమ్స్ పంపిస్తున్నారు. వాళ్లు క్లెయిమ్స్ పంపించిన తరువాత రూపాయి బకాయి లేకుండా ఆ బ్యాంకులకు రైతులకు చెప్పిన విధంగా 4 శాతం వడ్డీ రాష్ట్ర ప్రభుత్వం రాయితీ ఇస్తుంది. 3 శాతం ఆర్‌బిఐ ఇస్తుంది. అంటే క్రాప్ లోన్ 7 శాతం కాబట్టి ............

(సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి నుంచి అంతరాయం)

MR.SPEAKER;- What is your point sir?

**శ్రీ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి (హుజూర్ నగర్):-** అధ్యక్షా, మేం లేవనెత్తిన అంశం, వారు జవాబు చెబుతున్న అంశం వేరు వేరుగా ఉన్నాయి. గౌరవ ముఖ్యమంత్రి గారు శాసనసభలో చెప్పిన ప్రకారం నాలుగు విడతలుగా జరిగిన రుణమాఫీకి ఎంత వడ్డీ బారం అవుతుందో అదంతా ప్రభుత్వం భరిస్తుందని చెప్పి ఆరు మాసాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేశారా అని అడుగుతున్నాను.

**శ్రీ పోచారం శ్రీనివాస్‌రెడ్డి:-** అధ్యక్షా, ఒక్కొక్కటిగా వాళ్లు అడిగిన వాటన్నింటికి సమాధానాలు చెబుతున్నాను. ఒక్కసారే వాళ్లు అడిగిన ప్రశ్నలన్నింటికి సమాధానాలు చెప్పలేను. సభ్యులు ఏ క్రమంలో ప్రశ్నలు అడిగారో ఆ ప్రియారిటీ ప్రకారంగా నేను నోట్ చేసుకొని సమాధానాలు చెబుతున్నాను. గౌరవ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి నా విజ్ఞప్తి ఏమిటంటే 4 శాతం వడ్డీలేని రుణాన్ని లక్షరూపాయల వరకు 12 మాసాలలో ఎవరైతే తిరిగి చెల్లిస్తారో అటువంటి వారికి వడ్డీలేని రుణం వర్తిస్తుంది. రూ.1 లక్షనుంచి రూ.2 లక్షలు తీసుకున్న వారికి పావలా వడ్డీ వర్తిస్తుంది. దానికి సంబంధించిన క్లెయిమ్స్‌ను బ్యాంకు నుంచి పంపిన తరువాత వాటిని క్లియర్ చేస్తాము. నేను కూడా రైతునే, పంటలు పండిస్తాను. కొన్ని ప్రభుత్వాలు ఇదివరకు మాఫీ చేశాయి. కానీ కేవలం ప్రిన్సిపాల్ అమౌంట్‌ను మాత్రమే మాఫీ చేశాయి. కానీ మా ప్రభుత్వం మాత్రం కొత్త బాకీలు, పాత బాకీలు ఫ్రెష్ బారోయర్స్‌కి ఇంతవరకు మాఫీ చేయలేదు.

దేశంలోనే ఏ రాష్ట్రంలో కూడా పాత, కొత్త అనే తేడా లేకుండా ఆ బ్యాంకు ఈ బ్యాంకు అనే తేడా లేకుండా ఫ్రెష్ బారోయర్స్‌కి ఇంతవరకు మాఫీ చేయలేదు. కో ఆపరేటివ్ సొసైటీలో తీసుకున్న బకాయిలలో 25 శాతం మాత్రమే మాఫీ చేయడం జరిగింది. పక్కనే ఉన్న మహారాష్ట్ర కూడా మాఫీ చేయలేదు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో కేవలం సొసైటీ బకాయిలను మాత్రమే కొంతమేర మాఫీ చేయడం జరిగింది . మన రాష్ట్రంలో ఆ బ్యాంకు ఈ బ్యాంకు అనకుండా వడ్డీతో సహా లక్ష రూపాయల వరకు కమర్షియల్ బ్యాంకులు, సహకార

బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులు, పబ్లిక్ సెక్టార్ బ్యాంకులు, ఆర్.ఆర్ బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులు అన్నీ కలుపుకొని రూ.35,29,944 మందికి రూ.16 వేల 124 కోట్ల 40 లక్షలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాఫీ చేసిందని తెలియజేస్తున్నాను. మొన్ననే SBI కన్వీనర్స్ లేఖ రూపంలో ఈ ప్రభుత్వం రైతు రుణమాఫీకి సంబంధించి ఒక్క రూపాయి కూడా బాకీ లేదని సర్టిఫికేట్ రాష్ట్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. This certificate is given by SBI and not by anybody.

(ఈ దశలో సర్టిఫికేట్‌ను ప్రదర్శించడం జరిగింది)

అధ్యక్షా, పక్క రాష్ట్రాలతో పోల్చుకుంటే దేశంలోనే అత్యుత్తమ రుణమాఫీ చేసిన ప్రభుత్వం మా టీఆర్ఎస్ ప్రభుత్వం. రుణమాఫీ వడ్డీ గురించి గత డిసెంబర్ మాసంలో శాసనసభ్యులు అడిగారు.

2.30 మ. (గౌరవ ఉప సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

డిసెంబర్ శాసనసభలో అడిగారు. ఏ ఊరు, ఏ మండలం, ఏ రైతు, ఏ బ్రాంచ్ అనే వివరాలు చెప్పారా, చెప్పలేదు. కానీ, మాట్లాడుతున్నారు. రుణ మాఫీ చేస్తామని మేము ఇచ్చిన హామీ ప్రకారం 16 వేల 124 కోట్ల రూపాయలతో 35 లక్షల 30 వేల మందిని రైతులను రుణ విముక్తులను చేయడం జరిగింది. బ్యాంకర్ల చేత ప్రతి రైతుకు ..

**శ్రీ కె. జానారెడ్డి:–** అధ్యక్షా, మంత్రి గార్ని డిస్టర్బ్ చేయాలనీ కాదు. డిబేట్ మధ్యలో ఆపాలని కాదు. మాకు స్పష్టంగా సమాధానం రావడానికి వారికి గుర్తు చేస్తున్నాను. 16 వేల కోట్ల రూపాయలు రుణ మాఫీ చేశామని మీరు చెబుతున్న అంశంలో చాలా గందరగోళం ఉంది, ఒకే విడతలో ఋణ మాఫీ చేయండి, ఆ తరువాత కొంత మంది రెన్యువల్ చేసుకోలేకపోతే ఇబ్బంది అవుతుందని మేము ముఖ్యమంత్రి గారిని అడిగాము.

రెన్యువల్ చేసుకున్న వాళ్లకి మీరు కట్టినంత వరకే బ్యాంకులు అప్పు ఇస్తున్నాయి. దాని మూలానా బ్యాంకుల నుంచి రైతులు లోను తీసుకోలేకపోతున్నందున బయట అప్పు తెచ్చుకోవడంతో రుణం భారమౌతోంది. అధిక పర్సేంటేజీకి వడ్డీ తెచ్చుకోవాల్సి ఉంటుంది. నాలుగు పర్యాయాయాలు ఒకే సారి ఇవ్వాలని నేను సూటిగా అడుగుతున్నాను. ఇది ఆనాటి రిక్వెస్ట్. ఇది ఇప్పటి రిక్వెస్ట్ కాదు. ఆ రిక్వెస్ట్ మీద వీలు కాదని చెప్పినప్పుడు పదే పదే విజ్ఞప్తితోబాటు ఆఖరుగా విజ్ఞప్తి చేసినందున ఈ రుణ భారం, వడ్డీ బారం పడకుండా ఉండటానికి, అతని లక్ష రూపాయల రుణంలో మొదటి విడతగా మీరు రూ.25వేలు మాఫీ చేయగా మిగిలిన 75 వేల రూపాయలను రెన్యువల్ చేసినప్పుడు, దానిపై పడే ఆ వడ్డీని చెల్లించాలని మేము కోరాము. ఆ వడ్డీని కట్టిస్తామని చెప్పారు. అదే మేము అర్థం చేసుకున్నాము, ప్రజలూ అర్థం చేసుకున్నారు. దానికి ఎంత వడ్డీ అవుతుందో దాన్ని ఇవ్వమని అడిగాము. బ్యాంకుల నుంచి ఎవరెవరిపై ఎంతెంత భారం పడిందో చెబితే ఇస్తామని ఇప్పుడు వారు చెప్పిన విధంగా చెప్పారు.

ఏ విధంగా మీరు రుణ మాఫీకి చార్ట్స్ తెప్పించుకున్నారో, ఇన్‌స్టాల్‌మెంట్స్ మూలానా ఎవరెవరిపై ఎంత వడ్డీ భారం పడిందో, బయట తెచ్చుకోవటం మూలానా ఎంత వడ్డి పడిందో, సంబంధిత కాగితాలు తెప్పించుకొని దాని ప్రకారం చెల్లించమని చెప్పగా, మంచిది చెల్లిస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. మీరు రికార్డులు తెప్పించుకొని చూసుకొండి. ఇప్పుడు మేము అడుగుతున్నది కొత్త అంశాలు కావు. మీ నాలుగు ఇన్‌స్టాల్‌మెంట్స్ మూలానా అనగా లక్ష రూపాయలకు గాను మొదటి విడతగా 25 వేలు చెల్లించగా మిగతా రూ.75 వేలు .....

**మేడమ్ డిప్యూటి స్పీకర్:–** జానారెడ్డి గారు, మంత్రి గారు సమాధానం చెబుతారు

**శ్రీ కె. జానారెడ్డి:–** అధ్యక్షా, దానికి సమాధానం చెప్పండి. పావులా వడ్డీ, 3-4 శాతం కట్టిన వాడికి ఆటోమెటిక్‌గా వచ్చే స్తుంది.ఆటోమేటిక్‌గా ఇచ్చేశారు. దానిని వారు అప్లై చేసుకోకపోవడం మూలానా, పడిన భారాన్ని కట్టించాలి, ఈ రోజున ఆంధ్రప్రదేశ్‌లో .....

**మేడమ్ డిప్యూటి స్పీకర్:–** జానారెడ్డి గారు, మంత్రి గారు సమాధానం చెబుతారు

**శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి :–** అధ్యక్షా, రుణాలు ఇవ్వడం లేదని, కొత్త రుణాలు రెన్యువల్ కావడం లేదని గౌరవ పెద్దలు జానారెడ్డి గారు ఒక మాట చెప్పారు. 2017వ సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో 91.1 శాతం అనగా 26 లక్షల 20,789 మందికి 21,730 కోట్ల రూపాయల రుణాలు అందించారు. వారు చెప్పినట్లుగా బ్యాంకర్స్ నుంచి 35 లక్షల 30 వేల మందికి జీ.ఓ. 69 ప్రకారం ప్రతి రైతుకు మేనేజర్ సంతకంతో కూడిన ఎనెక్చర్ 'ఎఫ్' అనగా, రైతు తీసుకున్న రుణం మాఫీ అయిందని సర్టిఫికేట్ ఇప్పించాము. దానిని మేము ఇవ్వలేదు. మా దృష్టిలో రుణం మొత్తం మాఫీ చేశాము. గవర్నమెంట్ లెక్కల్లో ఒక్క పైసా కూడా బాకీ లేము. బ్యాంకులు కూడా సర్టిఫికేట్ ఇచ్చాయి ఇదే మాట పోయినసారి కూడా మీరు అడిగారు. ఎక్కడ ఇవ్వలేదో మీరు చెప్పండి, ఒక్క పేరు లేదు, ఒక్క ఊరు లేదు.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, ఇంతవరకు 10 నెలలు అయింది. గవర్నమెంట్ లెక్కల్లో , బ్యాంకులు ఇచ్చిన ఈ సర్టిఫికేట్ ప్రకారం మేము ఒక్క పైస కూడా బాకీ లేము. మొత్తం చెల్లించాము,

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, గోడౌన్‌లను నాబార్డు ఇచ్చిందని చెప్పారు. ఏ ప్రభుత్వానికైనా కొన్ని ఆర్థిక సంస్థలు ఆర్థిక సహాయం చేస్తాయి. గౌరవ మంత్రి గారు చొరవ తీసుకొని 1,124 కోట్ల రూపాయలతో గతంలో రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం దాచుకోవడానికి 4 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉండగా ఈ మూడు సంవత్సరాల్లో మరో 18 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్‌లను కట్టుకొని రైతుల అవసరాల కోసం సిద్ధంగా ఉంచాము. కేంద్ర ప్రభుత్వ రాయితీ కావచ్చు, ఏదైనా కానీ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్య ఇది అధ్యక్షా, గతంలో 4 లక్షల ఉండగా, ప్రస్తుతం 18 లక్షల మెట్రిక్ టన్నులు ఉంది. పని చేస్తుంటే కొంత మందికి గిట్టదు, వాస్తవాలు చెబుతుంటే అర్థం కాదు.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, మేము చెబుతున్నాము కానీ మీకు వినే ఓపిక లేదు.

**శ్రీ టి. హరీష్ రావు:–** అధ్యక్షా, జానారెడ్డి గారితో, కాంగ్రెస్ సభ్యులతో నా మానవి ఏమనగా,

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, మీరు మాట్లాడే సమయంలో మేము మధ్యలో రాలేదు. మీరందరూ మాట్లాడే సమయంలో మా మంత్రులు కానీ, ఏ ఒక్క సభ్యుడు కానీ, మధ్యలో ఇంట్రప్ట్ చేయలేదు. ఇక్కడ నుంచి మేము ఒక్క కామెంట్ కూడా చేయలేదు. మీరు క్లారిఫికేషన్స్ కోసం సమయం తీసుకోండి. మా మంత్రి గారు మాట్లాడాలి, మార్కెంటింగ్ శాఖా మంత్రిగా నేను కూడా మాట్లాడాలి. అది విన్న తరువాత కూడా మీకు సమాధానం రాకపోతే, మీరు క్లారిఫికేషన్స్‌లో సమయం తీసుకోండి. మీ క్లారిఫికేషన్స్‌కి సమాధానం చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాము.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీకి ఇంత అసహన వైఖరి ఎందుకు, మీలో ఫ్రస్టేషన్ కనబడుతోంది. మేము చెప్పే సమాధానం కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు వినేందుకు సిద్ధంగా లేరు. మీరు సీనియర్ నాయకులు, మంత్రులుగా పని చేశారు, మొత్తం సమాధానం వినండి, విన్న తరువాత క్లారిఫికేషన్స్ అడగండి. స్పీకర్ గారు క్లారిఫికేషన్స్‌కి మీకు సమయం ఇస్తారు. కానీ, ఊరకంగా మంత్రిగారిని పదే పదే అడ్డుకోవడం అనేది కాంగ్రెస్ పార్టీలో ఒక ఫ్రస్టేషన్, ఒక అసహన వైఖరి, కాంగ్రెస్ పార్టీది రైతుల పట్ల మొసలి కన్నీరే, మీరేమి చేసిన ప్రజలు మిమ్మల్ని నమ్మరు.

(కొంత మంది కాంగ్రెస్ పార్టీ సభ్యులు ముఖ్యమంత్రి సభలోకి రావాలని పదే పదే నినాదాలు చేయడం జరిగింది.)

(సభ్యులు శ్రీ సండ్ర వెంకట వీరయ్య గారు వడ్డీ బాకీపడిన రైతుల వివరాలను అందించేందుకు తనకు సమయం కావాలని కోరడం జరిగింది.)

మేడమ్ డెప్యూటీ స్పీకర్:- మీరు క్లారిఫికేషన్‌లో అడగండి.

2.40 మ. (కాంగ్రెస్ సభ్యుల నుండి అంతరాయం)

MADAM DEPUTY SPEAKER:- Let the Minister complete his answer. Please resume your seats.

**శ్రీ పి. శ్రీనివాస్ రెడ్డి (బన్సవాడ):–** మేము మినిమమ్ సపోర్ట్ ప్రైస్ విషయంలో ప్రభుత్వం ఇప్పటికే వరి కొనుగోలు కోసం రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ద్వారా 2902 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాము. ఎ–గ్రేడ్ వరికి రూ.15.90, బి–గ్రేడ్‌కు రూ.15.00 చొప్పున నిన్నటి వరకు 84,300 మెట్రిక్ టన్నుల వరి కొన్నాము. సోయా బీన్‌కి సంబంధించి 25 సెంటర్లను ప్రారంభించి 3514 మెట్రిక్ టన్నులు, మొక్కజొన్నలు రూ.14.25 చొప్పున 155 సెంటర్ల ద్వారా 26,242 మెట్రిక్ టన్నులు, గ్రీన్ గ్రామ్ 12 సెంటర్ల ద్వారా 1916 మెట్రిక్ టన్నులు, బ్లాక్ గ్రామ్ 13 సెంటర్ల ద్వారా 3640 మెట్రిక్ టన్నులు కొన్నాము, రెడ్ గ్రామ్ ఇంకా రాలేదు. డిసెంబర్ జనవరి మాసాల్లో వస్తాయి. రెడ్ గ్రామ్‌ను కూడా క్రిందిటి సంవత్సరంలాగానే కొంటాము. కాటన్‌కు సంబంధించి జిన్నింగ్ మిల్లులను కొనుగోలు కేంద్రాలుగా ఏర్పాటు చేసి ఇంత వరకు 2010 సెంటర్లలో 2600 మెట్రిక్ టన్నుల కాటన్ కొన్నాము. మొత్తం 47 లక్షల ఎకరాల్లో కాటన్ పంట వేస్తే కొద్దిగానే వచ్చింది, దానిని కొంటున్నాము. మిగిలిన కాటన్‌ను కూడా ఈ కేంద్రాల ద్వారా కొంటాము. ఆ విధంగా రైతులు పండించిన ఉత్పత్తులను కొంటున్నాము.

**శ్రీ టి. హరీష్ రావు:–** పెద్దలు జానారెడ్డి గారూ, మీ సభ్యులను కూర్చోమనండి. మీ సభ్యులు మీ మాటనే వినరు. మీకు మైక్ కావాలంటే ముందు మీ వాళ్లను కూర్చోమనండి. What is this? మీ సభ్యులు ముందు కూర్చుంటే మైక్ ఇస్తారు. మీ నాయకుడు లేస్తే మేము కూర్చుంటాము. మీ నాయకుడికి మీరు మర్యాద ఇచ్చేది నేర్చుకోండి. మీ నాయకుడు లేస్తే, కూర్చునే సంస్కారం కూడా మీకు లేదు. దయ చేసి మీరు కూర్చుంటే మీ నాయకునికి మైక్ ఇస్తారు. ముఖ్యమంత్రి గారు వస్తున్నారు. ముఖ్యమంత్రి గారే వచ్చి సమాధానం చెప్తారు. ముందు మీరు కూర్చోండి.

(మీరు ఇక్కడ నిలబడి మైక్ అడగడం సమంజసం కాదు కదా అని పోడియం ముందు ఉన్న కాంగ్రెస్ సభ్యులను ఉద్దేశించి డిప్యూటి స్పీకర్ అన్నారు.)

అధ్యక్షా, వీళ్ల అంతరార్థం ఏమిటో అందరికీ అర్థమైంది. మొదటి రోజే శాసన సభలో అన్ని విషయాలూ మాట్లాడదామంటే ఛలో అసెంబ్లీ అని రోడ్డు మీద కూర్చుంటాము, శాసన సభలో మాట్లాడమని

అంటారు. ఈరోజు కూడా ఫిక్సిడ్ అజెండాతో వచ్చారు. ప్రభుత్వం ఏం సమాధానం చెప్పినా సభలో కూర్చోవాలి, రాత్రి ఇక్కడే కూర్చుంటే ప్రజలు నమ్మకపోతారా అని మొసలి కన్నీళ్లతో, ఒక ఆలోచనతో వచ్చారే తప్ప, ఈ సభలో చర్చ జరగాలని రాలేదని అందరికీ తెలుసు. మీరు రోడ్డు మీద ధర్నాలు చేసినా, సభ జరగకుండా అడ్డుకుందామన్నా రైతులు నమ్మరు. కాంగ్రెస్ అంటే కరెంట్ కోత, కాంగ్రెస్ అంటే ఎరువుల కొరత, కాంగ్రెస్ అంటే విత్తనాల కొరత, కాంగ్రెస్ అంటే ఇన్‌పుట్ సబ్సిడీలు ఆంధ్ర ప్రాంతానికి ఇచ్చి తెలంగాణకు ఇవ్వకపోయినా ఆరోజు మంత్రులుగా ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏం మాట్లాడినా నమ్మరు. ఈ సభలోనే కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి గారే చెప్పారు. మా నల్గొండ జిల్లాలో బత్తాయి మార్కెట్ ఏర్పాటు చేయాలి, రాజశేఖర్‌రెడ్డిగారి చుట్టూ, కిరణ్ కుమార్ రెడ్డి గారి చుట్టూ ఎన్ని సార్లు తిరిగినా పెట్టలేదు. గౌరవ మంత్రి హరీష్ రావు గారు, టి.ఆర్.ఎస్. ప్రభుత్వం పెట్టింది, ధన్యవాదాలని మీ పార్టీ సభ్యులే చెప్పారు. ఈ రాష్ట్రంలోని ఉల్లిగడ్డ రైతులను ఏ ప్రభుత్వం ఆదుకోకపోతే, రైతుల పొలం వద్దే కిలో ఉల్లి గడ్డ ఎనిమిది రూపాయలకు కొని, రైతులను కాపాడితే ఉల్లిగడ్డ బస్తాలు తీసుకొచ్చి రైతులతో సహా ఇచ్చి ఈ ప్రభుత్వాన్ని అభినందించిన మీ పార్టీ సభ్యుడు సంపత్ కుమార్ గారు కాదా అని నేను అడుగుతున్నాను. కాబట్టి, ప్రభుత్వం చెప్పే సమాధానాలు వినండి. మీ మొసలి కన్నీళ్లు ప్రజలు నమ్మడానికి సిద్ధంగా లేరు. The Government is ready to give reply. ఒక రైతు ముఖ్యమంత్రిగా ఉన్న ప్రభుత్వం ఇది. ఏ సమాధానం చెప్పడానికైనా సిద్ధంగా ఉంది. కానీ, మా సమాధానం వినకుండా మీరు ఈ విధంగా చేస్తున్నారంటే రైతుల పట్ల మీకు చిత్తశుద్ధి లేదు. రైతుల పట్ల నిజాయితీ లేదు, ఇవన్నీ మొసలి కన్నీళ్లని అనుకుంటారు. మీరు మీ కుర్చీల్లో కూర్చోండి. ఈ చర్చను అడ్డుకోవడమంటే రైతులకు అన్యాయం చేస్తున్నారని రైతులు అసహ్యించుకుంటారు. ప్రజలు, రైతులు టీవీల్లో చూస్తున్నారు. ప్రభుత్వం సమాధానం చెప్తుంటే సమాధానం కూడా వినని అసహన కాంగ్రెస్ పార్టీ వైఖరిని తెలంగాణ రాష్ట్రరైతాంగం అంతా గమనిస్తోంది.

(రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాలి, రైతు వ్యతిరేక ముఖ్యమంత్రి డౌన్ డౌన్, ముఖ్యమంత్రి గారు వెంటనే సభకు రావాలి, ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీలను అమలు చేయాలి అని కాంగ్రెస్ పార్టీ సభ్యులు పోడియం ముందుండి నినాదాలు కొనసాగించారు.)

**శ్రీ కె. జానా రెడ్డిః–** అధ్యక్షా, శాసన సభా వ్యవహారాల శాఖా మంత్రి గారు మా వాళ్లను వారించండని అప్పీల్ చేస్తున్నారు. ఒకవేళ మా సభ్యులను వెనుకకు పిలిపించాలంటే నాకు మైక్ ఇవ్వాలి కదా. మా సభ్యులను వెనుకకు పిలిపించాలనే ఉద్దేశంతోనే నేను మైక్ అడిగాను. మీరు మైక్ ఇవ్వకపోయినా వాళ్లను వెనుకకు పిలిపించాను. మీరు నాకు మైక్ వెంటనే ఇవ్వాల్సిన అవసరం ఉంది. **

(ట్రెజరీ బెంచ్‌ల నుండి అంతరాయం.)

ఏం చేస్తారు, మీ ఇష్టమా, ఒక్కసారి కాదు, రెండు సార్లు కాదు. అధ్యక్షా, మాయొక్క విజ్ఞప్తి ఏమంటే . . .

(మంత్రి గారు క్షమాపణ చెప్పాలని కొంత మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు నినదించారు.)

మంత్రి గారు ఎవరికీ క్షమాపణ చెప్పనవసరం లేదు. ఈరోజు ఛైర్ సభా హక్కుల్ని భంగం కలిగించే పరిస్థితుల్ని పదే పదే విజ్ఞప్తి చేస్తున్నాము. ఆ విధంగా చేయకండని విజ్ఞప్తి చేయడానికే మేము ప్రయత్నం చేస్తున్నాము. ఓపికకు కూడా అర్థం ఉండాలి. నేను ఎవరినీ తిట్టను. అటువంటి అవసరం లేదు.

అధ్యక్షా, క్లారిఫికేషన్ ఇచ్చే సమయంలో మాట్లాడమని హరీష్ రావు గారు, ముఖ్యమంత్రి గారు, మీరు కూడా చెప్తున్నారు. కానీ, మా ఆవేదన ఏమంటే, సభ జరుగుతున్న తీరు చూస్తే వారు (పాలక పక్షం) మాట్లాడిన తరువాత, క్లారిఫికేషన్ మొదలు పెట్టగానే సమయం అయిపోయిందనో, వేరే విధంగా మీరు సభను వాయిదా వేస్తారనే ప్రమాదమున్నదని భావించి, ముందే గుర్తు చేసి, విషయాలను రాబట్టడానికి ప్రయత్నం చేస్తున్నామే తప్ప వేరే ఏమీ కాదు. రైతుల పక్షాన ఈ సభకు నేను ప్రణమిల్లి నివేదిస్తున్నాను. ఈ ఛైర్‌కు కూడా ప్రణమిల్లి విజ్ఞప్తి చేస్తున్నాను. మీకు ఒక్క విషయాన్ని గుర్తు చేస్తున్నాను. రోజువారీ సభ సామరస్యాన్ని గురించి చెప్పే విషయంలో నేను కాదు చాలా మంది పెద్దలు ఎడిటోరియల్స్ రాసి చెప్తున్నారు. వీటిని మీ గమనంలోకి తీసుకోండి. తమ పాలన ఎలా ఉన్నదో తెలుసుకోవడానికి ఉపకరిస్తాయి. కానీ రాను, రాను వాటిపై పాలకులు మండి పడుతున్నారు. చిన్నపాటి అసమ్మతిపై కూడా . .

(ట్రెజరీ బెంచ్‌ల నుండి అంతరాయం.)

**శ్రీ టి. హరీష్ రావుః–** పత్రికలు తెచ్చి సభలో చదివే సంప్రదాయం ఉంటుందా. వార్తా పత్రికల్ని సభలో చదువచ్చా. మేడమ్ స్పీకర్ గారు నేను మీ ద్వారా పెద్దలు ప్రతిపక్ష నాయకులు జానారెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. వారు ఛైర్ పట్ల ఏ వ్యాఖ్యలైతే చేశారో వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలి. వారు ఎందుకు పోయారో, మీరు ఎందుకు వచ్చినారో మాకు తెలుసు అని చేసిన వ్యాఖ్యలు మీకు తగదు. ఈరోజు ఒక మహిళ ఉప సభాపతి గారి పట్ల వారు ఎందుకు పోయారు, మీరు ఎందుకు వచ్చారు. అనే ఒక పక్షపాతాన్ని అంటగట్టే విధంగా ఏదైతే మాట్లాడారో, ఆ మాటలకు బేషరతుగా క్షమాపణ చెప్పి మీ వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని, దానిని పరిశీలించి రికార్డు నుండి తొలగించాలి.

---

** withdrawn by the Member.

2.50 ప. The Leader of Opposition should withdraw the remarks made on the chair. I will read out the rule position from the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly. Page No.7, Rule No.10 "The Deputy Speaker or other member competent to preside over a sitting of the Assembly under the constitution of these rules, shall when so presiding, have the same powers as the Speaker when so presiding and all references to the Speaker in these rules shall, in these circumstances, be deemed to be references to any such person so presiding." సభాపతి గారి స్థానంలో, సభాపతి లేదా ఉపసభాపతి ఉన్నా సమానమైన హక్కులను అధికారాలను కలిగి ఉంటాయని రూల్స్ బుక్ చెబుతోంది. కాని గౌరవ ప్రతిపక్ష నాయకులు వారు •• అని పక్షపాత ధోరణితో మాట్లాడడం తగదు, దయచేసి ఆ వ్యాఖ్యల్ని ఉపసంహరించుకోవాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

(కొంతమంది కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

**శ్రీ కె.జానారెడ్డిః–** అధ్యక్షా, నిన్న, మొన్నటి నుంచి ఛైర్ ప్రతిపక్ష పార్టీ వైపు చూడడానికి, ప్రతిపక్షనాయకుడు ఏమి చెప్తారో వినడానికి వీలు లేని పరిస్థితులు కలుగుతున్నాయి. ఛైర్ నుంచి మాకు జరుగుతున్న విషయాలను గుర్తు చేయడానికే తప్ప, వేరే కాదు. రైతుల కోసం మేము చేప్పే విషయాలు మీరు వినాలనే ఉద్దేశంతో నేను ఒక వేళ తొందరలో ఏమైనా మాట్లాడి ఉంటే, వాటిని విత్‌డ్రా చేసుకుంటున్నాను. నేను అడిగిన విషయాలకు మంత్రి గారు స్టడీ చేసుకుని, సమాధానాలు చెప్పాలని కోరుతున్నాను. (జానారెడ్డి గారు, ఉప సభాపతి ద్వారా కొన్ని కాగితాలను మంత్రి గారికి పంపారు.) ఏదైతే ఇన్‌స్టాల్‌మెంట్స్ ద్వారా రైతుకి భారంపడి, ఇంట్రస్ట్‌కి అప్పు తెచ్చుకునే పరిస్థితులు, అదే విధంగా రెనీవల్ మాత్రమే చేసుకున్నందుకు, పూర్తి రుణం రాని కారణం చేత, అతనికి రుణ భారం అయినటువంటి దానిని, వడ్డీ మాఫీ చేయాలని అడిగాము. ఇన్‌స్టాల్‌మెంట్స్ కాకపోయినా ముఖ్యమంత్రి గారి హామితో అంగీకరించాను. దానిని మాఫీ చేస్తున్నారా, లేదా? అని అడుగుతున్నాను. పక్క రాష్ట్రంలో నాలుగు ఇన్‌స్టాల్‌మెంట్స్ ఇవ్వడం మూలానా 10% ఇంట్రస్ట్ ఇస్తున్నట్లు సర్టిఫికేట్ ఇస్తున్నారు. ఈ ప్రభుత్వం 8,9,10 నుంచి 12% ఇంట్రస్ట్ ఎంత ఇస్తారు? ఆ విధంగా చేయండి. ఇందాక మంత్రి గారు అకౌంట్స్ చదివినప్పుడు 7వేల మందికి పీనల్ ఇంట్రస్ట్ 12% పడుతున్నట్లు ఇందాక చదివారు. 7వేల మంది ఓవర్ డ్యూ ఉన్నారు, 2వేల మంది ఎమ్.పి.ఏ ఉన్నారు, చెల్లించిన వారు 9వేల మంది ఉన్నారు. ఎస్.ఎల్.బి.సి రిపోర్ట్‌ను చదువుకోండి. అంటే, వారికి 12% పడుతుంది. 2వేల కోట్ల రూపాయలు ఎన్.పి.ఇ, 7వేల కోట్ల రూపాయలు ఓవర్‌డ్యూ ఉన్నారు. 33వేల కోట్ల రూపాయల ఔట్‌స్టాండింగ్ ఉంది. అంటే, ఆ 9వేల మందికి 12% పడుతున్న దానిని వారు కట్టేందుకు భారమైందని అంటున్నాను. కట్టి రెన్యువల్ చేసుకున్న వారు, మిగిలినది అవైల్ చేసుకోలేకపోయారు. మీ ప్రభుత్వం డబ్బు ఇవ్వకున్నా, ఇంట్రస్ట్ అయినా ఇవ్వాలనే విషయాలను లేవనెత్తాము. ఆ విషయాలను మీరు అంగీకరించినట్లు మేము, ప్రజలు భావించాము. కనుక ఆ విషయాలను క్షుణ్ణంగా మీకు విశదీకరించడానికి సమయం మాకు ఇవ్వండి, లేక ఇచ్చిన హామిని నిలబెట్టడానికి అవకాశం ఇవ్వండి. That is the main point. మిగిలిన విషయాలను ముఖ్యమంత్రి గారు సభకు వచ్చి చెబితే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

**శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డిః–** అధ్యక్షా, మొదట ఇన్‌స్టాల్‌మెంట్ 25%, తరువాత 3 ఇన్‌స్టాల్‌మెంట్స్‌ను మాఫీ చేశాము. రైతులు వారి ఖాతాలో జమ చేసి, ఇంట్రస్ట్ తీసుకుని రుణంపై కట్టాలో, ఫ్రెష్‌గా రుణం రెనీవల్ చేసుకున్న దానికి కట్టుకోవాలి. దానిలో వడ్డీ లేని రుణం, పావుల వడ్డీ వుంటాయి.

(కొంతమంది కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, ఒకవేళ రైతు అసలు లేదా వడ్డీ బాకీ లేనట్లైతే బ్యాంక్ మేనేజర్ సంతకం ఉన్న ఎనెక్జర్ ఇస్తారు. ఒకవేళ మాఫీ అవకుంటే, ఈ సర్టిఫికెట్ ఇవ్వరు. ఇచ్చిన హామి ప్రకారం రుణ మాఫీ చేశారు, ఆ డబ్బు మాకు అందిందని ఎస్.బి.ఐ వారు సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. దీనిలో ఎటువంటి కాంట్రవర్సీ లేదు. లోన్‌వేవ్‌ను నాలుగు ఇన్‌స్టాల్‌మెంట్లుగా కడతామని బ్యాంకర్స్‌కి హామి ఇచ్చాము. దాని ప్రకారంగా ఇప్పటికి నాలుగు విడతలుగా క్రమము తప్పకుండా కట్టాము. మేము ఇచ్చిన ఇన్‌స్టాల్‌మెంట్ సంవత్సరం, సంవత్సరం, రైతులకు ఎలాంటి వడ్డీ లేకుండా వారి ఖాతాలో జమైంది. లోన్ రెన్యువల్ కూడా తీసుకుంటున్నారు. ఒక్క రూపాయి కూడా దీనిపై వడ్డీ వేయకుండా బ్యాంకర్స్ స్టేట్‌మెంట్ ఇచ్చి వారి అప్పును క్లోజ్ చేసినట్టుగా స్టేట్‌మెంట్‌ను ఇచ్చారు. దేశంలోనే ఇంత పెద్ద ఎత్తున అప్పు మాఫీ చేసిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని తెలియజేస్తున్నాను.

(కొంతమంది కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

**శ్రీ కె.చంద్రశేఖర్ రావుః– అధ్యక్షా,** జానారెడ్డి గారు ఇచ్చిన నోటీసులో లోన్ వేవర్, ఎమ్.ఎస్.పి మరియు related issues of farmers గురించి ఉన్నాయి. గౌరవ సభ్యులు అన్ని విషయాలను ప్రస్తావించేటప్పుడు, మంత్రి గారు అన్నిటిని సావధానంగా విన్నారు. సభా కార్యక్రమాలను నేను టి.వి.లో చూస్తున్నాను. ఇప్పుడే భోజనానికి వెళ్లాను. గౌరవ సభ్యులు ఆ విషయాలు మాకు వద్దు, మేము అడిగినవే చెప్పండి అని మాట్లాడుతున్నారు. మీకు పట్టకపోవచ్చు, దేశానికి

పట్టలేదా? మాకు అవసరం వున్న వద్దకే మాట్లాడమంటే ఎలా? సంయమనం, ఓర్పు ఉండాలి. అంత తొందర ఎందుకు. రైతులకు సంబంధించిన ప్రధానమైన ఇష్యూపై చర్చిస్తున్నప్పుడు, బాధ్యతగా చర్చిద్దాము. మంత్రి గారు రెండు విషయాలపై సుదీర్ఘంగా సమాధానం చెప్పారు. సభ్యులకు వున్న డౌట్స్‌ను వంద శాతం క్లియర్ చేస్తాము. There is no issue at all. And you cannot expect an issue to be there. We will clear it. Don't worry. We are more concerned about the loans of the farmers than you. Yes! We are committed to it. కనీస మద్దతు ధర విషయంలో ప్రభుత్వం చెప్పాలి. ఎందుకంటే ఇప్పుడు పంటలు వస్తున్నాయి. పంటలు రాని విధంగా గోల చేస్తున్నారు. మా ప్రభుత్వం అద్భుతమైన చర్యలు తీసుకుంటున్నది. కొనుగోలు కేంద్రాలు చాలా పెంచాము. ఆ విషయాలను శాసన సభ వేదికగా ప్రజలకు చేర్చాల్సిన అవసరం ఉంది. ఎందుకు impatient అవుతున్నారు, నాకు అర్థం కాదు. Let us debate. కనీస మద్దతు ధర విషయాలను మంత్రి గారిని చెప్పనివ్వండి, విందాము. మీకు ఉన్న సందేహాలను వినేందుకు I am here to answer you. అంత తొందర ఎందుకు? Let the Minister say about the Minimum Support Price. గతంలో ఎన్ని కేంద్రాలు ఉన్నాయి, ఇప్పుడు ఎన్ని కేంద్రాలు ఉన్నాయి అనే విషయాలు తెలవాలి. అబ్‌నార్మల్‌గా రైతులు 48ఎకరాల్లో పత్తి పంటను వేశారు.

3.00 మ. కాటన్ వస్తుంది. ఇక్కడ రెండు విషయాలు చాలా స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉంటుంది. తప్పకుండా మేలు రకం, నాసి రకం అనేది ఉంటుంది. మేలు రకం ధర మేలు రకానికి వస్తుంది. అది కేంద్రప్రభుత్వం పెట్టింది. మేము పెట్టలేదు. కాటన్ ధర 4320 రూపాయల నుంచి 4100 రూపాయల దాకా నాలుగు గ్రేడ్ల ప్రకారం కేంద్రప్రభుత్వం ధర నిర్ణయించింది. భూమిలో 8శాతం తేమ ఉంటే ఒక ధర, 9శాతం తేమ ఉంటే ఒక ధర, 10శాతం ఉంటే ఒక ధర అని వారే నిర్ణయించారు. అలాగే తప్పకుండా మేలు రకానికి ఉండే ధర మేలు రకానికి ఉంటుంది. నాసి రకానికి ఉండే ధర నాసి రకానికి ఉంటుంది. అదంతా మనం ప్రోవోక్ చేసి అక్కడకు పోయి రాజకీయంగా ప్రతీ చోట నాయకత్వం వహించడం వంటివి చేయడం మంచిది కాదు. ఇది బాధ్యత గల పార్టీల యొక్క పని కాదు. రైతులు వారి సమస్యలను సభలో చర్చిస్తారని ఎదురుచూస్తూ, తమరు మాట్లాడింది, మేము మాట్లాడింది కూడా వింటారు. Let the whole thing go. మినిమమ్ సపోర్ట్ ప్రైజ్ మీద ఏమి జరుగుతున్నది, ఏమి జరిగింది అది కూడా చెప్పనివ్వండి. దాని తర్వాత క్లారిఫికేషన్లు ఏలాగో ఉంటాయి. మీరు మాట్లాడండి. తప్పకుండా దాని మీద మనం చర్చ చేద్దాము. Certainly we will try to satisfy you.

**శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి:–** అధ్యక్షా, మినిమమ్ సపోర్ట్ ప్రైజ్ విషయంలో రాష్ట్రప్రభుత్వం........

(కొంత మంది కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

**శ్రీ కె.చంద్రశేఖర్ రావు:–** మంత్రిగారిని చెప్పనివ్వండి. Let the Minister complete. మీరు దయచేసి నోట్ చేసుకోండి. మేము చెప్పిందే జరగాలంటే అది పద్ధతి కాదు. మంత్రి గారిని పూర్తి చేయనివ్వండి. Let the Minister complete his reply దాని తర్వాత ఎన్ని క్లారిఫికేషన్లు అడిగినా రాత్రి 12గంటల వరకైనా మేము సమాధానం చెప్పడానికి రెడీగా ఉన్నాము. వారు చెప్పే అంశాన్ని పూర్తి చేయనివ్వండి. కనీసమద్దతు ధర గురించి వినండి.

**శ్రీ కె.జానారెడ్డి:–** అధ్యక్షా, ఈ విషయంపై చాలా క్షుణ్ణంగా చర్చించి, ప్రజలకు మనం ఏదో ఒక పరిష్కారాన్ని కనిపెట్టాలనే ముఖ్యమంత్రిగారి సదుద్దేశాన్ని నేను స్వాగతిస్తున్నాను. నేను ఒక విషయాన్ని ఛైర్‌కు అపీల్ చేయదలచుకున్నాను. మేము మంత్రిగారు చెప్పే విషయాలన్నీ వింటాము. ఆ తర్వాత మేము చెప్పినవన్నీ వాళ్లు వినాలి. సమాధానం చెప్పకుండా, సభను ముగించుకొని పోయే ప్రవాదం ఉంది కాబట్టి ఈ విషయాన్ని మీకు ముందే చెబుతున్నాను. ముఖ్యమంత్రిగారు చెప్పిన విధంగా మంత్రిగారు చెప్పినవన్నీ విన్న తర్వాత మేము చెప్పిన దానికి సరైనటువంటి సమాధానం రావాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి:–** అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో రైతుల సంక్షేమం కోసం ఎటువంటి కార్యక్రమాలు చేపట్టిందో వరుసగా చెబుతూ వచ్చాను. ప్రభుత్వం చేసిన కార్యక్రమాల గురించి మాత్రమే నేను చెబుతున్నాను. బోగస్ నేనేమి చెప్పడం లేదు. ప్యాడీకి సంబంధించి ఇప్పుడే హార్వెస్ట్ మొదలై, మార్కెట్‌లోకి వస్తున్నది. మినిమమ్ సపోర్ట్ ప్రైస్‌తో 2902 కేంద్రాలను ఏర్పాటు చేసుకొని 84300 మెట్రిక్ టన్నులు ప్యాడీని కొనడం జరిగింది. సోయాబీన్ కోసం 26సెంటర్లను పెట్టి, 3514మెట్రిక్ టన్నులను కొన్నాము. మేజ్‌ను, మార్క్‌ఫెడ్ ద్వారా 154 సెంటర్లను పెట్టి 26242 మెట్రిక్ టన్నులు కొన్నాము. గ్రీన్‌గ్రామ్ 12 సెంటర్లను పెట్టి 1916 మెట్రిక్ టన్నులు కొన్నాము. బ్లాక్ గ్రామ్ 13సెంటర్ల ద్వారా 3642 మెట్రిక్ టన్నులు కొన్నాము. మొత్తం 42లక్షల ఎకరాల్లో కాటన్ పంటను వేశారు. పికింగ్ స్టార్ట్ అయింది. మొదటి పికింగ్, రెండవ పికింగ్, మూడవ పికింగ్ దాక ఉంటుంది. ఇప్పుడే గౌరవ ముఖ్యమంత్రిగారు సెలవిచ్చినట్లుగా మార్కెట్‌లో వచ్చిన కాటన్‌కు కేంద్రప్రభుత్వమే మినిమమ్ సపోర్ట్ ప్రైజ్‌ను 5స్టేజీల వారీగా నిర్ణయించింది. 8శాతం మాయిశ్చర్ తక్కువగా ఉన్న కాటన్‌కు రూ.4320లు, 9శాతం తక్కువగా ఉంటే రూ.4277లు, 10శాతం కంటే తక్కువగా ఉంటే రూ.4234లు, 11శాతం కంటే తక్కువగా

ఉంటే రూ.4190లు, 12శాతం కంటే ఎక్కువగా ఉంటే రూ.4147లు ఇవి కేంద్ర ప్రభుత్వం ఫిక్స్ చేసిన మినిమమ్ సపోర్ట్ ప్రైసులు. సిసిఐ, జిన్నింగ్ మిల్లుల ద్వారా 210 సెంటర్లను ఏర్పాటు చేసి, 263 మెట్రిక్ టన్నుల పత్తిని కొనుగోలు చేయడం జరిగింది. కొనుగోలు కార్యక్రమం కొనసాగుతూ ఉన్నది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం. ముఖ్యమంత్రిగారు రైతే, నేను రైతునే రైతు పట్ల మాకు పూర్తి ప్రేమ ఉన్నది. వారి సంక్షేమం కోసం మేము పూర్తిగా కట్టుబడి ఉన్నాము. ప్రతిపక్షాల వారు చెప్పిన విషయాలన్నీ వింటాము. వారు చెప్పిన మాటలు రైతు సంక్షేమం కోసం పని చేసే విధంగా ఉంటే తప్పకుండా వారి సలహాలను స్వీకరిస్తాము. వారు కూడా కొనుగోలు కేంద్రాలను పెట్టారు. ఉదాహరణకు 2010-2011వ సంవత్సరంలో సివిల్‌సప్లైస్ కార్పోరేషన్ ద్వారా 1383 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అప్పుడు కొన్నటువంటి ప్యాడీ విలువ రూ.1936కోట్లు. 2011-2012వ సంవత్సరంలో 2019సెంటర్లు పెట్టారు, అప్పుడు కొన్నటువంటి ప్యాడీ విలువ రూ.1981 కోట్లు. 2012-2013వ సంవత్సరంలో 2638సెంటర్లను పెట్టి, అప్పుడు కొన్నటువంటి ప్యాడీ విలువ రూ.1773కోట్లు. 2013-2014వ సంవత్సరంలో 3085 సెంటర్లను పెట్టారు. విలువ రూ.2378కోట్లు. 2014-2015వ సంవత్సరంలో టి.ఆర్.ఎస్. ప్రభుత్వం వచ్చిన తర్వాత 3329 సెంటర్లను ఏర్పాటు చేసి రూ.3390 కోట్లు విలువ గల ధాన్యం కొన్నాము. 2015-2016 సంవత్సరంలో 3007 సెంటర్లు పెట్టి రూ.3392కోట్లు విలువ గల ధాన్యం కొన్నాము. 2016-2017వ సంవత్సరంలో అత్యధికంగా 5235 సెంటర్లు పెట్టి రూ.8083కోట్లు విలువ గల ధాన్యం కొన్నాము. ఈ సంవత్సరం కూడా మినిమమ్ సపోర్ట్ ప్రైస్ ప్రకారంగా కేంద్రాలను ఏర్పాటు చేశాము. తప్పనిసరిగా రైతుకు మినిమమ్ సపోర్ట్ ప్రైస్ వచ్చే విధంగా క్వాలిటీ ప్రకారంగా నిబంధనలకు అనుగుణంగా కొనుగోలు చేస్తాము. అందులో ఏలాంటి అనుమానం లేదు.

రైతులకు మంచి లాభాలు రావాలి, మంచి పంటలు పండాలి, రైతు బాగుపడాలని హార్టీకల్చరల్ డిపార్ట్‌మెంట్ ద్వారా పాలీ హౌస్ స్కీమ్‌ను పెట్టాము. ఈ స్కీమ్ ద్వారా రైతులకు దేశంలోనే అత్యంత ఎక్కువగా సబ్సిడీ ఇస్తున్నాము. మిగతా రాష్ట్రాలతో పోల్చుకుంటే మన రాష్ట్రంలో 75శాతం సబ్సిడి ఇస్తున్నాము. ఎస్.సి, ఎస్.టిలకు వంద శాతం సబ్సిడీ ఇస్తున్నాము. ఇంత పెద్ద సబ్సిడి ఏ రాష్ట్రం ఇవ్వడం లేదు. అన్ని రాష్ట్రాల్లో ఒక ఎకరం ఇస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు ఎకరాల ఇస్తున్నారు. మామూలు క్యాటగిరి వారికి 75శాతం సబ్సిడి, ఎస్.సి. ఎస్.టి.ల వారికి వంద శాతం సబ్సిడి ఇస్తున్నాము. ఇప్పటి వరకు సుమారు 13000ఎకరాల్లో పాలీహౌస్ ప్రోగ్రామ్ నడుస్తున్నది. మంచి పంటలు వస్తున్నాయి. మంచి దిగుబడి వస్తుంది. రైతు లాభాల్లోకి వెళుతున్నారు. చాలా మంది రైతు యువకులు నా వద్దకు వచ్చి, సార్ మీరిచ్చిన పాలీహౌస్ ద్వారా మేము బాగా లబ్ధి పొందాము. గతంలో నేను ఉద్యోగం చేసుకునే వాణ్ణి, ప్రస్తుతం ఉద్యోగం మానుకొని ఇక్కడ పని చేసుకుంటున్నాను. ఉద్యోగం ద్వారా వచ్చే జీతం కంటే, పాలీ హౌస్ ద్వారా మంచి లాభం వస్తుందని చెప్పారు.

మైక్రో ఇరిగేషన్ విషయంలో ఈ రోజు ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు ఎస్.సి, ఎస్.టిలకు వంద శాతం సబ్సిడి ఇవ్వడం జరిగింది. బిసిలకు గతంలో సబ్సిడి ఉండేది కాదు, టి.ఆర్.ఎస్. ప్రభుత్వం వచ్చిన తర్వాత బిసిలకు కూడా 90శాతం సబ్సిడి ఇస్తున్నారు. గతంలో సన్నకారు, చిన్నకారు రైతులకు, వారు ఏ కులమైనా సరే వారికి సబ్సిడి ఉండేది కాదు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత సన్నకారు చిన్నకారు రైతులకు, కులాలకు అతీతంగా, మతాలకు అతీతంగా 90శాతం సబ్సిడి, మిగతా రైతులకు 80శాతం సబ్సిడి ఇవ్వడం జరిగింది. ఇంత పెద్దఎత్తున మైక్రో ఇరిగేషన్‌ను ప్రోత్సహించిన ప్రభుత్వం మన తెలంగాణ ప్రభుత్వమని తెలియజేస్తున్నాను. ఇప్పటికి ఎక్కువ సంఖ్యలో రైతులు అప్లై చేసుకున్న ధరఖాస్తులు వస్తే గౌరవ ముఖ్యమంత్రిగారితో చర్చించాను. "సార్ ధరఖాస్తులు చాలా వచ్చాయి. స్కీమ్ బాగా విజయవంతం అవుతోంది. కేంద్రప్రభుత్వం నుంచి ఆఫీసర్లు వచ్చి మనం చేస్తున్న పనిని మెచ్చుకున్నారు. మీరు చేస్తున్న పని పారదర్శకంగా ఉందని వాళ్లు కొంత రాయితీని కూడా ఇచ్చారు. కేంద్రం ఇచ్చే నిధులు సరిపోకపోతే నాబార్డ్ నుంచి మరొక వెయ్యి కోట్ల రూపాయలు లోన్ తీసుకున్నాము".

**3.10 మ.** ఇది రూ. 1200-1300 కోట్ల రూపాయలకు సంబంధించిన కార్యక్రమం. కేంద్రప్రభుత్వం రెండు వందల కోట్ల రూపాయలు ఇస్తోంది. మైక్రో ఇరిగేషన్ సక్సెస్‌ఫుల్‌గా కొనసాగుతోంది. అత్యధికసబ్సిడీ ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. గతంలో ఒక హెక్టార్‌కి మాత్రమే ఇచ్చేవారు, ఇప్పుడు అయిదున్నర హెక్టార్లకు సబ్సిడీ ఇస్తున్నారు. మైక్రో ఇరిగేషన్, పాలీ హౌస్‌లకు సంబంధించి ఎకరానికి లక్ష రూపాయలు సబ్సిడీ ఇచ్చి పందిరి కూరగాయల పంటలు పండిస్తున్నారు. నేను చాలా జిల్లాలు తిరిగాను. అందరూ చాలా హ్యాపీగా ఉన్నారు. కాకర, బీర, దొండకాయ పంటలు బాగా పండుతున్నాయి. నేను రేవడి గ్రామానికి వెళ్లాను. ఒక యువకుడు మైక్ తీసుకొని, పాలీహౌస్ వల్ల నేను లబ్ధి పొందాను అని చెప్పారు. బాబాగూడెంలో ఒక ఎకరానికి ముప్పై టన్నుల కూరగాయలు పండించారు. ఆయనకు కూడా లబ్ధి చేకూరింది. ఈ విధంగా పాలీ హౌసులకు, పందిరి కూరగాయల పటలకు, మైక్రో

ఇరిగేషన్‌కు పెద్ద ఎత్తున రాయితీలిచ్చిన ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వమని మనవిచేస్తున్నాను. మంచి పంట పండే విధంగా రైతులకు సబ్సిడీ ఇస్తున్నాము. జీవన్ రెడ్డి గారు చెప్పారు. సీడ్ కార్పొరేషన్ ద్వారా రైతులకు సీడ్ ఇస్తున్నాము. సీడ్ ప్రోగ్రామ్‌లో భాగంగా రైతులకు సీడ్ ఇస్తున్నాము. ఇప్పుడు నాలుగు లక్షల క్వింటాల్స్ ప్రొడక్షన్ వచ్చింది. సీడ్ ప్రొడక్షన్‌ను, సీడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను బలోపేతం చేస్తున్నాము. రాష్ట్ర అవసరాలు పోనూ ఇతర రాష్ట్రాలకు వివిధ రకాల విత్తనాలను ఎగుమతి చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం సీడ్ కార్పొరేషన్‌ను బలోపేతం చేస్తుందని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ విధంగా రైతుకు నష్టం జరగకుండా, సంక్షోభంలో ఉన్న రైతును సంక్షేమంలోకి తీసుకొచ్చామని, రైతులకు పూర్తిగా అండగా ఉంటామని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ కె. జానారెడ్డి:-** అధ్యక్షా, ప్రధానమైన విషయాన్ని నేను ఎక్కువగా స్ట్రెస్ చేయడానికి ప్రయత్నిస్తున్నాను. ఏ ప్రభుత్వమైనా కొన్నిసార్లు కొన్ని పాలసీలు అవలంభిస్తాయి. కొన్ని ప్రభుత్వాలు ప్రజలకు అవసరమైన కార్యక్రమాలను చేస్తుంది. అందులో భాగంగా మీరు చేసిన మంచి పనికి సంతోషిస్తున్నాను. గత ప్రభుత్వాలు ఏమీ చేయకుండానే, మేము చేశాము అన్న ధోరణిలో చెప్పడం సరైనది కాదు. నిజామ్‌సాగర్‌కు నీళ్లు అందించకపోతే మోడ్రనైజేషన్ ఎక్కడ నుండి వచ్చేది? దాంట్లోకి నీళ్లు రావడం వల్ల మోడ్రనైజేషన్ జరిగింది. అప్పుడు తప్పు, ఇప్పుడు ఒప్పు అంటున్నారు. ఈ రెండు విషయాలను మీకు గుర్తు చేయడానికి నేను చెబుతున్నాను. ముఖ్యమంత్రి గారిచ్చిన హామీని రైతులు నమ్మారు. బ్యాంకర్స్ నాలుగు ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో డబ్బు రైతులకు ఇచ్చేటప్పుడు కొంత గందరగోళం జరుగుతోంది. ఒకేసారి ఇస్తే బాగుంటుంది. వారి మీద ఒత్తిడి భారం పెరుగుతోంది. బ్యాంకులు సరిగ్గా ఇవ్వకపోవడం వల్ల, వారు ప్రైవేట్ వాళ్ల దగ్గర నుండి అప్పు తెచ్చుకొని ఇబ్బంది పడుతున్నారు. బ్యాంకులు రుణాలు ఇవ్వకపోవడం వల్ల ఇబ్బంది కలుగుతోందని గతంలో విజ్ఞప్తి చేశాము. ఒక స్టేజ్‌కి వచ్చిన తరువాత అది వీలు కాదని ప్రభుత్వం వివరించింది. మా రిక్వెస్ట్‌ను ముఖ్యమంత్రి గారి ముందు పెట్టాము. వారి పై రుణ భారం పడకుండా వడ్డీని అయిన మాఫీ చేస్తే బాగుంటుందని చెప్పాము. వడ్డీ భారం తగ్గించడానికి ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చారు. మేము సంతోషించాము, రైతులు కూడా సంతోషించారు. ఇంకొక మాట అన్నారు. ఎవరెవరికీ వడ్డీ భారం పడుతుందో, ఎంత పడుతుందో, చూసి, వాటిని సెటిల్ చేద్దామని అన్నారు. నేను రిక్వెస్ట్ చేశాను. బ్యాంకుల నుండి ఏ విధంగా భారం పడిందో పరిశీలించి, వడ్డీని మాఫీ చేయండని అన్నారు. ఈ విషయాన్ని గుర్తుచేస్తున్నాను. పక్క రాష్ట్రం యొక్క గొప్పతనం గురించి ఇప్పుడు నేను చెప్పదలచుకోలేదు. నేను పూర్తి వివరాలిచ్చాను. రైతులపై భారం పడకుండా చెయ్యాలి. వాళ్లు ఒకటి చేస్తే మేము పది చేస్తామని మీరు అంటున్నారు.

**3.20 ప.** చాలా సంతోషం. అంతకంటే గొప్పగా ముందుకు పోవడాన్ని స్వాగతిస్తున్నాం. అందుకని ఈ విషయాన్ని అధ్యయనం చేసి ముఖ్యమంత్రి గారిచ్చిన హామీని నిలబెట్టి రైతులకు ఉన్న ఇక్కట్లను తొలగించమని కోరుతున్నాము. రెండవది కనీస మద్దతు ధరను కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది. కేంద్రం నిర్ణయించిన ధర ప్రకారం రైతులు పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేయాలి. ఒకవేళ కేంద్రం కొనుగోలు చేయలేనివి ఉంటే వాటన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం మొత్తంగా కొనుగోలు చేయడానికి శక్తి ఉండదు, దానిని అంగీకరిస్తాము. కానీ అప్పుడప్పుడు కనీస మద్దతు ధర లభించనప్పుడు రైతులు చాలా ఇబ్బందులపాలవుతున్నారు. అలాంటప్పుడు బోనస్ రూపంలోనో లేదంటే మార్కెటింగ్ ఇంటర్వెన్షన్ రూపంలోనో ఇన్‌వాల్వ్ అయి ఆ రైతులను ఆదుకోవడానికి అప్పుడప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలు చేసే ప్రయత్నాల గురించి తెలుసు. ఆ విధంగా బోనస్ ఇచ్చిన రాష్ట్రం మధ్యప్రదేశ్, గుజరాత్, ఛత్తీస్‌ఘడ్ వంటి రాష్ట్రాలు ఉన్నాయి.

కర్నాటక ప్రభుత్వం కందులకు క్వింటాల్‌కు రూ.450 ఇచ్చింది. మా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వరికి రూ.50 కనీస మద్దతు ధరకు అదనంగా బోనస్ రూపంలో ఇచ్చింది. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్ క్వింటాలుకు రూ.300 ఇస్తున్నది. ఈ మధ్య ఈ ప్రభుత్వం కొనుగోలు చేసిన కందులు కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేసింది. కానీ కర్నాటక ప్రభుత్వం మాత్రం కేంద్రప్రభుత్వం రూ.425 ఇస్తే అక్కడి ప్రభుత్వం రూ.450 అదనంగా కలిపి ఇస్తున్నారు. ఇక పత్తికి సంబంధించి 8 నుంచి 12 శాతం వరకే తేమ శాతం ఉండాలి అంటున్నారు. అది 12 శాతం తేమ దాటితే సిసిఐ కొనుగోలు చేయదు, అది వాస్తవం. కానీ అకాల వర్షాలు రావడం మూలంగా పత్తి తేమ శాతం ఎక్కువైై సిసిఐ పత్తిని కొనుగోలు చేయనందున రైతులు ఆందోళన చేస్తున్నారు. అందుకని మా విజ్ఞప్తి ఏమిటంటే అటువంటి వారికి రూ.1000 బోనస్‌గా ఇవ్వాలి. అదే విధంగా మొక్కజొన్న, సోయా మరియు ఇతర పంటలకు కూడా ఎంతో కొంత బోనస్‌నివ్వాలి. ముఖ్యమంత్రి గారు కొన్ని సందర్భాలలో చాలా ఉదారంగా ముందుకు వస్తారు. అందుచేత అకాల వర్షాలకు లేదంటే వివిధ పరిస్థితులలో ప్యాడీ మరియు ఇతర పంటలకు జరిగిన పంట నష్టాన్ని అసెస్ చేయించి రైతులకు నష్టపరిహారం చెల్లించడంతోబాటు గిట్టుబాటు ధర రావడం లేదు కాబట్టి బోనస్ ఇచ్చి రైతులను ఆదుకోవాలి. అంతే కాకుండా పండించిన పంటను కేంద్ర ప్రభుత్వం

త్వరత్వరగా కొనుగోలు చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టే విధంగా చూడాలి.

రైతులకు రుణమాఫీ చేసినప్పటికీ వడ్డీ భారం మాత్రం వారిమీద పడింది. నేను చెప్పిన లెక్క ప్రకారం రూ.7వేల కోట్లు ఓవర్ డ్యూ అయింది. రూ.2వేల కోట్లు ఎన్‌పీఏ అయింది. ఆ మిగతావి కూడా అసలు రెన్యువలే చేయలేదు. రెన్యువల్ చేసుకున్న వారేమో అప్లై చేసుకోలేదు. వడ్డీకి సంబంధించి ఈ ప్రభుత్వం చెబుతున్న ప్రకారం కేంద్ర ప్రభుత్వం అందించే రుణానికి మన రాష్ట్ర ప్రభుత్వం 4 శాతం వడ్డీ చెల్లిస్తున్నది. ఇది ఆలస్యమైనా పరవాలేదు, చెల్లించండి. కానీ అప్లై చేసుకోపడం మూలంగా రైతులకు మళ్లీ బ్యాంకులు రుణం ఇవ్వమంటున్నాయి. రూ.20వేలు, రూ.30వేలు మాత్రమే ఇచ్చారు. ప్రైవేటుగా అప్పు తెచ్చుకుంటే రూ.2 వడ్డీ చెల్లించాల్సి వస్తున్నది. దానికి ఒక ఉదాహరణగా ముఖ్యమంత్రి గారికి ఒక పేపర్ పంపించాను. దయచేసి బ్యాంకులను సమన్వయం చేసుకొని ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఈ ప్రభుత్వాన్ని పదేపదే విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ కె. చంద్రశేఖర్ రావు:-** అధ్యక్షా, గౌరవనీయులు జానారెడ్డి గారు నా యొక్క ఉదార వైఖరి గురించి ప్రస్తావించారు, అందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రెండవది వారు కూడా రైతు బిడ్డనే కాబట్టి రైతుల బాధలు తెలుసు. రైతుల పట్ల వారు చూపించిన కన్‌సర్న్‌కి కూడా రైతుల పక్షాన వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కానీ చెప్పడానికి, చేయడానికి పొంతన ఉండాలి. రూ.9వేల కోట్లు వెచ్చించి ధాన్యాన్ని కొనుగోలు చేశాము. This is the major market intervention never before అని మంత్రిగారు చెప్పారు, ఇది వాస్తవం, వాస్తవాలను కూడా అంగీకరించాలి. FCI ధాన్యం కొనుగోలును 2011 సంవత్సరం నుంచి మాత్రమే చేపట్టింది. కానీ 2011-12, 2012-13లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన నిర్వాకం ఉన్నది కదా! గత ప్రభుత్వం కొనుగోలు చేసిన దానికి మా ప్రభుత్వం కొనుగోలు చేయడానికి గల తేడాను మంత్రిగారు చెప్పారు. శ్రీనివాస్ రెడ్డి గారి అదృష్టం బాగుంది, ఆయన లక్ష్మీపుత్రుడు. వ్యవసాయానికి సంబంధించి దేశంలో ఎన్నడూ జరగని కార్యక్రమాలన్నీ ఆయన వ్యవసాయ మంత్రిగా ఉన్నప్పుడు జరుగుతున్నాయి. అందువల్ల తప్పనిసరిగా అందరూ హర్షించాలి. వారు స్పష్టంగా చెప్పిందేమిటంటే గతంలో మా జిల్లాలోని బోధన్ నియోజకవర్గానికి చెందిన నాయకుడే ఇరిగేషన్ శాఖా మంత్రిగా ఉన్నారు. కానీ బోధన్‌కి నీళ్లు పోలేదు. వారు మోటర్‌సైకిల్ మీద నీళ్లు తీసుకెళ్లి వ్యవసాయంచేసి పంట పండించానని చెప్పారు, అది అబద్ధమా? గత సంవత్సరం మా ప్రభుత్వం 97 లక్షల టన్నుల ప్యాడీని కొనుగోలు చేసింది. అంత పంట ఈ రాష్ట్రంలో పండింది.

జానారెడ్డిగారు మధ్యప్రదేశ్, జార్ఖండ్, ఛత్తీస్‌ఘడ్ అని గొప్పలు చెప్పారు. కానీ ఆ రాష్ట్రాలలో ఉచిత విద్యుత్ ఇవ్వడం లేదు కదా? ఉచిత విద్యుత్‌ను ఈ రాష్ట్రంలో మొదలు పెట్టింది స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారే. మేం కాదనడం లేదు. ఉన్నది ఉన్నట్లుగా ఒప్పుకుంటే పంచాయతీ ఉండదు, ఒప్పుకోకపోతేనే పంచాతీ వస్తుంది. ఈ రాష్ట్రంలో ఉచిత విద్యుత్‌ను ప్రారంభించిందే కాంగ్రెస్ ప్రభుత్వమైతే దానిని బ్రహ్మాండంగా కొనసాగిస్తున్నది మాత్రం మా టీఆర్ఎస్ ప్రభుత్వం. కానీ అదే కాంగ్రెస్ ప్రభుత్వంలో కోతలు విధించి రైతులను కాల్చి చంపింది మీరు. కోతలు బంద్ చేసింది మేము అన్నది కూడా ఒప్పుకోవాలి కదా! తెలంగాణ ఉద్యమ నాయకునిగా హైదరాబాదు టు మంచిర్యాల రాజీవ్ రహదారిని రెండున్నర లక్షల మందితో నిర్బంధం చేసింది కూడా నేనే. కాంగ్రెస్ హయాంలో ఉచిత విద్యుత్ ఇచ్చినప్పటికీ కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎవరికీ తెలియదు. ఆనాడు కరెంట్ ఉంటే వార్త, వస్తే వార్త కానీ ఈనాడు మాత్రం కరెంట్ పోతే వార్త. ఇదే గత ప్రభుత్వానికి మా ప్రభుత్వానికి ఉన్న తేడా. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు పవర్ పర్ క్యాపిటా మనం వాడింది 3వేల నుంచి 4వేల మెగావాట్ల లోపే. Now we are going to the peak of 10,000 M.Ws. ఇప్పుడు మాత్రం 10వేల మెగావాట్లకు చేరుకున్నాము. We are supplying uninterrupted power supply to the farming sector. I am placing this on record.

రెండవది మంత్రిగారు చెప్పినట్లుగా నిజాంసాగర్ ప్రాజెక్టు కింద టెయిలెండ్ వరకు కూడా సాగునీరు అందించిన ఘనత పోచారం శ్రీనివాస్‌రెడ్డి గారిదే, అది వాస్తవం. 2011 నుంచి వచ్చిన FCI వెసులుబాటు గత కాంగ్రెస్ హయాంలోనే వచ్చింది. గతంలోకంటే ఇప్పుడు ఇంకా ఎక్కువ కొనుగోలు చేసినప్పటికీ అప్పటికంటే ఇప్పుడు పంటలు ఎక్కువ పండడమే కాకుండా అనేక కారణాల వల్ల ఎక్కువ కొనుగోలు చేశామని మంత్రిగారు చెప్పారు.

బ్యాంకు గ్యారంటీకి సంబంధించి కూడా పెంచాం, దానికి సరైన చర్యలు తీసుకోవడం కూడా జరిగింది. జానారెడ్డి గారు పక్క రాష్ట్రం సంగతి చెప్పారు. పక్క రాష్ట్రమే కాదు ఏ రాష్ట్రంలో మంచి జరిగినా దానిని స్వీకరించడంలో తప్పు లేదు. పక్క రాష్ట్రంలో ముఖ్యమంత్రిగారు ఎన్నికల సందర్భంగా మొత్తం రైతులకు ఎన్ని రకాల రుణాలు ఉన్నాయో అవన్నీ మాఫీ చేస్తామని చెప్పారు. కానీ ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన తరువాత 50 రకాల కొర్రీలు పెట్టి, ఎగ్జామిన్‌చేసి చివరికి రైతు రుణాలను రూ.24వేల కోట్లకు కుదించి చివరకు వారు విడుదల చేసింది కేవలం రూ.11వేల కోట్లు అది కూడా రెండు విడతలుగా విడుదల చేశారు. మా దగ్గర కూడా లెక్కలు ఉంటాయి, మేం కూడా మాట్లాడతాం. తడిచిన పత్తిని కొనుగోలు

చేయాలన్నారు. పత్తి కొనుగోలు విషయంలో ఎన్ని ప్రయత్నాలు చేయాలో ప్రభుత్వం తరపున అన్ని ప్రయత్నాలు చేస్తున్నాము. We are doing our best.

3.30 మ. ఈరోజు నేను మళ్లీ చెబుతున్నాను. మీకు ఆసక్తి ఉన్నా లేకపోయినా, మీరు విన్నా వినకపోయినా రైతులకు తెలియాలి. విస్తారంగా వర్షాలు పడిన కారణంగా డెఫినెట్‌గా కొన్ని ప్రాంతాల్లో కొన్ని ఎకరాల్లో పత్తి పంట నానిన మాట వాస్తవమే. పత్తి పంటను హార్వెస్ట్ చేసే విధానంలో మేజర్‌గా త్రి పిక్స్ ఉంటాయి. రైతులు మూడుసార్లు పిక్‌చేస్తారు. మిగిలిన దానిని ఇంకా ఒకట్రెండు సార్లు పడిగెలాగా రైతులు మిగిలినదాన్ని ఏరుకుంటారు. ఒక్కొక్క పిక్స్‌లో ఒక్కో సందర్భం ఉంటుంది. ప్రస్తుతం ఈ రాష్ట్రంలో 48 లక్షల ఎకరాల్లో కాటన్‌ని సాగుచేశారు. దిగుబడి అంచనా 30 లక్షల టన్నులు, ఇంత పత్తి ఈ రాష్ట్రంలో ఉత్పత్తి కాబోతోంది. ఈరోజు ఉదయం మార్కెట్‌కు కేవలం 92 వేల టన్నులు మాత్రమే అనగా మూడు శాతం పత్తి కూడా రాలేదు. అంటే లక్ష టన్నులు కూడా రాలేదు. ఇంకా 29 లక్షల టన్నుల పత్తి మార్కెట్‌కు రావాల్సి ఉంది. ఇదిసత్యం. నేను చెప్పే మాటలను బయట రైతులు వింటున్నారు. మీరు చెప్పే మాటలు కూడా బయట రైతులు వింటున్నారు. వచ్చింది మూడు శాతం కూడా కాదు. వచ్చిన ఈ మూడు శాతంలో 50 శాతం కన్నా ఎక్కువగా ఎమ్ఎస్‌పి, అంతకన్నా ఎక్కువ రేటు వచ్చింది.

మీకు నేను ఉదాహరణ చెబుతాను. నేను చెప్పేది అబద్ధం అయితే ప్రజలు నన్ను శిక్షిస్తారు. మన దగ్గర ఎక్కువ రేటు ఉందని మహారాష్ట్రనుంచి రైతులు వచ్చి ఆదిలాబాద్‌లో పత్తి అమ్ముతున్నారు. మహారాష్ట్ర మరియు కర్ణాటకల నుంచి వచ్చి నారాయణఖేడ్ మార్కెట్‌లో పత్తి అమ్ముతున్నారని మా ఎమ్మెల్యే గారు నాకు రాసివ్వడం జరిగింది. మీరు చెప్పిన రెండవ పాయింట్ కూడా డెఫినెట్‌గా కరెక్ట్. నిబంధన ఏమంటే సిసిఐ కూడా ఇంటర్‌వెన్షన్, చరిత్రలో వాళ్లు ఎప్పుడు కూడా మార్కెట్‌కు వచ్చిన మొత్తం పత్తి కొనరు, ప్రైవేట్ వర్తకులు, జిన్నింగ్ మిల్స్ వారే పత్తిని ఎక్కువ కొంటారు. ఇది ఫ్యాక్ట్. మార్కెట్‌లలో సిసిఐ కౌంటర్ మరియు ప్రైవేట్ వాళ్ల కౌంటర్ ఉంటుంది. ఎంత మంచిగా ఉన్నప్పటికీ సిసిఐ 4320 రూపాయలే చెల్లిస్తుంది. కానీ, పత్తి మేలు రకంగా ఉన్నట్లైతే, మార్కెట్ డిమాండ్ ఉన్నట్లైతే క్వింటాళ్‌కి రూ. 4500-4600 కూడా పెట్టి కొనుగోలు చేస్తారు. అక్కడ మూడు వందలు అధికంగా వస్తున్నందున రైతు సిసిఐ కౌంటర్‌కే వెళ్లడు. ఈ విధంగా మన రాష్ట్రంలో జరుగుతోంది.

సిసిఐ కౌంటర్ ఉన్నప్పటికీ, తడవని పత్తిని తెచ్చిన రైతులు ప్రైవేట్ కౌంటర్‌లలో 50 శాతానికిపైగానే సంతోషంగా అమ్ముకుంటున్నారు. సిసిఐ వాళ్లు చివరి సమయంలో కొంత క్వింటాల్‌కి రూ. 4100 చొప్పున కొనుగోలు చేశారు. 60 శాతం తడిసిన పత్తి కొంత మార్కెట్‌కు వచ్చింది దానిని వారు నిరాకరించారు. దానిని సిసిఐ వాళ్లు, వ్యాపారస్తులు కూడా కొనరు. అక్కడ కొంత ఇబ్బంది వచ్చిన మాట వాస్తవం, అది వెరీ స్మాల్‌క్వాంటిటీ. దీని గురించి ఈ రోజు పేపర్లలో కూడా వచ్చింది. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత దీనిని పూర్తిగా సమీక్ష జరిపి వ్యవసాయ విధానంలో మనం మార్పు తీసుకురావాలి.

It is one of the largest cotton growing States in the Country. గుజరాత్ నెం.1 స్థానంలో ఉన్నది. మనం రెండు లేదా మూడవ స్థానంలో ఉన్నాము. ఇది ఏరోజుకైనా ఉంటుంది. కాబట్టి, దీనికి శాశ్వత పరిష్కారం కావాలని, అంతకు ముందు పత్తికి ఇండస్ట్రీ స్టేటస్ లేకపోతే దానికి ఇండస్ట్రీ స్టేటస్ ఇచ్చి జిన్నింగ్ పరిశ్రమలను ప్రోత్సహించాము. తద్వారా వందకు పైగా జిన్నింగ్ పరిశ్రమలు ఒక్క సంవత్సరంలోనే ఈ రాష్ట్రంలో నెలకొల్పబడ్డాయి. తద్వారా ఈ రాష్ట్రంలో 301 జిన్నింగ్ మిల్లులు ఉన్నాయి. నిన్న గాక మొన్ననే వరంగల్‌లో స్పిన్నింగ్ కాంప్లెక్స్‌కి మెగా టెక్స్‌టైల్ పార్క్‌కి కూడా శంఖుస్థాపన చేశాము. అక్కడా కూడా విరివిగా స్పినింగ్ మరియు జిన్నింగ్ మిల్స్ రాబోతున్నాయి.

భవిష్యత్తులో ఈ సమస్యను అడ్రస్ చేయడం కోసం ఈ చర్యలన్నింటిని మేము తీసుకున్నాము. ప్రక్క రాష్ట్రంలో ఉన్నదని, మీ రాష్ట్రంలో లేదని, పత్తి గింజ ఆయిల్‌చేసే ప్రాసెస్‌లో నల్ల బడితే రావడం లేదు, కేక్ తయారు చేసే దాంట్లో ఇండస్ట్రీ స్టేటస్ లేదు, మీరు ఇచ్చినట్లైతే మేము వస్తామని చెప్పారు. పరిశ్రమలు పెట్టినప్పుడు మనం వారికి కొన్ని రాయితీలు ఇస్తాము. ఆ రాయితీలు ఒక్కో క్వార్టర్ ప్రకారం ప్రభుత్వం రిలీజ్‌చేస్తుంది. కొద్దిగా మాకు రావాల్సినవి ఉన్నాయని తొందరగా రిలీజ్‌చేయమని అడిగారు. మేమే క్వింటాల్‌కి రూ. 4500 పై చిలుకు పెట్టి కాటన్ మొత్తాన్ని కొనడానికి సిద్ధంగా ఉన్నామని హామి ఇచ్చారు. మంత్రుల కమిటి, పారిశ్రామిక వేత్తల కమిటీల ఫోటోలు కూడా పేపర్లో వచ్చాయి. The Government is putting all possible efforts to get the MSP (Minimum Support Price) or above the MSP to the cotton growing farmers in the State. గౌరవ పెద్దలు జానారెడ్డి గారు చెప్పిన సూచనను తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటాము.

రైతులకు సీరియస్ క్రైసిస్ వస్తే రైతులను ఆదుకోవడంలో తెలంగాణ ప్రభుత్వం అందరికన్నా ముందు ఉంటుందని రైతాంగానికి హామి ఇస్తున్నాను. జానారెడ్డి గారు లేదా కాంగ్రెస్ పార్టీ వారు తీవ్రంగా భావిస్తున్నటువంటి ఆ వడ్డీ పంచాయతేదో పెట్టుకున్నారు. గత డిసెంబర్ సెషన్‌లో కూడా మాట్లాడాము. నేను చాలా స్పష్టంగా చెప్పాను. ఇంకో మాట కూడా స్పష్టంగా

చెబుతున్నాను. వైఖరి ముఖ్యమైనది. రైతుల రుణాల మాఫీ చేయాలి అనే వైఖరి మేము పెట్టుకున్నాము. దానికి తగు రీతిలో కొత్తగా ఏర్పడిన రాష్ట్రం కాబట్టి, ఫైనాన్సెస్ తెలియకపోయినా, ఎక్సర్‌సైజెస్ చేసి, ప్రొ. జి. ఆర్. రెడ్డిగారు ఫైనాన్స్ కమిషన్ అడ్వైజర్‌గా పని చేశారు, వారు కరీంనగర్ జిల్లా బిడ్డ, వారి సూచన, సలహాతో స్లాబ్ వేసుకొని దాని ప్రకారం ఇస్తామని చెప్పాము. భగవంతుని దయ వల్ల మేము ఇచ్చాము. ఈ ప్రాసెస్‌లో రెండు విషయాలు జరిగాయి. అంతకు ముందు కూడా దీనిని ప్రస్తావిస్తే బ్యాంకర్స్‌తో నేనే మాట్లాడాను, ఫైనాన్స్ మినిస్టర్‌గారు పలు దఫాలు చర్చలు జరిపారు. బ్యాంకర్స్ కూడా మరో విషయం లేవనెత్తారు. 4 విడతలు ఇస్తే దీనిని వేరొక పద్ధతి చేయాలని చెప్పగా, రైతులకి నష్టం జరగకుండా లాభం జరిగే పద్ధతిలో చేయమని చెప్పాను. డిసెంబర్‌లో జానారెడ్డి గారు మిత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు ఇక్కడ మాట్లాడిన తరువాత, I had committed on the Floor of the House. 16 లేదా 17 వేల కోట్ల రూపాయలు మాఫీ చేయడానికి సిద్ధపడిన ప్రభుత్వం మరో వంద రెండొందల కోట్లను భరించడానికి సిద్ధపడదా, ఇది సింపుల్, అర్థం చేసుకుంటే అర్థమౌతుంది.

16 వేల కోట్ల రూపాయలు ఇచ్చిన వారికి మూడునాలుగొందల కోట్లు ఒక లెక్కనా, నిజంగానే ఉన్నట్లైతే ఇవ్వడానికి మేము సిద్ధంగానే ఉన్నాము. దయచేసి గౌరవశాసనసభ్యులు ఏ మండలం, ఏ గ్రామం, ఏ బ్రాంచ్ అనే విషయాలను మా దృష్టికి తీసుకువచ్చినట్లైతే 100 శాతం ఇస్తామని చెప్పాను. The Government still stands by it. Our commitment is a commitment and we are not going back. ఇక్కడ సభలో మీకు చెప్పి మేము ఊరుకోలేదు. శాసనసభలో ఇచ్చిన కమిట్‌మెంట్‌కి ఒక గౌరవం, పద్ధతి ఉంటుంది. మళ్లీ సభ వస్తుంది దాని గురించి మీరు అడుగుతారు మేము చెప్పాలి. ఇదంతా ఉంటుంది. అంత అజ్ఞానంగా మేము లేము. నేనే స్వయంగా ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ సెక్రటరిగారితో మాట్లాడాను. మీరు ఇస్తూ పోతుండండి, మేము కంప్లీట్ చేస్తాము ఫైనల్‌గా మీకు ఇబ్బంది రాకుండా చేస్తామని చెప్పారు. ఆ ప్రకారం ఫైనల్‌గా మాకు వారు యూసి ఇచ్చారు. మీరు లేవనెత్తిన అంశాలను వారి దృష్టికి తీసుకువెళ్లాము. అలాంటి సమస్య మా దృష్టిలో లేదని బ్యాంకర్స్ చెప్పారు.

మాకు కూడా చాలా పెద్ద సంఖ్యలో శాసనసభ్యులు ఉన్నారు. మాకూ ప్రజలు, నియోజకవర్గాలు ఉన్నాయి. మంత్రులు పర్యటనలు చేస్తున్నారు, ముఖ్యమంత్రిగా నేను పర్యటనలు చేస్తున్నాను. అధికారులు, జిల్లాకలెక్టర్లు కూడా పర్యటన చేస్తున్నారు. ఎక్కడా కూడా ఈఅంశం మా దృష్టికి రాలేదు. ఒక్కరంటే ఒక్కరు కూడా దరఖాస్తు మాకు ఇవ్వలేదు. నా రుణ మాఫి కాలేదని, మా వడ్డీ మాఫీ కాలేదని మమ్మల్ని కూడా అడుగుతారు కదా, మమ్మల్ని కూడా నిలదీస్తారు. ఒక్క ఒంటరి మహిళలు మాత్రమే మీరు అందరికి ఇస్తున్నారు మేము ఏమి పాపం చేశాము మాకూ ఇవ్వండి అంటే ఎంత మంది ఉన్నారని రిపోర్ట్ తెప్పించి ఫైనల్‌గా వారికి ఇచ్చాము.

రైతులకి, ప్రజలకు సమస్య ఉంటే కేవలం కాంగ్రెస్ పార్టీకే రాదు కదా అధ్యక్షా. Today, we are the largest party in the State. మాకు ఎక్కువ మంది శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు ఉన్నారు. మేమంతా రోజు గ్రామాల్లో పర్యటిస్తున్నాము. ఏ ఒక్క రైతు కూడా ఒక్కరంటే ఒక్కరు మాకు దరఖాస్తులు ఇవ్వలేదని సత్యం చెబుతున్నాను. ఇది నిజం (అంతరాయం) స్పెసిఫిక్‌గా లాస్ట్ సెషన్‌లో చెప్పాను. బ్యాంకర్స్‌ని అడిగితే I have personally asked the Bankers and they said that there was no problem, From their side it was closed. మేము గవర్నమెంట్ ఎవరిమీద డిపెండెంట్ అవుతాము, మేము రుణ మాఫీ చేస్తే ఎవరి మీద డిపెండ్ అయ్యాము. బ్యాంకుల ద్వారా ఇచ్చిన క్రాప్ లోన్స్ మాఫీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పాము. వారిపైనే డిపెండ్ అయ్యాము. లోన్స్ ఎంత ఉన్నాయని మేము రైతులని అడగలేదు, బ్యాంకర్స్‌నే అడిగాము. వాళ్లే లెక్క ఇచ్చారు. లక్ష రూపాయల కాడికి మాఫీ చేస్తామని చెప్పిన వారి సంఖ్య ఇంత ఉందని చెప్పారు. దాని ప్రకారం నాలుగు భాగాలు చేసి నాలుగు ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో ఇచ్చాము. దాంట్లో ఎక్కడా మాకు రైతులు చెప్పలేదు, దరఖాస్తులు, వినతిపత్రాలు రాలేదు. బ్యాంకర్స్‌ని మేమడిగితే సమస్య లేదని స్పష్టంగా చెప్పారు. జానారెడ్డి గారు పెద్దలందరూ లేవనెత్తారు. వారికి నేను స్పష్టంగా చెప్పాను. నా దగ్గర రికార్డ్ కూడా ఉంది, టివి విజువల్స్ కూడా ఉంది. ఎలక్ట్రానిక్ మీడియాలో ఏమి మాట్లాడానో అది నాదగ్గర ఉంది. ఏ ఊరు, ఏ బ్యాంక్ బ్రాంచ్, ఏ రైతు, ఏ మండలం అనే వివరాలు మీరివ్వండి పరిష్కారం చేస్తామని చెప్పాను. మీరిప్పటివరకు ఒక్కటి కూడా ఇవ్వలేదు. మీరడగమని చెప్పిన బ్యాంక్ వాళ్లను అడిగితే వారు సమస్య లేదని చెప్పారు. మాకు వేరే మార్గం లేదు, ఎమ్మార్వోలు రుణ విముక్తి సర్టిఫికేట్‌లు ఇచ్చారు.

3.40 మ. బ్యాంక్ వాళ్లు "ఫామ్ ఎఫ్ " సర్టిఫికేట్లు ఇచ్చేశారు. రైతులు మాకు దరఖాస్తులు ఇవ్వలేదు. మీకు చెప్పారని మీరు అన్నారు. Mr. Jeevan Reddy Garu, you can take the mike and say. లేని సమస్యలన్నీ వెతుక్కొస్తామంటే సాధ్యం కాదు. సమస్య ఏమైనా ఉంటే we are ready, if it is genuine. మా దృష్టికి దరఖాస్తులు రాలేదని మరొకసారి చెప్తున్నాను. పెద్ద సంఖ్యలో శాసన సభ్యులం, పార్లమెంట్ సభ్యులుగా ఉన్నాము. నియోజక వర్గాల్లో మాకూ రైతులు ఉన్నారు. నేను కూడా ఒక ఎం.ఎల్.ఏ.గానే ఉన్నాను. మాకు చెప్పకుండా ఉండరు. తప్పకుండా చెప్తారు. తమరు (స్పీకర్) కూడా ఎం.ఎల్.ఏ.గా ఉన్నారు.

16,100కోట్ల రూపాయలు ఇచ్చిన ప్రభుత్వం రెండో, మూడో వందల కోట్ల రూపాయల వడ్డీ ఇవ్వడానికి సిద్ధంగా ఉండదా? We are ready for that. మా దృష్టిలో లేదు. బ్యాంకర్స్ లేదని చెప్పారు. ప్రత్యేకంగా మీకేమైనా సమాచారం వస్తే, దయచేసి మాకు ఇవ్వండి. ఎంక్వైరీ చేస్తాము ఎంత తేలితే అంత ఇచ్చేస్తాము. Where is the dispute? మా దగ్గర గాని, బ్యాంకర్ల దగ్గర గాని సమాచారం లేకపోయినప్పుడు మాకు ఉన్న మార్గాలు రెండే. ఐతే మా ప్రజా ప్రతినిధులకు వచ్చి ఉండాలి, లేక బ్యాంకులకు వచ్చి ఉండాలి. మీరు చర్చించే అంశంగా కాంగ్రెస్ పార్టీ కోటాలో మాకు ఇచ్చారు. మేము దానిని అజెండాలో చేర్చాము. ఈరోజు మీరు చర్చకు పెట్టిన అంశం మా వద్దకు వచ్చింది. We are not innocent. ఇంకొక విషయం కూడా మీ దృష్టిలో పెడుతున్నాను. For your benefit only I am putting this issue. మీ దృష్టికి వచ్చిందో రాలేదో, మరి మీకు చెప్పింది ఎవరో దయ చేసి ఇది మీరు గమనించాలని కోరుతున్నాను. రైతుల సమస్య గురించే మీరు మేము కూడా సిన్సియర్‌గా ప్రయత్నం చేస్తున్నాము. నిజంగా సమస్య ఉంటే దానిని పరిష్కరిద్దాము. దీంట్లో మాకు అబ్జక్షన్ లేదు. The Government will never go back. We are always ready. కానీ, ఒక రిక్వెస్ట్ ఏమంటే, నిన్న వారిని పట్టి పట్టి అడిగాను ఎందుకు కాంగ్రెస్ పార్టీ దృష్టికి వస్తున్నాయి, ఎందుకు వారు అడుగుతున్నారు, కారణం ఏమై ఉంటుందని అడిగాను. నాకు నిన్న వారు చెప్పింది ఏమంటే, కొన్ని బాధాకరమే కాని, కొన్ని సందర్భాల్లో తప్పదు. వారు నాకు ఇచ్చిన సమాచారం ఏమంటే, ఫైనాన్స్ మంత్రి గారు మమ్మల్ని పిలిచి మాట్లాడి ఈ విషయంపై చర్చించినప్పుడు, ఏ రాష్ట్రానికైనా ఒక లీడ్ బ్యాంక్ ఉంటారు. ఇప్పుడు లేదు. అప్పుడు ఉండేవారు. శర్మగారని ఉండేవారు. శంతన్ ముఖర్జీ గారు ఎమ్.డి.గా ఉండే వారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ మన లీడ్ బ్యాంకర్. ఈ మధ్యలో అది ఎస్.బి.ఐ.లో మర్జ్ అయిపోయింది. Now, SBI is the lead Banker. ఆరోజు ఉండే ఎస్.బి.హెచ్ లీడ్ బ్యాంకర్ మిగతా బ్యాంకు వారికి స్పష్టంగా చెప్పింది ఏమిటంటే, కొంత శాతం కేంద్ర ప్రభుత్వం కానీ, రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి కొంత శాతం వడ్డీ రాయితీ ఇస్తున్నారు. ఋణ మాఫీలో ఉన్న రైతులు కోల్పోకుండా ఉండడానికి మనం అవలంభించాల్సింది ఏమంటే తప్పకుండా అందరి ఋణాలు రెన్యువల్ చేయాలి. ఈ విధంగా చేయడం వలన ఋణం ఉండదు. Anything will be the new account only పాత అకౌంట్ ఉండదు. అని మొత్తం రైతుల ఖాతాలు రెన్యువల్ చేశారు. ఈ విషయం జానారెడ్డి గారికి, నాకు, అందరికీ తెలుసు. బ్యాంక్ మేనేజర్లు తమ తమ పరిధిలో ఉన్న రైతులందరినీ పిలిచి గ్రామాలకు వెళ్లి మీటింగ్‌లు పెట్టి ఫైనల్‌గా ఏమి చేస్తారంటే to keep their accounts upto date every year. ప్రతి సంవత్సరం రైతుల ఋణాలు రెన్యువల్ చేస్తారు. ఆ విషయాలు అందరికి తెలుసు. మీరు మాట్లాడేది, మేము మాట్లాడేది బయట అందరూ వింటున్నారు. ఋణ మాఫీ పొందిన రైతులకు కూడా మొదటి విడత మేము చెల్లించినప్పుడే పూర్తి రెన్యువల్ చేశారు. ఆ తరువాత రెన్యువల్ చేసుకున్న రైతులకు వడ్డీ రాయితీ సదుపాయాన్ని కల్పించి వాటిని ఆ రైతులకు చెల్లిస్తూ, సర్టిఫికెట్ కూడా ఇచ్చారు. తరువాత కూడా సమస్య ఉంది అంటున్నారు. కానీ, మా దృష్టికైతే రాలేదు. మాకు ఎవరూ దరఖాస్తులు ఇవ్వలేదు. మాకు అర్థం కాలేదు. పెద్దలు జానారెడ్డి గారు గాని, ఇతర మిత్రులు గాని ప్రస్తావిస్తున్నట్లుగా ఒకవేళ ఈ ఋణాల వడ్డీ ఎవరి మీదైనా పడిందని మీ దృష్టిలో ఉంటే from our side it is closed. I am making it very clear that, it is closed. అధికారికంగా నేను ప్రకటిస్తున్నాను. ఇంకా ఋణ మాఫీ ప్రశక్తే లేదు. నా ఉదార వైఖరి మీరు ప్రశంశించారు కాబట్టి, కాంగ్రెస్ పార్టీ సభ్యులు గాని, ఇతర సభ్యుల దృష్టిలో గాని స్పెసిఫిక్ కేసులు వచ్చి ఉంటే ... ఋణ మాఫీ చేసే సందర్భంలో కొన్ని అనూహ్యమైన సంఘటనలు వచ్చాయనే మాట ఒకటి మీకు చెప్పాలి. మెదక్ జిల్లా గౌడుపల్లి మండలంలో బ్యాంక్ మేనేజరు, రెవెన్యూ అధికారులు కుమ్మక్కై నకిలీ పాస్ పుస్తకాలు సృష్టించి లేని రైతుల పేర్ల మీద 30 నుండి 40 లక్షల రూపాయల ఋణాలు తీసుకున్నారు. గతంలో బ్యాంక్ ఎంప్లాయీస్ అంటే గౌరవం ఉండేది. ఇది ఏమి దుర్మార్గం అని లీడ్ బ్యాంకర్ మీద కోప్పడ్డాను కూడా. ఈ విధంగా చేస్తున్న వారు ప్రభుత్వం ప్రకటించే లోన్ వేవర్ గురించి నక్కలాగా కాచుకుని కూర్చుంటారు. ఆ విధంగా అది ఒక పెద్ద జబ్బుగా తయారైపోయింది. ప్రాక్టికల్‌గా మనం గమనించాల్సింది ఏమంటే, ఏ రైతైనా తన ఋణాన్ని రెన్యువల్ చేసుకోకుండా ఉండడు. నాలుగు సంవత్సరాల వరకూ రెన్యువల్ చేసుకోకుండా ఉన్నాడంటే అతను రైతు అయి ఉండడు. Something bogus. ఒక సంవత్సరం రెన్యువల్ చేసుకోకపోతేనే రైతు గిలగిల్లాడతాడు. కచ్చితంగా, నికరంగా, న్యాయంగా ప్రతి సంవత్సరం వ్యవసాయం మీద ఆధారపడి పంట పండించే రైతే ఐతే తప్పకుండా రెన్యువల్ చేసుకుంటాడు. నాలుగు సంవత్సరాల తరువాత కూడా ఇంకా వాళ్లు ఉన్నారంటే అదేదో కొంచెం అనుమానించాల్సిన అవసరం కూడా ఉంటుంది. కాబట్టి, ఈ విషయాలన్నీ పరిశీలించండని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. My sincere appeal to Mr. Jana Reddy Garu and my other friends is that from our side I am making it very clear, ఇందులో అనుమానాలేవీ లేవు. మేము స్పష్టత ఇస్తున్నాము. ఋణ మాఫీ వ్యవహారం సమసిపోయింది. మా పరంగా మేము తెలుసుకున్నాము. మేము చేయవలసిన ప్రయత్నాలన్నీ చేశాము. మాకు ఎక్కడా ఫిర్యాదులు రాలేదు. బ్యాంకర్లను అడిగితే వారు కూడా క్లియర్‌గా చెప్పారు.

ఫైనల్ యుటిలైజేషన్ సర్టిఫికేట్ కూడా ఇచ్చారు. రైతులకు కూడా ఋణ విముక్తి పత్రాలు ఇచ్చారు. దీని తదనంతరం, మీరు ప్రస్థావించినట్లుగా ఒకవేళ మీ దృష్టిలో స్పెసిఫిక్‌గా ఏవైనా ఉంటే దయ చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకు రండి అని నేను పరి పరి మళ్లీ చెప్తున్నాను. అది ఎంత డబ్బైనా సరే మేము ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. Thank you.

(కాంగ్రెస్ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు మాట్లాడేందుకు అవకాశం అడిగారు.)

**మేడమ్ డిప్యూటి స్పీకర్:–** ఎల్.ఓ.పి. జానారెడ్డి గారు లేవనెత్తిన ప్రశ్నలన్నింటికీ ముఖ్యమంత్రి గారు వివరంగా సమాధానం ఇవ్వడం జరిగింది.

**శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:–** అధ్యక్షా, లోన్ వేవర్‌కి సంబంధించిన వడ్డీ భారం గురించి ప్రభుత్వం ఏ వైఖరితో ఉందో స్పష్టంగా ముఖ్యమంత్రి గారు తెలియజేశారు. కానీ, ఈ శాసన సభలో ఉండే ఎమ్.ఎల్.ఏ.లకు ఎవరికీ ఏ రైతు కూడా ఆ వడ్డీ భారం అంశం మీద మాట్లాడ లేదంటే కొంత ఆశ్చర్యకరం. గౌరవ ముఖ్యమంత్రి గారూ, మీరు ప్రిన్సిపల్ అమౌంట్ గురించి చెప్పారు. 17వేల కోట్ల రూపాయలను నాలుగు విడతలుగా ప్రతి సంవత్సరం సుమారు 4వేల కోట్ల చొప్పున ఋణ మాఫీ చేశారు. మిగిలిపోయిన మొత్తానికి సంబంధించి బ్యాంకులు విధించే వడ్డీ, ఫీల్డ్ వడ్డీ రైతుల మీద పడుతూనే ఉంది కదా. దయ చేసి ముఖ్యమంత్రి గారికి నేను అప్పీల్ చేస్తున్నాను. ఇచ్చిన మాట నిలబెడతామని మీరు అంటున్నారు. సంతోషం. మీరు ప్రభుత్వం ద్వారా తప్పనిసరిగా అప్పీల్ చేయండి. నాలుగు విడతలుగా ఋణ మాఫీ వల్ల ఏ ఏ బ్యాంకులో ఏ ఏ రైతుకి ఎంత వడ్డీ పడిందనే విషయం ప్రభుత్వానికైనా, తహశీల్దారుకైనా అప్లికేషన్ పెట్టుకోమని చెప్పండి. లేదా ఎమ్.ఎల్.ఏ.లకైనా కలెక్ట్ చేయమని చెప్పండి. వారం పది రోజుల్లో తప్పనిసరిగా విడతల వారీగా చేసిన ఋణ మాఫీల్ల వడ్డీ భారం ఏ రైతుకు పడిందనే విషయాన్ని, అకౌంట్ ద్వారా రైతుల లిస్ట్‌తో సహా మేము తీసుకువస్తామని మనవి చేస్తున్నాను.

3.50 ప.

**శ్రీ కె.చంద్రశేఖర్ రావు:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి ధన్యవాదాలు. ఇదే విషయాన్ని నేను వారికి రిక్వెస్ట్ చేశాను. వారే నాకు మంచి సొల్యూషన్ ఇచ్చారు. సభ ఎలాగూ 50 రోజులు జరుపుదామని అనుకున్నాము. సభ నుంచి ఎవరు వెళ్లిపోయే పరిస్థితి లేదు. అందరూ సభలోనే ఉంటాము. కనుక వారు వారం నుంచి పది రోజులలోపు లిస్ట్‌ను తెస్తానన్నందుకు ధన్యవాదాలు. వారం నుంచి పదిరోజులలోపు బిజినెస్ పెట్టండి, వారిని లిస్ట్‌ను ఇవ్వమనండి. ఇదే శాసనసభ నుంచి రైతులకు మాఫీని ప్రకటిద్దాము.

(కొంతమంది కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

**శ్రీ టి.హరీష్ రావు:–** అధ్యక్షా, ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు ఒక నిమిషం. మీరు ఇంకా క్లారిఫికేషన్లు అడగాలనుకుంటే, అన్ని పార్టీలు మాట్లాడిన తరువాత, మాట్లాడేందుకు ఛాన్స్ తీసుకోండి. మొదట క్లారిఫికేషన్ కోసం మీరు సమయాన్ని తీసుకున్నారు. Assembly means not only Congress party but there are also other parties in the Assembly.

(కొంతమంది కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

**మేడమ్ డిప్యూటీ స్పీకర్:–** అన్ని విషయాలను ముఖ్యమంత్రి గారు సవివరంగా చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు లిస్ట్ ఇస్తే, పే చేయడానికి సిద్ధంగా ఉన్నారనే సమాధానాన్ని ముఖ్యమంత్రి గారు ఇచ్చారు. దానిని వినియోగించుకోకుంటే ఎలా? మీరు అన్నట్టే సభ నడవాలంటే ఎలా? సభను మీరు లీడ్ చేస్తే ఎలా? సభా మర్యాదలు పాటించకుంటే ఎలా? సీనియర్ సభ్యులు ఒకసారి ముఖ్యమంత్రి గారిని క్లారిఫికేషన్స్ అడిగారు. క్లారిఫికేషన్‌కి సమాధానం వచ్చిన, తరువాత మరల క్లారిఫికేషన్ అంటే ఎలా? జానారెడ్డి గారూ, మీకు నాలుగుసార్లు మాట్లాడ్డానికి మైకు ఇచ్చాను. మీ సభ్యులకు కూడా మైకు ఇచ్చాను. ఇంతమంది సభ్యులకు మాట్లాడడానికి మైకు ఇచ్చినా కూడా సభా మర్యాదలు పాటించకపోతే ఎలా?

**శ్రీ కె.జానారెడ్డి:–** అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పిన అంశంలో మేము అడిగిన ప్రశ్నలు నివృత్తి కాలేదు. ఆ అంశాన్ని నివృత్తి చేయాలని సభ్యులు పదే పదే అడుగుతున్నారు. ఉత్తమ్ కుమార్ గారు అప్లికేషన్లు ఇప్పిస్తామన్నారు. కాని నేను అంటున్నదేమంటే, అప్లికేషన్లు ఇచ్చేది ఒక భాగమైతే, మొత్తం విషయాలను బ్యాంకర్స్‌తో తెప్పించుకుంటే బాగుంటుంది. ఎన్ని ఖాతాలు ఉన్నాయి, ఎవరి రుణం ఎంత, ఏ విధంగా లక్ష రూపాయలను మాఫీ చేశారనే అంశాలు తెలుస్తాయి. లక్ష రూపాయలు తీరినట్టు బ్యాంకర్స్ రుణ మాఫీ సర్టిఫికేట్‌ను ఇచ్చిన మాట వాస్తవము. కాని రైతులకు ప్రధానమైన అంశాన్ని ఒకసారి గమనించండి. ఈ విషయంలో క్లారిటీ రావాలంటే, ఒక కమిటీని ఏర్పాటు చేసి, అన్నిటినీ అధ్యయనం చేయించాలి. రుణ మాఫీని నాలుగు విడతలుగా చేస్తే, సపోజ్ ఒక రైతుకు లక్షరూపాయల మాఫీకి, 25వేల రూపాయలు ఇచ్చారనుకుంటే, 75వేల రూపాయలు రెనీవల్ చేసుకున్న తరువాత రైతుకి మరల అప్పు ఇవ్వలేదు. కనుక ఈ 75వేల రూపాయలు రైతుపై భారం పడ్డది. కనుక రైతుకి పది నుంచి పన్నెండు శాతం ఇంట్రస్ట్ ఇవ్వాలా, వద్దా అనే రైతుల గోడుని మేము వినిపిస్తున్నాము. పక్క రాష్ట్రాన్ని మెచ్చుకుంటున్నానని కాదు, ఆ ప్రభుత్వం చేసిన విధము బాగుంది. నాలుగు విడతలుగా రుణ మాఫీ తీర్చినప్పుడు ఏ విధంగా వడ్డీ ఇచ్చారు? ఏ విధంగా రైతుపై

వున్న భారాన్ని తీర్చారనే విషయాలు మనకు పనికి వస్తాయా, లేదా అనే విషయాలను అధ్యయనం చేయించి, రుణ మాఫీని పూర్తి చేయించాలనేది మా పార్టీ డిమాండ్ అని తెలియజేస్తున్నాను.

**శ్రీ కె.చంద్రశేఖర్ రావు:–** అధ్యక్షా, దేవుడు నాకిచ్చిన విజ్ఞానం మేరకు నేను చెప్పాను. చాలా విషయాలను పక్క రాష్ట్రంతో పోల్చుకోవడం మంచిది కాదు. మనం చేస్తున్న ఉత్తమమైన విధానాల్లో ఒక శాతం పక్క రాష్ట్రాలవి లేవు. మంత్రి గారు చెప్పినట్లు గ్రీన్ హౌస్‌కి, 75 శాతం సబ్సిడీ పక్క రాష్ట్రం వారు ఇస్తారా? వెయ్యి కోట్ల రూపాయలు నాబార్డ్ నుంచి తెచ్చి ఇస్తున్నాము, వారు ఇస్తున్నారా. పక్క రాష్ట్రమని మాట్లాడేది, పనికి వచ్చే ముచ్చట కాదు అధ్యక్షా. మేము ఉచిత విద్యుత్‌ను ఇస్తున్నాము. ఇటువంటివి చాలా ఉన్నాయి. ఏ రాష్ట్రాలైనా వారి వారి అవసరాలు, సందర్భాలు, అక్కడ ఉన్న పరిస్థితులను బట్టి మంచి చెడ్డా చూస్తూ రైతుల్ని ఆదుకునే ప్రయత్నాలు చేస్తాయి. అది వారి ఛాయిస్. సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు చెప్పారు, మీరు ఎందుకు దానిని తెంచుతున్నారో నాకు అర్థం కావడం లేదు. He has given a solution. వారం రోజుల సమయం ఇస్తే లిస్ట్‌ను తెస్తామని చెప్పారు. He is on record. He is very much on record. మేము కూడా శాసన సభ్యులము, ఎక్కువ సంఖ్యలో వున్నాము, పార్లమెంట్ సభ్యులం, మంత్రులమే మాకు నియోజక వర్గాలు వున్నాయి. ప్రజలు, రైతులు వున్నారు. మేము తప్పు చెబితే మమ్మల్ని రాబోయే కాలంలో రైతులు క్షమిస్తారా, శిక్షవేయరా? ప్రజల వద్దకు మేము వెళతాము, మీరు ఒక్కరే వెళ్లినట్లు మాట్లాడితే ఎలా? అందరూ కలసి పోతాము. ప్రజల వద్దకు వెళ్లాల్సిందే. ప్రజలు మేము, మీరు చెప్పేవి వింటున్నారు. ఉదాహరణకి ఒక గిట్టుబాటు ధర అనుకున్నప్పుడు మేలు రకానికి మేలు రకం ధర వుంటుంది, నాసి రకానికి, నాసి రకం ధర వుంటుంది. పోయినసారి మమ్మల్ని మేలు అనుకున్నారు, మిమ్మల్ని నాసి అనుకున్నారు మిమ్మల్ని అక్కడ కూర్చోబెట్టారు. ప్రజలు మీ ధర మీకు, మా ధర మాకు చెప్పారు. ప్రజల వద్దకు మరల వెళితే ఎవరి ధర వారికి చెప్తారు, తొందర ఎందుకు yes sir, we all will go. మేము పెద్ద సంఖ్యలో సభ్యులము వున్నప్పటికీ, ఎక్కడా ఈ విధంగా తారస పడలేదు, దరఖాస్తులు రాలేదు, విజ్ఞాపనలు రాలేదు, కనుక ఈ విషయంలో మాకు డౌట్ లేదు. నేను నిన్న ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ వారిని, బ్యాంకర్లను పిలిచి మాట్లాడాను. From our side, we made every thing clear. అందరికి రుణ విముక్తి పత్రాలు ఇచ్చాము, and there is no matter pending with us. So, from the Government's side రుణ మాఫీ సబ్జెక్టును క్లోజ్ చేశాము, అయిపోయింది. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు వారం రోజులు సమయం ఇస్తే లిస్ట్‌ను ఇస్తామన్నారు, సంతోషం. శాసన సభకు వివరాలు తెచ్చి సభాపతి గారికి ఇవ్వండి, ఇదే సభనుంచి మేము కూడా ప్రకటిస్తాము. There ends the matter. వందసార్లు అడిగినా ఇదే మా జవాబు అని తెలియజేస్తున్నాను.

**శ్రీ జి.కిషన్ రెడ్డి:–** అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాల్సింది ఉందా? ఒకే దఫా ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని రైతులు చెబుతున్నారు. ముఖ్యమంత్రి గారితో ఆ రైతులతో మాట్లాడిస్తాను. ఈ విషయంలో ప్రభుత్వం తరపు నుంచి క్లారిటీ రాలేదు. క్రాప్ ఇన్సూరెన్స్ ప్రీమియమ్ ఇంకా చెల్లించాల్సింది ఉందా? తెలంగాణ రైతులు క్రాప్ ఇన్స్యూరెన్స్‌లో చాలా తక్కువ మంది భాగస్వాములు అవుతున్నారు. వందకు వంద శాతం క్రాప్ ఇన్స్యూరెన్స్‌లో భాగస్వాములు కావాలంటే, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై క్లారిటీ రాలేదు.

**4.00 ప.** అకాల వర్షాల కారణంగా, నకిలీ విత్తనాల కారణంగా కాటన్ పంట వేసుకున్న ముఖ్యంగా వరంగల్, ఖమ్మం ప్రాంతాల్లోని రైతులు నష్టపోయారని పదేపదే చెబుతున్నారు. అగ్రికల్చరల్ ఆఫీసర్లు కూడా చెబుతున్నారు. దీని మీద ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటో చెప్పాల్సిందిగా కోరుతున్నాను. నేను స్వయంగా ఫీల్డ్ లెవల్‌లో ఆ ప్రాంతాలను తిరిగాను. లక్ష్మణ్‌గారూ, మా ఎమ్.ఎల్.ఎ.లందరం వెళ్లి అనేక గ్రామాలను విజిట్ చేశాము. రైతులు పత్తి, వరి, మొక్కజొన్న,రాగులు వంటి పంటలు ఎక్కువగా నష్టపోయారు. ఈ విషయమై ఏమైనా ఆదేశాలు ఇచ్చారా, ఏఏ జిల్లాల్లో ఎంత పంట నష్టపోయారో వివరాలు చెప్పాల్సిందిగా కోరుతున్నాను. ఇంత వరకు అక్కడికి అధికారులు వెళ్లి విజిట్ చేయలేదు. గ్రామాలకు వెళ్లి ఎన్ని ఎకరాల పంట నష్టపోయారు, ఏ పంట నష్టపోయారని క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించలేదు. ఈ విషయాన్ని రైతులే చెబుతున్నారు. కొన్ని చోట్ల పంట నష్టం జరిగింది. కొన్ని చోట్ల నష్టం జరగలేదు. క్షేత్రస్థాయిలో వివరాలను సేకరిస్తేనే రైతులు ఎంత పంటను నష్టపోయారనే విషయం తెలుస్తుంది. ఇప్పుడు రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం కొంత ఉదారంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అదనంగా బోనస్ ఇచ్చే ప్రయత్నం ఏమైనా చేస్తుందా అని అడుగుతున్నాను.

**శ్రీ సండ్ర వెంకట వీరయ్య:–** ఇదే సభలో ఖమ్మం జిల్లాలో 1/70 చట్టం వర్తించే ఏరియాల్లో రుణమాఫీ విషయం ఇబ్బంది ఉందని ముఖ్యమంత్రిగారికి చెబితే, వారే కమిటీ హాలులో మాతో మీటింగ్ ఏర్పాటు చేశారు. రూ.220కోట్లుకు సంబంధించి 170చట్టం వర్తించే ఏరియాల్లో, షెడ్యూల్ ఏరియాలో కొంత ప్రాబ్లమ్ ఉన్నది. తమరు ఆ సమావేశాన్ని ఏర్పాటు చేసిన తర్వాత ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్‌గారు, వ్యవసాయ శాఖకు లెటర్ రాశారు. ఆ రోజు కూడా తమరు ఏమి చెప్పారంటే, ఇంత మందికి ఇచ్చిన తర్వాత

ఈ కొద్దిమందికి ఇవ్వకుండా ఉండే ప్రసక్తిలేదు. 1/70 చట్టం వర్తించే ఏరియాల్లో, సమస్య ఉందని మీరే మీటింగ్ మాతో పెట్టించారు. అందులో సమస్య ఉంది. ఇంకా కొన్ని బ్రాంచీల్లో కూడా సమస్యలు ఉన్నాయి. దానికి సంబందించి గత సమావేశాల్లో రెప్రజెంటేషన్ ఇవ్వమంటే నేను ఇచ్చాను. దాని మీద కూడా తమరు పరిశీలన చేయమని కోరుతున్నాను.

నేను అసెంబ్లీకి వచ్చే ముందు ఆంధ్రబ్యాంక్ తల్లాడ, గ్రామీణ వికాస బ్యాంక్ గంగారం, గ్రామీణ వికాస బ్యాంక్ బీరాపల్లి ఈ మూడు బ్రాంచ్‌లకు వెళ్లి వచ్చాను. ప్రభుత్వం 2014 మార్చి 31న రైతుల రుణమాఫీ గురించి ప్రకటించి, ఒక్కొక్క రైతుకు రూ.1.18వేలు చెల్లిస్తామని ఉన్నది. దీనిని ఇన్‌టైమ్‌లో రెన్యువల్ చేసుకోకపోవడం వలన అందులో ఫ్యూ మెంబర్లు ఉన్నారు. మీరు చెప్పిన తర్వాత నేను మళ్లీ బయటకు పోయి ఎవరైతే నాకు రైతులు చెప్పారో వాళ్లతో మాట్లాడారు. వారు పెద్ద సంఖ్యలో లేరు. కో ఆపరేట్ బ్యాంకుల్లో బుక్ అడ్జెట్‌మెంట్ ద్వారా అక్కడున్న సౌలభ్యం వల్ల రెన్యువల్ రెగ్యులర్‌గా అయింది. కొన్ని బ్యాంకులు ఆంధ్రాబ్యాంక్, గ్రామీణ వికాస బ్యాంక్ కొంత మందికి సంబంధించి రెన్యువల్ రెగ్యులర్‌గా కాలేదు. ఈ సమస్యకు పరిహారం కోసం ఒక సలహా చెబుతాను. మీకు మంచిది అనిపిస్తే వినండి. జిల్లా స్థాయిలో ఒక అదివారం లీడ్ బ్యాంక్ అదేవిధంగా డి.ఎల్.ఆర్.సి., ఎం.ఎల్.ఎస్. కమిటీతో ఒక మీటింగు ఉంటుంది. ఫీల్డ్ లెవల్‌లో నేను ముగ్గురు బ్రాంచ్ మేనేజర్లతో మాట్లాడి వచ్చాను. సి.ఎంగారు ఇంత గట్టిగా చెబుతున్నారు. మా రైతులు ఇబ్బంది పడుతున్నారని మూడు బ్రాంచ్ మేనేజర్లతో మాట్లాడి వచ్చాను. కొన్ని సమస్యలున్నాయని వాళ్లు చెబుతున్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డిగారు మీరు చెప్పిన దానికంటే, నేను చెప్పేది మంచిది అయితే వినండి. లీడ్‌బ్యాంక్ మేనేజర్లు, ఆయా బ్యాంకు ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ల దగ్గర ఒక కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయండి. మా నియోజకవర్గంలో ఉన్న మూడు బ్యాంకుల్లో కొంత మంది రైతులు ఇబ్బందిపడుతున్నారని నేను స్పష్టంగా చెబుతున్నాను. దాన్ని పరిశీలించమని మిమ్మల్ని కోరుతున్నాను.

2016–2017వ సంవత్సరంలో ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన నష్టానికి, రూ.154కోట్లు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించింది. ఆ కంపెనీలు ఇప్పటి వరకు రైతుల అకౌంట్‌లో జమ చేయలేదు. ఈ విషయాన్ని నేను గౌరవ వ్యవసాయశాఖ మంత్రి గారిని కూడా అడిగాను. వారు ఈ విషయంలో ఎటువంటి సమాధానం చెప్పలేదు. గత సంవత్సరం బిపిటి5204 వరి విత్తనాలు దెబ్బతింటే, పోచారం శ్రీనివాస్‌రెడ్డిగారు కొంత మంది వ్యవసాయశాఖాధికారులను పంపించారు. వరంగల్ ప్రాంతం నుంచి చేరాల గారు అనే వ్యవసాయాధికారి, రాజేందర్ నగర్ నుంచి ఒక వ్యవసాయాధికారి వచ్చారు. వారు వరంగల్ ప్రాంతీయ సైంటిస్ట్‌లు. ఈ రోజు వరకు కూడా కల్తీ విత్తనాల వల్ల ఎంత పంట నష్టం జరిగిందో వారు చెప్పకపోవడం వలన, వినియోగదారుల ఫోరంలో వేయమని వ్యవసాయశాఖ రైతులకు చెప్పింది. మేము సత్తుపల్లి, పాలేరులో రైతులతో ఫోరమ్‌లో వేయించాము. బిపిటి5204 వరి విత్తనాల వల్ల సత్తుపల్లి మండలం, కల్లూరు మండలం, కూసుకుంచి మండలం, ఇలా కొన్ని మండలాల్లో పంట నష్టం జరిగింది. నేను కమీషనర్ గారికి ఫోన్ ద్వారా ఈ సమాచారం చెప్పాను. వారు జాయింట్ డైరెక్టర్ గారిని కలవమంటే, వారిని కలిసి మాట్లాడాను. ఇద్దరు సైంటిస్టులను వారు పంపితే, రాజేందర్‌నగర్ యూనివర్శిటి సైంటిస్ట్‌గారు నివేదిక ఇచ్చారు. వరంగల్ ప్రాంతీయ సైంటిస్టు చేరాల గారు నివేదిక ఇవ్వలేదు. సుమారు మూడు నుంచి నాలుగు సంవత్సరాలకు సంబంధించిన నివేదిక ఇవ్వకపోవడం వల్ల ఈ రైతులకు నష్ట పరిహారం చెల్లించమంటున్నారు. ఈ సంవత్సరం కల్లూరు మండలంలో ఉబ్రాబాద్‌కు సంబంధించిన ఒక కంపెనీ ద్వారా మళ్లీ సమస్యలు వచ్చాయి. 20రోజుల క్రితం కమీషనర్‌గారికి కూడా చెప్పాను. కొంచెం ఆ సైంటిస్టులకు చెప్పి ఎవరైతే ఈ కల్తీ విత్తనాల వల్ల దెబ్బతిన్నారో వాళ్ల నివేదిక ఇవ్వాలని కోరుతున్నాను. కొన్ని కంపెనీలు కల్తీ పురుగు మందులను అమ్ముతున్నారని తమరు చెప్పారు. ప్రభుత్వం దీన్ని నిషేదించింది. వాళ్లు హైకోర్టుకు పోయి స్టే తీసుకొని వచ్చారు. వాళ్లు స్టే తెస్తే వ్యవసాయ శాఖ ఇంతవరకు కౌంటర్ ఫైల్ వేయలేదు. మీరు కౌంటర్ వేశారా, కల్తీ పురుగు మందుల మీద ఏమి జరుగుతుందనే విషయాన్ని స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ కె.చంద్రశేఖర్ రావు:–** మేడమ్, మిత్రులు కిషన్‌రెడ్డి గారు రెండు మూడు విషయాల గురించి ప్రస్తావించారు. ఇన్‌పుట్ సబ్సిడీకి సంబంధించి రాష్ట్రంలో ఒక విచిత్రమైన పరిస్థితి నెలకొన్నది. దీని వలన కన్‌ఫ్యూజన్ క్రియోట్ అవుతున్నది. మనం నష్టం జరిగిందని అన్నప్పుడల్లా రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా కేంద్ర బృ ందం రావడం పరిశీలన చేయడానికి లాట్ ఆఫ్ టైమ్ తీసుకోవడం వంటివి జరుగుతుంటాయి. అలా అని మనకు కేంద్రం ఇచ్చేదాక ఎదురుచూస్తూ కూర్చోము. మినిమమ్ ఏమి చేయాలో అది చేస్తాము. రాష్ట్రం, కేంద్రం ప్రభుత్వాల మధ్య వ్యవహారం జరిపేటటువంటి ఒక ప్రాసెస్‌లో ఒక పద్ధతి ఉంది. ఎస్‌జిఆర్‌ఎఫ్ క్రింద కేంద్రం కొంత నిధిని ప్రతి రాష్ట్రానికి కేటాయిస్తుంది. స్టేట్ డిజాస్టర్ రిలీఫ్ అని చెప్పి కొంత డబ్బును అన్ని రాష్ట్రాల వారికి ఇస్తారు మనకు కూడా ఇస్తారు. మనకు రూ.300కోట్లు ఇవ్వడం జరిగింది. సాధారణంగా అది మనకు సరిపోదు. ఇందాక సభ్యులు అడిగిన విధంగా, గత సంవత్సరం రూ.3800కోట్లు నష్టం జరిగింది. కేంద్రం

చాలా తక్కువ నిధులు ఇచ్చింది. మొత్తం ఇవ్వలేదు. ఎప్పుడైనా ఏ రాష్ట్రానికైనా మొత్తం ఇవ్వరు. వాళ్లు ఏమన్నారంటే, సరే రెండు విడతల క్రింద ఇస్తాము. ఒకసారి కొంత ఇస్తాము, మళ్లీ కొంత ఇస్తామని చెప్పారు. ఆ ప్రాసెస్‌లో కేంద్రం ఇచ్చినదానికంటె రాష్ట్రం ఖర్చు పెట్టింది ఎక్కువ. రూ.1300కోట్ల పైచిలుకు మనం ఖర్చు పెట్టాము. విడుతల వారీగా వాళ్లు నిధులు ఇచ్చినప్పుడు ఎస్‌జిఆర్‌ఎఫ్ ద్వారా అడ్జెస్ట్ చేయమని మనం యు.సి. ఇస్తేనే నిధులు ఇస్తారు, లేకపోతే ఇవ్వరు. గత సంవత్సరం వడగండ్ల వానకు సంబంధించిన రూ.35కోట్ల నష్టపరిహారాన్ని ఇవ్వమని నిన్ననే వ్యవసాయమంత్రిగారికి చెప్పాము. బహుశా మీ దృష్టికి అదే వచ్చి ఉంటుంది. తప్పకుండా అది క్లియర్ అయిపోతుంది. కాబట్టి ఇన్‌పుట్ సబ్సిడీకి సంబంధించి మన దగ్గర పెండింగ్ లేదు. అడ్జెస్ట్‌మెంట్ అయిపోయింది. రెండు మూడు రోజుల్లో అది క్లియర్ చేస్తారు. I am assuring you, there will be no problem. మీరు మరో విషయం చెప్పారు. కల్తీ విత్తనాలకు సంబంధించి ఏమి చర్యలు తీసుకుంటున్నారని అడిగారు. ఇది చాలా బెడదగా పరిణమించింది. ఈజీగా మనీని సంపాదించుకోవడం కోసం మందులను అమ్మే వారు రైతులను మోసం చేస్తున్నారు. ఇందులో రైతుల తప్పు కూడా ఉన్నది. కారణమేమంటే మంచి బ్రాండెడ్ కంపెనీ పేరు ఉంటే వారు ఎట్టి పరిస్థితుల్లో వారి కంపెనీ బ్రాండ్ ఇమేజ్ పోతుంది కాబట్టి తప్పు చేయరు. కొంత మంది మధ్యలో రకరకాల వ్యక్తులు ఇటువంటివి చేస్తుంటారు. బ్రాండెడ్ కంపెనీ వారు ధరను ఎట్టి పరిస్థితిల్లో తగ్గించరు. సేమ్ స్టాండెడ్ రేటుతో అమ్ముతారు.

**4.10 మ.** కొన్ని సందర్భాలలో డబ్బు లేని రైతులు, లాలూచి పడి, రూ.800 పెట్టి విత్తనాలు కొంటున్నారు. తక్కువకు వస్తుందని ఆ విధంగా కొంటున్నారు, అది నకిలీ అవుతుంది. ఇట్లాంటివి పరిశీలిస్తే అనేకం ఉన్నాయి. దీనిని సీరియస్‌గా తీసుకొని, ఈ విధంగా చేసిన ఏడుగురి వ్యక్తులను పీడి యాక్ట్ క్రింద అరెస్ట్ చేయడం జరిగింది. ఎప్పుడూ ఇలా చేయలేదు. ఇప్పుడు చేశాము. చట్టం లేదు కాబట్టి ఎట్లా అరెస్ట్ చేస్తారని కొంతమంది కోర్టుకు వెళ్లారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని, to overcome that problem ఆర్డినెన్స్ తీసుకొచ్చాము. కల్తీ విత్తనాల అంశాన్ని పీడీ యాక్ట్ క్రింద చేర్చి ఆర్డినెన్స్ తేవడం జరిగింది. ఆ అంశానికి సంబంధించి చట్టం తేబోతున్నాము. ఆ బిల్ రాబోతుంది. పాస్ చెయ్యబోతున్నాము. మీరు చెప్పిన సూచన వాంఛనీయం, ఆ విషయంలో ఎంత కఠినంగా వ్యవహరిస్తే అంత మంచిది. తప్పకుండా ప్రభుత్వం అన్ని రకాల కఠిన చర్యలను తీసుకుంటుంది. క్రాప్ ఇన్సూరెన్స్ గురించి మీకు కూడా తెలుసు. నేను ప్రధాన మంత్రి గారితో మాట్లాడాను. కేంద్రప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన స్కీమ్‌ని తీసుకొచ్చింది. అది అనుకున్న మేరకు ఉపయోగపడడం లేదని మళ్లీ రెవ్యూ చేస్తున్నారు. అన్ని రాష్ట్రాల సలహాలు కోరుతున్నారు. ఇదే శాసనసభలో ఫార్మర్‌ను యూనిట్‌గా తీసుకొని ఇన్సూరెన్స్ కల్పించాలని మనం తీర్మానం పాస్ చేసి కేంద్రానికి పంపించాము. కేంద్రం కూడా అప్రీషియేట్ చేసింది. క్రాప్ ఇన్సూరెన్స్ స్కీమ్ ఎంత బలపడితే అంత మంచిది కాబట్టి Government is taking all the steps. క్రాప్ ఇన్సూరెన్స్ గురించి ఎప్పటికప్పుడు కేంద్రంతో చర్చిస్తాము. తడిసిన ధాన్యం గురించి, నష్టపరిహారం గురించి మాట్లాడారు. నష్టపరిహారం అనే పదం విషయంలో సభ్యులకు క్లారిటీ రావాలి. పార్లమెంటరీ డెమోక్రసీ ప్రాక్టీస్‌లో ఈ గ్లోబ్ అంతా నడుస్తోంది. ఫ్యూ కంట్రీస్‌లో తప్ప మాక్సిమమ్ మన దేశంలో ఏ పద్ధతిలో ఉందో అదే పద్ధతిలో, అంటే కొంచెం ఫార్మ్ వేరు ఉండొచ్చు, ప్రైమ్ మినిస్టర్ ఫార్మ్‌లో ఉండొచ్చు, ప్రెసిడెన్షియల్ ఫార్మ్‌లో ఉండొచ్చు, ఇంచుమించు ఒకే విధంగా నడుస్తోంది. పార్లమెంట్ డెమోక్రసీలో ప్రభుత్వాలు పెట్టే ఖర్చులు, శాసనసభలు, పార్లమెంట్, అంటే, చట్ట సభలు గ్రాంట్ చేస్తూ ఉంటాయి. ఆ విషయం మనకు తెలుసు. ప్రకృతి వైపరీత్యాలు కాని అనుకోని విపత్తులు కాని నష్టాలు సంభవించినప్పుడు ప్రపంచ వ్యాప్తంగా అంటే ఎంత గొప్ప ధనిక దేశమైనా సరే, చేసే పని ఏమిటంటే, రిలీఫ్ అండ్ రిహాబిలిటేషన్ మాత్రమే ఇస్తారు, ఎక్కడా కాంపెన్సేట్ చెయ్యరు. ఆ విధమైన ప్రాక్టీస్ ఎక్కడా ఉండదు. ఆ పదం వాడడం కూడా మంచిది కాదు. నష్టపరిహారం చెల్లించిన దాఖలాలు ఈ చరిత్రలో ఎక్కడా లేదు. ఆ విధంగా చెల్లించాలంటే అయిదు సంవత్సరాల బడ్జెట్ కూడా సరిపోదు. ఒక తుఫాను సంభవిస్తే నష్టం వాటిల్లిన పంటకు నష్టపరిహారం ఇవ్వాలంటే నాలుగు సంవత్సరాల బడ్జెట్ కంటే ఎక్కువ అవుతుంది. కాబట్టి నష్టపరిహారం ఉండదు కేవలం రిలీఫ్ అండ్ రిహాబిలిటేషన్ మెజర్స్ ఉంటాయి. సహాయక చర్యలు మాత్రమే ఉంటాయి. నెక్స్ట్ పంట వేసుకోడానికి కొంత పెట్టుబడి ఇవ్వడం ఉంటుంది. వారు పూర్తిగా మునిగిపోకుండా ఉండడానికి ఇన్‌పుట్ సబ్సిడీ వంటివి ఇస్తారు తప్ప నష్టపరిహారం మాత్రం ఇవ్వడం ఉండదు. నష్టపరిహారం ఇవ్వాలనే ప్రాక్టీస్ ఉండదు. అది జరిగే పని కాదు. మనం కూడా ఆ పదాన్ని మరిచిపోతే బాగుంటుంది. తడిసిన ధాన్యం విషయంలో నేను ఇందాక మనవిచేశాను. పోచారం శ్రీనివాస్ రెడ్డిగారు చెప్పారు. ధాన్యం ఇప్పుడే రావడం స్టార్ట్ అయ్యింది. ఇప్పుడిప్పుడే కౌంటర్లు పెడుతున్నారు. ధాన్యానికి 300-400 కౌంటర్లు మాత్రమే పెట్టారని చెప్పారు. మొత్తం ధాన్యం వచ్చేటప్పటికి అయిదు వేల కౌంటర్లు అవుతాయి. అది జస్ట్ స్టార్ట్ అయ్యింది. మక్కల విషయంలో, ప్యాడీ విషయంలో మనకు గొడవ లేదు. ఎంఎస్‌పీ కంటే ఎక్కువే పెట్టి కొంటున్నారు. ఏ ధాన్యం ఎంతకి కొన్నామో, డీటెయిల్డ్‌గా పోచారం శ్రీనివాస రెడ్డిగారు చెప్పారు.

ఒడ్లు, మిల్లెట్స్, పెసలు, కందులు, మినుములకు సంబంధించి గొడవ లేదు. పచ్చ జొన్నలకు సంబంధించి కూడా గొడవ లేదు. మనమే తింటున్నాము. ఉన్న గొడవల్లా పత్తికి సంబంధించి మాత్రమే. అది జస్ట్ స్టార్టెడ్. అది మూడు శాతం కూడా ఇంకా రాలేదు. దాంట్లో 11/2 పర్సెంట్ కంటే ఎక్కువ మంచి ధరే దొరికింది. 60 శాతం తడిసిన దానికి సంబంధించి ఇబ్బంది ఉంది. తప్పకుండా మీరు చెప్పిన సూచనను పరిగణనలోకి తీసుకొని ధాన్యం తడవకుండా ఉండడానికి ప్రయత్నం చేస్తాము. పొలం నుండే తడచి వస్తే ఏ విధమైన సహాయం చెయ్యగలుగుతామో చూసి ఎంతో కొంత ఇచ్చి ఆదుకునే ప్రయత్నం గురించి పరిశీలన చేస్తాము. ఈ విషయంలో ప్రభుత్వం తప్పకుండా సానుకూలంగా ఉందని మనవిచేస్తున్నాను. అదే విధంగా 1/70 యాక్ట్ గురించి చెప్పారు. ముప్పై సంవత్సరాల నుండి వింటున్నాను. ఇది ఎడతెగని సమస్య. ఆ చట్టం వేరే ఉంది. ఆ రైతులు వేరే ఉంటారు. ఇది ఒక విచిత్రమైన పరిస్థితి. దాని గురించి మీకు తెలియనిది కాదు. కాబట్టి మీరు మళ్లీ ఒకసారి నన్ను కలవండి. దాన్ని ఏ విధంగా పరిష్కరిద్దామో ఆలోచిద్దాము. I assured the Member that we will try our best. రెండవది, రైతులకు సంబంధించి తల్లాడ, ఇంకా ఏవో బ్రాంచుల మేనేజర్లతో మాట్లాడానని చెప్పారు. పెద్దలు ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు కూడా చెప్పారు. వారు బాటనే మీరు కూడా పట్టండి. డీఎల్‌సీలు, ఇంకెవరో మాట్లాడడం కాదు. శాసనసభ కొలువుతీరింది. మనకంటే గొప్ప వాళ్లు ఎవరూ లేరు. ప్రభుత్వం అంతా ఇక్కడే ఉంది. అధికారులందరూ ఇక్కడే ఉన్నారు. మూడు బ్రాంచీల లిస్ట్ శాసనసభకు తీసుకురండి. అట్లాంటివి ఉంటే రెండు రోజులలో డిపార్ట్‌మెంట్ అధికారుల చేత ధృవీకరణ చేయించి మూడవ రోజు శాసనసభలో ప్రకటిద్దాము. ఆ రైతులందరికీ కడుపునిండా సహాయం చేద్దాము.

MADAM DEPUTY SPEAKER:- The House is adjourned to meet again at 10.00 AM on Thursday, the 2nd November, 2017.

(The House then adjourned at 4.15 PM to meet again at 10.00 AM on Thursday, the 2nd November, 2017)

* * * * *

**“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad.”**